www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

మంగళవారం | 1-9-2026 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 24 సంచిక (Issue) : 155

శ్రీ పరాభవనామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, శ్రావణ మాసం, బహుళ పక్షం; తిథి: చవితి ఉ.7:42 తదుపరి పంచమి; నక్షత్రం: అశ్విని రా.2:42 తదుపరి భరణి; వర్జ్యం: రా.10:49-12:22; దుర్ముహూర్తం: ఉ.8:32-9:22, రా.10:14-10:59; అమృతఘడియలు: రా.7:42-9:15; రాహుకాలం: మ.3:00-4:30; సూర్యోదయం: 6:04; సూర్యాస్తమయం: 6:25

వరంగల్

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

‘జీ’చంద్ర కేసులో ఐదుగురు సభ్యుల బెంచ్ ఏర్పాటు

ఎన్‌సీఎల్‌టీ చరిత్రలో ఇదే తొలిసారి.. నేడు ఉదయం కేసు విచారణ

జీ న్యూస్, ఎంటర్‌టైన్‌మెంట్ చానెళ్ల వ్యవస్థాపకుడు, ఎస్సెల్ గ్రూప్ చైర్మన్ సుభాష్ చంద్రపై వ్యక్తిగత దివాలా పరిష్కార కేసులో జాతీయ కంపెనీల చట్టం ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ఐదుగురు సభ్యుల బెంచ్‌ను ఏర్పాటు చేసింది. ఎందుకంటే, ఇప్పటివరకు జరిగిన ఈ కేసు విచారణలో మెజారిటీ అభిప్రాయం సాధ్యపడకపోవడంతో వ్యవహారం మళ్లీ ఎన్‌సీఎల్‌టీ ప్రెసిడెంట్ వద్దకు వెళ్లింది. దాంతో ఏకంగా ఐదుగురు సభ్యులతో కూడిన బెంచ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎన్‌సీఎల్‌టీ చరిత్రలో ఇంతమంది సభ్యులతో బెంచ్ ఏర్పాటు కావడం ఇదే తొలిసారి. II

దేశంలో చిప్‌ల తయారీకి రూ.1.27 లక్షల కోట్ల ప్రోత్సాహకాలు

సెమీకాన్ 2.0 పథకాన్ని ప్రకటించిన కేంద్రం

న్యూఢిల్లీ: దేశంలో సెమీకండక్టర్ల (చిప్) తయారీని ప్రోత్సహించేందుకు ఏకంగా రూ.1.27 లక్షల కోట్ల కేటాయింపులతో రూపొందించిన 'సెమీకాన్ 2.0' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈ పథకానికి అర్హతలతో పాటు ఈ రంగ పరిశ్రమలకు అందించనున్న ప్రోత్సాహకాల వివరాలను వెల్లడించింది. ఇందులో భాగంగా చిప్ తయారీ, అసెంబ్లింగ్ ప్లాంట్లకు రూ.50 కోట్ల నుంచి రూ.20,000 కోట్ల పెట్టుబడిపై 25% నుంచి 40% వరకు ఆర్థిక మద్దతు ఇవ్వనుంది. అలాగే, దేశీయంగా చిప్ డిజైనింగ్, ఆర్ అండ్ డీని మరింత ఆకర్షణీయంగా మార్చింది. ఆర్ అండ్ డీ వ్యయంలో 75% ప్రోత్సాహకంగా లభించనుంది. సెమీకండక్టర్ నిపుణుల అభివృద్ధి సైతం ఇదే స్థాయి ప్రోత్సాహకాలు లభించనున్నాయి. దేశంలో ఓఎల్ఈడీ, మైక్రో ఎల్ఈడీ, ఎల్‌సీడీ టెక్నాలజీ డిస్‌ప్లేల తయారీకి సైతం ఈ పథకం మద్దతివ్వనుంది. అంతేకాదు, ఈ పథకంలో భాగంగా అత్యాధునిక టెక్నాలజీ ఉత్పత్తుల్లో ఉపయోగించే 3-7 నానోమీటర్ల సూక్ష్మ చిప్‌లను దేశీయంగా అభివృద్ధి చేయడంపైనా దృష్టి పెట్టాలనుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

వ్యూహాత్మక వనరుగా మారిన చిప్‌లు

ప్రపంచవ్యాప్తంగా చిప్‌లు వ్యూహాత్మక వనరుగా మారాయి. ఎందుకంటే, కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత శరవేగ వృద్ధితో ఆధునిక చిప్‌లు, మెమొరీ ఉత్పత్తులకు భారీగా డిమాండ్ నెలకొంది. అదే సమయంలో సరఫరా అవాంతరాలు, భౌగోళిక రాజకీయ ప్రాధాన్యాలు వేగంగా మారుతుండటంతో ఈ రంగంలోని అంతర్జాతీయ దిగ్గజాలు చిప్‌ల తయారీ సామర్థ్యాన్ని విస్తరించుకోవడంతో పాటు చైనా, తైవాన్ వంటి చిప్ తయారీ హబ్‌లపై ఆధారపడటాన్ని తగ్గించుకుంటున్నాయి. దాంతో కేంద్ర ప్రభుత్వం ఈ రంగంలోకి అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించడంతో పాటు మన స్టార్టప్‌లు ఆధునిక చిప్ డిజైనింగ్ కోసం కృషి చేసే దిశగా ప్రోత్సహిస్తోంది.

రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు

సెమీకాన్ 2.0తో వచ్చే 5-7 ఏళ్లలో చిప్‌ల తయారీ ఇండస్ట్రీలోకి రూ.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని ఇండియా ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీకండక్టర్స్ అసోసియేషన్ (ఐఈఎస్ఏ) అంచనా వేసింది.

10 శాతం చిప్‌ల తయారీ భారత్‌లోనే..

సెమీకాన్ 2.0తో దేశీయంగా చిప్‌ల తయారీ భారీగా పెరగనుందని కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. చిప్ డిజైన్, తయారీ, అందుకు అవసరమైన భారీ యంత్రాల విభాగాల్లో బలపడటం ద్వారా ప్రపంచ చిప్‌ల సరఫరా వ్యవస్థలో విడదీయలేని భాగంగా భారత్ మారాలనుకుంటోందన్నారు. ముమ్మందు సంవత్సరాల్లో ప్రపంచ సెమీకండక్టర్ మార్కెట్‌లో దాదాపు 10 శాతం భారత్‌లోనే కొలువుతీరనుందని ఆయన అన్నారు. సెమీకాన్ 2.0కు కేంద్ర క్యాబినెట్ ఈ జూలై 15న ఆమోదం తెలిపింది.

భారత్‌లో జావెలిన్ మిస్సైల్స్ తయారీ

న్యూఢిల్లీ: రక్షణ రంగ ఉత్పత్తుల తయారీకి భారత కేంద్రంగా మారుతోంది. తాజాగా దేశంలో జావెలిన్ మిస్సైల్ సిస్టమ్స్ తయారీకి టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్), జావెలిన్ జాయింట్ వెంచర్ (జేజేవీ) అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఒప్పందంలో భాగంగా టీఏఎస్ఎల్, జేజేవీ.. భారత్‌లో జావెలిన్ ఆల్ అప్ రౌండ్ (ఏయూఆర్)ను సంయుక్తంగా తయారు చేయనున్నాయి. అమెరికాకు చెందిన జావెలిన్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ సిస్టమ్స్‌ను కొనుగోలు చేసేందుకు భారతీయ సైన్యం ఒప్పందం కుదుర్చుకున్న కొద్దిరోజుల్లోనే భారత్‌లో ఈ ఉత్పత్తుల తయారీకి ప్రకటన వెలువడటం గమనార్హం. ఈ జేజేవీ.. ఆర్ఎక్స్ బిజినెస్‌కు చెందిన రెథియాన్, లాకిడ్ మార్టిన్‌కు చెందిన జాయింట్ వెంచర్ సంస్థ. కాగా ఈ ఒప్పందం కింద జావెలిన్ ఏయూఆర్ కోసం ఫైనల్ అసెంబ్లింగ్ లైన్, ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ ఏర్పాటుతో పాటు కాంపోనెంట్ ఉత్పత్తుల తయారీకి ఉన్న అవకాశాలను ఇరు సంస్థలు పరిశీలిస్తాయి.

జొమాటో హైదరాబాద్ సెంటర్ మూసివేత

హైదరాబాద్: జొమాటో పేరుతో ఫుడ్ డెలివరీ యాప్‌ను నిర్వహిస్తున్న ఎటర్నల్.. హైదరాబాద్‌లోని తన కస్టమర్ సపోర్ట్ సెంటర్‌ను మూసివేసింది. వ్యాపార పునర్ వ్యవస్థీకరణలో భాగంలోనే ఈ సెంటర్‌ను మూసివేస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధమున్న వర్గాలు వెల్లడించాయి. ఈ సెంటర్‌ను మూసివేయటంతో దాదాపు 250 మంది ఉద్యోగులపై వేటు పడనుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. పునర్ వ్యవస్థీకరణలో భాగంగా అన్ని సేవలను ప్రధాన కార్యాలయం గురుగ్రామ్ నుంచే చేపట్టాలని కంపెనీ భావిస్తోంది.

సంక్షోభ సమయంలోనూ వృద్ధి రయ్..రయ్!

జూన్ త్రైమాసికంలో 7.8% జీడీపీ వృద్ధి రేటు

న్యూఢిల్లీ: పశ్చిమాసియా సంక్షోభ సమయంలోనూ భారత ప్రగతి చక్రం అంచనాలకు మించిన వేగంతో దూసుకెళ్లింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికానికి (ఏప్రిల్-జూన్) జీడీపీ వృద్ధి రేటు 7.8 శాతంగా నమోదైంది. ఈ ఏడాది జనవరి-మార్చితో ముగిసిన త్రైమాసికంలో నమోదైన 8.6 శాతం వృద్ధి రేటుతో పోలిస్తే కాస్త తగ్గినప్పటికీ, గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఇదే కాలానికి నమోదైన 6.9 శాతంతో పోలిస్తే బాగానే పుంజుకుంది. ముఖ్యంగా, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఇంధన సరఫరా అంతరాయాలు, ధరాఘాతంతో పాటు ప్రపంచ డిమాండ్ బలహీనపడిన సమయంలోనూ దేశీయ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా వృద్ధి చెందడం విశేషం. తద్వారా ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న బడా ఆర్థిక వ్యవస్థల్లో భారత్ తన అగ్రస్థానాన్ని కొనసాగించింది.

> "భారత్ మరోసారి వికసించింది. వినాశనాన్ని జోస్యంగా చెప్పిన వారికి మళ్లీ భంగపాటే మిగిలింది. తాజా వృద్ధి రేటు అసాధారణ ఘనకార్యం. అంతర్జాతీయ అనిశ్చితుల కారణంగా ఇంధన షాక్, సరఫరా అంతరాయాలు ఎదురైన సమయంలోనూ దేశ ప్రజల సమిష్టి బలంతోనే ఈ వృద్ధి సాధ్యమైంది."
>
> - నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

ఆర్‌బీఐ అంచనా కంటే అధికం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తానికి వృద్ధి రేటు 6.7 శాతంగా, ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7 శాతంగా నమోదు కావచ్చని ఆర్‌బీఐ అంచనా వేసింది. తాజా గణాంకాలు ఆర్‌బీఐ అంచనాను సైతం మించాయి. దేశంలో ఆర్థిక కార్యకలాపాల జోరును ఇది నొక్కి చెబుతున్నది.

జీడీపీ రూ.81.36 లక్షల కోట్లు

కేంద్ర గణాంకాల శాఖ సోమవారం విడుదల చేసిన డేటా ప్రకారం.. ఈ జూన్ త్రైమాసికంలో స్థిర ధరల ఆధారిత జీడీపీ లేదా వాస్తవిక జీడీపీ రూ.81.36 లక్షల కోట్లుగా నమోదైంది. గత ఏడాదిలో ఇదే సమయానికి నమోదైన రూ.75.46 లక్షల కోట్ల జీడీపీతో పోలిస్తే 7.8 శాతం అధికమిది. కాగా, ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ప్రస్తుత ధరల ఆధారిత జీడీపీ లేదా నామినల్ జీడీపీ రూ.88.27 లక్షల కోట్లుగా ఉంది. క్రితం సంవత్సరంలో నమోదైన రూ.80 లక్షల కోట్లతో పోలిస్తే 10.3 శాతం వృద్ధి కనబరిచింది. కాగా, 2026-27 తొలి త్రైమాసికానికి జోడించిన స్థూల విలువ (జీవీఏ) 8.2 శాతంగా నమోదైంది.

ఫామ్‌గేట్ ధర	వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్		
హైదరాబాద్	122	విజయవాడ	120
వరంగల్	122	గుంటూరు	120
కరీంనగర్	122	ఒంగోలు	120
మహబూబ్‌నగర్	122	చిత్తూరు	90
కర్నూలు	122	నెల్లూరు	95
విశాఖపట్నం	124	అనంతపురం	95
గోదావరి	120		

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,56,770 ▼	1,43,700 ▼	2,60,000 ▲
విజయవాడ	1,60,000 ▼	1,46,000 ▼	2,40,000 ▼
విశాఖపట్నం	1,56,760 ▼	1,43,700 ▼	2,60,000 ▼
రాజమండ్రి	1,58,000 ▼	1,45,000 ▼	2,72,000 ▼
ప్రొద్దుటూరు	1,50,000 ▼	1,38,000 ▼	2,35,000 ▼
ముంబై	1,55,835 ▼	1,42,745 ▼	2,37,199 ▼

రిటైల్ రుణాలపై మరింత ఫోకస్

కరూర్ వైశ్యా బ్యాంక్ ఎండీ, సీఈఓ రమేశ్ బాబు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ప్రైవేట్ రంగంలోని కరూర్ వైశ్యా బ్యాంక్ (కేవీబీ).. రిటైల్, వ్యవసాయ, ఎంఎస్ఎంఈ (ఆర్ఏఎం) రుణాలపై మరింత దృష్టి పెడుతున్నట్లు వెల్లడించింది. సోమవారం నాడిక్కడ కేవీబీ ఎండీ, సీఈఓ రమేశ్ బాబు మాట్లాడుతూ.. రిటైల్, వ్యవసాయ, ఎంఎస్ఎంఈ రంగాల నుంచి రుణాలకు డిమాండ్ పెరుగుతూ వస్తోందని, అందుకు తగ్గట్టుగా తాము ఈ విభాగం ప్రత్యేకంగా దృష్టిని సారిస్తున్నట్లు తెలిపారు. అయితే కార్పొరేట్ రుణాల విషయంలో మాత్రం తాము ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.

మార్చి నాటికి 1,000 శాఖలు: కార్యకలాపాల విస్తరణలో భాగంగా సోమవారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా 16 శాఖలను ప్రారంభించినట్లు రమేశ్ బాబు తెలిపారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో ఐదు, తెలంగాణలో మూడు శాఖలను ఏర్పాటు చేయగా మిగిలిన 8 శాఖలను తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో నెలకొల్పినట్లు ఆయన పేర్కొన్నారు. కొత్త శాఖలతో మొత్తం బ్రాంచీల సంఖ్య 919కి చేరగా వచ్చే మార్చి నాటికి వీటిని 1,000కి చేర్చాలని చూస్తున్నట్లు చెప్పారు.

పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు..

సెన్సెక్స్ 307 పాయింట్లు డౌన్

ముంబై: పశ్చిమాసియాలో మళ్లీ తలెత్తిన ఉద్రిక్తతలు ముడి చమురు ధరల పెరుగుదలకు దారితీయడం, ఫలితంగా అధిక వడ్డీ రేట్ల వాతావరణం ఏర్పడుతుందనే భయాల నేపథ్యంలో యుటిలిటీస్, ఐటీ, ఎఫ్ఎంసీజీ షేర్లలో చోటు చేసుకున్న అమ్మకాల ప్రభావంతో సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 307.24 పాయింట్ల నష్టంతో 76,957.27 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 20 నష్టాలతో 10 లాభాలతో ముగిశాయి. ఎన్ఎస్ఈ నిఫ్టీ 95.25 పాయింట్ల నష్టంతో 24,080.40 వద్ద క్లోజైంది. కాగా అంతర్జాతీయ మార్కెట్లో బ్యారల్ బ్రెంట్ ముడి చమురు ధర 3.63 శాతం పెరిగి 91.30 డాలర్లకు చేరుకుంది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

1వ తేదీ			
హైదరాబాద్	530	విజయవాడ	575
వరంగల్	532	గోదావరి	555
చిత్తూరు	573	విశాఖపట్నం	555
		డజను గుడ్లు రూ. 75	

'జీ'చంద్ర కేసులో ఐదుగురు సభ్యుల బెంచ్ ఏర్పాటు

- ఎన్‌సీఎల్‌టీ చరిత్రలో ఇదే తొలిసారి
- నేడు ఉదయం కేసు విచారణకు..



న్యూఢిల్లీ: జీ న్యూస్, ఎంటర్‌టైన్‌మెంట్ చానెళ్ల వ్యవస్థాపకుడు, ఎస్సెల్ గ్రూప్ చైర్మన్ సుభాష్ చంద్రపై వ్యక్తిగత దివాలా పరిష్కార కేసులో జాతీయ కంపెనీల చట్టం ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ఐదుగురు సభ్యుల బెంచ్‌ను ఏర్పాటు చేసింది. ఎందుకంటే, ఇప్పటివరకు జరిగిన ఈ కేసు విచారణలో మెజారిటీ అభిప్రాయం సాధ్యపడకపోవడంతో వ్యవహారం మళ్లీ ఎన్‌సీఎల్‌టీ ప్రెసిడెంట్ వద్దకు వెళ్లింది. దాంతో ఏకంగా ఐదుగురు సభ్యులతో కూడిన బెంచ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎన్‌సీఎల్‌టీ చరిత్రలో ఇంతమంది సభ్యులతో బెంచ్ ఏర్పాటు కావడం ఇదే తొలిసారి. ఈ బెంచ్‌కు ప్రెసిడెంట్ జస్టిస్ అనుపిందర్ సింగ్ గ్రేవాల్ అధ్యక్షత వహించనున్నారు. మిగతా సభ్యుల జాబితాలో బచ్చు వెంకట్ బలరామ్ దాస్, మహేంద్ర ఖండేల్‌వాల్, అతుల్ చతుర్వేది, రవీంద్ర చతుర్వేది ఉన్నారు. మంగళవారం ఉదయం 10.15 గంటలకు కొత్త బెంచ్ ఈ కేసు విచారణను ప్రారంభించనుంది.

గత బెంచ్ సభ్యుల్లో భిన్నాభిప్రాయంతోనే..

నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఈ కేసులో పలువురు రుణదాతల నుంచి రూ.22,006.57 కోట్ల బకాయిల రికవరీ కోసం క్లెయిమ్‌లు రాగా.. సుభాష్ చంద్ర కేవలం రూ.6.5 కోట్ల తిరిగి చెల్లింపులు ఆఫర్ చేసిన విషయం తెలిసిందే. అంటే, రుణదాతలకు రావాల్సిన మొత్తంలో 99.97 శాతం (రూ.20,000 కోట్లు) కోతపడనుంది. ఈ కేసులో ఎన్‌సీఎల్‌టీ బెంచ్ సభ్యులైన అశోక్ కుమార్ భరద్వాజ్ (జుడీషియల్), రీనా సిన్హా పురి (టెక్నికల్) గతంలోనూ భిన్నంగా తీర్పిచ్చారు. దాంతో ఎన్‌సీఎల్‌టీ ఫోరమ్ ప్రెసిడెంట్ నీలేశ్ శర్మ (జుడీషియల్)ను మూడో సభ్యుడిగా నియమించారు. చంద్ర ఆఫర్‌ను తిరస్కరించిన రుణదాతల వాదనలను తోసిపుచ్చిన నీలేశ్ శర్మ.. ఐబీసీ చట్టంలో సెక్షన్ 114 ప్రకారంగా ఈనెల 26న ప్లాన్‌ను ఆమోదించారు. అయితే, కంపెనీల చట్టం 2013లో సెక్షన్ 419(5)లో భాగంగా మెజారిటీ అభిప్రాయానికి అనుగుణంగా అధికారిక తీర్పు కోసం మూ డో సభ్యుడి ఉత్తర్వును అసలు బెంచ్‌కు తిరిగి పంపారు. కేసును పునఃపరిశీలించినప్పటికీ మెజారిటీ అభిప్రాయం లభించలేదని సోమవారం బెంచ్ పేర్కొంది. "మూడో సభ్యుడు స్వతంత్రంగా ఓ ఉత్తర్వును జారీ చేశారు. తద్వారా, ఎటువంటి మెజారిటీ అభిప్రాయం వెలువడలేదు. కాబట్టి, తుది తీర్పును జారీ చేయలేమ"ని ఎన్ఎస్ఎల్‌టీ బెంచ్ సభ్యులు అశోక్ కుమార్, రీనా సిన్హా పేర్కొన్నారు. దాంతో వ్యవహారాన్ని తిరిగి ఎన్‌సీఎల్‌టీ ప్రెసిడెంట్ వద్దకు పంపారు.

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

సరికొత్తగా 'వేట'

'కమిటీ కుర్రోళ్లు' ఫేమ్ సందీప్ సరోజ్, సాత్విక జంటగా అశోక్ కోటిపల్లి తెరకెక్కిస్తున్న 'వేట' చిత్రం సోమవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఫణి అడపాక, జయలక్ష్మి అడపాక నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి దర్శకులు కేవీఎస్ రవికుమార్ క్లాప్ కొట్టగా, సాయిరాజేశ్, ఎస్‌కేఎన్ కెమెరా స్విచ్చాన్ చేశారు. నటుడు, నిర్మాత నాగబాబు మేకర్స్‌కు స్క్రిప్ట్‌ను అందించారు. ఈ సందర్భంగా సందీప్ సరోజ్ మాట్లాడుతూ 'మెగాస్టార్ చిరంజీవి సినిమా టైటిల్‌తో వస్తున్న 'వేట' కథాంశం సరికొత్తగా ఉంటుంది' అని అన్నారు. కె.ఎస్.రవికుమార్ మాట్లాడుతూ 'ఇందులో ఊర్లో పెద రాయుడు టైప్ పాత్ర నాది. బాగా నచ్చింది. జెన్‌జీ ఆడియన్స్‌కి కూడా ఈ సినిమా నచ్చుతుంది' అన్నారు. నిర్మాత ఫణి అడపాక మాట్లాడుతూ 'ఈటీవీ విన్‌తో కలిసి చేస్తున్న మూడో ప్రాజెక్ట్ ఇది. 'కమిటీ కుర్రోళ్లు' లాగా ఇది కూడా ఓ గ్రామీణ కథే. సినిమా ఎంతో సహజంగా ఉంటూనే కమర్షియల్ పంథాలో ఉంటుంది' అని తెలిపారు. దర్శకుడిగా తనకు ఇదే తొలి ప్రయత్నం అని అశోక్ కోటిపల్లి చెప్పారు. ఈ కార్యక్రమంలో దర్శకులు యదు వంశీ, అనుదీప్ కేవీ, మెహర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మా అబ్బాయి ఉగ్రవాది కాడు.. కష్టపడి పైకొచ్చాడు

- యశ్ తల్లి కీలక వ్యాఖ్యలు

'మా అబ్బాయి ఎదుగుదల చూసి కొందరు ఓర్వలేకపోతున్నారు. అందుకే అతడిని లక్ష్యంగా చేసుకుని మాట్లాడుతున్నారు. మా వాడు ఉగ్రవాది కాదు.. అందరిలా అతను ధనిక కుటుంబంలో పుట్టలేదు. ఒక బస్ డ్రైవర్ కొడుకుగా పుట్టి, తన సొంత కష్టంతో ఈ స్థాయికి ఎదిగాడు' అంటూ కన్నడ స్టార్ హీరో యశ్ తల్లి పుష్ప చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమె తన వ్యాఖ్యల్లో ఎవరి పేరూ ప్రస్తావించలేదు కానీ గతంలో అల్లు అరవింద్ 'కేజీఎఫ్ ముందు యశ్ ఎవరు?' అంటూ చేసిన కామెంట్ ఈ మధ్య సోషల్ మీడియాలో బాగా వైరల్ కావడంతో పుష్ప స్పందించి ఆయనని ఉద్దేశించి ఈ తాజా వ్యాఖ్యలు చేశారని నెటిజన్లు అభిప్రాయ పడుతున్నారు. 'కేజీఎఫ్'తోనే యశ్‌కు స్టార్‌డమ్ వచ్చిందనే విషయాన్ని కూడా పుష్ప అంగీకరించలేదు. 'ఆ సినిమాకు ముందు మా అబ్బాయికి ఐదు హిట్లు వచ్చాయి. అప్పటికే వాడికి మంచి గుర్తింపు ఉంది. యశ్‌కు పాన్ ఇండియా స్టార్‌డమ్ ఒక్కరోజులో రాలేదు. కన్నడ చిత్ర పరిశ్రమలో ఎన్నో ఏళ్ల పాటు కష్టపడి, అనేక సవాళ్లను ఎదుర్కొన్న తర్వాతే ఈ స్థాయికి చేరుకున్నాడు. మా వాడి ఎదుగుదల చూసి ఓ తల్లిగా నేనెంతో గర్విస్తున్నా' అని అన్నారు పుష్ప.

'కూర్మ అవతార్'... సర్‌ప్రైజ్ చేస్తుంది

శివరాజ్‌కుమార్

'కూర్మ అవతార్ టీజర్ అద్భుతంగా ఉంది. విజువల్స్ చాలా బాగున్నాయి. 'ఇరుముడి', 'మహావతార్ నరసింహ' సినిమాల్లాగే మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా' అని దిల్ రాజు అన్నారు. కన్నడ నటుడు శివరాజ్‌కుమార్ ప్రధాన పాత్రలో హర్షవర్ధన్ కడియాల తెరకెక్కిస్తున్న చిత్రం 'కూర్మ అవతార్'. నరేంద్ర కొండ సమర్పణలో పూజిత, సేవిత నిర్మిస్తున్నారు. సాయికుమార్, రాజ్‌తరుణ్, వరలక్ష్మి శరత్ కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి దిల్‌రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి టీమ్‌కు బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాజ్‌కుమార్ మాట్లాడుతూ 'ఈ సినిమాలో భాగం కావడాన్ని అదృష్టంగా భావిస్తాను. గొప్ప విజన్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రం అందరినీ సర్‌ప్రైజ్ చేస్తుంది' అని తెలిపారు.

అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి ముస్తాబవుతున్న కశ్మీర్

అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి కశ్మీర్ సిద్ధమవుతోంది. జమ్ముకశ్మీర్ ప్రభుత్వ సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7 నుంచి 10 వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. 'చలనచిత్రాల నిర్మాణం, సాంస్కృతిక అధ్యయనం, సృజనాత్మక సహకారానికి కశ్మీర్ కీలక వేదిక కావాలన్నదే ఈ ఉత్సవం ప్రధాన ఉద్దేశం. కశ్మీర్‌తో సినిమాకున్న అనుబంధాన్ని పునర్నిర్మించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. స్థానిక ప్రతిభావంతులకు అవకాశాలు కల్పించడం, గ్లోబల్ సినిమా మ్యాప్‌లో కశ్మీర్‌కి తగినంత గుర్తింపు కలగజేయడం, పర్యాటక అభివృద్ధి వంటివి కీలక అంశాలు' అని నిర్వాహకులు తెలిపారు. అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలకు గానూ ఛాయాగ్రాహకుడు, దర్శకుడు సంతోష్ శివన్ సహా ఐదుగురితో జ్యూరీని ఏర్పాటు చేశారు. 41 దేశాలకు చెందిన 135 చలనచిత్రాలను ఉత్సవంలో ప్రదర్శించనున్నారు. వాటిలో 64 ఎంట్రీలు మన దేశానికి సంబంధించినవి. తొమ్మిది విభాగాల్లో చలనచిత్రాలను ఎంపిక చేసి మొత్తం రూ.96 లక్షల నగదును అందించనున్నారు. ఉత్తమ చలనచిత్రానికి రూ.25 లక్షలను, ఉత్తమ దర్శకుడికి, ఉత్తమ తొలి చిత్ర దర్శకుడికి తలా రూ.15 లక్షలను ఇవ్వనున్నారు. 'ఉత్తమ చిత్రం - జమ్మూకశ్మీర్ సెలెక్ట్ కేటగిరీలో రూ.10 లక్షలను, ఉత్తమ నటీనటులకు తలా రూ.8 లక్షలను, ఉత్తమ ఛాయాగ్రాహకుడు, సౌండ్ డిజైనర్, ఉత్తమ ఎడిటర్‌కి తలా రూ.5 లక్షలను ప్రకటించారు. దాల్ లేక్ మీద ఫ్లోటింగ్ స్క్రీన్ ఏర్పాటు చేయాలనే ప్రణాళిక కూడా అమలులోకి రానుంది.

జీవితాంతం తోడూనీడగా..!

ఇందుమూలంగా అందరికీ తెలియజేయునది ఏమనగా అంటూ 'బలగం' చిత్ర కథానాయిక కావ్య కల్యాణ్‌రామ్‌ని ప్రేమిస్తున్న విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు ప్రముఖ స్వరకర్త కీరవాణి తనయుడు, యువ సంగీత దర్శకుడు కాలభైరవ. కావ్యతో ఉన్న ఫొటోలను పంచుకుంటూ మనసులోని మాటలను పోస్ట్ చేశారు. 'నీతో ఉంటే పర్వతాల దగ్గర కూర్చుని, ప్రవాహాన్ని చూస్తున్నట్టుంటుంది. నీతో కలిసి చేసే ఏ పనైనా, కొనసాగితే బావుంటుందనిపించే విహారయాత్రలా మారుతుంది. శీతాకాలపు ఉదయం నచ్చిన కాఫీ తాగినట్టుంటుంది నీతో మాట్లాడుతుంటే.. ఇంకా ఇలా ఎన్నెన్నో.. ఈ అనుభూతికి ఏం పేరు పెట్టాలో తెలియలేదు. ప్రయాణం కొనసాగుతున్నప్పుడే నాకు అర్థమైంది. ఇల్లంటే ఇలాగే ఉంటుందని. దాన్నే కుటుంబం అంటారని. నిన్ను తొలిసారి చూసినప్పుడు, నువ్వు కొత్త వ్యక్తిలా అనిపించలేదు' అని అందులో పేర్కొన్నారు. తామిద్దరూ జీవితాంతం ఒకరికొకరు తోడూనీడగా ఉంటామన్న విషయాన్ని పంచుకోవడానికి ఆనందంగా ఉందన్నారు. కావ్య కల్యాణ్‌రామ్ కూడా కాలభైరవతో తన బంధాన్ని గురించి పోస్ట్ చేశారు. 'నా జీవితానికి సంబంధించి ఒక అప్‌డేట్. నా ఎల్లో పేపర్ డైసీ అంటే ప్రత్యేకమైన వ్యక్తిని కనిపెట్టేశాను. కొందరు మన జీవితాల్లోకి వచ్చినప్పుడు గులాబి రంగు అద్దాలు అంతేం బాలేనట్టు అనిపించవు. మనం భగవంతుడికి అత్యంత ఇష్టమైన బిడ్డేమో అనిపిస్తుంది. మామూలుగా సాగే నా రోజుల్లో వెలుగులు నింపి, నేను ఈ ప్రపంచంలో గొప్ప అదృష్టవంతురాలినని అనిపించేలా చేసినందుకు ధన్యవాదాలు' అని రాశారు. వీరిద్దరికీ సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

స్ఫూర్తిదాయకంగా ఉంది

- కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

క్యాన్సర్‌ను జయించి జీవితంలో అత్యున్నత శిఖరాలను చేరిన ధీరవనిత చురుకంటి సుమతి జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన డాక్యుమెంటరీ 'పునర్నవి'. డా. భీమగాని సుధాకర్ గౌడ్ దర్శకత్వంలో సంతోష్ ఫిల్మ్స్ నిర్మించింది. తాజాగా ప్రముఖుల కోసం ఈ డాక్యుమెంటరీని ప్రత్యేకంగా ప్రదర్శించగా తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'విశేషమైన కృషి, సంకల్పం, పట్టుదలతో అంతర్జాతీయ వేదికలపై భారతదేశానికి గొప్ప పేరును తెచ్చిన సుమతి జీవితం ఆధారంగా రూపొందిన ఈ డాక్యుమెంటరీ అద్భుతంగా ఉంది. క్యాన్సర్‌ను జయించి అందాల పోటీలతో పాటూ క్రీడా రంగాల్లో ఎన్నో విజయాలు సాధించిన ఆమె స్ఫూర్తిదాయక జీవితం అందరికీ ఎంతో ఆదర్శాన్ని ఇస్తుంది' అని అన్నారు.

ఇంతకీ.. పిల్లి బతికుందా?

హీరో కిరణ్ అబ్బవరం సమర్పణలో కేఏ ప్రొడక్షన్స్, పౌర్ణమి ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న చిత్రం 'హతః'. నల్లపిల్లి కనిపిస్తున్న ఆసక్తికరమైన పోస్టర్‌తో మేకర్స్ టైటిల్ అనౌన్స్ చేశారు. 'ఈ పిల్లి బతికి ఉందా లేక..' అనే క్యాప్షన్ ఆకట్టుకుంటోంది. అనుష్ గోరక్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. శివశంకర నాయుడు.వై నిర్మాత. కుష్లు, రెహమాన్, నమిత ఎంవీ, తనూజ పుట్టుస్వామి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కొత్త తరహా కథను స్క్రీన్ మీద ప్రెజెంట్ చేయబోతున్నాం. మరిన్ని అప్‌డేట్స్‌ని త్వరలో వెల్లడిస్తాం' అని మేకర్స్ తెలిపారు. జేసిన్ జార్జి సంగీతం అందిస్తున్నారు.

ప్రయాణానికి ప్రతిబింబం

శ్రీవిష్ణు హీరోగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఓ సినిమాను తెరకెక్కిస్తోంది. హారిక సూర్యదేవర నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పిస్తున్నారు. సన్నీ సంజయ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ మొదలైంది. తాజాగా మేకర్స్ గ్లింప్స్ విడుదల చేశారు. 'నేటి యువత జీవితంలో ఎదుర్కొనే అనుభవాలు, భావోద్వేగాలు, కలలు, ఆశలు, ఆకాంక్షలు, సవాళ్లను ప్రతిబింబించే కథతో చిత్రం రూపొందుతోంది. ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే సన్నివేశాలు, అన్నీ రకాల భావోద్వేగాలతో కూడిన సరికొత్త ప్రయాణంగా తీర్చిదిద్దుతున్నాం. ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఏదో ఒక సందర్భాన్ని గుర్తుచేసేలా ఉండబోతోంది. ఇది మనందరి కథ అనే భావనను కలగజేస్తుంది' అని మేకర్స్ తెలిపారు.

తెలుగులోకి బెత్లెహెం కుడుంబ యూనిట్

నివిన్ పౌలీ, మమిత బైజు లేటెస్ట్ బ్లాక్ బస్టర్ 'బెత్లెహెం కుడుంబ యూనిట్' సినిమా తెలుగులో అదే పేరుతో సెప్టెంబర్ 4న విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను విడుదల చేస్తోంది. 'ప్రేమలు' ఫేమ్ గిరీశ్ ఏడీ దర్శకత్వం వహించారు. తాజాగా తెలుగు ట్రైలర్ విడుదలైంది. ట్రైలర్‌లో జస్టిన్ అనే పాత్రలో కనిపించారు నివిన్ పౌలీ. తనను తాను ఎంపీ3 కింగ్‌గా పరిచయం చేసుకోవడం ఆకట్టుకుంటోంది. మమిత కాలేజీ విద్యార్థినిగా, గిటార్ వాయిస్తూ.. ఆల్టర్నేటివ్ రాక్ మ్యూజిక్‌ని ఇష్టపడే అమ్మాయిగా కనిపించారు. ప్రేమ, హ్యూమర్, నాస్టాల్జియా, కమ్యూనిటీ డ్రామాను కలగలిపిన ట్రైలర్ సినిమా మీద ఆసక్తి పెంచుతోందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ రిలీజ్, ఫ్యూచర్ రన్ అప్ ఫిల్మ్స్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. దిలీప్ పోతన్, ఫహద్ ఫాసిల్, శ్యామ్ పుష్కరన్ నిర్మాతలు.

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

అంతర్జాతీయ కెరీర్‌కు మెస్సీ గుడ్‌బై

అధికారికంగా ప్రకటించిన అర్జెంటీనా స్టార్

జాతీయ జట్టు తరపున 207 మ్యాచ్‌ల్లో 125 గోల్స్

2 దశాబ్దాలకుపైగా కెరీర్‌లో ఎన్నో ఘనతలు

ఫుట్‌బాల్ ప్రపంచకప్ సాధించిన కెప్టెన్‌గా ఖ్యాతి

ఫిఫా నుంచి ఎనిమిది సార్లు ప్రపంచ అత్యుత్తమ ఆటగాడిగా గుర్తింపు

5

మంగళవారం | 1-9-2026 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 24 సంచిక (Issue) : 155 | శ్రీ పరాభవనామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, శ్రావణ మాసం, బహుళ పక్షం; తిథి: చవితి ఉ.7.42 తదుపరి పంచమి; నక్షత్రం: అశ్విని రా.2.42 తదుపరి భరణి; వర్జ్యం: రా.10.49-12.22; దుర్ముహూర్తం: ఉ.8.32-9.22, రా.10.14-10.59; అమృతఘడియలు: రా.7.42-9.15; రాహుకాలం: మ.3.00-4.30; సూర్యోదయం: 6.04; సూర్యాస్తమయం: 6.25 | వరంగల్

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



మూసారాంబాగ్ కొత్త వంతెనను ప్రారంభిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

కొత్త వంతెనపై నుంచి మూసీ నదిని చూస్తున్న రేవంత్

కేసీఆర్

రాజీనామా చెయ్!

ప్రధాన ప్రతిపక్ష నేతగా నువ్వెందుకు?.. కుటుంబమంతా కలిసి లక్ష కోట్లు దోచుకున్నరు

వెయ్యి రోజుల్లో గంటైనా పేదలకు కేటాయించావా?

దినాలకు వెళ్లవు.. మనవడికి దెబ్బ తగిలితే పోతవు

మూడేళ్లు కనబడని విపక్ష నేతను ఏం చేయాలి?

అంబర్‌పేట సభలో సీఎం రేవంత్ ఘాటు వ్యాఖ్యలు

కేసీఆర్ రాజీనామాకై రాష్ట్రమంతా నిరసనలకు పిలుపు

అల్వాల్ టిమ్స్‌కు మాజీ సీఎం అంజయ్య పేరు

ఎల్బీనగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ

వరంగల్ టిమ్స్‌కు జయశంకర్ పేరు; సీఎం ప్రకటన

మూసీపై మూసారాంబాగ్ కొత్త వంతెన ప్రారంభం

హైదరాబాద్ సిటీ/అంబర్‌పేట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): దేశంలో ఎక్కడైనా ప్రభుత్వం వైఫల్యం చూస్తాం కానీ తెలంగాణలో ప్రతిపక్షం తన పాత్ర పోషించడంలో విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ తన బాధ్యతల్లో పూర్తిగా ఫెయిల్ అయ్యారన్నారు. ఆయన ఎమ్మెల్యేగా వెయ్యి రోజుల్లో కోటీ పాతిక లక్షల రూపాయల జీతం తీసుకున్నారని, ఆయన భద్రత, ఇతర అవసరాలకు ప్రభుత్వం వెయ్యి రోజుల్లో రూ.21 కోట్లు ఖర్చు పెట్టిందని తెలిపారు. ఆయన ప్రజల సొమ్ము పందికొక్కులా మెక్కి ఒక్క రోజైనా వారికోసం బయటకు రాలేదన్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా విఫలమైన కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మూసీ నది మీద మూసారాంబాగ్ వద్ద రూ.52 కోట్లతో నిర్మించిన హైలెవల్

మిగతా 7వ పేజీలో...

7

'మల్లన్నసాగర్-ఘన్‌పూర్'కు సర్కారు గ్రీన్ సిగ్నల్

గోదావరి తాగునీటి పథకం ఫేజ్ 2, 3లో రూ.7360 కోట్లతో పనులు

మూసీ పునరుజ్జీవంలో భాగంగా జంట జలాశయాలకు గోదారి నీరు

బ్యాంకు రుణం వచ్చే వరకు 'మేఘా' నిధులతో పనులు

నేడు ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

15 దాకా చేయూత పింఛన్ల దరఖాస్తులు

12

152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి!

మహారాష్ట్రకు ప్రతిపాదించనున్న తెలంగాణ

150 మీటర్లకైనా ఒప్పించాలన్నది వ్యూహం

నేడు ఢిల్లీలో ఇరు రాష్ట్రాల అధికారుల భేటీ

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ప్రాణహిత-చేవెళ్ల పథకంలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత నదిపై తలపెట్టిన బ్యారేజీ విషయంలో 152 మీటర్ల ఎత్తు వరకు అనుమతి కోరాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. 152 మీటర్ల ఎత్తు కోసం పట్టుబట్టి కనీసం 150 మీటర్ల ఎత్తుకు మహారాష్ట్రను ఒప్పించాలని యోచిస్తోంది. తుమ్మిడిహెట్టి బ్యారేజీని 150 మీటర్ల ఎత్తుతో కట్టుకోవడానికి అనుమతి ఇప్పించాలని కోరుతూ ప్రధానమంత్రికి జూన్ 11న రాష్ట్ర

మిగతా 7వ పేజీలో...

మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో వేదికపై మంత్రి సురేఖ ఫొటో లేకుండా పెట్టిన ఫ్లెక్సీ

అధికారిక ఫ్లెక్సీలో కొండా సురేఖ ఫొటో ఔట్

7

శిలాఫలకాల్లోనూ లేని మంత్రి పేరు

మహబూబాబాద్ జిల్లాలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనల్లో పాల్గొనని కొండా సురేఖ

ఆమెను మంత్రివర్గం నుంచి తప్పించడం ఖాయమని రాజకీయ వర్గాల్లో చర్చ

ఢిల్లీలో మరో 'నిర్భయ' కాండ

కదులుతున్న బస్సులో ఇంటర్ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం

అఘాయిత్యానికి పాల్పడిన కండక్టర్, డ్రైవర్

తల్లి చీవాట్లతో అలిగి బంధువుల ఇంటికి బయల్దేరిన యూపీకి చెందిన విద్యార్థిని

గమ్యస్థానానికి ముందే బస్సు దిగిన బాలిక

మాయమాటలు నమ్మి మరో బస్సులోకి..

దాంట్లోనే దారుణం.. నిందితుల అరెస్టు

ఆగస్టు 4న ఘటన.. ఆలస్యంగా వెలుగులోకి

ఢిల్లీలో నర్సరీ చదివే చిన్నారిపై పాఠశాల బస్సు డ్రైవర్ లైంగికదాడి

8

తల్లిదండ్రుల మీద దాడి చేసి.. బాలికపై అత్యాచారం

8

నిందితుల కోసం గాలిస్తున్న పోలీసులు

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో దారుణం

నిందితుడు సనావుల్లా (ఫైల్)

చంపేసి.. ఆపై అత్యాచారం

వీడిన నర్సు హత్య కేసు మిస్టరీ

బిహార్ మెకానిక్ సనావుల్లానే హంతకుడు

ఒంటరిగా ఉండని రెక్కీ నిర్వహించి..

కిటికీలోంచి దూరి ఘాతుకం

తీవ్రంగా ప్రతిఘటించిన బాధితురాలు

ఆమె గొంతు నులిమి హత్య.. ఆపై లైంగికదాడి.. నిందితుడి అరెస్ట్

9

స్వగ్రామంలో నర్సు అంత్యక్రియలు

పాడెమోసిన ఎమ్మెల్యే ఆదినారాయణ

విదేశీ రోగుల కోసం 400 పడకలు

ఒక్కో టిమ్స్‌లో వంద.. నిమ్స్‌లో మరో వంద

ఇంటీరియర్ డిజైన్స్, ఇతర వసతుల ఏర్పాటు బాధ్యత టీజీఎంఎస్ఐడీసీకి..

మెడికల్ టూరిజంపై ప్రభుత్వం దృష్టి

జేసీఐ, ఎన్ఏబీఎల్ అక్రెడిటేషన్ల సాధన లక్ష్యం

హైదరాబాద్ వచ్చే మెడికల్ టూరిస్టులపై స్టడీ

హైదరాబాద్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): వైద్య చికిత్స కోసం రాష్ట్రానికి వచ్చే అంతర్జాతీయ రోగులను సర్కారీ దవాఖానాలకు వచ్చేలా ఆకర్షించేందుకు సర్కారు దృష్టి సారించింది. వారి కోసం హైదరాబాద్‌లో 400 పడకలను అందుబాటులోకి తీసుకురానుంది. సనత్ నగర్, అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్‌లలో ఒక్కోచోట వందేసి పడకలు, నిమ్స్ ఆస్పత్రిలో మరో 100 పడకలు ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం ఇప్పటికే ఉన్నతాధికారులతో కమిటీ వేసింది. ఫారిన్ మెడికల్ టూరిస్టులను ఆకర్షించాలంటే

మిగతా 12వ పేజీలో...

విదేశీ పర్యటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక ఇస్తున్న రామకృష్ణారావు, శాంతికుమారి, శ్రీధర్

ఫ్యూచర్ సిటీలో నార్త్ ఈస్టర్న్ వర్సిటీ క్యాంపస్

హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటుకు యూనివర్సిటీ ఆఫ్ లండన్ అంగీకారం

లండన్‌లో స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్, స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌తో సానుకూల చర్చలు.. స్వల్పకాలిక ప్రోగ్రాముల నిర్వహణకు 'హార్వర్డ్' ఓకే

యూకే, యూఎస్ పర్యటనల్లో కుదిరిన ఒప్పందాలపై ఉన్నతస్థాయి కమిటీ నివేదిక

సీఎం రేవంత్‌కు అందజేత.. అంతర్జాతీయ స్థాయి విద్యకు కేంద్రంగా హైదరాబాద్: సీఎం

హైదరాబాద్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): రాజధాని హైదరాబాద్‌ను భారతదేశంలోనే అతి పెద్ద గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధమైన కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలను.. భాగస్వామ్యాలు,

మిగతా 7వ పేజీలో...

వెలిగొండ సభలో కండువా తిప్పుతున్న చంద్రబాబు

'వెలిగొండ' ప్రారంభం

ప్రాజెక్టు తొలిదశను గంటావానిపల్లి వద్ద జాతికి అంకితం చేసిన ఏపీ సీఎం చంద్రబాబు

11

ఏపీ జలదోపిడీపై రేవంత్ మౌనం.. ద్రోహమే

కృష్ణా బోర్డు ప్రేక్షక పాత్ర పోషిస్తోంది: హరీశ్

ఎంపీలాడ్స్ నిధుల వ్యయంలో తెలుగు రాష్ట్రాల ఎంపీల వెనుకంజ

వచ్చిన నిధుల్లో 23 శాతమే ఖర్చు

2024 నుంచి తెలంగాణకు 394 కోట్లు.. వ్యయం 94 కోట్లు

91.3% మంది పనితీరు పేలవం

4.3% మంది పనులే చేయలేదు

ఏపీ ఎంపీలకు రూ.554 కోట్లు.. ఖర్చు రూ.127 కోట్లు

78.4% మంది పనితీరు పేలవం

13.5% మంది పనులే చేయలే

ఒక్కపైసా ఖర్చు చేయని కేంద్ర మంత్రి భూపతి రాజు, ఎంపీ అభిషేక్ సింఘ్వీ

8

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన

KAPIL GROUP

46 Years

Creating Value Cultivating Trust

Visit Us: www.kapilchits.com

కపిల్ చిట్స్

కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

కాంగ్రెస్, బీజేపీ.. ముట్టడీ!

పార్టీల కార్యాలయాలపై పరస్పరం దాడులు

9

బిహార్‌లో విద్యార్థులపై కాల్పుల ఘటనను నిరసిస్తూ బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించిన యూత్‌కాంగ్రెస్

ఆఫీసు ప్రధాన గేటుకు నలుపు రంగు పూసి నిరసన

కాంగ్రెస్ జెండాలను దహనం చేసిన బీజేపీ నేతలు

బీజేవైఎం నేతృత్వంలో గాంధీభవన్ ముట్టడికి యత్నం

కాంగ్రెస్ చర్యను నిరసిస్తూ నల్లగొండలో బీజేపీ ధర్నా

కాంగ్రెస్ నేతలది పిరికిపంద చర్య: రాంచందర్‌రావు

రాహుల్‌పై ఎఫ్ఐఆర్

కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారంటూ 'శ్రీరామ్‌సేన' సభ్యుడి ఫిర్యాదు

8

పలు అభియోగాలతో ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు

కేసులు నా ఛాతీపై పతకాల వంటివి: రాహుల్

ఖర్గేను అవమానించిందే గాంధీ కుటుంబం: బీజేపీ

పదేళ్ల దోపిడీ డబ్బును.. ఇప్పటికీ లెక్కపెడుతున్నారు

అడ్డగోలుగా అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్

కాంగ్రెస్ వైఫల్యాలను ఎందుకు ప్రశ్నించడంలేదు?

ప్రశాంత్‌రెడ్డికి నా ఉసురు తగులుతుంది

హరీశ్‌రావు, సంతోష్‌రావును క్షమిస్తానేమోగానీ.. నా తండ్రితో ఎడబాపిన ప్రశాంత్‌రెడ్డిని క్షమించను

ఏ తప్పూ చేయకున్నా పార్టీ నుంచి పంపించారు

నిజామాబాద్ సభలో కంటతడి పెట్టిన కవిత

నిజామాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బంగారు తెలంగాణ పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. అడ్డగోలుగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రక్షణసేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. పదేళ్లలో దోచుకున్న డబ్బులను ఆ పార్టీ నాయకులు ఇప్పటికీ లెక్కపెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రధాన ప్రతిపక్షంగా ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్ మౌనంగా ఎందుకు ఉందని ప్రశ్నించారు. అవినీతి కారణంగా కాంగ్రెస్‌తో ఆ పార్టీ మిలాఖత్ అయిందన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాంచజన్య సంకల్ప

మిగతా 12వ పేజీలో...

ఖరీఫ్ పంటలు గట్టెక్కేనా?

ప్రస్తుత వానాకాలం సీజన్‌లో మిగిలింది ఒకే నెల

గత 3 నెలల్లో రాష్ట్రంలో 17% లోటు వర్షపాతం

సెప్టెంబరులోనూ వానలు పడకపోతే కష్టమే

పడిపోనున్న వరి, పత్తి, మొక్కజొన్న దిగుబడి

ఇకపై వరి నాట్లు వేయొద్దని శాస్త్రవేత్తల సూచన

ఎల్‌నినోతో దేశవ్యాప్తంగా వరిసాగులో తగ్గుదల

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఎల్‌నినో ప్రభావంతో సరైన వర్షాలు పడకపోవటంతో రాష్ట్రంలో ఖరీఫ్ పంటలు గట్టెక్కుతాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆగస్టు నెలలో వర్షపాతం గణనీయంగా పడిపోవటంతో పంటలు ఆశించినంతగా ఎదగలేదు. చిరు జల్లులు ఊరిస్తున్నా జలాశయాల్లోకి వరదనీరు వచ్చే పరిస్థితులు కనిపించకపోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆగస్టులో రాష్ట్రంలో 38 శాతం లోటు వర్షపాతం నమోదైంది. మొత్తంగా ఈ వర్షాకాలంలో గడిచిన మూడు నెలల్లో 17 శాతం లోటు వర్షపాతం నమోదైంది. నైరుతి రుతుపవనాలకు జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలలే కీలకం. సెప్టెంబరులో సాధారణ వర్షపాతం 167.1 మి.మీ. ఇప్పటికే లోటు ఉండటంతో సెప్టెంబరులో సాధారణానికి మించి వర్షపాతం నమోదుకావాలి. అప్పుడే పంటలు గట్టెక్కుతాయని

మిగతా 12వ పేజీలో...

సెప్టెంబరులోనూ తక్కువ వర్షపాతమే

దేశంలోని ఎక్కువ ప్రాంతాల్లో సగటు కంటే తక్కువ వానలు

పంటల సాగు, తాగునీరు, జలవిద్యుత్తుపై ప్రభావం: ఐఎండీ

మహిళలు వేదికెక్కితే మహా వినాశనం!

- వారు ఇంటికే పరిమితం కావాలి
- ఖురాన్ కూడా ఇదే చెబుతోంది
- అందుకే ఇస్లాంలో 'పరదా' సంస్కృతి
- మత పెద్ద అబూబకర్ వ్యాఖ్యలు
- ఆ కాలం పోయింది.. తెలుసుకోండి
- కేరళం మహిళా నేతల ఆగ్రహం

8

మతాలన్నింటిలో ఇస్లాం పవిత్రమైనది

- కర్ణాటక మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు
- భగ్గుమన్న హిందూ సంఘాలు
- వెనక్కి తగ్గిన బసవరాజరాయరెడ్డి

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

వెనెజువెలాలో 65 బిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు తమ అధీనంలోకి వచ్చే ఒప్పందం కుదిరిందంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ శుక్రవారం ప్రకటించారు. ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద చమురు ఒప్పందంగా దీనిని అభివర్ణించారాయన. ఒక అర్ధరాత్రివేళ అమెరికన్ సైనికబలగాలు విమానాల్లో దిగి, వందలాదిమంది వెనెజువెలా భద్రతాదళాలను కాల్చిచంపి, ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురోను అపహరించుకుపోయి అమెరికా జైళ్ళలో కుక్కిన ఎనిమిది నెలల్లోనే ట్రంప్ అసలు లక్ష్యం నెరవేరడం మొదలైందన్నమాట.

అరవై ఐదు బిలియన్ బ్యారెళ్ళ చమురు నిల్వలున్న ఈ క్షేత్రాల పరిమాణం వెనెజువెలా మొత్తం చమురు క్షేత్రాల్లో ఐదోవంతు. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలున్న ఈ దేశంలోని క్షేత్రాలు పూర్తిగా అమెరికా నియంత్రణలోకి పోవడం ఇక ఎంతో దూరంలో లేదని అర్థం. అమెరికా సన్నిహితుడైన వెనెజువెలా వ్యాపారవేత్త అలెజాండ్రో బెటన్‌కోర్ట్ ఈ పదిహేడు క్షేత్రాల నుంచి తైలం తవ్వితీయబోతున్నారని, ఈ దెబ్బతో ఆయన కంపెనీ 'నార్త్ అమెరికన్ బ్లూ ఎనర్జీ పార్ట్‌నర్స్' ఆ దేశంలో రెండవ అతిపెద్ద ప్రైవేటు చమురు కంపెనీగా అవతరిస్తుందని ఒక ప్రముఖ ఆంగ్ల దినపత్రిక అంటోంది. ఈ భారీ చమురు ఒప్పందంలో పెంటగాన్‌కూ వాటా దక్కబోతున్నదని, దాని 'ఆఫీస్ ఆఫ్ స్ట్రాటజిక్ క్యాపిటల్' (ఓఎస్‌సీ) పెన్నీవారెంట్‌తో అంటే, దాదాపు సున్నా పెట్టుబడితో 35శాతం వాటాని, ఉత్పత్తికి వ్యయానికే ఐదోవంతు చమురునూ కొనుగోలు చేయగలిగే హక్కులను పొందబోతున్నట్టు ఆ పత్రిక విశ్లేషించింది. ఒక్క ముక్కలో చెప్పాలంటే, డోనాల్డ్ ట్రంప్ తన 200వ కార్యనిర్వాహక ఆదేశంలో 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్'గా నామకరణం చేసిన అమెరికా రక్షణశాఖ, తాను ఎనిమిది నెలల క్రితం చొరబడిన దేశంలో అతిపెద్ద చమురు క్షేత్రాలకు యజమానిగా అవతరించబోతున్నదని అర్థం.

పచ్చి దోపిడీ..!

వెనెజువెలాలో అమెరికా వీరవిధేయ తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగెజ్ ఈ ఒప్పదం గురించి ఏం చెబుతారో ఊహించడం కష్టం కాదు. వందబిలియన్ డాలర్ల పెట్టుబడులు, వేలాది ఉద్యోగాలతో దేశం కళకళలాడిపోతుందనీ, చమురు ఉత్పత్తి ద్విగుళం బహుళమై ఆర్థికవ్యవస్థ అద్భుతంగా తయారవుతుందన్నారు ఆమె. పూర్తి రహస్యంగా జరిగిన ఈ ఒప్పందం గురించి ట్రంప్ బయటకు చెప్పేవరకూ వెనెజువెలాలో ఎవరికీ తెలియదు. చమురు క్షేత్రాల కేటాయింపుల ద్వారా ప్రభుత్వానికి వచ్చే రాయల్టీ కూడా, వందేళ్ళక్రితం అమెరికా అనుకూల నియంత గోమేజ్ అమెరికన్ కంపెనీలనుంచి వసూలు చేసినదానికంటే ఎంతో తక్కువట. ఈ ఏడాది ఆరంభంనుంచి అమెరికా తరలించుకుపోయిన చమురుకు చెల్లించాల్సిన మొత్తాన్ని కూడా వెనెజువెలాకు ఇంకా ఇవ్వలేదట. మొన్న జూన్‌లో గత 125 ఏళ్ళలో ఎన్నడూ లేనంత భయంకరమైన భూకంపంతో వెనెజువెలా భారీగా నష్టపోయింది. వందలాదిమంది మరణించారు, నిరాశ్రయులైన వేలాది మంది ఇంకా టెంట్లలోనే జీవిస్తున్నారు. కేవలం రెండు నెలల్లో కుదిరిన ఈ ఒప్పందం ఆ దేశాన్ని ఆదుకోవడం కాక, దోచుకోవడం మీద అమెరికాకు ఉన్న శ్రద్ధను తెలియచెబుతోంది. అమెరికా పెట్టిన 'నార్కో టెర్రరిజం' కేసులతో బ్రూక్లిన్ జైల్లో ఉన్న మదురో భూకంపం సమయంలో తన ప్రజలకు సంఘీభావంగా విడుదల చేసిన ఫోటో ఒకటి, ఈ చమురు ఒప్పందం కుదిరిన మర్నాడే వెలుగుచూడటం చక్కగా అతికినట్టు సరిపోయింది.

ఇరాన్ యుద్ధంలో చేయి కాల్చుకొని, రేటింగ్ కూడా బాగా పడిపోయిన ట్రంప్ నవంబరులో మధ్యంతర ఎన్నికలు జరగబోతున్న తరుణంలో, ఈ ఒప్పందాన్ని ఆకాశానికి ఎత్తేస్తున్నారు. ఇప్పటికే వ్యూహాత్మక చమురు నిల్వలు వేగంగా ఖాళీ అవుతూ, కేవలం ఈ ఎనిమిది నెలల కాలంలోనే మూడోవంతు ఖర్చయిన నేపథ్యంలో, వెనెజువెలా చమురు మన ఖాళీ పీపాలను నింపుతుందని ట్రంప్ ప్రజలకు హామీ ఇస్తున్నారు. అమెరికన్ రిఫైనరీలకు కారుచవుక వెనెజువెలా చమురు వచ్చి చేరి, ఇంధన ధరలు విపరీతంగా తగ్గి జనానికి మేలు చేకూరుతుందని హామీ ఇస్తున్నారు. రష్యా చమురు కొనుగోలు చేస్తూ, ఉక్రెయిన్‌మీద పుతిన్ చేస్తున్న యుద్ధానికి ఇంధనం అందిస్తున్నారంటూ భారత్ సహా పలుదేశాల మీద ట్రంప్ వీరంగం వేస్తూ ఆంక్షలూ సుంకాలతో వాటికి ఆర్థికంగా ఊపిరాడకుండా చేస్తున్నారు. తానుమాత్రం వెనెజువెలా చమురుతో ఇరాన్, రష్యాల మీద యుద్ధానికి ఏ అడ్డంకులూ రాకుండా చూసుకుంటున్నారు.

హిమాలయ 'సునామీ'కి బాధ్యులెవరు?

నేపాల్‌ను విషాదసీమగా మార్చివేసిన మహా విపత్తు అది. హిమాలయ మంచుకొండల మీది హిమనీనదాలు కరిగిపోయాయి. నిటారుకొండలు తమ గర్వాన్ని వీడి కూలిపోయాయి. నదులు వరద జలాలతో పోటెత్తాయి. అనూహ్యమైన జలప్రళయమది. హిమాలయ ప్రాంతాల్లో సంభవించిన ఈ విపత్తు అసాధారణమైనది. విపత్తు దృశ్యాలు భయానకమైనవి. దశాబ్దానికి పైగా అంతర్జాతీయ వాతావరణ విధానంపై కృషి చేస్తున్న నేపాలీ పౌరుడిగా నేను ఈ విపత్తుకు తీవ్రంగా కలత చెందాను. ఆవేదనకు మించిన ఆగ్రహం నన్ను కుదిపివేసింది. ఇటువంటి ప్రళయం విరుచుకుపడవచ్చని శాస్త్రవేత్తలు అనేక సంవత్సరాలుగా హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రపంచ వాతావరణ కార్యాచరణలో జాప్యమే ఈ జల ప్రళయం, సందేహం లేదు. హరితగృహ వాయు ఉద్గారాలను తగ్గించి, భూ తాపాన్ని పరిమితం చేయడమే లక్ష్యంగా ఉన్న ప్రపంచ వాతావరణ కార్యాచరణ విషయంలో ప్రపంచ దేశాల ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరిస్తే ఇటువంటి ప్రళయం జరిగేదేనా? ఆగస్టు 26న మంచు, నీరు, బండరాళ్లు, బురదతో కూడిన రాకాసివరద అశేష ప్రజలను కకావికలు చేసింది. లక్షలాది గృహాలను ధ్వంసం చేసింది, మార్కెట్లు, వంతెనలు, రోడ్లు రూపు లేకుండా పోయాయి. ఇటు నేపాల్‌లోను, అటు టిబెట్‌లోను విద్యుదుత్పాదన కేంద్రాలు కొట్టుకుపోయాయి. వందలాది మంది మరణించగా, జాడలేకుండా పోయినవారు వేల సంఖ్యలో ఉన్నారు. అనూహ్య వేగంతో ఈ విధ్వంసం చోటుచేసుకున్నది. పర్వతాగ్రాలపై మొదలైన విపత్తు క్షణాల్లో దిగువ ప్రాంతాలకు వ్యాపించింది. ఈ విపత్తు ఒక వాస్తవాన్ని స్పష్టంగా ఎత్తిచూపింది: నేపాల్‌కు మరింత బలమైన ముందస్తు విపత్తు హెచ్చరిక వ్యవస్థలు, హిమనీనదాల, అస్థిర కొండవాలుల నిరంతర మెరుగైన పర్యవేక్షణ, నేపాల్, టిబెట్‌లో ఉమ్మడి జల వనరుల పరివాహక ప్రాంతాలు ఉన్నందున ఈ రెండు హిమాలయ ప్రాంతాల మధ్య సరిహద్దు సమాచార మార్పిడి, మరీ ముఖ్యంగా ప్రాకృతిక విపత్తుల సన్నద్ధతలో భారీ ఎత్తున నిధుల వినియోగం అత్యవసరం.

నేపాల్‌లో మెరుపు వరదలు ఒక మౌలిక వాస్తవాన్ని బహిర్గతం చేశాయి: సమస్య ముందస్తు హెచ్చరికల వ్యవస్థ లేకపోవడం కాదు; వాతావరణ సంక్షోభం సృష్టిస్తున్న ప్రమాదాలు ఊహింపదగిన విపత్తులకు భిన్నంగా ఉంటున్నాయి; ఫలితంగా హెచ్చరిక వ్యవస్థలు ఆ అనూహ్య అపాయాల సంభవాన్ని గ్రహించలేకపోతున్నాయి. హిమాలయ పర్వతాల పరివేష్టిత భోటేకోశి నదీ తీరస్థ ప్రాంతాలను ముంచివేసిన వరదే అందుకొక ఉదాహరణ. బురద, కొండరాళ్లతో ఆకస్మికంగా విరుచుకుపడిన ఆ వరద నది ఎగువ ప్రాంతంలోని హైడ్రాలాజికల్ కేంద్రాలను, నీటి మట్టాల పెరుగుదలను కనిపెట్టి హెచ్చరికలను జారీ చేయక ముందే ధ్వంసం చేసింది. క్రమంగా పెరిగే నీటి మట్టాల పెరుగుదలను కనిపెట్టేందుకు ఆ హెచ్చరిక వ్యవస్థను రూపొందించారు. అయితే ఆగస్టు 26న సంభవించిన రాకాసి వరద ఆ హెచ్చరిక వ్యవస్థను ముందుగానే సమూలంగా ధ్వంసం చేసింది. ఇదెలా జరిగింది? శాస్త్రవేత్తల ప్రాథమిక అంచనా ప్రకారం, ఒక భారీ హిమనీనదం కూలిపోవడం కారణంగా ఇది సంభవించింది. పర్వతాల పై భాగంలో జరిగిన ఈ సంఘటన దిగువ ప్రాంతాలలో హింసాత్మక వరదకు దారితీసింది. ఈ క్రమం తీరుతెన్నులను కచ్చితంగా నిర్ధారించేందుకు ఇంకా అధ్యయనాలు జరుగుతున్నాయి. అంతిమంగా శాస్త్రవేత్తల వివరణ ఏమైనప్పటికీ వేడెక్కిన పర్వత ప్రాంతాలలో ప్రమాదాలు ఎంత త్వరితంగా మహా విపత్తులుగా పరిణమిస్తాయనేదానికి ఈ సంఘటనే తిరుగులేని నిదర్శనం. స్పష్టంగా చెప్పాలంటే విపత్తును పసిగట్టడానికి ఉద్దేశించిన సాధనాలే దానివల్ల పనిచేయకుండా పోయాయి. ఈ వ్యత్యాసం చాలా ముఖ్యమైనది. గతంలో సంభవించిన వరదలను బట్టి రూపొందించిన ముందస్తు హెచ్చరిక వ్యవస్థ భవిష్యత్తులో తీవ్రమైన విపత్తుల ముందు సరిపోనిదిగా మిగలవచ్చు. అంత మాత్రాన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు నిష్ప్రయోజనకరమని భావించనవసరం లేదు. అయితే వాటి పరిమితులను మనం గుర్తించాలి, అంగీకరించాలి.

వాతావరణ అనుసరణ (వాతావరణ మార్పు, దాని ప్రభావాలకు అనుగుణంగా నష్టాన్ని తగ్గించడానికి సర్దుబాటు చేసుకునే ప్రక్రియ)కూ పరిమితులున్నాయి. మౌలిక సదుపాయాలను పటిష్ఠపరచుకోవడం, విపత్తులనెదుర్కొనే సంసిద్ధతను మెరుగుపరచుకోవడం, జీవనాధారాలకు రక్షణ కల్పించడం మొదలైన చర్యలతో అటువంటి సర్దుబాటుకు నేపాల్ చాలా సంవత్సరాలుగా చురుగ్గా ప్రయత్నిస్తున్నది. అయితే వాతావరణ సంక్షోభానికి చారిత్రకంగా బాధ్యత ఉన్న పారిశ్రామిక సంపన్న దేశాల నుంచి నేపాల్‌కు తగు ఆర్థిక సహాయం లభించనే లేదు. తీవ్రమవుతున్న వాతావరణ ప్రమాదాలను, వినాశనకర వరదలను ఎదుర్కోవడానికి నేపాల్‌కు అంతర్జాతీయ సహకారం అత్యవసరం. ఎందుకంటే హిమాలయ ప్రాంతాల్లో సంభవించే ప్రాకృతిక విపత్తులు జాతీయ సరిహద్దులకు ఆవల ఉద్భవిస్తాయి. కనుక సంబంధిత దేశాల మధ్య సహకారం, సకాలంలో సమాచార మార్పిడి ఉండి తీరాలి.

నేపాల్ ప్రాంతపు హిమాలయాలు వేగంగా మారుతున్నాయి. హిమనీనదాలు క్షీణిస్తున్నాయి. భూతాపం హిమాలయ ప్రాంతాల సుస్థిర పరిస్థితులను వేగంగా మార్చివేస్తోంది. ఈ సంక్షోభ పరిస్థితులు మరింత తీవ్రతరం కాకుండా నివారించడమే మొదటిపని కావాలి. దశాబ్దాలుగా శిలాజ ఇంధనాల ఆధారిత అభివృద్ధి నుంచి అత్యధికంగా ప్రయోజనం పొందిన పారిశ్రామిక సంపన్న దేశాలకు కాలుష్యకారక ఉద్గారాలను వేగంగా తగ్గించాల్సిన ప్రత్యేక బాధ్యత ఉంది. ఆ బాధ్యతను సమర్థంగా నిర్వహించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు, సాంకేతికతలు ఆ దేశాలకు సమృద్ధిగా ఉన్నాయి. శిలాజ ఇంధనాల నుంచి పునరుత్పాదక ఇంధనాల వినియోగానికి వారు శీఘ్రగతిన పరివర్తన చెంది తీరాలి. అది ఆవశ్యక న్యాయబద్ధమైన మార్పు. అయితే సంపన్న దేశాలు ఈ మార్పు దిశగా ప్రస్థానించడం లేదన్నది ఒక కఠోర సత్యం.

> **కాలుష్యకారక వాయువుల ఉద్గారాలలో నేపాల్ వాటా ఎప్పుడూ 0.1 శాతం కంటే తక్కువే. అయినప్పటికీ తాను సృష్టించని వాతావరణ సంక్షోభానికి ఆ దేశం అధికమూల్యం చెల్లిస్తోంది. ఇటీవలి మహావిపత్తులో సంభవించిన అపారనష్టం నుంచి కోలుకునేందుకు పెద్ద ఎత్తున రుణాలు తీసుకోవలసిన పరిస్థితిని నేపాల్‌కు కల్పించకూడదు. ఇది సంపన్న దేశాల నైతిక బాధ్యత.**

ఈ పరిస్థితుల నుంచి నేపాల్ విధిగా ఒక పాఠాన్ని నేర్చుకోవాలి. వాతావరణ సంక్షోభానికి కారణమైన ఆర్థికాభివృద్ధి నమూనాను అనుకరించకూడదు. ఒక భిన్నమైన వ్యవస్థను నిర్మించుకునే అవకాశం తనకు ఉందనే వాస్తవాన్ని నేపాల్ గుర్తించాలి. అభివృద్ధి పేరిట సహజ వనరులను విచక్షణారహితంగా ఉపయోగించుకోవడాన్ని నిలిపివేయాలి. ప్రజల జీవనోపాధులకు, పర్యావరణ సమతౌల్యతకు ప్రాధాన్యమిచ్చే ఆర్థిక వ్యవస్థను నిర్మించుకోవాలి. కాలుష్యకారక వాయువుల ఉద్గారాలలో నేపాల్ వాటా చారిత్రకంగా ఎప్పుడూ 0.1శాతం కంటే తక్కువగా ఉంటోంది. నేపాల్ తలసరి ఉద్గారాలు ప్రపంచంలోనే చాలా తక్కువ. అయినప్పటికీ తాను సృష్టించని, వాతావరణ సంక్షోభానికి ఆ దేశం అధిక మూల్యం చెల్లిస్తోంది. ఇది న్యాయవిరుద్ధం కాదూ? వాతావరణ మార్పుల ఫలితంగా అనివార్యమవుతున్న ఆర్థిక, ఆర్థికేతర నష్టాల నుంచి కోలుకునేందుకు నష్టపరిహార సహాయం అందించాలని నేపాల్, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలు పదే పదే డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవలి మహా విపత్తులో సంభవించిన అపార నష్టం నుంచి కోలుకునేందుకు విధిగా పెద్ద ఎత్తున రుణాలు తీసుకోవల్సిన పరిస్థితిని నేపాల్‌కు కల్పించకూడదు. ఇది సంపన్న దేశాల నైతిక బాధ్యత. ఇప్పటికే అందిస్తున్న అధికారిక అభివృద్ధి సహాయానికి అదనంగా నష్ట పరిహార ఆర్థిక సహాయాన్ని అందించాలి. ఈ అదనపు సహాయాన్ని సులభ షరతులపై ఉదారపూర్వకంగా అందించాలి. సంపన్న దేశాలు ప్రస్తుతం తాము ఉపయోగించుకుంటున్న శిలాజ ఇంధనాల పరిమాణాన్ని యథావిధిగా కొనసాగించిన పక్షంలో, నేపాల్ మొదలైన అభివృద్ధి చెందుతున్న దేశాలకు అవి ఎంత అధిక మొత్తంలో నష్టపరిహార సహాయం అందించినా ప్రయోజనం ఉండదు.

భోటేకోశి నదీ తీరస్థ ప్రాంతాల ప్రజలు హిమాలయాలు వేడెక్కడాన్ని కోరుకోలేదు. మంచు పర్వతాలు వేడెక్కడానికి కారణమైన శిలాజ ఇంధన ఆర్థిక వ్యవస్థను కూడా వారు ఎంచుకోలేదు. తగినంత ఆర్థిక, సాంకేతికత మద్దతు లభిస్తే పరిస్థితులకు అనుగుణంగా మారి తమ భవిష్యత్తును పదిలం చేసుకోగలరు. హిమనీనదాలు కరగడాన్ని నివారించలేకపోయినప్పటికీ అంతర్జాతీయ ఆర్థిక సహకారం, అధునాతన సాంకేతికతల తోడ్పాటుతో వాతావరణ విపత్తులను ముందుగానే పసిగట్టి, వాటి నుంచి సురక్షితంగా లేదా సాధ్యమైనంత తక్కువ నష్టంతో బయటపడగలరు. నష్టపరిహార సహాయం అనేది దాతృత్వం కాదు. తాము చేయని అపరాధానికి భారీగా నష్టపోయిన ప్రజల శ్రేయస్సు పట్ల తమ బాధ్యతగా ఆ సహాయాన్ని పారిశ్రామిక సంపన్న దేశాలు అందించాలి.

■ సునీల్ ఆచార్య
అంతర్జాతీయ వాతావరణ విధాన నిపుణుడు
(ది గార్డియన్)

ఏడుపదుల ఎల్ఐసీ.. ఎదురులేని ప్రస్థానం!

దేశీయ పొదుపును ప్రోత్సహించడం, ప్రజల పొదుపునకు భద్రత కల్పించడం, ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని సామాజిక బాధ్యతగా అందించడం వంటి లక్ష్యాలతో స్వాతంత్ర్యానంతరం ఎల్ఐసీ ఏర్పాటైంది. ప్రభుత్వ తరఫున సార్వభౌమ హామీ కల్పిస్తూ, ప్రీమియం రూపంలో ప్రజల పొదుపును సమీకరించడం, ప్రైవేటు వ్యక్తుల మోసాల బారి నుంచి ప్రజల సొమ్మును పరిరక్షించడం ద్వారా ఆర్థిక రంగంలో ఎల్ఐసీ ఒక ప్రధాన మైలురాయిగా నిలిచింది.

సెప్టెంబర్ 1వ తేదీన 70వ సంస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఇన్సూరెన్స్ దిగ్గజం.. ప్రభుత్వరంగ 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' దేశానికే గర్వకారణం. ఎల్ఐసీ సంస్థాపక దినోత్సవం సందర్భంగా, దేశ ఆర్థిక రంగంలో ఈ సంస్థ నిర్వహించిన కీలకపాత్రను మననం చేసుకోవడం ముదావహం.

ప్రజల వద్ద నుంచి 245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు ప్రీమియం రూపంలో వసూలు చేసిన మొత్తాలను తమ సొంత ప్రయోజనాలకు వాడుకుంటూ పాలసీదారులను మోసం చేస్తున్న నేపథ్యంలో అన్ని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను కలిపి భారతీయ జీవిత బీమా వ్యాపారాన్ని నాడు జాతీయం చేశారు. ఏ లక్ష్యాలతో అయితే భారతీయ జీవిత బీమా వ్యాపారాన్ని జాతీయం చేసి 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా'గా ఏర్పాటు చేశారో... ఆ జాతీయాకరణ లక్ష్యాలను సాధించటంలో ఎల్ఐసీ కృతకృత్యమైంది.

సెప్టెంబర్ 1, 1956న పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పడిన ఎల్ఐసీ.. గత డెబ్బై ఏళ్లుగా దేశీయ ఆర్థిక రంగానికి వెన్నెముకగా నిలుస్తోంది. ఆర్థికరంగ అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయలను పెట్టుబడులుగా ఉంచింది. ఎల్ఐసీ మొత్తం పెట్టుబడులలో 82శాతం గవర్నమెంట్ సెక్యూరిటీలుగా, దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిర్దేశించినవే.

1956లో కేవలం 5 కోట్ల పెట్టుబడితో ప్రారంభమై.. 2011లో 'ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ' నియమాల ప్రకారం 100 కోట్లు పెట్టుబడిగా మార్చుకుంది. 'ప్రజల సొమ్ము ప్రజల శ్రేయస్సుకే' అనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం దేశవ్యాప్తంగా 14.57 లక్షల మంది ఏజెంట్స్‌తో పటిష్ఠమైన మార్కెటింగ్ నెట్‌వర్క్‌తో వివిధ స్థాయిలలో 3,836 ప్రాంతాలకు తన కార్యాలయాలను విస్తరింపజేసింది. 25 కోట్లకు పైగా వ్యక్తిగత పాలసీదారులను, 10 కోట్లకు పైగా గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీదారులను కలిగి ఉంది.

సెబీ నిబంధనల ప్రకారం, 10 శాతం పబ్లిక్ షేర్ హోల్డింగ్ కలిగి ఉండాలనే సాకు చూపి, 'ఆఫర్ ఫర్ సేల్' (ఓఎఫ్ఎస్) పేరుతో, ఎల్ఐసీ 1:1 బోనస్ షేర్లను జారీ చేసిన అనంతరం మరొక 6.5శాతం ప్రభుత్వ వాటాను ఉపసంహరించారు. ఈ ఓఎఫ్ఎస్ 3.32 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యి.. 31,552 కోట్లు ప్రభుత్వ ఖజానాలో జమయ్యాయి. ఎల్ఐసీపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని ప్రభుత్వం అమ్ముకోవడం సర్వత్రా విమర్శలకు దారితీసింది.

ప్రతికూల స్టాక్ మార్కెట్ పరిణామాల నేపథ్యంలో ఎల్ఐసీ షేర్లు, విలువ తగ్గి డిస్కౌంట్‌తో ట్రేడై మదుపరులను నిరుత్సాహపరిచిన పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ఇది మొత్తం స్టాక్ మార్కెట్ ట్రెండ్‌లో భాగంగా జరిగిన పరిణామమైనప్పటికీ ఈ ప్రక్రియ ఎల్ఐసీ ప్రతిష్ఠకు భంగం కలిగించింది. ఎల్ఐసీ షేరుకు స్టాక్ మార్కెట్‌లో ఉన్న విలువ కన్నా, ఆ సంస్థ అంతర్గత విలువ అనేక రెట్లు అధికమనేది అంగీకరించాల్సిన అంశం. ఎల్ఐసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ 63.7 బిలియన్ డాలర్లుగా నమోదుచేసి, దేశంలోని అత్యధిక క్యాపిటలైజేషన్ కలిగిన కంపెనీల జాబితాలో పదో స్థానంలో నిలిచింది.

స్టాక్ మార్కెట్‌లో ఎల్ఐసీ షేరు విలువ తీరుకు, వాస్తవ ఎల్ఐసీ వ్యాపార పనితీరుకు అంతరం ఉంది. ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలతో పోల్చినపుడు ఈ సంస్థ పనితీరు మెరుగ్గా ఉంది. ఎల్ఐసీ నిర్మాణశైలి షేర్ విలువ లాభాలకన్నా, సమాజ శ్రేయస్సుకు సంబంధించిన అంశాలతో ముడిపడి ఉంటుంది.

కేవలం నష్టాలలో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ, వాటాల ఉపసంహరణ చేస్తామని పేర్కొనే ప్రభుత్వం, దీనికి భిన్నంగా ప్రతిష్ఠాత్మకమైన ఫార్చ్యూన్-500 కంపెనీల జాబితాలో నిలిచి దేశానికే వన్నెతెచ్చిన ప్రభుత్వరంగ ఆర్థిక సంస్థ ఎల్ఐసీ వాటాలను అమ్ముకుని బడ్జెట్ లోటును పూడ్చుకోవాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవడాన్ని పౌర సమాజం హర్షించదు.

2047 నాటికి ప్రతి ఒక్కరికీ ఇన్సూరెన్స్‌ను అందించాలన్న లక్ష్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన ప్రస్తుత తరుణంలో, ఆదాయ అంతరాలను తగ్గిస్తూ, ప్రజలకు సామాజిక భద్రతను కల్పిస్తూ, రాజ్యాంగ పీఠిక ప్రబోధించిన సమానత్వం, సార్వభౌమత్వం అనే కీలక అంశాలే ప్రాతిపదికగా, అద్భుత పనితీరుతో అంతర్జాతీయ గుర్తింపు పొందిన, దేశ ఆర్థిక వ్యవస్థకు అమృత తుల్యమైన ఎల్ఐసీ వంటి ప్రభుత్వరంగ ఆర్థిక సంస్థను డిజిన్వెస్ట్‌మెంట్ పేరుతో ప్రభుత్వ వాటాలను అమ్ముకోవడం ప్రజామోదయోగ్యం కాదు.

● జి. కిశోర్‌కుమార్
జాయింట్ సెక్రటరీ, SCZIEF

జెన్‌జీ ఉద్యమాన్ని నీరుగార్చలేరు!

ఈ దేశంలో జరుగుతున్న జెన్‌జీ ఉద్యమానికి లేని ఉద్దేశ్యాలను, లక్ష్యాలను ఆపాదించి విద్యార్థుల న్యాయమైన అసంతృప్తిని డీలెజిటిమైజ్ చేయడానికి ఒక విఫల ప్రయత్నం చేశారు వ్యాసకర్త అరవిందరావు (20 ఆగస్టు 2026న ఆంధ్రజ్యోతిలో తాను రాసిన వ్యాసంలో). ఉద్యమం వెనుక బుద్ధిజీవులున్నారని, 'దేశాన్ని బలహీనపరచడం, అంతర్గతంగా విచ్ఛిన్నం చేయడమే' వారి ఎజెండా అని రాశారు. ప్రధాని మోదీ 'దిమాగీ నక్సల్స్'కు ఇది నిర్వచనం, కొనసాగింపు. అంతేగాక 'రాజకీయ పార్టీలు విద్యార్థుల వీపులపై స్వారీ చేసి ప్రభుత్వాన్ని దించాలని ఆశపడుతున్నాయి' అన్నారు. ఈ వాదనల నిరూపణకు చైనాను ఉదహరించారు. ఇంకా అన్యాయంగా, అసందర్భంగా దీనికి పూర్తి వ్యతిరేకమైన బెర్నార్డ్ షాను వాడారు.

పేపర్ లీక్‌లు, పరీక్ష మోసాలు పరిశీలిస్తే.. 2005–2026 మధ్యకాలంలో 21 రాష్ట్రాలలో 220 సంఘటనలు నమోదయ్యాయి. ఇందులో 2015కు ముందు 72 కేసులు నమోదు కాగా, 2015 తర్వాత 148 కేసులు నమోదయ్యాయి. ఈ ఘటనలు అన్ని ప్రభుత్వాల హయాంలలోనూ జరిగాయి. కానీ బీజేపీ, దాని మిత్రపక్షాల పాలనలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. మొత్తం 220 కేసులలో ఎన్డీఏ పాలనలో 128 కేసులు (58శాతం), కాంగ్రెస్, దాని మిత్రపక్షాల పాలనలో 55 కేసులు (25 శాతం) నమోదయ్యాయి. 2015 తర్వాత బీజేపీ వాటా ఇంకా పెరిగింది. నమోదైన 148 కేసులలో 99 కేసులు (67 శాతం) ఎన్డీఏ పాలనలోనే చోటుచేసుకున్నాయి.

'పేపర్ లీక్‌లు కావడం కాంగ్రెస్ హయాంలో అతి సాధారణమైన విషయం' అని వ్యాసకర్త వ్యాఖ్యానించారు. కానీ గణాంకాలు దానికి వ్యతిరేకంగా ఉన్నాయి. 2015కు ముందు నమోదైన కేసుల్లో కేవలం 12 కేసుల్లోనే సీబీఐ శిక్ష వేయించగలిగింది. కానీ, 2015 తర్వాత 148 కేసులలో కేవలం ఒక్క కేసులోనే నేరం రుజువై శిక్ష పడింది. అది కూడా చండీగఢ్‌లోనే. సీబీఐకి 2015 తర్వాత కనీసం 17 కేసులు దర్యాప్తునకు అప్పగించారు. అందులో శిక్ష నమోదు రికార్డు సున్నా! అదే సమయంలో 11 కేసులలో ఈడీ పనితీరు శూన్యం. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనం కుప్పకూలిపోయింది. అంచెల కుల సమాజంలో పరీక్ష వ్యవస్థలకు ఉండే సమానత్వ సామర్థ్యం దెబ్బతిని, సాధికారతే ప్రశ్నార్థకం అయింది.

యూజీసీ నెట్–2024 పేపర్ లీక్ ఘటనలో నేను కూడా బాధితుడినే. ఈ ఏడాది కూడా ప్రశ్న పత్రంలో అక్షరదోషాల వల్ల మూడు పేపర్లను రద్దు చేశారు. ఇంతటి తీవ్ర సంక్షోభానికి సమాధానం అడగవలిసిన వ్యవస్థలు ఈ దేశ విద్యార్థులకు నిరాశను మిగల్చడమే కాక 'బొద్దింకలు' అని అవమానపరిచాయి. దిగజారిన రాజ్యాంగ, ప్రజాస్వామిక విలువలను, జవాబుదారీతనాన్ని తట్టి లేపి, తిరిగి తన న్యాయమైన స్థానంలో పునరుద్ధరించడం కోసమే ఈ ఉద్యమం. ఎంత దాడి జరిగినా విద్యార్థి ఉద్యమం మాత్రం సమాజాన్ని మానవీకరించే దిశగా, వ్యవస్థలను ప్రజాస్వామీకరించి కాపాడుకునే దిశగానే సాగుతుంది.

○ పి. ఆనంద్
పీహెచ్‌డీ విద్యార్థి, పుదుచ్చేరి

వెయ్యి రోజుల ప్రజాపాలన!

తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఆశయాలు, ఆత్మగౌరవాన్ని పాలనకు కేంద్రబిందువుగా చేసుకుని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ వెయ్యి రోజులు కేవలం క్యాలెండర్లో గడిచిన రోజులు కావు. తెలంగాణ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిన నిర్ణయాల కాలం.

యువతకు ఉద్యోగాలు, రైతుకు భరోసా, మహిళలకు ఆర్థిక స్వావలంబన, పేదలకు గౌరవప్రదమైన జీవనం, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు– ఇవన్నీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది గంటల్లోనే అమలు చేసిన మహాలక్ష్మి పథకం ఇందుకు నిదర్శనం.

ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా కోట్లాది మంది మహిళలకు ఆర్థిక ఉపశమనం లభించింది. ఇప్పటి వరకు 345 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు జరిగి, మహిళలు సుమారు రూ.12,075 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకున్నారు. ఈ పథకం విజయవంతం కావడంతో పెరిగిన ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ ఆర్టీసీని బలోపేతం చేయడంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. కొత్త బస్సుల కొనుగోలు, ఆధునిక బస్ స్టేషన్ల నిర్మాణం, కొత్త డిపోల ఏర్పాటు, ఉద్యోగ నియామకాలు, ఉద్యోగుల సంక్షేమం వంటి అనేక చర్యలతో ఆర్టీసీని ప్రజలకు నమ్మకమైన ప్రజా రవాణా సంస్థగా తీర్చిదిద్దింది. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమంలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. 2013 నుంచి పెండింగులో ఉన్న రూ.280కోట్ల బాండ్లను క్లియర్ చేయడం; 2017, 2021 పే స్కేల్ సమస్యలను పరిష్కరించడం; 11వ పీఆర్సీ అమలు; పెండింగులో ఉన్న డీఏల విడుదల; పీఎఫ్, సీసీఎస్ బకాయిల తగ్గింపు వంటి చర్యలు ఉద్యోగుల్లో నూతన విశ్వాసాన్ని నింపాయి.

> **వెయ్యి రోజుల ప్రజాపాలన ఒక మైలురాయి మాత్రమే. తెలంగాణను మరింత బలమైన, సమానత్వంతో కూడిన, పెట్టుబడులకు అనుకూలమైన, ఉపాధి అవకాశాలు కలిగిన, పర్యావరణహితమైన, ప్రపంచస్థాయి రాష్ట్రంగా తీర్చిదిద్దే ప్రయాణంలో ఇది ఒక కీలక దశ.**

తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు రైతు వెన్నెముక. ప్రజా ప్రభుత్వం రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసి 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలను రుణభారం నుంచి విముక్తి చేసింది. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లకు పైగా పెట్టుబడి సాయం అందించింది. సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్, ఉచిత విద్యుత్, రైతు బీమా, పంట నష్ట పరిహారం వంటి కార్యక్రమాలతో రైతుకు ప్రభుత్వం అండగా నిలిచింది. ధాన్యం కొనుగోళ్లలోనూ తెలంగాణ కొత్త రికార్డులు సృష్టించింది.

సంక్షేమం అంటే కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు; ఒక కుటుంబానికి విద్యుత్ భారం తగ్గించడం, వంటగ్యాస్ ఖర్చును తగ్గించడం, నాణ్యమైన బియ్యం అందించడం, ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించడం– ఇవన్నీ కుటుంబ జీవన ప్రమాణాలను మెరుగుపరిచే చర్యలే. ప్రభుత్వం గృహజ్యోతి ద్వారా 53 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చింది. దాదాపు 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ అందుతోంది. 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులను జారీ చేసి, మరింత మందిని ఆహార భద్రత పరిధిలోకి తీసుకువచ్చింది. రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్నబియ్యం అందించే కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు సొంత ఇంటి కలను నిజం చేసే దిశగా అడుగులు వేస్తున్నది.

మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములుగా చేసేందుకు స్వయం సహాయక సంఘాలకు భారీగా బ్యాంకు లింకేజీ కల్పించడం; వడ్డీ రాయితీలు ఇవ్వడం; పాఠశాల యూనిఫాంలు, చీరల తయారీ, పెట్రోల్ బంకుల నిర్వహణ, ఆర్టీసీ బస్సుల యాజమాన్యం వంటి కొత్త ఆదాయ మార్గాలను ప్రభుత్వం కల్పించింది.

సామాజిక న్యాయం కోసం రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పూర్తి చేసింది ప్రజాప్రభుత్వం. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభ ఆమోదించి కేంద్రానికి పంపింది. ఎస్సీ ఉపకులాల వర్గీకరణను అమలు చేయడం ద్వారా సామాజిక న్యాయంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమానికి రాష్ట్ర మొత్తం వ్యయంలో గణనీయమైన వాటాను కేటాయిస్తున్నది.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించడం, కొత్త రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయడం, ఉపాధ్యాయ నియామకాలను చేపట్టడం ద్వారా విద్యారంగంలో సమగ్ర మార్పులకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మెగా డీఎస్సీ ద్వారా 10,006 మంది ఉపాధ్యాయుల నియామకం జరిగింది.

యువత ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా 72 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టింది ప్రభుత్వం. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా కొత్త అవకాశాలను కల్పిస్తున్నది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, టాస్క్, టీ-హబ్, టీ-వర్క్స్, వీ-హబ్ వంటి సంస్థల ద్వారా వేలాది మంది యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ అందుతోంది.

తెలంగాణను పెట్టుబడుల అనుకూల రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పారిశ్రామిక విధానాల్లో సంస్కరణలు చేపట్టింది. టీజీ-ఐపాస్ ద్వారా వేలాది పారిశ్రామిక యూనిట్లకు అనుమతులు ఇచ్చి భారీ పెట్టుబడులకు మార్గం సుగమం చేసింది. లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ వంటి భవిష్యత్ రంగాల్లో తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నది.

ప్రజా ప్రభుత్వం కేవలం ప్రస్తుత సమస్యలకు పరిష్కారాలు చూపడం మాత్రమే కాదు; వచ్చే తరాల తెలంగాణను నిర్మించేందుకు దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించింది. తెలంగాణ రైజింగ్–2047లో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నది.

వెయ్యి రోజుల ప్రజాపాలన ఒక మైలురాయి మాత్రమే. తెలంగాణను మరింత బలమైన, సమానత్వంతో కూడిన, పెట్టుబడులకు అనుకూలమైన, ఉపాధి అవకాశాలు కలిగిన, పర్యావరణహితమైన, ప్రపంచస్థాయి రాష్ట్రంగా తీర్చిదిద్దే ప్రయాణంలో ఇది ఒక కీలక దశ. రైతు ముఖంలో చిరునవ్వు, మహిళ చేతిలో ఆర్థిక స్వావలంబన, యువతకు ఉద్యోగం, విద్యార్థికి నాణ్యమైన విద్య, పేదవాడికి సొంత ఇల్లు, ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత, ప్రతి ప్రాంతానికి అభివృద్ధి – ఇదే ప్రజా పాలన లక్ష్యం.



● పొన్నం ప్రభాకర్
రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి

సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వేదికపై మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచందర్‌నాయక్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి

గులాబీ పోరుబాట

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలపై ప్రజాక్షేత్రంలోకి బీఆర్ఎస్

- నేటి నుంచి 8వ తేదీ వరకు ఉద్యమ కార్యాచరణ
- ఆరు గ్యారెంటీల అమలుపై రైతు, మహిళ, దివ్యాంగుల సదస్సులు
- యువత, విద్యార్థులతో ర్యాలీలు, ప్రజావాణిలో ప్రభుత్వంపై ఫిర్యాదులు
- ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రజల్లోకి వెళ్లేలా బీఆర్ఎస్ ప్రణాళిక
- నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల నేతృత్వంలో ఉద్యమబాట
- పూర్వవైభవం కోసం గులాబీల ఆరాటం

■ ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో వైఫల్యాలపై సమరశంఖం పూరించేందుకు బీఆర్ఎస్ సన్నద్ధమవుతోంది. మంగళవారం నుంచి 8వ తేదీ వరకు మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో వివిధ రూపాల్లో నిరసనలు, ఆందోళనలతో పాటు రైతు, మహిళ, యువ సదస్సులు నిర్వహించి, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీసేందుకు సిద్ధమవుతోంది. ఆరు గ్యారంటీలతో పాటు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఓరుగల్లు గులాబీ నేతలు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. బీఆర్ఎస్‌కు జనగామలో మాత్రమే ఎమ్మెల్యే ఉండగా, మిగతా నియోజకవర్గాల్లో మాజీ ఎమ్మెల్యేల నేతృత్వంలో వారం రోజుల పాటు ప్రజాక్షేత్రంలో ఉద్యమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు. అయితే నర్సంపేట నియోజకవర్గానికి జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సభ్యత్వ నమోదు ఇన్‌చార్జిగా నియమించినట్లు సమాచారం. ఈ పోరుబాటకు మాత్రం ఎవరికి బాధ్యతలు అప్పగిస్తారనేది క్యాడర్‌లో ఆసక్తి నెలకొంది.

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై గులాబీ దండయాత్ర..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మంగళవారానికి వెయ్యి రోజులవుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, వెయ్యి రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు వివిధ రూపాల్లో నిరసనలు, ఆందోళనలతో పాటు యువత, రైతు, మహిళ సదస్సులు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించారు. ప్రధానంగా ఆరు గ్యారంటీల అమలు తీరుపై ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. ఆడపడచు పెళ్లికి తులం బంగారం, విద్యార్థినిలకు స్కూటీలు, మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి అనేక హామీల అమల్లో ప్రభుత్వం విఫలమైందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ నేతలు ఈ పోరుయాత్ర చేపట్టారు. ఇక గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో పాటు ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓటమి తరువాత తీవ్ర నిరాశలో ఉన్న గులాబీ శ్రేణుల్లో జోష్ నింపేలా ఊరూరా ఈ కార్యక్రమాలు నిర్వహించాలని గులాబీ నేతలు భావిస్తున్నారు. దీంతో ప్రజల్లో వచ్చే స్పందన ఆధారంగా భవిష్యత్తు కార్యచరణ రూపొందించవచ్చుననే ఆలోచనలో పార్టీ నేతలు ఉన్నారు.

నేటి నుంచి ప్రజాక్షేత్రంలోకి గులాబీ శ్రేణులు..

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరభేరిని మోగిస్తుంది. నేటి నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు ఆందోళనలు చేపట్టనుంది. ఇందులో భాగంగా తొలి రోజు మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై చార్జ్‌షీట్ విడుదల చేయనున్నారు. ఇక బుధవారం నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పార్టీ పిలుపు మేరకు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 2వ తేదీన ఆరు గ్యారంటీల వైఫల్యాలపై నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు, 420ఫీట్ల ఫ్లెక్సీల ప్రదర్శనతో పాటు ప్రజలకు బాకీ కార్డులను పంచనున్నారు. అలాగే 3వ తేదీన వ్యవసాయం, 22ఏ నిషేధిత భూముల కోసం రైతు సదస్సు నిర్వహించనున్నారు. వ్యవసాయం, నీటి వనరులు, విద్యుత్, యూరియా, రైతు బీమాపై రైతు సదస్సులో చర్చించనున్నారు. అలాగే 4వ తేదీన వృద్ధులు, వికలాంగులు, మహిళ సదస్సులు నిర్వహించనున్నారు. ఈ సదస్సుల్లో మహిళలకు రూ.2,500, కేసీఆర్ కిట్లుచ కల్యాణ లక్ష్మీ, షాద్‌ముబారక్‌తో ఇచ్చే తులం బంగారం, విద్యార్థినిలకు స్కూటీలు తదితర హామీలపై వంట వార్పుతో నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే 5వ తేదీన విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్ అమలు, యూత్ డిక్లరేషన్ అమలు కోసం యూత్, విద్యార్థులతో కలసి నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించనున్నారు. 6వ తేదీన సింగేరేణి ప్రాంతమైన భూపాలపల్లిలో నిరసన సదస్సులు, ఇతర నియోజకవర్గాల్లోని పల్లెల్లో పారిశుధ్యం, పల్లెల విధ్వంసంపై (మిగతా 4లో..)

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో అన్ని వైఫల్యాలే. ఎన్నికల ముందు ఇచ్చిన ఒక్క హామీ కూడా పూర్తి చేయలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో దేవాదుల నీటిని రైతులకు ఇవ్వలేకపోతున్నారు. ఎస్సారెస్పీ ద్వారా రైతాంగానికి నీళ్లు ఇస్తలేరు. కల్యాణ లక్ష్మీ కింద తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2,500, నిరుద్యోగ భృతి ఇలా అనేక హామీ లు ఇచ్చి మోసం చేశారు. ఈ మోసాలను బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. సదస్సులు, ర్యాలీలు, ధర్నాల్లో ప్రతీ ఒక్కరు పార్టీ పిలుపు మేరకు పాల్గొని విజయవంతం చేయాలి.

ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

- అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి
- రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి
- ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులతో మానుకోట కలెక్టరేట్‌లో సమీక్ష

మహబూబాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : అక్రమాలకు పాల్పడే, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే అధికారులపై కఠినచర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం వెనుకాడదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా గృహనిర్మాణశాఖ అంశాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచందర్‌నాయక్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీలు కడియం కావ్య, పోరిక బలరాంనాయక్, ఉమ్మడి జిల్లాకు చెందిన శాసనసభ్యులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రతీనెల కనీసం ఒకటి లేదా రెండుసార్లు క్షేత్రస్థాయిలో అకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. 22ఏ నిషేధిత జాబితా భూ సమస్యలు, తదితర అంశాలపై అధికారులు నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలు తీసుకోవద్దని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలని, మందకొడిగా కొనసాగుతున్న జిల్లాలో పనులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ప్రధానంగా లైసెన్స్‌డ్ సర్వేయర్లు విధులకు హాజరు కాకపోతే నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

భూ రీసర్వేను వేగవంతం చేయండి

రాష్ట్ర వ్యాప్తంగా భూ రీసర్వే ప్రక్రియను ప్రాధాన్యత అంశంగా తీసుకుని పనులు వేగవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతీ జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను (మిగతా 4లో..)

మాది పేదల కష్టాలు తెలిసిన ప్రజా ప్రభుత్వం

- ఎనిమిదేళ్లు ఎదురుచూస్తున్న నారాయణపురం రైతులకు పట్టాలిచ్చాం..
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- కేసముద్రంలో పట్టాపాస్ పుస్తకాల పంపిణీ

4

వినతుల పరిష్కారానికి కృషి చేయాలి

- ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఎన్.రవి

ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న డీఆర్వో శ్రీనివాస్

హనుమకొండ కలెక్టరేట్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రజావాణి ద్వారా అందిన వినతులను అధికారులు వెంటనే పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎన్.రవి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన స్వయంగా వినతులను స్వీకరించారు. కలెక్టరేట్‌లో 107 వినతులు, రెవెన్యూ డివిజన్ స్థాయిలో 32, మండల స్థాయిలో 136 మొత్తంగా 275 దరఖాస్తులు స్వీకరించడం జరి గిందని ఆయన స్పష్టం చేశారు. ప్రతీ అర్జీని తప్పనిసరిగా ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి, పెండింగ్ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. మండలస్థాయి గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆయన సంబంధిత అధికారులకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కె.శ్రీనివాస్, డీఆర్డీవో మేన శ్రీను, ఆర్డీవో వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ముల్కనూరు పాల సేకరణ ధర పెంపు

- రూ.60 లక్షల అదనపు భారం - నేటి నుంచి అమలు
- డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ

విలేకరులతో మాట్లాడుతున్న బుర్ర ధనశ్రీ

భీమదేవరపల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ముల్కనూర్ మహిళా డెయిరీ రైతుల నుంచి సేకరిస్తున్న పాల ధరల పెంపును మంగళవారం నుంచి అమలు చేస్తున్నట్లు డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, డెయిరీ జనరల్ మేనేజర్ భాస్కర్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం ముల్కనూర్ డెయిరీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ముల్కనూర్ మహిళా డెయిరీలో గరిష్ఠంగా ఆవు పాల ధర రూ.1.25 పైసలు, అలాగే గేదె పాల ధర రూ.3.50 పైసలకు పెంచినట్లు తెలిపారు. పాల సేకరణ పెంచడం వల్ల డెయిరీకి ప్రతి నెల రూ.60 లక్షలు, సంవత్సరానికి రూ.6 కోట్ల నుంచి రూ.7 కోట్ల అదనపు భారం పడుతుందన్నారు. రైతులకు దాణ, ముడిసరుకులు, పచ్చిగడ్డి, ఎండుగడ్డి ధరలు పెరిగిన దృష్ట్యా పాల సేకరణ ధరలు పెంచినట్లు వారు తెలిపారు. ప్రతి రోజు డెయిరీకి 45వేల లీటర్ల ఆవు పాలు, 25వేల లీటర్ల గేదె పాలు వస్తున్నాయన్నారు. వీటన్నింటిని పెంచిన పాల ధరలు సెప్టెంబరు 1 నుంచి అమలులోకి వస్తాయని వారు పేర్కొన్నారు.

'చేయూత' దరఖాస్తు గడువు పెంపు

వరంగల్ కలెక్టరేట్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : చేయూత పెన్షన్ దరఖాస్తుల గడువును ప్రభుత్వం సెప్టెంబరు 15వరకు పెంచింది. రాష్ట్రంలో 2.50 లక్షల కొత్త సామాజిక పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని ఆగస్టు 9వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఆగస్టు 31వ తేదీతో గడువు ముగియగా, ఇప్పటికీ దరఖాస్తు చేయని వారు ఉండటంతో ప్రభుత్వం ఈనెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు తెలిపారు.

అభివృద్ధి చేసి చూపిస్తున్నాం...

- బీఆర్ఎస్, బీజేపీవి జనాన్ని మభ్యపెట్టే నాటకాలు
- పదేళ్లలో ఆ రెండూ నగరానికి ఏం సాధించాయి...
- ఎయిర్‌పోర్టు, యూజీడీ వంటి భారీ ప్రాజెక్టుల కదలిక
- బీజేపీ ఎంపీ అరవింద్‌కు గుండు గీయిస్తాం...
- వాళ్ల కుటుంబానికి కాంగ్రెస్ రాజకీయ బాట వేసింది
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ సిటీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధి అంటే ఏమిటో చేతల్లో చేసి చూపిస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ ఉనికికే ఎసరొచ్చిందనే భయంతో బీఆర్ఎస్, బీజేపీ అసత్య ఆరోపణలు చేస్తూ నిసిగ్గు రాజకీయాలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. సోమవారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో రాజేందర్‌రెడ్డి బీఆర్ఎస్, బీజేపీలపై ధ్వజమెత్తారు. ఏయిర్‌పోర్టు నిర్మాణానికి భూసేకరణ పూర్తి చేయించి పనులను వేగవంతం అయ్యేలా బాటలు వేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వమన్నారు. భూసేకరణకు రూ.300 కోట్లు కేటాయించామన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కేంద్రంలో ఉన్న బీజేపీ ఏం చేసిందని ప్రశ్నించారు. ఏయిర్‌పోర్టు పనులు చక చక సాగుతుండడంతో మా ఘనతే అంటూ బీజేపీ చాటుకోవడం హాస్యాస్పదమన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ హామీ ఏమయ్యిందని ప్రశ్నించారు. రైల్వే కోచ్ భూసేకరణ పనుల్లో అప్పటి కాంగ్రెస్ హయాంలోనే జరిగిందనే సత్యాన్ని బీజేపీ గుర్తించాలన్నారు. వరంగల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూసేకరణ పనులు చేపట్టినట్లు చెప్పారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల అభివృద్ధికి రూ.25 కోట్లు తెచ్చామన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.5,300 కోట్లు కేటాయించారని, తాగునీటి కోసం రూ.550 కోట్లు (మిగతా 6లో..)

పోలీస్ కమిషనరేట్‌లో 22 మంది సీఐల బదిలీ

ఉత్తర్వులు జారీ చేసిన వరంగల్ సీపీ ఎన్.శ్వేత

4

రేపు కాళోజీ కళాక్షేత్రంలో పెద్ది యాది సభ

టీజీప రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవరెడ్డి

యాది సభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న తెలంగాణ పూర్వ జేఏసీ నేతలు

వడ్డెపల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే, మలిదశ ఉద్యమనేత పెద్ది సుదర్శన్‌రెడ్డి యాది సభకు వేలాదిగా ఉద్యమకారులు తరలివచ్చి జయప్రదం చేయాలని తెలంగాణ గ్రాడ్యుయేట్ అసోసియేషన్(టీజీప) రాష్ట్ర అధ్యక్షుడు, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, తెలంగాణ ఆకాంక్షల వేదిక రాష్ట్ర కోకన్వీనర్లు రేపల్లె నరోత్తమసూరి, ప్రొఫెసర్ సీహెచ్.దినేష్‌కుమార్ పిలుపు నిచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో యాది సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారితోపాటు తెలంగాణ పూర్వ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధులు (మిగతా 6లో..)

పేదల గుడిసెలకు పట్టాలివ్వాలి

కలెక్టరేట్ ఎదుట సీపీఎం నేతల ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

సుబేదారి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గుడిసెలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో అనేక ఏళ్లుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గుడిసెవాసులకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేయాలన్నారు. గత నెల రోజులుగా సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వేలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఆసరా నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లయినా ఇప్పటివరకు పెన్షన్ డబ్బులు ప్రభుత్వం పెంచలేదని, ప్రతి ఎన్నిక సందర్భంగా ప్రజలకు కొత్త కొత్త వాగ్ధానాలు ఇచ్చి మభ్యపెట్టి ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తుందని, ఈ ప్రయత్నాలు ఎల్లకాలం కొనసాగవని కాంగ్రెస్ గమనించాలని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేనియెడల రాబోయే కాలంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్, బొట్ల చక్రపాణి, గొడుగు వెంకట్, డి.తిరుపతి, మంద మల్లేశం, వల్లెపు రాజు, మంద శ్రీకాంత్, ఎం.రమాదేవి, సముద్రాల అనిల్, ఇ.రవీందర్, పొట్లపల్లి రాజు, పకిడె రాణి, జగనాల ఉప్పలయ్య, యజ్ఞం స్రవంతి, మనోహర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ దోపిడీని ఎండగడితే విషం కక్కుతున్నారు

- ప్రతిపక్షాలు చేస్తున్న గ్లోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మరు
- ప్రతి రెవెన్యూ గ్రామంలో భూ సమస్యలకు పరిష్కారం
- రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మహబూబాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణలో తొమ్మిదిన్నరేళ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన దోపిడీని ఎండగడితే కాంగ్రెస్ సర్కార్‌పై విషం కక్కుతున్నారని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రతిపక్షాలు చేస్తున్న గ్లోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. ఆరు దశాబ్దాల నారాయణపురం భూముల సమస్య, రైతుల గోసకు పరిష్కారం లభించిందని చెప్పారు. 790మంది రైతుల సంబంధించి 1400 ఎకరాలకు పట్టేదార్‌పాస్‌పుస్తకాలు అందించడంతో రైతన్నల ముఖంలో ఆనందం వ్యక్తమవుతోందని తెలిపారు. రైతుల కష్టం తెలిసిన ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అని పేర్కొన్నారు. ప్రతీ రెవెన్యూ గ్రామంలో భూ రీసర్వే ద్వారా భూ సమస్యలకు పరిష్కారం దక్కనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. 22-ఏలో ప్రభుత్వ భూములు కానివి ఉంటే డిలీట్ చేశామని, ఇంకేమైనా ఉన్నా తొలగిస్తామని వివరించారు. రాష్ట్ర శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క, ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, పోరిక బలరాంనాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు జాటోత్ రాంచందర్‌నాయక్, భూక్య మురళీనాయక్, కేఆర్.నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, దొంతి మాధవరెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజుసారయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో 22 మంది సీఐల బదిలీ

- ఇటీవల కమిషనరేట్‌కు అలాట్ అయిన వారికి పోస్టింగ్స్
- ఉత్తర్వులు జారీ చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత

వరంగల్ క్రైం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు ఇటీవల అలాట్ అయిన సీఐలతో పాటు వివిధ పోలీస్‌స్టేష న్లు, ప్రత్యేక విభాగాల్లో పనిచేస్తున్న 22 మంది సీఐలను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

సీఐ పేరు	ప్రస్తుతం	బదిలీ
ఎస్. శ్రీనివాస్	వీఆర్	స్టేషన్‌ఘన్‌పూర్
జి. వేణు	స్టేషన్‌ఘన్‌పూర్	రఘునాథ్‌పల్లి
ఏ. శ్రీనివాస్	రఘునాథపల్లి	ఎస్‌బీ
పి. దేవేందర్	టాస్క్‌ఫోర్స్	నర్మెట్ట
టి. రవికుమార్	సీపీటీసీ	డబ్ల్యూపీఎస్-2
ఏ. సువర్ణ	డబ్ల్యూపీఎస్-2	సీసీఎస్
పి. మంగిలాల్	టాస్క్‌ఫోర్స్	అటాచ్డ్‌టూ మిల్స్‌కాలనీ
భరత్ సుమన్	అలాట్ కమిషనరేట్	పాలకుర్తి
వి. జానకిరాంరెడ్డి	పాలకుర్తి	ఎస్‌బి
టి, కిరణ్	అలాట్ కమిషనరేట్	పీసీఆర్
ఏ. ప్రవీన్‌కుమార్	వీఆర్ అటాచ్ ఐటీసెల్	పరకాల
వి. క్రాంతికుమార్	పరకాల	టాస్క్‌ఫోర్స్
అనుముల శ్రీనివాస్	అలాచ్ కమిషనరేట్	ధర్మసాగర్
జి. బాబులాల్	టాస్క్‌ఫోర్స్	ఆత్మకూరు
ఆర్. సంతోష్	ఆత్మకూరు	పర్వతగిరి
బి. రాజగోపాల్	పర్వతగిరి	టాస్క్‌ఫోర్స్
కె. శ్రీను	వీఆర్	ఎల్కతుర్తి
పులి రమేశ్	ఎల్కతుర్తి	డబ్ల్యూపీఎస్-1
కె.సూర్యప్రసాద్	డబ్ల్యూపీఎస్-1	సీటీసీ
కె. సాయిరమణ	వీఆర్	డ్రగ్ కంట్రోల్
వై. సంజీవరావ	సీసీఆర్‌బీ	వర్ధన్నపేట
కె. శ్రీనివాస్‌రావు	వర్ధన్నపేట	సీసీఆర్‌బి

WANTED

★ Wanted Car Driver and Ward Boys For Balaji Hospital, Opp Ram Laxman Theater, SVN Road, Warangal. Contact.No: 9502455663, 7989844760

AJW-326

WANTED

★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స మరియు సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం: 12,000/- నుండి 15,000/- వరకు. సం॥ప్ర॥ 9440414616

AJW-290007

SITUATION VACANT

★ Wanted Salesgirls for Saree Shop at 100 ft Road Hanumakonda. Contact - 9515745885

AJH-01206

AI SKILLS WITH ENGLISH

★ AI Skills With English 21 Days నేర్చుకుని సొంతంగా సంపాదించుకోండి. కంప్యూటర్ నాలెడ్జ్ గాని Experience గాని అవసరం లేదు. హనుమకొండలో కొత్త బ్యాచ్ ప్రారంభం. సం॥ప్ర॥ 9014312182

AJW-290202

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటి

3+2 స్కీం కలదు

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

LAND FOR SALE

★ జనగాం-హుస్నాబాద్ హైవే దగ్గరలో 1.35 ఎకరం ఎర్రనేల తూర్పుఫేసింగ్‌తో 600 ఫీట్ల పొడవు 150 ఫీట్ల వెడల్పుతో బోర్/జాలి ఫెన్సింగ్‌తో అమ్మబడును. పౌల్ట్రీఫామ్స్/ఏఫామ్‌కైనా / ఏతోటకైనా అనుకూలం. సం॥ప్ర॥ 8019095973

AJW-4274

CHANGE OF NAME

★ I, **MALE MADHUSUDHAN RAO (Old Name)** S/o. Male Nagaligam, R/o H.No.1-3-112/5A, Venugopal Swamy Temple, Mahabubabad, Mahabubabad(Mdl & Dist) T.G. 506101.1 have changed my name to **MALE MADHUSUDAN RAO (New Name)** S/o. Male Nagaligam

AJW-290059

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
9985411677
వరంగల్
9949638376
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9949638376
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

మాది పేదల కష్టాలు తెలిసిన ప్రజా ప్రభుత్వం

కేసముద్రం సభలో నారాయణపురం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, ఎంపీలు

- ఎనిమిదేళ్లు ఎదురుచూస్తున్న నారాయణపురం రైతులకు పట్టాలిచ్చాం..
- క్యూఆర్ కోడ్‌లతో పట్టాపాస్ పుస్తకాలు
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

కేసముద్రం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : మాది పేదల కష్టాలు తెలిసిన ప్రజా ప్రభుత్వమని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కేసముద్రం విలేజీలో రూ.1.9 కోట్లతో నిర్మించిన 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సోమవారం ఆయనతోపాటు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రూ.6.5 కోట్లతో కేసముద్రం మునిసిపాలిటీ నూతన భవనం, ఇనుగుర్తి, దంతాలపల్లి, సీరోలు మండలాల తహసీల్దార్ కార్యాలయాలకు రూ.2.25 కోట్లు చొప్పున భవన నిర్మాణాలకు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఇదే ఆవరణలో బహిరంగ సభలో 780 మంది నారాయణపురం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను మంత్రులు పంపిణీ చేశారు. సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చి ఇచ్చినా సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఎక్కడా ఆగకుండా కొనసాగిస్తున్నామని తెలిపారు. నారాయణపురం భూముల సమస్య గత బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఏర్పడిందన్నారు. ఎనిమిదేళ్లుగా పరిష్కారం కానిది తమ ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేసి భూభారతి ద్వారా రైతులకు పట్టాలు ఇచ్చామని తెలిపారు. ఇదే తరహాలో రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో వివాదం లేకుండా క్యూఆర్ కోడ్‌తో భావితరాల వారికి పనికివచ్చేలా పట్టాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామంలో రాబోయే ఎన్నికల్లో ఓట్లు అడగబోమని స్పష్టం చేశారు. తమ వెయ్యి రోజుల ప్రజాపాలనపై పింక్ పార్టీ వారు ఏదో కార్యక్రమాలు చేసేందుకు సిద్ధమవుతున్నారని, పదేళ్లలో మీరు చేసిన ఆర్థిక దోపిడీని, రెండున్నరేళ్ల మా పాలనలోని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు బేరీజు వేసుకోవాలని కోరారు.

‘ధరణి’ పేరుతో దగా చేశారు : మంత్రి సీతక్క

గత బీఆర్ఎస్ పాలనలో ‘ధరణి’ పేరుతో దగా చేశారని, రైతు ప్రభుత్వం అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వమని మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలకు రూ.67 కోట్ల రుణాలను ఇచ్చామన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామాలు, మండల కేంద్రాల్లో గోదాములను నిర్మిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఎన్నికల మేనిఫెస్టోలోనే పెట్టి గెలిచిన తర్వాత అమలు చేశామని గుర్తు చేశారు. రాష్ట్రంలో 4.5 లక్షల కొత్త చేయూత పించన్లకు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూములకు సంబంధించిన చిక్కుముడులు ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

ఏడాదిలోగా అన్ని అభివృద్ధి పనులు పూర్తి : ఎంపీ వేం

సీఎం రేవంత్‌రెడ్డి చొరవ.. ప్రజల ఆశీర్వాదంతో రాబోయే 50 ఏళ్లైనా మర్చిపోని విధంగా కేసముద్రంలో చేపట్టిన అభివృద్ధి పనులన్నీ ఏడాదిలోగా పూర్తవుతాయని రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి అన్నారు. నారాయణపురంలో పట్టాలను ఇచ్చేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చొరవతో ప్రభుత్వం చాలెంజింగ్‌గా తీసుకొని పని చేసిందన్నారు. ఈ ప్రాంతంలో పలు గ్రామాల్లో 50, 60 ఏళ్ల నుంచి సాగులో ఉన్న భూములన్నీ ఫారెస్ట్ భూములని పేర్కొంటూ పట్టాలను నిలిపివేశారని, వీటిని కూడా మంత్రి పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి లోకేష్‌కుమార్, ఎంపీ పోరిక బలరాంనాయక్, కలెక్టర్ స్నేహ శబరీష్, ఎమ్మెల్యేలు మురళీనాయక్, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్ బానోత్ సునీత, వైస్ చైర్‌పర్సన్ అల్లం రమ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలో కొండా సురేఖ ఫొటో అవుట్

శిలాఫలకాలు, ఫ్లెక్సీలో బీఆర్ఎస్ ఎంపీ, ఎమ్మెల్సీ పేర్లు

కేసముద్రం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరైన బహిరంగ సభ ఫ్లెక్సీలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఫొటో లేకుండా నిర్వహించారు. కాంగ్రెస్‌లో కొద్దిరోజులుగా మంత్రి సురేఖ వివాదం నేపథ్యంలో ఈ అధికారిక కార్యక్రమాల్లో మంత్రి ఫొటో, శిలాఫలకాల్లో పేరు లేకపోవడంతో రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కేసముద్రంలో సోమవారం విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం, మునిసిపాలిటీ, ఇనుగుర్తి, సీరోలు, దంతాలపల్లి మండలాల తహసీల్దార్ కార్యాలయాల భవన నిర్మాణ శంకుస్థాపన శిలాఫలకాలను మంత్రులు శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క ఆవిష్కరించారు. అనంతరం మునిసిపాలిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సభావేదిక పైనున్న ఫ్లెక్సీలో సీఎం రేవంత్‌రెడ్డి, డీసీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఫొటోలను ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ కార్యక్రమానికి హాజరయ్యారు. అధికారిక కార్యక్రమాలకు మంత్రి సురేఖ హాజరు కాకపోవడం, వేదిక పైనున్న ఫ్లెక్సీల్లో, మంత్రులు ఆవిష్కరించిన శిలాఫలకాల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రి ఫొటో లేకపోవడం చర్చకు దారితీసింది.

కేసముద్రం వేదికపై మంత్రి కొండా సురేఖ ఫొటో లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

(3వ పేజీ తరువాయి)

లక్ష్యంగా ఎంపిక చేసి మొదటి విడత భూ సర్వేను నవంబరు నెలాఖరు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. రెండో విడత సర్వేను వచ్చే ఏడాది మార్చి నాటికి చేపట్టి ఆపై రాబోయే ఏడాదిన్నరలో రాష్ట్రంలోని ప్రతీ అంగుళం భూమిని వ్యవసాయ, వ్యవసాయేతర, ఆబాది ఆస్తుల వారీగా శాస్త్రీయంగా సర్వే చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని 31 నాన్-కెడస్ట్రల్ గ్రామాలకు గాను 18 గ్రామాల్లో రీసర్వే పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. వీటిలో ఐదు గ్రామాల్లో సర్వే పూర్తయిందని, మరో 13 గ్రామాల్లో పనులు కొనసాగుతున్నాయన్నారు. మిగిలిన 13 గ్రామాల్లో భూపాలపల్లి జిల్లాలో 8, జనగామ జిల్లాలో 5 గ్రామాల్లో సర్వే పనులను తక్షణమే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. ఆరు జిల్లాల పరిధిలో ఇప్పటి వరకు మొత్తం 12 గ్రామాల్లో రీసర్వే పూర్తి కాగా, 53 గ్రామాల్లో పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. పొరపాటున 22-ఏ జాబితాలో చేరిన రైతుల భూములను జాబితా నుంచి తొలగించాలని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు.

హాజరైన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశ్వస్వినిరెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ

రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ సమీక్షలో జూలై 7న జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నర్సంపేట, పరకాల, ములుగు, జనగామ, భూపాలపల్లి ప్రాంతాల్లో ఐదు సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, వరంగల్‌లో ఒక డీఐజీ కార్యాలయం మంజూరైనట్లు అధికారులు వివరించారు. హనుమకొండ జిల్లా పలివెల్పులలో డీఐజీ కార్యాలయం కోసం 20 గుంటలు, ఒక ఎకరం ఎస్సారెస్పీ స్థలాన్ని కేటాయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 13 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 8 కార్యాలయాలు ప్రైవేట్ భవనాల్లో నడుస్తున్నాయని అధికారులు వివరించారు. పరకాలలో నూతన భవన నిర్మాణం 70 శాతం పూర్తయిందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. జనగామ, మహబూబాబాద్ జిల్లాలో నిర్మాణాలు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని పేర్కొన్న మంత్రి ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి సెప్టెంబరు 15 నాటికి గరిష్ట సంఖ్యలో ఇండ్లను అందించేలా ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని సంబంధిత కలెక్టర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. ప్రతీ నియోజకవర్గానికి 2 వేల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక అందించేందుకు “మన ఇసుక వాహనం” పోర్టల్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చినప్పటికీ కొందరు ప్రైవేట్ ట్రాక్టర్ల కాంట్రాక్టర్లు, మధ్యవర్తులు, అదనపు రవాణా చార్జీల పేరిట లబ్ధిదారుల నుంచి అధిక మొత్తాలు వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

లబ్దిదారులపై అదనపు భారం పడకుండా ఉచిత ఇసుక సరఫరా వ్యవస్థను క్రమబద్దీకరించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు భూక్య మురళీనాయక్, కడియం శ్రీహరి, యశస్వినిరెడ్డి, దొంతి మాధవరెడ్డి, కేఆర్.నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, మునిసిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, గృహనిర్మాణశాఖల కార్యదర్శులు లోకేష్‌కుమార్, రాజీవ్‌గాంధీ హనుమంతు, వీపీ గౌతమ్, మహబూబాబాద్ కలెక్టర్లు స్నేహశబరీష్, హనుమకొండ కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయ్, వరంగల్ కలెక్టర్ సత్య శారద, జనగామ కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ములుగు కలెక్టర్ హేమంత్ బొర్కడే సహదేవ్‌రావు, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ, అటవీ శాఖ అధికారులు పి.లావణ్య, జి.ముకుందరెడ్డి, బి.నిఖిత, వికాస్‌మీనా, జి.కృష్ణగౌడ్, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, హౌజింగ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి విద్యుత్ సమస్యలపై లోకల్ కోర్టులు

సీజీఆర్ఎఫ్ చైర్ పర్సన్ జి. నాగప్రసాద్

రాంగనర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ వినియోగదారుల సేవలకు సంబంధించిన సమస్యలపై ఈ నెల 2 నుంచి లోకల్ కోర్టులు ఏర్పాటు చేసినట్లు సీజీఆర్ఎఫ్ జి. నాగప్రసాద్ తెలిపారు. ఈ కోర్టుల ద్వారా విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు, విద్యుత్ మీటర్లకు సంబంధించిన సమస్యలు, విద్యుత్‌బిల్లులో లోపాలు, కొత్త విద్యుత్ సర్వీసుల మంజూరు చేయడంలో నిరాకరణ లేదా జాప్యంతో పాటు కంపెనీ అందించే ఇతర సేవలపై ఫిర్యాదులు స్వీకరించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ నెల 2న జనగాం సర్కిల్ పరిధిలోని దేవరుప్పుల సబ్‌డివిజన్ పరిధిలో ఉన్న 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో నిర్వహించే లోకల్ కోర్టుకు దేవరుప్పుల, సింగరాజుపల్లె, లింగాలఘన్‌పూర్ మండలంలోని వినియోగదారులు హాజరుకావాలన్నారు. 8న వరంగల్ సర్కిల్ పరిధిలోని నర్సంపేట సబ్‌డివిజన్‌లో ఉన్న నల్లబెల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో నిర్వహించే లోకల్ కోర్టుకు నల్లబెల్లి, దుగ్గొండి, గిర్నిబావి, నర్సంపేట టౌన్ ప్రాంతాల పరిధిలోని వినియోగదారులు హాజరుకావాలన్నారు. 17న మహబూబాబాద్ సర్కిల్ పరిధిలోని నెల్లికుదురు సబ్‌డివిజన్ పరిధిలో ఉన్న మునగాలవీడు 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో నిర్వహించే లోకల్ కోర్టుకు మునగాలవీడు, దంతాలపల్లి, నెల్లికుదురు ప్రాంతాలకు చెందిన వినియోగదారులు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ తేజావత్ వెంకన్న
- కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సమావేశం

వరంగల్ కార్పొరేషన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ నగర ప్రజలకు స్వచ్ఛమైన. నాణ్యమైన తాగు నీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని జీడబ్ల్యూఎంసీ కమిసనర్ తేజావత్ వెంకన్న అన్నారు. సోమవారం మనుమకొండ బాలసముద్రంలోని కమిషనర్ క్యాంపు కార్యాలయంలో ఎన్ఐటీ మాజీ ప్రొఫెసర్ పాండురంగారావుతో పాటు గ్రేటర్ ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సురక్షితమైన మంచి నీరు అందించేందుకు అధికారులు తప్పకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. అంతే కాకుండా నీటి నాణ్యత నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నీటి సరఫరాలో ఎలాంటి అవంతరాలు లేకుండా చూడాలన్నారు. ఈ సందర్బంగా మాజీ ప్రొఫెసర్ పాండురంగారావు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎస్ఈ రాజ్‌కుమార్, ఈఈలు రవికుమార్, సంజయ్‌కుమార్, మాధవిలత, డీఈలు రోజారాణి, సారంగం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్

కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్యాలపై పోరుకు సిద్ధం కావాలి

ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలపై బీఆర్ఎస్ శ్రేణులు పోరుకు సిద్ధం కావాలని ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) ఆదేశాల మేరకు హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచిందన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన బుటకపు హామీలపై వారం రోజులపాటు సెప్టెంబరు 2 నుంచి 9 వరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వినూత్న నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు. హామీల అమలులో వైఫల్యాలను బాకీ కార్డుల రూపంలో ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షులు, లీగల్‌సెల్ బాధ్యులు, మహిళా డివిజన్ అధ్యక్షులు, విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గులాబీ పోరుబాట

(3వ పేజీ తరువాయి)

నిరసన కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వ హించనున్నారు. అలాగే 7వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్‌లల్లో ప్రభుత్వ హామీల అమలుపై ప్రజావాణిలో వినతి పత్రాలు ఇవ్వనున్నారు. 9వ తేదీన జిల్లా కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు ఇవ్వడంతో పాటు మీడియా సమావేశాలు నిర్వహించనున్నారు. వారం రోజుల పాటు నిర్వహించే ఈ నిరసన కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్యే నేతృత్వంలో జరుగనున్నాయి.

మాజీలే సారథులు..

బీఆర్ఎస్ చేపట్టిన ఈ ఆందోళనలకు నియోజకవర్గ స్థాయిలో మాజీ ఎమ్మెల్యేలే నాయకత్వం వహించనున్నారు. గులాబీ పార్టీకి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా కమిటీలు లేవు. గత ఏప్రిల్ లోనే అధిష్ఠానం అన్ని జిల్లా కమిటీలతో పాటు అనుబంధ సంఘాల కమిటీలను రద్దు చేసింది. పార్టీ సభ్యత్వ నమోదును పూర్తి చేసిన తరువాత కొత్త కమిటీలను నియమిస్తామని ప్రకటించింది. అయితే ఇప్పటి వరకు కూడా పార్టీ సభ్యత్వ నమోదు ఊపందుకోలేదు. డిజిటల్ సభ్యత్వాలకు సంబంధించి సాంకేతిక సమస్యలతో పాటు ఎస్ఐఆర్ అమలు చేస్తుండంతో పార్టీ అగ్రనాయకత్వం దానిపై దృష్టి పెట్టింది. ఈ క్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిలో కమిటీలు లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చేసే పోరాటాలకు మాజీ ఎమ్మె ల్యేలే నాయకత్వం వహించనున్నారు. ఒక్క జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి మినహా మిగతా 11 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు ఎమ్మెల్యేలు లేరు. దీంతో తాజా మాజీ ఎమ్మెల్యేలే ఉద్యమానికి సారథులుగా వ్యవహరించనున్నారు.

నర్సంపేట బాధ్యతలు ఎవరికో..?

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శ న్‌రెడ్డి గత జూలై 31న మృతి చెందారు.దీంతో నర్సంపేట నియోజకవర్గ బాధ్యతల ను పార్టీ ఇప్పటి వరకు ఎవరికి ప్రకటించ లేదు. అయితే సభ్యత్వ నమోదుకు మాత్రం అన్ని నియోజకవర్గాల తరహాలోనే నర్సంపేటకు జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని నియమించింది. అయితే నేటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేపట్టిన ఆందోళన కార్యక్రమాలకు ఎవరికి బాధ్యతలు అప్పగించలేదని సమాచారం. ప్రస్తుతానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నియోజకవర్గంలోని అన్ని మండలాల కీలక నేతలతో ఈ కార్యక్రమంపై దిశానిర్ధేశం చేస్తున్నారని సమాచారం. పెద్ది సుదర్శన్‌రెడ్డి సతీమణ స్వప్న కూడా బీఆర్ఎస్‌లో క్రియాశీలకంగా ఉండటంతో భవిష్యత్తులో నియోజకవర్గ బాధ్యతలు ఆమెకే ఇస్తారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా బలమైన ఉద్యమ నేత లేని లోటు నర్సంపేట గులాబీ శ్రేణులకు ఆందోళన కలిగిస్తుందనే చర్చ జరుగుతోంది.

అందరివాడు ఆట ఆపేశాడు

ఫుట్‌బాల్‌తో పెద్దగా పరిచయం లేని వాళ్లు కూడా కాసేపు తన ఆట చూస్తే ఆ ఆటలో మజా ఏంటో అర్థమై ఆస్వాదించేలా చేయగల ఆకర్షణ కలిగినవాడు.. మైదానంలో పాదరసంలా కదలాడుతూ, అద్భుతమైన డ్రిబ్లింగ్ నైపుణ్యంతో ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టించినవాడు.. కళ్లు చెదిరే ఫీల్డ్ గోల్స్‌తో ప్రపంచ రికార్డులు కొల్లగొట్టిన ఘనుడు.. తన మంత్రముగ్ధమైన ఆటతో యావత్ క్రీడాలోకాన్ని ఉర్రూతలూగించినవాడు.. మాటల్లో సౌమ్యుడు, చేతల్లో ఘనాపాఠిగా ఉంటూ అభిమానులకు అపరిమితమైన ఆనందాన్ని పంచిన అందరివాడు.. ఆటనే ప్రేమించి.. ఆటనే శ్వాసించి.. ఆటనే శాసించిన లియోనెల్ మెస్సీ.. ఇక చాలని సెలవు తీసుకొన్నాడు.

అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు మెస్సీ గుడ్‌బై

బ్యూనస్ ఎయిర్స్: అర్జెంటీనా ఫుట్‌బాల్ గ్రేట్ లియోనెల్ మెస్సీ (39) అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. రెండు దశాబ్దాలపాటు అర్జెంటీనాకు ప్రాతినిథ్యం వహించిన మెస్సీ.. జాతీయ జట్టుకు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్టు సోమవారం స్పానిష్ భాషలో తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశాడు. రికార్డు స్థాయిలో దేశం తరఫున ఆరు వరల్డ్‌కప్‌లు ఆడాడు. 2016లో కోపా కప్ ఫైనల్లో ఓటమి తర్వాత విమర్శలకు తట్టుకోలేక తొలిసారి రిటైర్మెంట్ ప్రకటించిన మెస్సీ.. అభిమానుల విజ్ఞప్తితో పునరాగమనం తర్వాత అంతా స్వర్ణ యుగమే. మెస్సీ సారథ్యంలో 2022లో కతార్‌లో జరిగిన సాకర్ ప్రపంచకప్‌లో అర్జెంటీనాను విజేతగా నిలవగా.. 2026 మెగా టోర్నీ ఫైనల్లో స్పెయిన్ చేతిలో ఓడింది. అయితే, తుది పోరులో ఓడిన రెండు రోజుల తర్వాత తన రిటైర్మెంట్ లేఖను రాసినట్టు మెస్సీ తెలిపాడు. కానీ, తన తండ్రి జార్జ్ మెస్సీ అనారోగ్యం, ఆయన మృతి కారణంగా బహిర్గతపర్చడానికి సమయం తీసుకొన్నట్టు తెలిపాడు. కాగా, క్లబ్ సాకర్‌లో లియోనెల్ మరికొంత కాలం కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం అతడు ఇంటర్ మయామి కెప్టెన్‌గా ఉన్నాడు. మరో రెండేళ్లపాటు ఆ క్లబ్‌తో అతడికి అగ్రిమెంట్ ఉంది.

'ఫైనల్ ముగిసిన ఇన్ని రోజుల తర్వాత, ఎంతో ఆలోచించిన తర్వాత, జాతీయ జట్టుకు రిటైర్మెంట్ ప్రకటించాలనే నా నిర్ణయాన్ని మీకందరికి తెలియజేస్తున్నా. ఇది ఎంతో బాధ కలిగించే నిర్ణయమే అయినా.. అందుకు ఇదే సరైన సమయమని భావిస్తున్నా. అర్జెంటీనా జెర్సీ కోసం సర్వస్వం ధారపోశా. జట్టుతో కలసి దేశానికి ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించా. అర్జెంటీనా ప్రజలను గర్వపడేలా చేయడం ఎప్పుడూ ఆనందమే. ఇక, సమయం తరిగిపోతుంది. కొన్ని అధ్యాయాలు ముగిసిపోనున్నాయి.

సర్వం ధారపోశా..

లియోనెల్ భావోద్వేగ లేఖ

దేశానికి ప్రాతినిథ్యం వహించడం నాకు ఎంతో ఇష్టం. నా దగ్గర ఉన్నదంతా ఇచ్చేశా. ఇక నా వద్ద ఏమీ మిగల్లేదు. ఎంతో మంది ప్రతిభగల యువ ఆటగాళ్లు దూసుకొస్తున్నారు. వారికి ఇదే తగిన సమయం. 20 ఏళ్లుగా అందించిన ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. ఇకపై జాతీయ జట్టుకు బయట నుంచి అభిమానించే వ్యక్తిగా ఉంటా. కుటుంబం, కోచ్, సహచరులు, జట్టు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు. చిరస్మరణీయ జ్ఞాపకాలను నాతో తీసుకెళ్తున్నా. నా సహచరులతో కలసి ఒకప్పుడు కలలు కన్న క్షణాలను.. మీకు అందించామనే సంతృప్తితో సగర్వంగా నిష్క్రమిస్తున్నా. అర్జెంటీనావాడిగా నన్ను పుట్టించినందుకు దేవుడికి కృతజ్ఞతలు. లెట్స్ గో అర్జెంటీనా..' - లియోనెల్ మెస్సీ



యుగానికొక్కడు

ఎదుగుదల లోపంతో ఏమైపోతాడో? అనుకొన్నవాడు.. తన ఆటతో రెండు దశాబ్దాలపాటు కోట్లాది మంది అభిమానుల హృదయాలను కొల్లగొట్టాడు. కష్టాలకు ఎదురీదాడు.. పట్టుదలతో పోరాడాడు.. ఓర్పుతో నేర్చాడు.. సాకర్ చరిత్రలో మహోన్నత శిఖరంగా నిలిచాడు.

ఓ శకం ముగిసింది!

మెస్సీ మేనియా దాదాపు రెండు దశాబ్దాలపాటు ప్రపంచాన్ని ఊపేసింది. బార్సిలోనా తరపున మెరుపులు మెరిపించిన మెస్సీ.. 2004లో అర్జెంటీనా అండర్-20 జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు. అప్పుడు అతడి ఆట విశ్లేషకులను ఎంతగానో ఆకట్టుకొంది. 2005లో 18 ఏళ్ల వయసులో జాతీయ జట్టులోకి వచ్చిన లియోనెల్.. క్రమంగా జట్టు మూలస్తంభంగా మారాడు. 2006 ప్రపంచ కప్‌లో తొలిసారి అర్జెంటీనాకు ప్రాతినిథ్యం వహించాడు. 2009లో జువాన్ రోమన్ రిక్వెల్మీ రిటైర్మెంట్‌తో నెం:10 జెర్సీ మెస్సీకి వచ్చింది. ఇక, 2010 ఫిఫా వరల్డ్‌కప్ అర్జెంటీనా జట్టును మెస్సీ కేంద్రంగా కోచ్ మారడోనా తయారు చేశాడు.

చేదు అనుభవాలు..

జాతీయ జట్టు అర్జెంటీనా తరపున మాత్రం ఎన్నో చేదు అనుభవాలు. 2007 కోపా కప్‌లో ఓటమి.. 2014 వరల్డ్‌కప్ ఫైనల్లో ఓటమి మెస్సీని తీవ్ర నిరుత్సాహానికి గురి చేసింది. 2015, 2016 కోపా కప్‌లో కూడా పరాజయాలతో.. తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. అతడిని జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్ బలంగా వినిపించింది. తల్లడిల్లిపోయిన లియోనెల్ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికాడు.

శూన్యం నుంచి..

మెస్సీ దూరం కావడంతో ఒక్కసారిగా అర్జెంటీనా జట్టులో శూన్యం ఆవరించింది. తట్టుకోలేక పోయిన ఫ్యాన్స్.. మళ్లీ తిరిగి రావాలని కోరారు. అభిమానుల కోరికను మెస్సీ మన్నించడం అతడి జీవితంలో.. కెరీర్‌లో ఓ మేలి మలుపు. ఎక్కడైతే పోగొట్టుకొన్నారో.. అక్కడే వెతుక్కోమన్నట్టుగా రీఎంట్రీలో మెస్సీ తనను తాను సరికొత్తగా ఆవిష్కరించుకొన్నాడు. 2021లో మరకాన స్టేడియంలో కోపాకప్‌ను అతడు ముద్దాడడం ఫుట్‌బాల్ చరిత్రలోనే భావోద్వేగ సందర్భం. అర్జెంటీనాకు ట్రోఫీ అందించడంతో అతడికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

'ఎడారి'లో దాహం తీరింది..

2022 కతార్‌లో జరిగిన ఫిఫా వరల్డ్‌కప్.. ఒక రకంగా మెస్సీకి చివరి అవకాశం అని భావించారు. మెగా టోర్నీ తొలి మ్యాచ్‌లోనే సౌదీ అరేబియా చేతిలో ఓటమి. ఇంత గొప్ప ఆటగాడి కెరీర్ వరల్డ్‌కప్‌ను అందుకోకుండానే ముగుస్తుందా? అనే నిర్వేదం. కానీ, డీలా పడిన జట్టులో స్ఫూర్తిని రగిల్చిన మెస్సీ.. వరుస విజయాలతో జట్టును ఫైనల్‌కు చేర్చాడు. ఫ్రాన్స్‌తో టైటిల్

ఫైట్‌లో డ్రామా నడిచినా.. షూటౌట్‌లో అర్జెంటీనాను గెలిపించిన మెస్సీ.. 'గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్'గా తనపేరును చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించుకొన్నాడు. 2024లో మెస్సీ సారథ్యంలో అర్జెంటీనా మరోసారి కోపా అమెరికా కప్ విజేతగా నిలవగా.. 2026 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంప్‌గా బరిలోకి దిగిన అర్జెంటీనాను లియోనెల్ మరోసారి ఫైనల్‌కు చేర్చాడు.

హైదరాబాద్‌తో అనుబంధం

భారత పర్యటనలో భాగంగా గత ఏడాది డిసెంబరు 13న మెస్సీ హైదరాబాద్‌కు విచ్చేశాడు. మెస్సీ రాకను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం అతడికి ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేసి.. ఔరా అనిపించింది. ఫలక్‌నుమా ప్యాలెస్‌లో బస చేసిన మెస్సీ, తొలుత అక్కడ కొద్ది మంది అభిమానులతో ఫొటోలు దిగాడు. అనంతరం ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్నేహపూర్వక ఫుట్‌బాల్ మ్యాచ్‌లో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మెస్సీ కొద్దిసేపు ఆడడం ఈ పర్యటనకే హైలైట్‌గా నిలిచిపోయింది. ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు పలువురు సెలెబ్రిటీలు ఉప్పల్ స్టేడియానికి తరలి వచ్చారు. మ్యాచ్ అనంతరం మెస్సీ స్టేడియం మొత్తం తిరుగుతూ తన కోసం వచ్చిన అభిమానులకు అభివాదం చేశాడు. ఆతర్వాత స్టేడియంలోనే యువ క్రీడాకారులతో కొద్దిసేపు ముచ్చటించి, వారికి కొన్ని సలహాలు కూడా ఇచ్చాడు.

మీ ఆట.. ప్రపంచానికి ప్రేరణ సీఎం రేవంత్

మెస్సీ రిటైర్మెంట్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. 'మీరు ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ ప్రేమికులను ఉర్రూతలూగించారు.. స్ఫూర్తినిచ్చారు. మీతో కలిసి ఫుట్‌బాల్ మైదానంలో కొన్ని నిమిషాలు గడపడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. మీరు లేని ఫుట్‌బాల్ మునుపటిలా ఉండదు. వీడ్కోలు పలికినా.. మీ స్ఫూర్తి మరెందరినో ప్రేరేపిస్తూనే ఉంటుంద'ని రేవంత్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

కుటుంబం..

మెస్సీ తన చిన్ననాటి స్నేహితురాలు ఆంటోనెలా రొకుజోను కొన్నాళ్ల సహజీవనం అనంతరం 2017 జూలైలో పెళ్లాడాడు. వారికి ముగ్గురు సంతానం. పెద్దకొడుకు థియాగో మెస్సీ 2012లో, రెండో కుమారుడు మాటెయో మెస్సీ 2015లో, మూడో కొడుకు సిరో మెస్సీ 2018లో జన్మించారు. ఇక మెస్సీ తండ్రి జార్జ్ ఈ మధ్యే మృతిచెందారు. మెస్సీకి తల్లి, ఇద్దరు అన్నలు, ఓ చెల్లెలు ఉన్నారు.

కెరీర్ ఘనతలు..

- అర్జెంటీనా జాతీయ జట్టు తరఫున 207 మ్యాచ్‌ల్లో 125 గోల్స్ చేశాడు.
- 8 సార్లు బాలన్ డీ ఓర్ అవార్డులు.
- తన కెప్టెన్సీలో అర్జెంటీనాకు ఓ ప్రపంచ కప్ (2022).
- తన సారథ్యంలో రెండు కోపా అమెరికా టైటిళ్లు (2021, 2024).
- ఒలింపిక్ క్రీడల (2008 బీజింగ్) స్వర్ణం.
- ఆరుసార్లు యూరోపియన్ గోల్డెన్ బూట్ అవార్డు.
- అత్యధిక మ్యాచ్‌లకు (133) కెప్టెన్సీ ఘనత.
- పది పర్యాయాలు హ్యాట్రిక్ గోల్స్.

అచ్చం సచిన్‌లాగే!

క్రికెట్ దిగ్గజం సచిన్‌కు, ఫుట్‌బాల్ గ్రేట్ మెస్సీల ప్రపంచకప్ విజయాల్లో కొన్ని పోలికలున్నాయి. సచిన్ పదో నెంబర్ జెర్సీని ధరిస్తే.. మెస్సీది కూడా అదే నెంబర్ జెర్సీ. 2003 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఓటమిపాలైన సచిన్.. ఎనిమిదేళ్ల తర్వాత 2011లో విశ్వకప్‌ను అందుకున్నాడు. అలాగే 2014 ప్రపంచకప్ తుది పోరులో రన్నరప్‌నకు పరిమితమైన మెస్సీ.. సరిగ్గా ఎనిమిదేళ్ల అనంతరం 2022లో విశ్వవిజేతగా నిలిచాడు. ఇలా, వేర్వేరు క్రీడల్లో ఇద్దరు అత్యుత్తమ ఆటగాళ్ల మధ్య పోలికలుండడం విశేషమే కదా!

మారడోనాతో..

ఆటను శాసించాడు

అలనాటి దిగ్గజం పీలే, తరువాతి తరం హీరో డీగో మారడోనా..ప్రస్తుత స్టార్ క్రిస్టియానో రొనాల్డోను కాదని లియోనెల్ మెస్సీయే సాకర్ 'ఆల్‌టైమ్ గ్రేట్' అనేందుకు లెక్కకు మిక్కిలి ఉదాహరణలున్నాయి..రెండు నెలల కిందట జరిగిన ప్రపంచ కప్ ఫుట్‌బాల్ టోర్నీలో మెస్సీ చేసిన మాయాజాలాన్ని మరువగలమా ! మెగా టోర్నమెంట్‌లో కెప్టెన్‌గా ఒంటిచేత్తో జట్టుకు విజయాలు అందించాడు..అల్జీరియాతో ఆరంభ మ్యాచ్‌లో హ్యాట్రిక్‌తో అదరగొట్టాడు..ఆస్ట్రియాపై రెండు గోల్స్‌తో అద్భుతం చేశాడు..మెగా టోర్నీలో అత్యధికంగా 18 గోల్స్‌తో ఆల్‌టైమ్ గ్రేట్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు.. జోర్డాన్‌తో పోరులో కళ్లు చెదిరే ఫ్రీకిక్‌తో కొట్టిన గోల్‌ను ఏమని వర్ణించగలం ? ప్రీక్వార్టర్స్‌లో ఈజిప్టుతో, క్వార్టర్స్‌లో స్విట్జర్లాండ్‌తో, సెమీఫైనల్లో ఇంగ్లండ్‌తో నరాలు తెగే ఉత్కంఠభరిత మ్యాచ్‌లలో జట్టును నడిపించి, గెలిపించిన తీరు మెస్సీకే చెల్లు..

అంతర్జాతీయ పోటీలలో ఇకపై లియోనెల్ మెస్సీ మెరుపులను చూడలేకపోవచ్చు. కానీ క్లబ్ సాకర్‌లో 39 ఏళ్ల అర్జెంటీనా సూపర్ స్టార్ ఆటను కనులారా వీక్షించవచ్చు. రెండు దశాబ్దాల తన కెరీర్‌లో ఫుట్‌బాల్‌ను మరో స్థాయికి తీసుకెళ్లిన ఘనత మెస్సీది. స్వయంగా గోల్స్ కొట్టడంలో ఎంత మేటో..సహచరులు గోల్స్ సాధించేలా అవకాశాలు సృష్టించడంలో మెస్సీ అంతకు మించిన మొనగాడు. ఫుట్‌బాల్ ప్రపంచాన్ని ఊపేసిన మెస్సీ..అసలు సాకర్‌కే పనికిరాడని స్వస్థలం రొసారియో కోచ్‌లు పొమ్మన్నారు. 'పొట్టిగా ఉన్నావు. ఈ ఆటకేం సరిపోతావు' అని ఎద్దేవా చేశారు. పైగా..11 ఏళ్ల వయసులో హార్మోన్ ఎదుగుదల లోపం బయటపడడం మెస్సీకి ప్రతికూలమైంది. కానీ అమ్మమ్మ సెలియా ఒలివేరాకు మనవడు మెస్సీ ప్రతిభపై ఎనలేని నమ్మకం. ఆ విశ్వాసంతో కోచ్‌లను ఒప్పించి మనవడికి శిక్షణ ఇప్పించింది. ఈ తరుణంలో అమ్మమ్మ మరణించడం అతడిని తీరని విషాదంలోకి నెట్టింది. అయితే తనను గొప్ప సాకర్ ఆటగాడిగా చూడాలన్న అమ్మమ్మ స్వప్నం నెరవేర్చే లక్ష్యంతో మెస్సీ ఆ విషాదాన్ని దిగమింగాడు. లియోనెల్ సాకర్ స్టార్‌గా ఎదగడంలో బార్సిలోనా క్లబ్‌ది కీలక పాత్ర. మిగతా క్లబ్‌లన్నీ నో చెప్పిన వేళ..మెస్సీని తమ క్లబ్‌లో చేర్చుకొని అతడి అనారోగ్యానికి చికిత్స ఇప్పించడంతోపాటు సాకర్ ప్లేయర్‌గా తీర్చిదిద్దింది. 2004లో 17 ఏళ్ల వయస్సులో బార్సిలోనా తరపున పోటీ సాకర్‌లోకి అడుగుపెట్టిన మెస్సీ, 2005లో హంగేరి జట్టుపై అర్జెంటీనాకు అరంగేట్రం చేశాడు. ఆపై ప్రపంచ ఫుట్‌బాల్‌పై చెరగని ముద్ర వేశాడు.

(ఆంధ్రజ్యోతి క్రీడా విభాగం)

హార్దిక్, నితీశ్ ఫిట్!

సుందర్ కూడా ● అఫ్ఘాన్‌తో టీ20 సిరీస్‌కు సిద్ధం

హార్దిక్

బెంగళూరు: అఫ్ఘానిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు ముందు భారత్‌కు శుభవార్త. గాయాలతో బాధపడుతూ పునరావాస శిబిరంలో ఉంటున్న హార్దిక్ పాండ్యా, నితీశ్ కుమార్, వాషింగ్టన్ సుందర్ కోలుకుంటున్నారు. జట్టు ఎంపిక కోసం జాతీయ సెలెక్టర్లు ఈ వారంలో సమావేశం కానున్నారు. ఈనేపథ్యంలో హార్దిక్, నితీశ్ పేర్లను పరిగణనలోకి తీసుకోనున్నారు. హార్దిక్ తన మకాంను ముంబై నుంచి బెంగళూరుకు మార్చిన విషయం తెలిసిందే. అటు ప్రస్తుతం చెన్నైలో ఉన్న సుందర్ జట్టు సెలెక్షన్‌కన్నా ముందే సీఓఈలో ఫిట్‌నెస్ టెస్టుకు హాజరయ్యే అవకాశం ఉంది.

ఆసియా క్రీడలకు బుమ్రా: అఫ్ఘాన్‌తో సిరీస్‌కు బుమ్రా అందుబాటులో ఉండేది సందేహంగా మారింది. గాయం నుంచి కోలుకుంటున్న అతను ప్రస్తుతం సీఓఈలోనే ఉన్నాడు. అయితే ఆసియాకప్‌నకు బుమ్రా ఎంపికయ్యే అవకాశం ఉందని బోర్డు వర్గాలు పేర్కొన్నాయి.

జొకోకు ఝలక్

తొలి రౌండ్‌లోనే ఇంటిముఖం

మరీనో నవోన్

అర్జెంటీనా యువ ఆటగాడి చేతిలో ఓటమి ● యూఎస్ ఓపెన్

న్యూయార్క్: యూఎస్ ఓపెన్‌లో పెను సంచలనం నమోదైంది. నాలుగో సీడ్ నొవాక్ జొకోవిచ్ (39)కు తొలి రౌండ్‌లోనే షాక్ తగిలింది. సోమవారం జరిగిన పురుషుల సింగిల్స్ మొదటి రౌండ్‌లో జొకో 6-7(5), 7-5, 6-4, 2-6, 1-6తో మరీనో నవోన్ (అర్జెంటీనా) చేతిలో ఐదుసెట్లపాటు పోరాడి ఓడాడు. 4 గంటల 36 నిమిషాలపాటు సాగిన మారథాన్ మ్యాచ్‌లో జొకో కండరాల నొప్పులతో తీవ్రంగా ఇబ్బందులు పడ్డాడు. అంతేకాకుండా మ్యాచ్ ముగిసిన తర్వాత కన్నీటి పర్యంతమయ్యాడు. యూఎస్ ఓపెన్‌లో నొవాక్ తొలిరౌండ్‌లోనే వెనుదిరగడం అతడి కెరీర్‌లో ఇదే మొదటిసారి. మరోవైపు 25 ఏళ్ల నవోన్ కెరీర్‌లో ఈ ఏడాదే తొలి ఏటీపీ టైటిల్ నెగ్గాడు. ఇతర మ్యాచ్‌ల్లో 15వ సీడ్ అలెగ్జాండర్ బబ్లిక్ (కజకిస్థాన్) 6-4 6-2, 3-6, 6-1తో జె ఉల్ఫ్ (అమెరికా)పై, జైమ్ ఫరియా 6-3, 7-6(4), 4-6, 1-6, 6-2తో జాన్సన్ బ్రూక్స్‌బైపై గెలిచారు. మహిళల సింగిల్స్‌లో 9వ సీడ్ ఎలెనా స్విటోలినా 6-1, 6-2తో సోలానా సియర్రా (అర్జెంటీనా)ను, కరోలినా ప్లిస్కోవా (చెక్) 2-6, 7-5, 6-3తో హన్నే వాండవింకిల్‌ను, 18వ సీడ్ ఎకటరీనా అలెగ్జాండ్రోవా 6-2, 6-2తో మెకార్తీ కెస్లర్‌ను ఓడించారు. కాగా, వీనస్ విలియమ్స్ 2-6, 6-7(6) సోఫియా కెనిన్ చేతిలో పరాజయం పాలైంది.

వైభవ్ సెంచరీ మిస్

దులీప్ ట్రోఫీ

ఈస్ట్‌జోన్ 266 ఆలౌట్

నార్త్‌పై తిలక్‌వర్మ శతకం

వైభవ్ (92)

బెంగళూరు: ఈస్ట్‌జోన్ వైస్ కెప్టెన్ వైభవ్ సూర్యవంశీ దులీప్ ట్రోఫీ సెమీఫైనల్లో చెలరేగాడు. ఎడాపెడా షాట్లతో తన శైలిలో పరుగులు రాబట్టాడు. అయితే కొద్దిలో శతకం కోల్పోయాడు. సెంట్రల్ జోన్‌తో మ్యాచ్‌లో..సోమవారం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఈస్ట్‌జోన్ 266 పరుగులకు ఆలౌటైంది. వైభవ్ (81 బంతుల్లో 7 ఫోర్లు, 7 సిక్స్‌లతో 92), మరో ఓపెనర్ అభిమన్యు (69) మొదటి వికెట్‌కు 161 పరుగులు జోడించారు. ఆపై సెంట్రల్‌జోన్ బౌలర్లు విజృంభించడంతో ఈస్ట్‌జోన్ 266 పరుగులకే చేతులెత్తేసింది. సెంట్రల్‌జోన్ మొదటి ఇన్నింగ్స్‌లో 266 రన్స్ చేసిన విషయం విదితమే. అనంతరం రెండో ఇన్నింగ్స్ చేపట్టిన సెంట్రల్‌జోన్ రెండో రోజు ఆఖరికి 45/3తో ఆడుతోంది.

సూర్యవంశీ రికార్డు పుటల్లో: అతి పిన్న వయస్సు (15 సంవత్సరాల 157 రోజులు)లో దులీప్ ట్రోఫీలో అర్ధ శతకం సాధించిన బ్యాటర్‌గా వైభవ్ రికార్డుల కెక్కాడు. ఈక్రమంలో 57 ఏళ్లనాటి(1969) లక్ష్మణ్ సింగ్ (16 ఏళ్ల 23 రోజులు) పేరిట ఉన్న రికార్డును దాటేశాడు.

తిలక్ వర్మ (106 బ్యాటింగ్)

సౌత్‌జోన్ 285/9: కెప్టెన్ తిలక్ వర్మ (106 బ్యాటింగ్) శతకబాదడంతో నార్త్‌జోన్‌తో సెమీఫైనల్లో సౌత్‌జోన్ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం అందుకుంది. కిందటి రోజు స్కోరు 40/2తో సోమవారం, మొదటి ఇన్నింగ్స్ కొనసాగించిన సౌత్‌జోన్ ఆట ముగిసే సరికి 285/9 పరుగులు చేసింది. తిలక్, గోపాల్ (87) ఆరో వికెట్‌కు 175 పరుగులు జోడించారు. నార్త్‌జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 195 పరుగులకే ఆలౌటైన సంగతి తెలిసిందే.

బరిలో లక్ష్య, సాత్విక్ జోడీ

చైనా మాస్టర్స్ నేటి నుంచి

షెన్‌ఝున్: వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో అనామక ఆటగాడి చేతిలో కంగుతిన్న ఏస్ షట్లర్ లక్ష్య సేన్ మంగళవారం నుంచి జరిగే చైనా మాస్టర్స్‌లో టైటిలే లక్ష్యంగా బరిలోకి దిగనున్నాడు. శ్రీకాంత్ కూడా బరిలో నిలవనున్నాడు. మహిళల సింగిల్స్‌లో ఉన్నతి హుడా, తన్వీ శర్మ, దేవిక సిహాగ్ సత్తా చాటాలనుకొంటున్నారు. డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి, అర్జున్-హరిహరన్, మిక్స్‌డ్‌లో కపిల-తనీషా, రోహన్ కపూర్-రుత్విక జోడీలు ఆడనున్నాయి.

పారా ప్యాడ్లర్ల పతక మోత

న్యూఢిల్లీ: ఫిన్లాండ్ జరిగిన పారా టేబుల్ టెన్నిస్‌లో భారత ఆటగాళ్లు 16 పతకాలతో దుమ్ము రేపారు. 6 స్వర్ణ, 4 రజత, 6 కాంస్యాలతో పోటీలను ఘనంగా ముగించారు. సింగిల్స్ విభాగాలలోనే 10 పతకాలు కొల్లగొట్టారు. డబుల్స్‌లో 2 స్వర్ణ, ఒక రజత, 3 కాంస్యాలు లభించాయి.

పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ చెక్ అందజేత

సుబేదారి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నమిలిగొండకు చెందిన సదాల సంతోషికి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్‌ఆర్ ఎ ఫ్) నుంచి మంజూరైన రూ.2 లక్షల 50 వేల ఆర్థిక సహాయాన్ని వరంగల్ ఎంపీ కడియం కావ్య బాధితులకు సోమవారం అందజేశారు. సంతోషి క్యాన్సర్ చికిత్సకు ఆర్థిక సహాయం అవసరమన్న విషయం తన దృష్టికి రాగానే ఎంపీ కావ్య వెంటనే స్పందించి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి సహాయం అందేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వ సహాయం అందేలా తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

బాధితులకు చెక్ ఇస్తున్న ఎంపీ కావ్య

ఎంఓయూతో వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రం తదితరులు

జర్మనీ వర్సిటీతో కేయూ ఎంఓయూ

కేయూ క్యాంపస్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : జర్మనీలోని రూట్లింగెన్ వర్సిటీలో కాకతీయ యూనివర్సిటీ అవగాహన (ఎంఓయూ) చేసుకుంది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో జర్మనీ రూట్లింగెన్ వర్సిటీ ప్రతినిధులు ప్రొఫెసర్ బ్రూనే జోచెన్, సైపాన్ డెగ్లెమన్, కేయూ, ఓయూ వీసీలు ప్రొఫెసర్ కె.ప్రతాప్‌రెడ్డి, మొలుగూరి కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, ఓఎస్డీ ప్రొఫెసర్ బైరు వెంకట్రామిరెడ్డి, నోడల్ అధికారి ఆర్. మల్లికార్జున్‌రెడ్డిల సమక్షంలో ఎంఓయూ చేసుకున్నారు. ఎంఓయూలో భాగంగా కేయూ మాస్టర్ కోర్సుల విద్యార్థులు మూడేళ్ళు కేయూలో, మరో రెండేళ్ళు జర్మనీ వర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించనున్నారు. కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన విద్యార్థులు రూట్లింగెన్ వర్సిటీలో మాస్టర్ ఆఫ్ ప్రొఫెషనల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, మాస్టర్ ఆఫ్ డిజిటల్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆఫ్ మాస్టర్స్ కోర్సుల్లో విద్యను కొనసాగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కేయూ నుంచి 20 మంది విద్యార్థులు మెరిట్, రిజర్వేషన్ల ప్రతిపాదికన వర్సిటీ సహకారంతో ఎంపిక చేస్తారు. అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం ఏర్పడుతోంది. జర్మనీలో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలను పొందేందుకు వీలు కలుగుతోంది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సూచనలతో రాష్ట్ర విద్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ యోగితారాణా, వీసీలు జర్మనీ పర్యటనలో భాగంగా ఎంఓయూ కుదుర్చుకున్నారు.

‘ప్రజావాణి’ ఫిర్యాదులపై దృష్టి సారించండి

- మునిసిపల్ కమిషనర్ తేజావత్ వెంకన్న
- జీడబ్ల్యూఎంసీ కార్యాలయంలో గ్రీవెన్స్
- 72 ఫిర్యాదులు స్వీకరించిన అధికారులు

వరంగల్ కార్పొరేషన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని, గడువులోగా వాటిని పరిష్కరించాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ తేజావత్ వెంకన్న అధికారులకు సూచించారు. సోమవారం గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ వెంకన్న ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి అక్కడి వింగ్ అధికారులకు పరిష్కారనిమిత్తం అందజేశారు. పన్నుల విభాగం, శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్, డీఆర్‌ఎఫ్ విభాగాలపై గత వారం వచ్చిన ఫిర్యాదులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పరిష్కారమార్గం చూపాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు లేకుండా చూడాలన్నారు. ప్రజావాణికి మొత్తం 72 దరఖాస్తులు రాగా వాటిని పరిష్కరించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ రాజ్‌కుమార్, ఇన్‌చార్జి సీపీ రవీందర్ రాడేకర్, పన్నుల అధికారి రామకృష్ణ, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రెటరి అనీల్‌బాబు, హెచ్‌వో లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఫిర్యాదుదారులు

జీడబ్ల్యూఎంసీ ముద్రించిన సావనీర్ చించివేత

వరంగల్ కార్పొరేషన్ : ఇటీవల జీడబ్ల్యూఎంసీ ముద్రించిన ‘సుస్థిర అభివృద్ధి- సమగ్ర ప్రగతి’ అనే నినాదంతో ముద్రించిన సావనీర్ తప్పుల తడకగా ఉందని వెంటనే రద్దు చేసి కొత్తగా సావనీర్‌ను ముద్రించాలని బీఆర్‌ఎస్ తాజా మాజీ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. సోమవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమం జరుగుతుండగా మాజీ కార్పొరేటర్లు సావనీర్ కాపీలను బహిరంగంగా చింపి వేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు మరపల్లి రవి, ఆవాల రాధికరెడ్డి మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ మునిసిపాలిటీకి మంజూరు చేసిన నిధుల నుంచి ఇప్పటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటే సావనీర్‌లో కాంగ్రెస్ నాయకుల ఫొటోలు పెట్టడం సరైంది కాదని మండిపడ్డారు. మాజీ మేయర్ గుండు సుధారాణి రెండు సంవత్సరాల పాటు బీఆర్‌ఎస్ మేయర్‌గా పని చేసి మధ్యలో పార్టీ మారి కాంగ్రెస్ అభివృద్ధి చేసినట్టు చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మజూద్, గుగులోత్ రాజులు ఉన్నారు.

అధికారులు స్వీకరించిన వినతులు..

టౌన్ ప్లానింగ్ - 27, ఇంజనీరింగ్ -21, హెల్త్ అండ్ శానిటేషన్ - 09, రెవెన్యూ - 11, నీటి సరఫరా -03, హార్టికల్చర్ - 01 మొత్తం - 72 ఫిర్యాదులు వచ్చాయి.

ఫిర్యాదులు ఇలా..

హంటర్‌రోడ్డు నందిహిల్స్ రోడ్ నెంబర్ -9లో రోడ్లు, డ్రైనేజీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. మట్టి రోడ్లపై డ్రైనేజీ నీళ్లు నిలిచి దోమలు, ఈగల వల్ల రోగాల బారిన పడుతున్నామని, వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

హనుమకొండ అలంకార్ నుంచి వెయ్యి స్తంభాల గుడికి వెళ్లే మార్గంలో రోడ్లపై గొర్రు, మేకల తలకాయ, కాళ్లు కాల్చి వేస్టేజ్‌ని రోడ్లపైనే పడేస్తున్నారని, దీంతో ఆ రోడ్డంతా దుర్వాసన వస్తోందని, దీనిపై గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

హనుమకొండ సప్తగిరి కాలనీ రోడ్డు నెంబర్ -1లో ఉన్న ఖాళీ స్థలంలో గొర్రెలు, మేకల మందలు ఏర్పాటు చేసి క్రమ విక్రయాలు జరుపుతున్నారని, చాలా కాలంగా జంతువుల మందలు ఒకే చోట ఉండడం వల్ల మల మూత్రాలతో దుర్వాసన వస్తోందని, యజమానులను పిలిచి చెప్పినా పట్టించుకోవడం లేదని, సమస్యను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు ఫిర్యాదు చేశారు.

గ్రేటర్ వరంగల్ 37, 38 డివిజన్లలో సుమారు 20 వేల మంది ప్రజలు నివసిస్తున్నారని, ఇక్కడ చాలా కాలంగా తాగునీటి సమస్య ఉందని, వారానికి ఒక సారి కూడా నల్లా నీరు రావడం లేదని, దీనిపై గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, ఇప్పటికైనా తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరారు.

అభివృద్ధిని చేసి చూపిస్తున్నాం..

(3వ పేజీ తరువాయి)

కేటాయించినట్లు వివరించారు. పురాతన ఫిల్టర్ బెడ్లను ఆధునీకరించి నగర వాసులకు స్వచ్ఛమైన తాగునీటి కల్పనకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇంత అభివృద్ధి అం దరికి కనిపిస్తుంది కానీ బీఆర్ఎస్, బీజేపీకి కనిపించడం లేదన్నారు.

కుటుంబంపై నిందలు

బీఆర్ఎస్, బీజేపీ తనపై పని గట్టుకొని తప్పు డు ఆరోపణలు చేస్తున్నారని రాజేందర్‌రెడ్డి చెప్పా రు. వివరాలతో ఆరోపణలను తిప్పికొడుతుంటే స హించ లేక తన కుటుంబ సభ్యులపై నిందలు వే స్తున్నారన్నారు. రాజకీయంగా ఎదుర్కొలేక అడ్డదారులు తొక్కుతున్నారని మండిపడ్డారు.

ఎంపీ అరవింద్‌కు గుండు గీయిస్తాం..

బీజేపీ ఎంపీ అరవింద్ వరంగల్ వస్తే గుండు గీయిస్తామని రాజేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అరవిందతో పాటు బీజేపీ నేతలు ముఖ్యమంత్రిపై పస లేని విమర్శలు చేస్తున్నారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై బీజేపీ నేతలు రాజకీయం చేస్తున్నారన్నారు. వైయస్ హయంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రవేశపెట్టిన సంగతి బీజేపీ గుర్తించాలన్నారు. అరవింద్ వాళ్ల కుటుంబానికి రాజకీయ బాటలు వేసిందే కాంగ్రెస్ అన్నారు. డీ శ్రీనివాస్‌కు అత్యున్నత స్థానం కల్పించిన కాంగ్రెస్‌ను అరవింద్ కృతజ్ఞత లేకుండా మాట్లాడడం అవివేకమన్నారు.

ఉద్యోగులపై హరీశ్‌రావు కపట ప్రేమ

పదేళ్ల పాలనలో ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతం ఇవ్వలేని బీఆర్ఎస్ వాళ్ల సమస్యలపై గళమెత్తడం విచిత్రంగా ఉందన్నారు. ఎమ్మెల్యే హరీశ్‌రావు ఉద్యోగులపై కపట ప్రేమను ఒలకబోస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ మరిచిన ఉద్యోగులు, ప్రజలు వారి అసమర్థ పాలనను మరచిపోరన్నారు.

అభివృద్ధిపై చర్చకు రండి..

వరంగల్ అభివృద్ధిపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు దమ్మొంటే ప్రజా సమక్షంలో చర్చకు రావాలని రాజేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పశ్చిమ అభివృద్ధిపై జనమే తీర్పు ఇస్తారని ఇందుకు సిద్దమా అంటూ సవాల్ విసిరారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బత్తిని శ్రీనివాస్, జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, శ్రీనివాస్, రాజు, కిషన్, బంక సరళ, సంపత్ యాదవ్, ఆరూరి సాంబయ్య, పెరుమాండ్ల రామక్రిష్ణ, రహీమున్నీసా, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఎఫ్‌ఆర్‌ఎస్‌పై దృష్టి సారించాలి

వరంగల్ డీఐఈవో జి. శ్రీధర్ సుమన్

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియెట్ విద్యా శాఖలో ప్రవేశపెట్టిన కొత్త ఎఫ్ఆర్ఎస్ హాజరుపై అందరూ దృష్టి సారించాలని వరంగల్ డీఐఈవో జి. శ్రీధర్‌సుమన్ అన్నారు. సోమవారం హనుమకొండలోని డీఐఈవో ఆఫీస్ నుంచి జిల్లాలోని జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లతో గూగల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూతనంగా ప్రవేశపెట్టిన యాప్‌లో మరిన్ని ఫీచర్లు జోడించడంతో విద్యార్థుల హాజరుతో పాటు ఇత రత్ర ఆఫీస్ నిర్వహణ పనులు సులభంగా పూర్తవుతున్నాయన్నారు. జిల్లాలోని 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 200 మంది సిబ్బంది, 2400 మంది విద్యార్థుల హాజరు నమోదు అవుతుందన్నారు. మాస్టర్ ట్రైనర్ కేశవ్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి న్యాయం చేయాలి

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పనికల శ్రీనివాస్

హనుమకొండ టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోనంబర్ 99ని వెంటనే రద్దు చేసి సీఎం రేవంత్‌రెడ్డి మాలలకు న్యాయం చేయాలని జాతీయ మాల మహానాడు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పనికల శ్రీనివాస్ కోరారు. సోమవారం జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడి కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 600 మంది సచివాలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈసందర్భంగా జిల్లాఅధ్యక్షుడు పనికల శ్రీనివాస్ మాట్లాడుతూ మాలల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సచివాలయం ముట్టడిలో పాల్గొన్న మాలలను అదుపులోకి తీసుకొని సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు సంపతి రఘు, సాధు కుమారస్వామి, బండారి మహేందర్, మద్దెల సురేందర్, గరిగె రాజ్‌కుమార్, ఉసిల్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

‘ప్రజా సమస్యలు పరిష్కరించాలి’

హసన్‌పర్తి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ప్రజలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, మహిళలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కమిటీ పిలుపు మేరకు సోమవారం హసన్‌పర్తి మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ నిర్వహించిన ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలకు నాణ్యమైన విద్య, మెరుగైన ప్రభుత్వ వైద్యసేవలు అందించడంతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరి చేసి పట్టాలు పంపిణీ చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి వేలు రజిత, మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్, మంద సుచందర్, పార్టీ కార్యకర్తలు మెట్టు సమ్మన్న, పల్లె చందన, లక్ష్మి, రవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి

- కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

మహనీయుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

హనుమకొండ కలెక్టరేట్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సంచార జాతుల విముక్తి ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, అదనపు కలెక్టర్ ఎన్.రవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..సంచార జాతులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమానికి, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎస్.లక్ష్మణ్, ఆర్ సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంకటహర చతుర్థి

హనుమకొండ కల్చరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో శ్రావణమాసం శివప్రీతికర సోమవారం సంకటహర చతుర్ది కలిసి రావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సుప్రభాత సేవ, నిత్యాహ్నికం అనంతరం సంకటహర చతుర్ది సందర్భంగా ఉత్తిష్ట గణపతికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి- నీలిమా దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో ఉత్తిష్ట గణపతికి గరికతో మహాపూజ చేశారు. ఆలయ ఈవో అనిల్ కుమార్ పర్యవేక్షించారు.

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

కాజీపేట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): పేదలకు ఇళ్ల పట్టాలను తక్షణమే ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.చుక్కయ్య డిమాండ్ చేశారు. సోమవారం కాజీపేటలోని మునిసిపాలిటీ, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట పార్టీ మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.చుక్కయ మాట్లాడుతూ.. కాజీపేట మండలంలోని ప్రజలు అనేక సమస్యలతో చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తొట్టె మల్లేశం, జంపాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అవసరార్థులను ఆదుకుంటాం..

విద్యార్థికి లాప్‌టాప్ అందజేస్తున్న లయన్స్ నాయకులు

హనుమకొండ కల్చరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఉయ్ సర్వ్ నినాదంతో అవసరార్థులను ఆదుకోవడంలో ఇతర స్వచ్ఛంద సంస్థలకు భిన్నంగా తమ అంతర్జాతీయ లయన్స్ ముందు వరుసలో ఉంటుందని 320 ఎఫ్ జిల్లా గవర్నర్ నరహరి సుధాకర్‌రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ న్యూశాయంపేట అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.డి.ఉస్మాన్‌ల ఆధ్వర్యంలో కిట్స్‌లో బీటెక్ చదువుతున్న నిరుపేద విద్యార్థి షాన్‌పాషాకు చదువులో రాణించేందుకు ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ నాయకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ట్రెజరర్ శ్రీనివాస్, అమృతరావు, అశోక్‌రావు, సత్యనారాయణరెడ్డి, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

‘ఆ హెచ్‌ఎంలపై చర్యలు తీసుకోవాలి’

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న శానిటేషన్ కార్మికుల వేతనాల్లో కోతలు విధిస్తున్న హెచ్ఎంలపై చర్యలు తీసుకోవాలని టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కన్నం సునిల్ డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండలోని డీఈవో కార్యాలయంలో డీఈవో గిరిరాజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చీపుర్లు, ఫినాయిల్ కొనుగోళ్ల పేరుతో శానిటేషన్ కార్మికులకు రావాల్సిన రూ. 6 వేల నుంచి రూ. 2 వేలు మినహాయించి రూ. 4 వేలు మాత్రమే హెచ్ఎంలు చెల్లిస్తున్నట్లు డీఈవో దృష్టికి తీసుకువచ్చారు. వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ రంజిత్, కాడపాక రాజేందర్ పాల్గొన్నారు.

ఓటర్లకు నోటీసులు

హసన్‌పర్తి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు వచ్చిన నోటీసులకు ఓటర్లతో కలిసి ఆధారాలతో కూడిన దరఖాస్తులను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుమనవాణి ఓటర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీడీవో వెంట సూపర్‌వైజర్ రమేష్, బీఎల్‌వోలు మంద గీతశ్రీ, పెద్దమ్మ లత, నాయకులు మారపల్లి రాంచంద్రారెడ్డి, వీసం సురేందర్‌రెడ్డి, తాళ్ల మధు, వేల్పుల సాంబయ్య, వల్లాల గంగన్న తదితరులున్నారు.

పుస్తకావిష్కరణ

హనుమకొండ కల్చరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ లష్కర్ బజార్‌లోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో 'హిందీ ఫోరం, హనుమకొండ' ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. రిటైర్డ్ హిందీ పండిట్ స్వర్గీయ వేమునూరి రాజమౌళి తెలుగు నుంచి హిందీలోకి అనువాదం చేసిన విశిష్టాద్వైత ప్రవర్ ఆంధ్ర పూర్ణాచార్యులు జీహిందీ పుస్తకాన్ని విద్యాశాఖ ఏఎంఓ బి.మన్మోహన్ ఆవిష్కరించారు. హెచ్ఎం ఎ.వెంకట్ రామ్, ఆర్.లక్ష్మణ్, సుధాకర్, ఎస్.కె. గౌస్ పాషా, ఓదెల ఆశా జ్యోతి, అజీముద్దీన్, చిత్రలేఖ, సి.హెచ్. రాములు, హిందీ పండితులు పాల్గొన్నారు.

‘నెట్’లో సత్తా చాటిన శ్రీధర్‌కుమార్



కేయూ క్యాంపస్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్) పరీక్షలో కేయూ ఎకానమిక్స్ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీధర్‌కుమార్ లోథ్ సత్తా చాటారు. ఆదివారం వెల్లడించిన నెట్‌లో శ్రీధర్ కుమార్‌లోత్ అర్హత సాధించారు. శ్రీధర్‌కుమార్ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ - సైన్స్ కళాశాలలో ఎకానమిక్స్ విభాగాధిపతిగా పని చేస్తున్నారు. నెట్ ఎకానమిక్స్‌లో అర్హత సాధించడంపట్ల ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

‘రాజ్యాధికారం కోసమే మల్లన్న పాదయాత్ర’

వడ్డేపల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టీఆర్‌పీ) వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న సెప్టెంబరు 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేయనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజినీకుమార్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ అన్నారు. సోమవారం హనుమకొండ అమరావతినగర్ వద్ద గల టీఆర్‌పీ ప్రాంతీయ కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు అయినవోలు మల్లికార్జునశాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో టీఆర్‌పీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పోలు రాజు, గ్రేటర్ వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిలి శ్రీనివాస్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెండెల సంపత్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, జిల్లా నాయకులు పూజారి సత్యనారాయణ, గరిగె సుమతి తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై కేసును నిరసిస్తూ కాంగ్రెస్ ధర్నా

- ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలి
- కాంగ్రెస్ నాయకుడు పెరుమాండ్ల రామక్రిష్ణ

అశోకా జంక్షన్‌లో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హనుమకొండ సిటీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : లోకసభలో కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై నమోదైన కేసును నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ నాయకులు ధర్నా చేపట్టారు. సోమవారం సాయంత్రం హనుమకొండ డీసీసీ భవన్ నుంచి అశోకా జంక్షన్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డాక్టరు పెరుమాండ్ల రామక్రిష్ణ మాట్లాడారు. ఉత్తరఖండ్ హల్దానీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను అవమానించిన బీజేఆర్, ఆర్ఎస్ఎస్ నేతలు, దళితుల పక్షాన మాట్లాడిన రాహుల్‌గాంధీపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని ఆరోపించారు. అధికార బలంతో బీజేపీ కాంగ్రెస్ అధినేతలపై అనుచిత చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. వెంటనే ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని లేని పక్షంలో దళితుల ఆగ్రహానికి గురి కాక తప్పదన్నారు. జిల్లా కాంగ్రెస్ మీడియా సెల్ కమిటీ చైర్మన్ మార్క విజయ్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీని రాజకీయంగా ఎదుర్కొలేని బీజేపీ వక్రమార్గంలో చర్యలు తీసుకుంటోందని విమర్శించారు. ప్రజల పక్షాన గళమెత్తే రాహుల్‌గాంధీ దేశ ప్రజలంతా అండగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆరూరి సాంబయ్యతో పాటు రాజ్‌కుమార్, లక్ష్మారెడ్డి, వెంకటేష్, హరిబాబు, వినయ్, నాగరాజు, రహీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన ఎస్సీ సెల్ నాయకులు

ఉత్తరాఖండ్ హల్వానీలో మల్లికార్జున ఖర్గేను అవమానించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలనే విజ్ఞప్తితో హనుమకొండ, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆరూరి సాంబయ్య, చిలువేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరంగల్ సీపీ ఎన్ శ్వేతను కలిశారు. సోమవారం సాయంత్రం పోలీసు కమిషనరేట్‌లో కలిసిన నాయకులు ఘటనకు బాధ్యులైన బీజేపీ, ఆర్ఎస్ఎస్ బాధ్యులను చట్టపరంగా శిక్షించాలని, అట్రాసిటీ కేసు బనాయించాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సీ సెల్ అధ్యక్షులు తెలిపారు. కార్యక్రమంలో డాక్టరు పెరుమాండ్ల రామక్రిష్ణ, చిరంజీవి, రాజభద్రయ్య, రవి, రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు కాళోజీ కళాక్షేత్రంలో పెద్ది యాది సభ

(3వ పేజీ తరువాయి)

జోరిక రమేష్, అబ్దుల్ నబి, డాక్టర్ మంద వీరస్వామి మాట్లాడారు. సుదర్శన్‌రెడ్డి యాది సభ సెప్టెంబరు 2న మధ్యాహ్నం 3 గంటలకు హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో తెలంగాణ పూర్వ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తొలి, మలిదశ ఉద్యమకారులు, పెద్ది సుదర్శన్‌రెడ్డి అభిమానులు, కవులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. సమావేశంలో సీపీఐ నేత వెంకట్రాములు, న్యూడెమోక్రసీ నేత నున్న అప్పారావు, ట్రైబల్ జేఏసీ నేత జైసింగ్ రాథోడ్, వలీ ఉల్లాఖాద్రి, డాక్టర్ సూత్రపు అనిల్, భిక్షపతి నాయక్, డాక్టర్ ఫిరోజ్, నీలం రాజకిశోర్, డాక్టర్ సురాసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...

దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !

పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.

సంప్రదించగలరు : హన్మకొండ

Hanamkonda ACO - 9985410935,
Hasanparthy SR - 8519926489,
Hanamkonda - 9704361601
Parkal SR- 7396327489,
Kazipet SR - 8247285199, ACM - 9985411664

పదేళ్ల పింక్ పాలన కంటే.. వెయ్యిరోజుల ప్రజాపాలన భేష్

ప్రజాభిమానాన్ని పొందిన సీఎం రేవంత్‌రెడ్డి: పొంగులేటి

కేసముద్రం బహిరంగ సభలో వృద్ధురాలిని ముద్దాడుతున్న పొంగులేటి

కేసముద్రం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): "పదేళ్ల పింక్ పార్టీ పాలన కంటే వెయ్యిరోజుల ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ పాలన భేష్. ఈ విషయాన్ని రాష్ట్రంలోని ఏ ఇంటికి వెళ్లినా, ఏ ఆడబిడ్డను, ఏ రైతును అడిగినా చెబుతారు" అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. "వెయ్యిరోజుల ప్రభుత్వం ఏం చేసిందంటూ రేపో మాపో ఆ పింక్ కలరోళ్లు ఏదో కార్యక్రమం చేపడుతున్నారట! వాళ్లకు కళ్లుండి కనబడడం లేదా? చెవులుండి వినబడడంలేదా?" అని బీఆర్ఎస్ నేతలనుద్దేశించి మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. వెయ్యిరోజుల పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాభిమానం పొందారని తెలిపారు.

ప్రజల ఆశీస్సులకు అనుగుణంగా పాలన: తుమ్మల

ఖమ్మం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రజల ఆశీస్సులకు అనుగుణంగా రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజాప్రభుత్వ పాలన సాగుతోందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ వెయ్యి రోజుల్లో ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తున్నామని చెప్పారు. వ్యవసాయ శాఖ మంత్రిగా తాను సీఎం రేవంత్‌రెడ్డికి మంచి పేరు తెచ్చేలా పనిచేస్తున్నానని, రైతులు, రైతు కూలీల సంక్షేమానికి కృషిచేస్తున్నానని తెలిపారు. ఖమ్మం నగరంలో సోమవారంపర్యటించిన ఆయన.. ప్రకాష్‌నగర్‌లో రూ.12 కోట్లతో చేపట్టే రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సీఎం రేవంత్‌రెడ్డిని ఆశీర్వదించడంతో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చెప్పారు. అన్నివర్గాలకు న్యాయం చేయాలనే తపనతో సీఎం పనిచేస్తున్నారని కితాబిచ్చారు. సీఎం ఆలోచనలకు అనుగుణంగా రైతుల సంక్షేమానికి తాను కృషిచేస్తున్నానన్నారు.

'ఇన్వెస్ట్ తెలంగాణ' సదస్సు నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు : డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026'ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో జరిగే ఈ సదస్సు ఏర్పాట్లపై సోమవారం ఆయన ప్రజాభవన్‌లో సమీక్ష నిర్వహించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు పాల్గొన్నారు. సదస్సుకు సంబంధించి ప్రతి అంశాన్ని సమీక్షించి, నిర్ణయాలు వేగంగా తీసుకునేలా ప్రజాభవన్‌లో ప్రత్యేకంగా వార్‌రూమ్‌ను ఏర్పాటు చేయాలని భట్టి సూచించారు. సదస్సు నిర్వహణకు కమిటీలను ఏర్పాటు చేసి, సీనియర్ ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. సదస్సుకు ప్రత్యేకమైన లోగోను రూపొందించాలన్నారు. అక్టోబర్ మొదటి లేదా రెండో వారంలో ఢిల్లీలో కర్టెన్‌రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

మూడు ఆస్పత్రులకు నేను సూచించిన పేర్లే

సీఎం ప్రకటనపై మంత్రి కోమటిరెడ్డి హర్షం

అల్వాల్, ఎల్బీనగర్‌లలో నిర్మించే టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు... తాను సూచించిన పేర్లనే పెడతామని అంబర్‌పేటలో జరిగిన సభలో సీఎం ప్రకటించడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. అల్వాల్ టిమ్స్‌కు టి.అంజయ్య, ఎల్బీనగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ, వరంగల్ సూపర్ స్పెషాలిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టాలని.. తాను సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభోత్సవం రోజు సీఎం రేవంత్‌ను కోరానని మంత్రి తెలిపారు. తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించినందుకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

జాతీయ సదస్సులో తెలంగాణ జలభద్రత నమూనా

దేశానికి దిశానిర్దేశం చేసేలా రాష్ట్ర విధానం: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): సుస్థిర జలవనరుల నిర్వహణపై కేంద్ర జలశక్తి శాఖ సెప్టెంబరు 1, 2 తేదీల్లో న్యూఢిల్లీలో నిర్వహించనున్న జాతీయ సదస్సులో తెలంగాణ తన 'సమగ్ర జలభద్రత నమూనా'ను దేశం ముందుంచనుందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. సచివాలయంలో శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సదస్సులో ఇవ్వాల్సిన ప్రజెంటేషన్, జలసంరక్షణ కార్యక్రమాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. జలవనరుల సంరక్షణ నుంచి సురక్షిత తాగునీటి సరఫరా వరకు పలు అంశాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం సాధిస్తూ, నిర్దిష్ట కాలపరిమితితో కూడిన జాతీయ కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని మంత్రి తెలిపారు.

బీఆర్ఎస్‌ది నిరసన రాజకీయం: మంత్రి పొన్నం

హైదరాబాద్, అక్కన్నపేట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం చాపగాని తండాలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజా పాలనలో సాధించిన విజయాలను చూసి బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా అప్పులపాలు చేసిన బీఆర్ఎస్‌కు నిరసన తెలిపే నైతిక హక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, రేషన్ కార్డులు, 72వేల ఉద్యోగాలు ఇచ్చామని, మహిళలను బస్సులకు యజమానులుగా చేశామని పేర్కొన్నారు.

జపాన్ భాష నేర్చుకుంటే ఉద్యోగావకాశాలు: వివేక్

జపాన్‌లో పని చేస్తున్న తెలంగాణ నర్సులతో మంత్రి వివేక్ వెంకటస్వామి భేటీ అయ్యారు. టామ్‌కామ్(తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ) బృందంతో కలిసి టోక్యో వెళ్లిన మంత్రి... జపాన్‌లో నర్సులు పని చేసే పరిస్థితులు, ఉద్యోగ సంబంధిత అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. రెండేళ్ల క్రితం టామ్‌కామ్ ద్వారా జపాన్‌కు వెళ్లిన తొలి బ్యాచ్ నర్సులు... తమ పని వాతావరణం, ఉద్యోగాలపై ఈ సందర్భంగా సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం 30 మంది తెలంగాణ నర్సులు జపాన్‌లో పని చేస్తున్నారని చెప్పారు. జపాన్ భాష నేర్చుకున్న నర్సులకు అక్కడ భారీగా ఉద్యోగావకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు.

471 ఎంఎల్‌డీ మురుగునీటి శుద్ధికి 22 ఎస్టీపీలు

నిర్మాణ, నిర్వహణ బాధ్యతలు 'రాఘవ సీవరేజ్' సంస్థకు..

కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో మురుగునీటి శుద్ధి సామర్థ్యాన్ని భారీగా పెంచేందుకు 22 సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల(ఎస్టీపీ) నిర్మాణం, నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రూ.1906.44 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో మొత్తం 471.50 ఎంఎల్‌డీ సామర్థ్యంతో 22 ఎస్టీపీలను నిర్మించనున్నారు. జీహెచ్ఎంసీ పరిధి నుంచి ఓఆర్ఆర్ వరకు ఉన్న అన్ని మున్సిపాలిటీలను కవర్ చేస్తూ తలపెట్టిన ప్రాజెక్టు నిర్మాణ పనులను బీవీఎస్ఆర్-ఎస్‌జీఎస్-ఆర్‌సీపీఎల్ (జేవీ)కి అప్పగిస్తూ సోమవారం జీవో జారీ చేసింది. ప్రాజెక్టు కోసం రాఘవ సీవరేజ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఎస్పీవీని ఏర్పాటు చేసి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి-నిర్మల దంపతుల కుమారుడు దత్తుసాయిరెడ్డితో రమేశ్ పటేల్ - మాయ పటేల్ దంపతుల కుమార్తె పాలక్ పటేల్ నిశ్చితార్థం సోమవారం రాత్రి రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలోని ఇవంతర కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ.. కాబోయే దంపతులను ఆశీర్వదించారు.

కేసీఆర్ రాజీనామా చెయ్!

(మొదటిపేజీ తరువాయి)

వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబర్‌పేట వద్ద జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. వెయ్యి రోజుల ప్రభుత్వ పాలనపై నిరసన కార్యక్రమాలు చేపడతామని బీఆర్ఎస్ ప్రకటించిందని ప్రస్తావించారు. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం విఫలమైనట్టా? అని ప్రశ్నించారు. "వెయ్యి రోజుల్లో రూ.22.25 కోట్లు మెక్కినవ్... ఏనాడైనా పేదలు, ఆడబిడ్డలు, నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు, దళితులు, గిరిజనులు, ఆదివాసీల కోసం ఏమన్నా ఇచ్చావా దుర్మార్గుడా? నీ బంధువులు చనిపోతే దినాలకు పోతవు. నీ మనవడికి దెబ్బ తగిలితే దవాఖానకు చూడడానికి పోతవు. ప్రజల కోసం బయటకు రావా? ఇందుకోసమేనా కోట్ల రూపాయల జీతభత్యాలు ఇచ్చి తెలంగాణ నిన్ను సాకుతున్నది? పందికొక్కులా ప్రజల సొమ్ము మెక్కి ఫామ్ హౌస్‌లో పండుకుంటే అయిపోయిందా? వెయ్యి రోజులు మొఖం చాటేసిన ప్రతిపక్ష నేత దేశంలో ఎవడైనా ఉన్నడా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ వెయ్యి రోజుల్లో తాను ఒక గంట సెలవు తీసుకోలేదని, కేసీఆర్ ఒక గంట సమయం కూడా వెచ్చించలేదని అన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి 365 రోజులు విధులకు రాకుంటే ఉద్యోగం నుంచి డిస్మిస్ చేస్తారని, మరి వెయ్యి రోజులు రాని కేసీఆర్‌ను ఏం చేయాలని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం ఐదుగురు తొమ్మిదిన్నర ఏళ్లు లక్ష కోట్లు దోచుకున్నారని, ఇప్పుడు వెయ్యి రోజుల్లో అప్పనంగా ప్రభుత్వం సొమ్ము మెక్కుతున్నారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ భవన్‌లో కార్యకర్తల రక్తం తీసుకొని, ప్రయివేటు ఆసుపత్రులకు అమ్ముకున్నరు. ఇంతకంటే దుర్మార్గుడు ఉంటరా? అని ప్రశ్నించారు. "హరీశ్‌రావు పెట్రోల్ తీసుకొని, అగ్గిపెట్టె మర్చిపోయిన నాటకం చూసి రెచ్చిపోయి ఎల్బీ నగర్‌లో శ్రీకాంతాచారి కాల్చుకున్నడు. 1200 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నది నువ్వు కాదా?" అన్నారు. వెయ్యి రోజుల్లో ఒక్క గంట కూడా ప్రజలకు కేటాయించని ప్రతిపక్ష నాయకుడు తక్షణమే రాజీనామా చేయాలనే డిమాండ్‌తో మంగళవారం నుంచి ఆరో తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కాంగ్రెస్, అనుబంధ సంఘాలకు ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఏడో తేదీన

అంబర్‌పేట సభలో జీహెచ్ఎంసీ నూతన లోగోను ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్

అసెంబ్లీ మొదలవుతుందని, కేసీఆర్ ఇప్పటికైనా సభకు వచ్చి ప్రజల సమస్యల మీద మాట్లాడాలని సూచించారు. ఇప్పటివరకు అనేక కష్టాలు పడి వ్యవస్థను దారిలోకి తెచ్చానని, ఇప్పటి నుంచి ప్రయాణం సాఫీగా సాగుతుందని, ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. కాళ్లు, చేతులు కూడదీసుకున్నామని, పాలన పట్టాలెక్కిందని, ఇక సాఫీగా నడిపిస్తానని చెప్పారు. ఏ రోజు కూడా తన కుటుంబం కోసం అధికారాన్ని దుర్వినియోగం చేసే ప్రసక్తే లేదన్నారు. తనను గుంపు మేస్త్రీ అని వెక్కిరిస్తున్నారని, తన గుంపు ప్రజలేనని, అందరూ కలిసి తనకు ఈ జిమ్మేదార్ ఇచ్చిండ్రని చెప్పారు. అమెరికాలో బాత్‌రూమ్‌లు కడిగి, అక్కడ బతకలేక వచ్చినాయన లాగా తాను కంపెనీల సీఈవోగా ప్రొజెక్టు చేసుకోవడం లేదని చెప్పారు. "కేసీఆర్ నేను, ముసలామె.. మాకు బుక్కెడు బువ్వ చాలని తెలంగాణ ప్రజలను నమ్మించి, తరువాత కొడుకు, బిడ్డ, అల్లుడు, సడ్డకుడి కొడుకు, దయాకర్‌రావు, మాధవరం కృష్ణారావు, దివాకర్‌రావులను పిలిచిండు. మందలెక్క జమై మంది సొమ్ము తిన్నరు. నేను ఏమన్నా అట్ల చేసిననా? నాకు అవకాశం వస్తే బల్మూరి వెంకట్, అద్దంకి దయాకర్, హన్మంతన్న, అనిల్ కుమార్, నవీన్ యాదవ్‌లకు అవకాశం ఇచ్చా. వీళ్లంతా నాకు చుట్టాలా? కాంగ్రెస్ కోసం కష్టపడ్డరు. భట్టి విక్రమార్క, గడ్డం ప్రసాద్, దామోదర రాజనరసింహ, అడ్లూరి లక్ష్మణ్, వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సీతక్క నా బంధువులా? కుటుంబ సభ్యులా? కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే కేటీఆర్, హరీశ్‌రావు, దయాకర్‌రావు, కృష్ణారావు, సంతోష్‌రావు, కవితారావులకు పదవులు ఇచ్చిండు. బయటోళ్లకు అవకాశం ఇచ్చిండా?" అని ప్రశ్నించారు. మహిళలకు ఉచిత ప్రయాణం పెడితే ఆటో డ్రైవర్లను ఉసిగొల్పిన దుర్మార్గపు చరిత్ర బీఆర్ఎస్‌దని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో కనీసం ఒక రేషన్ కార్డు ఇచ్చారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంలో ప్రతీ ఒక్కరికీ భారీ ఫామ్‌హౌస్‌లు ఉన్నాయని ప్రస్తావించారు. పేదోడికి ఇళ్లు కట్టాలని, బువ్వ పెట్టాలని ఒక్కరోజైనా ఆలోచన చేసినవా? అని ప్రశ్నించారు. సనత్‌నగర్ టిమ్స్‌కు మర్రి చెన్నారెడ్డి పేరు పెడితే ఆయన కాలి గోటికి సరిపోని వాళ్లు రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. అల్వాల్ టిమ్స్‌కు మాజీ ముఖ్యమంత్రి అంజయ్య పేరు, ఎల్బీనగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు, వరంగల్ టిమ్స్‌కు జయశంకర్ పేరు పెడుతున్నట్లు ప్రకటించారు. సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ తీసేస్తామంటున్న వాళ్లకు అదే ప్రాంతంలో సర్దార్ సర్వాయి పాపన్న, జ్యోతిరావు పూలె విగ్రహాలు పెట్టాలని ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. మలి దశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మను బీఆర్ఎస్ అనాథలా రోడ్డు మీద వేస్తే మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించామని, చాకలి ఐలమ్మ పేరును కోఠి మహిళా వర్సిటీకి పెట్టామని, ఆమె ముని మనువరాలిని మహిళా కమిషన్ సభ్యురాలిని చేశామని ప్రస్తావించారు. తాము ఏడాదికి రెండు లక్షల ఇళ్లు కడుతున్నామని, కేసీఆర్ పదేళ్లలో 20 లక్షల ఇళ్లు ఎందుకు కట్టలేక పోయారని అడిగారు. అంబర్‌పేటలో 10 ఎకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని సీఎం ప్రకటించారు. బతుకమ్మ కుంటను కబ్జా పెట్టిన ఎడ్ల సుధాకర్‌రెడ్డి కేసీఆర్ కోసం హెలికాప్టర్‌తో పూల వర్షం కురిపించాడని, కేసీఆర్ అలాంటి వ్యక్తులను ప్రోత్సహిస్తారని చెప్పారు. రూ.16 వేల కోట్ల మిగులు, రూ.70 వేల కోట్ల అప్పుతో కొత్త రాష్ట్రం ఏర్పడితే దాన్ని రూ.8.11 లక్షల కోట్లకు పెంచిన ఘనత కేసీఆర్‌ది అన్నారు.

ట్రై కార్పొరేషన్లకు కొత్త లోగోలు

నగరంలోని 3 మునిసిపల్ కార్పొరేషన్లకు కొత్త లోగోలు వచ్చాయి. అంబర్‌పేట సభలో సీఎం రేవంత్ వాటిని ఆవిష్కరించారు. ఆరున్నర నెలల క్రితం ఏర్పడిన జీహెచ్ఎంసీ, మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ), సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్(సీఎంసీ)లకు పురపాలక శాఖ లోగోలు రూపొందించింది. ప్రత్యేక ఆకారంలో 'ఎం' అక్షరాన్ని రూపొందించారు.పచ్చని ఆకులు, నీటి బొట్టు ఆకారాలు.. పచ్చదనం, పర్యావరణం, మెరుగైన పారిశుధ్య నిర్వహణను ప్రతిబింబిస్తాయని అధికారులు తెలిపారు.

నేడు ఢిల్లీకి రేవంత్‌రెడ్డి

ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ మావలంకర్ హాల్లో బుధవారం సాయంత్రం జరిగే వైఎస్ఆర్ అవార్డు ప్రదాన కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక విశిష్ట అతిథిగా హాజరు కానున్నారు. మాజీ ఎంపీ కేవీపీ రాంచందర్‌రావు ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, విశిష్ట అతిథిగా జైరాం రమేష్, గౌరవ అతిథులుగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం రేవంత్ ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి!

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి లేఖ రాశారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఢిల్లీలో మహారాష్ట్ర, తెలంగాణ నీటిపారుదల శాఖ కార్యదర్శులతో కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) కీలక సమావేశం జరుగుతోంది. 150 మీటర్ల ఎత్తుతోనే బ్యారేజీ నిర్మాణం కోసం తొలుత కసరత్తు జరిగింది. 152 మీటర్ల ఎత్తు కోసం పట్టుబట్టాలని అధికారులకు ఉన్నత స్థాయిలో ఆదేశాలు వచ్చాయి. దాంతో 152 మీటర్ల ఎత్తుతో కలిగే ముంపు, నీటి లభ్యత, ప్రయోజనాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేశారు. ఒక బ్యారేజీ వార్ధాపై, మరొకటి వెన్‌గంగాపై కట్టాలని ప్రతిపాదించారు. వార్ధా బ్యారేజీని 60 గేట్లతో, వెన్‌గంగాను 77 గేట్లతో నిర్మాణం చేపట్టాలన్నది యోచన. 867 మీటర్ల పొడవున వార్ధా, 1113.5 మీటర్ల పొడవున వెన్‌గంగా బ్యారేజీల నిర్మాణం చేపట్టాలన్నది ఆలోచన. ఈ రెండు కూడా 150 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తారు. నది ప్రవాహానికి అడ్డంగా లంబాకారంలో బ్యారేజీల నిర్మాణం చేపట్టాలన్నది ప్రతిపాదన. ఈ డిజైన్‌ను సీడబ్ల్యూసీతో సంప్రదింపులు జరిపి, సర్వేలో ప్రతిపాదించారు. ఈ మేరకు ప్రభుత్వానికి తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక(పీఎఫ్ఆర్)ను ఆర్వీ అసోసియేట్స్ అందించింది. ఎటువంటి గ్రామాల ముంపు లేకుండా 150 మీటర్ల ఎత్తుతో బ్యారేజీలు కట్టవచ్చని గుర్తు చేసింది. తెలంగాణ, మహారాష్ట్రల్లోనూ గ్రామాల ముంపు ఉండబోదని ఆ నివేదికలో పేర్కొన్నారు. 150 మీటర్ల ఎత్తుతో కడితే 4,215 ఎకరాల నదీగర్భం, చాప్రాల ఎకో సెన్సిటివిటీ జోన్‌కు చెందిన 943 ఎకరాలు ముంపునకు గురి అవుతాయి. అయితే, 1,018 ఎకరాలు సేకరిస్తే చాలని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీని 148 మీటర్ల ఎత్తుతో కట్టుకోవడానికి 2016 మార్చి 8వ తేదీన మహారాష్ట్రతో ఒప్పందం కూడా జరిగింది. దీన్ని అప్పట్లో 165 టీఎంసీలతో ప్రతిపాదించారు. 2015 ఫిబ్రవరి 13న హైడ్రాలజీ అనుమతి కూడా లభించింది. ఇరిగేషన్ ప్లానింగ్, అంతరాష్ట్ర క్లియరెన్, సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు(భూగర్భ జలాలపై), నిర్మాణం కోసం వినియోగించే యంత్ర పరికరాలు, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్(పంటలపై) అనుమతులు వచ్చాయి. ఇక పర్యావరణ అనుమతి కోసం తెలంగాణలో 2011 ఏప్రిల్‌లో బహిరంగ విచారణ కూడా జరిగింది. మహారాష్ట్రలో మాత్రం ఈ పని పూర్తికాలేదు. పలు అనుమతులు ఇదివరకే ఉండటంతో ఢిల్లీలో జరిగే భేటీలో మహారాష్ట్రను అధికారుల స్థాయిలో ఒప్పించే పనిలో రాష్ట్ర ప్రభుత్వం పడింది. అధికారుల స్థాయిలో సమావేశం అనంతరం ముఖ్యమంత్రుల స్థాయిలో తదుపరి భేటీ ఉంటుందని తెలుస్తోంది. తొలుత మహారాష్ట్ర ముందు 152 మీటర్ల ఎత్తు ప్రతిపాదనను ఉంచి, కనీసం 150 మీటర్ల ఎత్తుతో అయినా ఒప్పించాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. మంగళవారం జరిగే సమావేశానికి సహకరించడానికి సీఎంవో కూడా రంగంలోకి దిగింది. సీఎం కార్యాలయ కార్యదర్శి మాణిక్కరాజ్ కన్నన్, ప్రభుత్వ సలహాదారుఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ కార్యదర్శి ఇ.శ్రీధతోపాటు కీలక అధికారులంతా భేటీలో పాల్గొంటున్నారు.

ఫ్యూచర్ సిటీలో నార్త్ ఈస్టర్న్ వర్సిటీ క్యాంపస్

(మొదటిపేజీ తరువాయి)

ఆఫ్‌షోర్ క్యాంపస్‌ల ద్వారా హైదరాబాద్‌కు తీసుకురావడానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఆగస్టు 19 నుంచి 29 వరకు యూకేలో, అలాగే అధికారుల బృందం అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనల్లో సాధించిన చరిత్రాత్మక పురోగతి, ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థలతో కుదిరిన కీలక ఒప్పందాలు, అవగాహన ఒప్పందాలు, లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ తదితర వివరాలతో కూడిన నివేదికను ప్రభుత్వం నియమించిన ఉన్నత స్థాయి కమిటీ సోమవారం సీఎం రేవంత్‌కు అందజేసింది. ఐటీ, పరిశ్రమలు, ఫార్మా, లైఫ్ సైన్సెస్, పరిశోధన, డిఫెన్స్ రంగాల్లో ఇప్పటికే ప్రపంచపటంలో ప్రత్యేక ముద్ర వేసిన హైదరాబాద్ నగరాన్ని.. ఇప్పుడు అంతర్జాతీయ విద్యా, నైపుణ్య రంగానికి ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కమిటీ తన నివేదికలో స్పష్టం చేసింది. అమెరికాలోని నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ (బోస్టన్), యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ లండన్‌లు భారత్‌లో తమ తొలి ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు అంగీకరించాయని పేర్కొంది. ముఖ్యంగా నార్త్‌ఈస్టర్న్ వర్సిటీ తమ క్యాంపస్‌ను.. భారత్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసే అవకాశాలను ముమ్మరంగా పరిశీలిస్తున్నట్టు తెలిపింది. అలాగే.. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ , స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ సంస్థలతో చర్చలు సానుకూలంగా సాగాయని వెల్లడించింది. ఇక.. సీనియర్ ప్రభుత్వ, కార్పొరేట్ అధికారుల కోసం ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో స్వల్పకాలిక ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లను ప్రారంభించేందుకు హార్వర్డ్ యూనివర్సిటీ అంగీకరించినట్టు పేర్కొంది. ఈ అంతర్జాతీయ కోర్సులు వచ్చే నవంబర్ నుంచే ప్రారంభం కానున్నట్టు తెలిపింది. పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రతినిధి బృందం లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్, స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్, ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, మస్సాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, లండన్ బిజినెస్ స్కూల్, వర్జీనియా టెక్, ఇంపీరియల్ కాలేజ్ లండన్ వంటి దిగ్గజ విద్యాసంస్థల అధిపతులతో విస్తృత స్థాయి చర్చలు జరిపింది. ఆక్స్‌ఫర్డ్ వర్సిటీతో సంయుక్త పరిశోధన కేంద్రాలు, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ల ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చించింది. ఈమేరకు ఆయా సంస్థలకు చెందిన నిపుణుల బృందాలు త్వరలోనే హైదరాబాద్‌లో పర్యటించి.. ఇక్కడి వసతులను పరిశీలించనున్నాయి.

అత్యుత్తమ విద్యకు నాయకత్వం వహిస్తా..

కమిటీ నివేదికను స్వీకరించిన అనంతరం సీఎం రేవంత్ మాట్లాడారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి.. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలతో ఒప్పందాలు, అవగాహన ఒప్పందాలు, లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ విజయవంతంగా కుదరడం ద్వారా పెద్ద ప్రోత్సాహం లభించిందన్నారు. "రాష్ట్రంలోని 4 కోట్ల మంది ప్రజలతో ఈ విషయాన్ని పంచుకోవడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది. తెలంగాణతో పాటు మొత్తం భారతదేశంలోని యువత, చిన్నారులకు అత్యుత్తమ విద్యా అవకాశాలను అందించేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌కు నాయకత్వం వహిస్తాను" అని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు రానున్న ప్రపంచస్థాయి విద్యాసంస్థలు తెలంగాణతో పాటు దేశంలోని యువత, చిన్నారులకు కొత్త అవకాశాలను సృష్టిస్తాయని వ్యాఖ్యానించారు. యువత ఈ విద్యాసంస్థలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని, ప్రపంచ స్థాయిలో పోటీపడగల నిపుణులుగా ఎదగడానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని సీఎం అభిలషించారు.

'మల్లన్నసాగర్-ఘన్‌పూర్'కు సర్కారు గ్రీన్‌సిగ్నల్

గోదావరి తాగునీటి పథకం ఫేజ్ 2,3లో 7360కోట్లతో ప్యాకేజీ-1 పనులు

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మూసీ నది పునరుజ్జీవానికి కీలకమైన 'గోదావరి తాగునీటి సరఫరా' పథకం పనులకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మల్లన్నసాగర్ నుంచి ఘన్‌పూర్‌కు గోదావరి జలాలను తరలించి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను నింపే గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్-2, 3లో ప్యాకేజీ-1 పనుల ప్రారంభానికి అనుమతి ఇస్తూ సోమవారం పురపాలక శాఖ జీవో జారీ చేసింది. ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.7360 కోట్లు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో చేపట్టే ఈ పనుల్లో ప్రభుత్వం 40 శాతం, ఏజెన్సీ 60 శాతం పెట్టుబడి పెట్టేలా నిర్ణయించింది. ప్యాకేజీ-1 పనులను ఎల్-1 బిడ్డర్‌గా ఎంపికైన మేఘా సంస్థకు అప్పగించారు. మల్లన్నసాగర్ నుంచి ఘన్‌పూర్ వరకు 3000 మిల్లీమీటర్ల వ్యాసం కలిగిన పైప్‌లైన్‌ను రెండు వరసల్లో నిర్మించనున్నారు. ఒక్కో లైన్ ద్వారా 10 టీఎంసీల చొప్పున నీటిని తరలించనున్నారు. మల్లన్నసాగర్‌లో పంప్‌హౌస్, విద్యుత్తు పరికరాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ నిర్మాణంతోపాటు ఘన్‌పూర్‌లో 1170 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రం, 40 ఎంఎల్ సామర్థ్యంతో క్లియర్ వాటర్ జలాశయం కమ్ పంప్ హౌస్ ఏర్పాటు చేయనున్నారు.

రుణం ఆలస్యమైతే.. సొంత నిధులతో పనులు

ప్రాజెక్టు కోసం కాంట్రాక్టు దక్కించుకున్న మేఘా సంస్థ ఎస్పీవీని ఏర్పాటు చేసింది. మల్లన్నసాగర్ వాటర్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఒప్పందం కుదుర్చుకుంది. ప్రాజెక్టు అమలుకు బ్యాంకు రుణం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ రుణ మంజూరు ప్రక్రియ జాప్యం అవుతోంది. ఈ క్రమంలో పనులు ఆలస్యమవకుండా చూసేందుకు మేఘా సంస్థ సొంత నిధులతో పనులు చేపట్టాలని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం అనుమతించింది.

అధికారిక ఫ్లెక్సీలో కొండా సురేఖ ఫొటో ఔట్

శంకుస్థాపన శిలాఫలకాల్లోనూ లేని మంత్రి పేరు

కేసముద్రం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తారన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో అభివృద్ధి పనులకు సంబంధించి నిర్వహించిన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో అధికారులు మంత్రి కొండా సురేఖ ఫొటోను పెట్టలేదు. శిలాఫలకంపై ఆమె పేరును కూడా రాయలేదు. ఈ అంశం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సోమవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క.. కేసముద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించడంతోపాటు మునిసిపాలిటీ భవన నిర్మాణ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మునిసిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. అయితే ఈ సభావేదికపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, ప్రభుత్వ విప్, ఎంపీలు, ఎమ్మెల్యేలతోపాటు బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఫొటోలను కూడా ముద్రించారు. కానీ, ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రి అయిన కొండా సురేఖ ఫొటోను మాత్రం పెట్టలేదు. పైగా, ఈ కార్యక్రమానికి మంత్రి సురేఖ హాజరు కాకపోవడం గమనార్హం.

‘కాక్రోచ్’ల ప్రదర్శనపై నిషేధానికి సుప్రీం నో

న్యూఢిల్లీ, ఆగస్టు 31: కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సెప్టెంబరు 5న ఢిల్లీలో నిర్వహించదలపెట్టిన నిరసన ప్రదర్శనపై నిషేధం విధించేందుకు సోమవారం సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రతి ఒక్కరూ బాధ్యతతో, చట్ట ప్రకారం, శాంతియుతంగా వ్యవహరించాలని సూచించింది. నీట్ పేపర్ల లీకేజీపై జంతర్‌మంతర్ వద్ద జరిగిన ఆందోళనను విరమించిన సందర్భంగా ఇచ్చిన హామీలను కేంద్రం అమలు చేయడం లేదని ఆరోపిస్తూ ఆ రోజున ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీసు ప్రధాన కార్యాలయం వరకు ప్రదర్శన జరపాలని సీజేపీ నిర్ణయించింది. ఆ ప్రదర్శనపై నిషేధం విధించాలని రిటైర్డు ఢిల్లీ పోలీసు అధికారి రాజేంద్ర సింగ్ పిటిషన్ దాఖలు చేశారు. సెప్టెంబరు 12, 13 తేదీల్లో బ్రిక్స్ సదస్సు జరగనున్న దృష్ట్యా అది ముగిసే వరకు ఆందోళనను వాయిదా వేసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

అనలాగ్ పనీర్‌పై జొమాటో నిషేధం

న్యూఢిల్లీ, ఆగస్టు 31: పాలతో చేసే పనీర్, చీజ్‌తో కాకుండా.. అనలాగ్ పనీర్, చీజ్ వంటి ప్రత్యామ్నాయ కృత్రిమ డెయిరీ ఉత్పత్తులతో చేస్తున్న వంటకాలపై జొమాటో కఠిన నిర్ణయం తీసుకుంది. అనలాగ్ డెయిరీ ఉత్పత్తులతో తయారు చేసే వంటకాలను తన ప్లాట్‌ఫాంపై విక్రయించడాన్ని నిషేధిస్తున్నట్లు జొమాటో సోమవారం ప్రకటించింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపింది. తమ ప్లాట్‌ఫామ్‌లో నమోదైన రెస్టారెంట్లు, హోటళ్లు స్వచ్ఛమైన పాల ఉత్పత్తులతోనే ఆహారపదార్థాలు తయారు చేయాలని, అలా సాధ్యం కాకపోతే ఆ వంటకాలను మెనూ నుంచి తొలగించాలని సూచించింది. ఈ నిబంధనను పాటించని భాగస్వామ్య హోటళ్లను తమ జాబితా నుంచి తొలగిస్తామని హెచ్చరించింది.

నౌకాదళంలో చేరిన ఐఎన్ఎస్ నిపుణ్

ముంబై, ఆగస్టు 31: సముద్ర గర్భంలోకి చొచ్చుకెళ్లి అత్యంత క్లిష్టమైన ఆపరేషన్లు నిర్వహించే సత్తా కలిగిన స్వదేశీ డైవింగ్ సహాయక నౌక (డీఎస్‌వీ) ‘ఐఎన్ఎస్ నిపుణ్’ సోమవారం భారత నౌకాదళంలో చేరింది. ముంబైలోని నావల్ డాక్‌యార్డ్‌లో నావికాదళ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ సమక్షంలో ఈ నౌకను అధికారికంగా ప్రారంభించారు. గతేడాది ప్రారంభించిన ‘ఐఎన్ఎస్ నిస్తార్’ తర్వాత నేవీలో చేరిన రెండో డైవింగ్ సహాయక నౌక ఇది. ఐఎన్ఎస్ నిపుణ్‌ను విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ సంస్థ స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించింది. 10,500 టన్నుల బరువు మోసే సామర్థ్యం దీనికి ఉంది. సముద్ర గర్భంలో 300 మీటర్ల లోతు వరకూ వెళ్లి డైవింగ్ ఆపరేషన్లు నిర్వహించగలదు. వీటితో పాటు ప్రమాదంలో చిక్కుకున్న జలాంతర్గాములను రక్షించడంలోనూ ఇది కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు.

మతాలన్నింటిలో ఇస్లాం పవిత్రమైనది

- కర్ణాటక మంత్రి బసవరాజ వివాదాస్పద వ్యాఖ్యలు

బెంగళూరు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): అన్ని మతాలకంటే ఇస్లాం పవిత్రమైనదంటూ కర్ణాటక ఉన్నతవిద్యాశాఖ మంత్రి బసవరాజ రాయరెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ‘ఇస్లాం పట్ల తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దీని గురించి లోతుగా ఆలోచించాల్సి ఉంది’ అని కూడా మంత్రి వ్యాఖ్యానించారు. కొప్పళ జిల్లా కుకనూరులో ఆదివారం ముస్లింల సామూహిక వివాహాల్లో పాల్గొన్న ఆయన...‘నేను గుడులు, మఠాలకు వెళ్లను. కానీ హజ్‌యాత్రకు వెళ్లాలనే ఆశ ఉంది. కానీ అక్కడికి వెళ్లాలంటే ఇస్లాంలోకి చేరాల్సి ఉంటుంది. నేను ఖురాన్ అధ్యయనం చేయాలని అనుకుంటున్నాను.’ అని అన్నారు. బసవరాజ వ్యాఖ్యలపై బీజేపీ, హిందూ సంఘాలు తీవ్రస్థాయిలో నిరసనకు దిగాయి. దీంతో ఆయన సోమవారం వివరణ ఇచ్చారు. సమాజంలో అన్నిమతాలు ముఖ్యమైనవేనని, ఏ మతం కూడా తక్కువ కాదని చెప్పుకొచ్చారు. తాను నిర్దిష్టమైన ఏ మతానికీ అనుచరుడిని కాదని, తనకు కులం, మతం అనే భేదాభిప్రాయాలు లేవని పేర్కొన్నారు.

‘సింధు’పై హేగ్ ఆర్బిట్రేషన్ కోర్టు తీర్పు చెల్లదు

- ఆ కోర్టు ఏర్పాటే చట్టవిరుద్ధం: కేంద్రప్రభుత్వం

న్యూఢిల్లీ, ఆగస్టు 31: సింధు నదీ జలాల ఒప్పందంపై హేగ్‌లోని అంతర్జాతీయ మధ్యవర్తిత్వ న్యాయస్థానం(కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్) ఇచ్చిన తీర్పును భారత్ తిరస్కరించింది. భారత సార్వభౌమ నిర్ణయాలపై తీర్పులు ఇచ్చే అధికారం ఆ కోర్టుకు లేదని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ మోదీ సర్కారు నిర్ణయం తీసుకుంది. భారత్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ.. నెదర్లాండ్స్‌లోని హేగ్‌లో ఉన్న పర్మినెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్‌ను పాక్ గతంలో ఆశ్రయించింది. భారత్ ఈ ఒప్పందానికి ఏకపక్షంగా గుడ్‌బై చెప్పడం లేదా నిలిపివేయడం చెల్లదని, ఒప్పందం అమల్లో ఉంటుందని ఆర్బిట్రేషన్ కోర్టు తీర్పు జారీ చేసింది.

విరాళంగా రూ.4 కోట్ల చెక్.. బ్యాంక్ అకౌంట్‌లో ఉన్నది 3 రూపాయలు!

- అయోధ్య రామాలయ విరాళాల పరిశీలనలో వెలుగులోకి

అయోధ్య, ఆగస్టు 31: అయోధ్యలోని రామమందిర విరాళాల దుర్వినియోగంపై దర్యాప్తు జరుగుతున్న వేళ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఈ ఆలయానికి ఓ భక్తురాలు విరాళంగా ఇచ్చిన రూ.4 కోట్ల చెక్ బౌన్స్ అయ్యింది. ఇటీవల చెన్నైకి చెందిన ఓ భక్తురాలు రూ.4 కోట్ల చెక్కును రామమందిర తీర్థ క్షేత్ర ట్రస్టుకు అందజేశారు. ఆలయ అభివృద్ధికి విడిగా రూ.10 వేల నగదును విరాళంగా ఇచ్చారు. ఈ క్రమంలోనే డబ్బును డ్రా చేయడానికి ట్రస్టు సిబ్బంది బ్యాంకును సంప్రదించారు. కానీ ఆ చెక్కు బౌన్స్ అయ్యింది. సదరు మహిళ ఖాతాలో కేవలం రూ.3 బ్యాలన్స్ ఉన్నట్లు తెలుసుకుని సిబ్బంది షాక్ అయ్యారు. దీనిపై వివరణ కోరుతూ ఆమెకు నోటీసులు పంపనున్నట్లు సదరు బ్యాంకు తెలిపింది.

ఢిల్లీలో మరో ‘నిర్భయ’ కాండ

కదులుతున్న బస్సులో బాలికపై సామూహిక అత్యాచారం.. అఘాయిత్యానికి పాల్పడిన కండక్టర్, డ్రైవర్

- నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

కండక్టర్ సందీప్, నిందితులు నడిపిన బస్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 31: దేశ రాజధాని ఢిల్లీలో మరో ‘నిర్భయ’ తరహా దారుణం చోటుచేసుకుంది. 16 ఏళ్ల ఓ బాలికపై ఇద్దరు దుండగులు నడుస్తున్న బస్సులో లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన ఆగస్టు 4వ తేదీన జరిగినప్పటికీ.. వివరాలు సోమవారం వెల్లడయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురికి చెందిన 11వ తరగతి విద్యార్థిని.. తల్లి తిట్టిందన్న కోపంతో ఇల్లు వదిలి, ఢిల్లీ శివార్లలోని నోయిడా సెక్టార్ 63లో ఉండే తమ బంధువుల ఇంటికి బస్సులో బయల్దేరింది. చీకటి, దానికితోడు వర్షం కురుస్తుండటంతో ఆ బాలిక తాను దిగాల్సిన ప్రాంతాన్ని గుర్తించలేక, రాత్రి 9 గంటల సమయంలో సెక్టార్ 63 చేరుకోకముందే బస్సు నుంచి దిగేసింది. అక్కడి నుంచి వాళ్ల బంధువుల ఇల్లు మరో 25 కి.మీ.ల దూరం ఉండటంతో.. ఎలా వెళ్లాలా అని ఆలోచిస్తూ అక్కడే ఉండిపోయింది. ఇంతలో ఓ స్లీపర్ బస్సు వచ్చి ఆమె ముందు ఆగింది. దాంట్లో ఉన్న కండక్టర్ తాము నోయిడా సెక్టార్ 63 వైపే వెళ్తున్నామని చెప్పటంతో, ఆ బాలిక బస్సు ఎక్కింది. బస్సులో డ్రైవర్, కండక్టర్ తప్ప ఎవరూ లేరు. బస్సు బయల్దేరిన కొంతసేపటికి, కండక్టర్ ఆమెతో అసభ్యంగా ప్రవర్తిస్తూ లైంగికదాడి జరిపాడు. ఆ తర్వాత డ్రైవర్ కూడా దారుణానికి పాల్పడ్డాడు. ఇదంతా బస్సు కదులుతుండగానే జరిగింది. స్లీపర్ బస్సు కావటంతో కిటికీలకు ఉన్న తెరల వల్ల.. లోపల జరుగుతున్న అఘాయిత్యం గురించి బయట ఎవరికీ కనిపించలేదు. ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించి, ఓల్డ్ ఢిల్లీలోని కశ్మీర్ గేట్ సమీపంలో ఉన్న రింగురోడ్డు వద్ద బాలికను వదిలేసి వెళ్లిపోయారు. జరిగిన దారుణం నుంచి తేరుకొని బాలిక.. ఓ ఆటోలో సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి జరిగిన విషయం చెప్పింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని, అదే రోజు రాత్రి డ్రైవర్ కుల్‌దీప్, కండక్టర్ సందీప్‌ను అరెస్టు చేశారు. వారు యూపీలోకి కాన్పూర్‌నకు చెందిన వారని, నోయిడా నుంచి ఢిల్లీలోని కశ్మీర్‌గేట్ వరకూ దాదాపు 43 కి.మీ.ల దూరంపాటు బస్సును నడిపిస్తూనే దండుగులు బాలిక మీద లైంగికదాడికి పాల్పడ్డారని తేలింది. ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. కాగా, 2012లో ఢిల్లీ నగరం రోడ్లపై ఇదే తరహాలో ఓ నడుస్తున్న బస్సులో వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిన ఘటన యావత్ దేశాన్ని కుదిపేసిన విషయం తెలిసిందే.

నర్సరీ విద్యార్థినిపై డ్రైవర్ అఘాయిత్యం

ఔటర్ నార్త్ ఢిల్లీ పూత్‌ఖుర్ద్ అనే ప్రాంతంలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో.. నర్సరీ చదివే ఓ చిన్నారి మీద పాఠశాల బస్సు డ్రైవర్ పలుమార్లు లైంగికదాడి జరిపాడు. ఆగస్టు 19వ తేదీన ఈ దారుణం చోటుచేసుకుంది. నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. చిన్నారి పాఠశాలలోని బాత్‌రూమ్‌కు వెళ్తుండగా అనుసరించిన దుండగుడు.. ఆమె మీద పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు వెల్లడైంది. దీనిపై పోలీసులు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ఏర్పాటు చేశారు. దేశ రాజధానిలో ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న లైంగిక దాడులపై ప్రతిపక్ష ఆమ్‌ఆద్మీపార్టీ తీవ్రంగా స్పందించింది. మహిళ సీఎంగా ఉన్న ఢిల్లీ.. పిల్లల మీద లైంగికదాడులకు రాజధానిగా మారిందని, బాధితులైన చిన్నారులను, వారి తల్లిదండ్రులను సీఎం రేఖాగుప్తా కలిసి కనీసం పరామర్శించటం లేదని ఆప్ నేత సౌరభ్ విమర్శించారు.

తల్లిదండ్రుల మీద దాడి చేసి బాలికపై అఘాయిత్యం

- సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో దారుణం

పటాన్‌చెరు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులపై దాడి చేసి బాలికను ఎత్తుకెళ్లిన దుండగులు.. ఆమెపై పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డారు. ఈ దారుణ ఘటన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పటాన్‌చెరు పరిధిలోని పోచారం గ్రామంలో ఓ కుటుంబం వాచ్‌మన్‌గా పని చేస్తూ అక్కడే నివసిస్తోంది. ఆదివారం రాత్రి ఒంటి గంట దాటిన తర్వాత, రామేశ్వరంబండకు చెందిన మహ్మద్ అలీం పాషా తన స్నేహితులు ముద్దంరాజు, వడ్డే రాజేశ్‌లతో కలిసి ఆ వాచ్‌మన్ ఇంటికి వచ్చాడు. అక్కడ బీరు సీసాలతో ఆ వాచ్‌మన్ దంపతులపై దాడి చేసి బీభత్సం సృష్టించారు. అడ్డుకున్న వారి కుమార్తె(17)ను బలవంతంగా ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు బాలిక కోసం గాలింపు చర్యలు చేపట్టారు. బాలికను రామేశ్వరంబండ శివారు ప్రాంతానికి తీసుకెళ్లిన అలీం పాషా ఆమెపై పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడని తెలుస్తోంది. ఆ తర్వాత బాలికను అక్కడే వదిలేసి పారిపోయాడు. అటుగా వెళ్లిన పోలీసులు బాధితురాలిని గుర్తించి రక్షించారు. నిందితుల కోసం గాలిస్తున్నారు.

మహిళలు వేదికెక్కితే మహా వినాశనం!

వారు ఇంటికే పరిమితం కావాలి

మత పెద్ద అబూబకర్ ముస్లియార్ వ్యాఖ్యలు

కొచ్చి, ఆగస్టు 31: మహిళలు ఇళ్లకే పరిమితం కావాలని, వారు గడప దాటకుండా ఉంటేనే ఎలాంటి సమస్యలు ఉండవని కేరళం రాష్ట్రానికి చెందిన ఇస్లాం మతపెద్ద అబూబకర్ ముస్లియార్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మహిళలు వేదికలు ఎక్కి, బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొంటే.. మహా వినాశనానికి దారితీస్తుందన్నారు. అందుకే, మహిళలు బహిరంగ వేదికలు ఎక్కకుండా ఇస్లాంలో ‘పరదా’ సంస్కృతి ఉందని, ఇది వారిని వేదికలు ఎక్కకుండా నివారిస్తుందని వ్యాఖ్యానించారు. సున్నీ-షఫీ ఇస్లామిక్ మేధావుల రాష్ట్రస్థాయి ప్రధాన మండలి.. ‘సమస్త కేరళ జమియ్యతుల్ ఉలామా’కు చెందిన ప్రధాన కార్యదర్శి అబూబకర్.. ఆదివారం కొచ్చిలో నిర్వహించిన ఇస్లామిక్ సదస్సులో మాట్లాడారు. “మహిళలు ఇంటికే పరిమితమై జీవించాలని, బహిరంగంగా వారు కనిపించరాదని ఖురాన్ స్పష్టం చేసింది. ఈ విషయంలో కొన్ని అభ్యంతరాలు ఉన్నప్పటికీ.. మత గ్రంథాలను అధ్యయనం చేసిన వారిగా ఈ అంశంపై మాట్లాడే బాధ్యత మాకుంది” అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను కేరళం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి బిందు కృష్ణ, సీపీఎం నాయకురాలు పీకే శ్రీమతి తీవ్రంగా ఖండించారు. “ఆ చీకటి రోజులు పోయాయి.. తెలుసుకోండి.” అని వ్యాఖ్యానించారు. అబూబకర్ వ్యాఖ్యలు కేరళం సహా ప్రపంచంలోని మహిళలను అవమానించడమేనని నిప్పులు చెరిగారు.

రాహుల్‌పై ఎఫ్ఐఆర్

ఖర్గే సభా వేదిక శుద్ధీకరణపై వ్యాఖ్యల వివాదంలో ‘శ్రీరామ్‌సేన’ ఫిర్యాదుతో నమోదు

హల్ద్వానీ, ఆగస్టు 31: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో కేసు నమోదైంది. స్థానిక శ్రీరామ్‌సేన ధర్మార్థ సేవా సమితి సభ్యుడు, వాల్మీకి (ఎస్సీ) సామాజిక వర్గానికి చెందిన అమిత్ కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ చీఫ్ ఖర్గే పాల్గొన్న కార్యక్రమ సభా వేదికను శుద్ధి చేసిన విషయంలో రాజకీయ వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. దీనిపై ఇటీవల రాహుల్ మాట్లాడుతూ.. ఖర్గే పాల్గొన్న సభా వేదికను శుద్ధి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. ఖర్గే దళితుడు అయినందువల్లే బీజేపీ-శ్రీరామ్‌సేన అనుచితంగా ప్రవర్తించిందన్నారు. అయితే రాహుల్ వ్యాఖ్యలు తమ సామాజిక వర్గం మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయంటూ ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఆ వేదికను శుభ్రపరిచే కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలతో పాటు తాము పాల్గొన్నామని.. ఖర్గే కులానికి, ఆ శుద్ధి కార్యక్రమానికి ఏ సంబంధం లేకపోయినా కులం రంగు పులమడానికి ప్రయత్నించారన్నారు. ఈ మేరకు రాహుల్‌పై కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం, మతపరమైన మనోభావాలను దెబ్బతీశారనే అభియోగాలతో పాటు ఎస్సీ ఎస్టీ చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై రాహుల్ స్పందించారు. తనపై కేసులు ఛాతీపై పతకాల వంటివని అభివర్ణించారు. మరోవైపు, ఖర్గేను అవమానించిందే గాంధీ కుటుంబమని.. దేశంలో అత్యంత దళిత వ్యతిరేక నాయకుడు రాహులేనని బీజేపీ మండిపడింది.

చర్చలు, దౌత్య మార్గాలతోనే..

ఏ సమస్యల పరిష్కారానికైనా ఇదే మార్గం.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఆందోళనకరం

- ఇరాన్ అధ్యక్షుడితో భేటీలో మోదీ
- కిర్గిస్థాన్‌లో ఎస్‌సీవో సదస్సు సందర్భంగా నేతల చర్చలు
- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ భేటీ

పెజెష్కియాన్‌తో మోదీ కరచాలనం

బిష్కెక్, ఆగస్టు 31: ప్రధాని మోదీ ఉజ్బెకిస్థాన్ పర్యటనను ముగించుకొని కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌కు చేరుకున్నారు. ఆయన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో భేటీ అయ్యారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, భారత్-ఇరాన్ సంబంధాలు, ప్రాంతీయ పరిణామాలపై నేతలిద్దరూ చర్చించారు. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని సమస్యలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని పునరుద్ఘాటించారు. సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రాకపోకలు, వాణిజ్యానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాల్సి ఉందని మోదీ తేల్చిచెప్పారు. మరోవైపు, యుద్ధసంక్షోభ సమయంలో తమకు మద్దతుగా నిలిచిన భారత్‌కు పెజెష్కియాన్ కృతజ్ఞతలు తెలిపారు. ఇరాన్ ఎన్నడూ యుద్ధాన్ని స్వాగతించదన్నారు. కానీ, తమ దేశ ప్రజలను యుద్ధం బారి నుంచి కాపాడుకోవడం తమ బాధ్యత అని చెప్పారు. సంక్షోభ నివారణకు సాయం చేయాలని ప్రధాని మోదీని కోరారు. కాగా, భద్రత, అనుసంధానం, అవకాశాలు అనే అంశాలపై భారత్ ప్రాధాన్యాలను మోదీ ఎస్‌సీవో సదస్సులో వివరించనున్నారు.

ఎడతెగని యుద్ధాల నుంచి..శాంతి దిశగా

ఎస్‌సీవో సదస్సు సందర్భంగా బిష్కెక్‌లో మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధంపై భారత్ వైఖరిని మరోసారి తేటతెల్లం చేశారు. “అంతులేని యుద్ధాల నుంచి.. యుద్ధానికే ముగింపు పలికే దిశగా సాగాలి” అని ఆకాంక్షించారు. తక్షణమే యుద్ధానికి ముగింపు పలకాలని పుతిన్‌ను కోరారు. కాగా, సెప్టెంబరులో ఢిల్లీలో జరిగే బ్రిక్స్ సదస్సుకు పుతిన్ రానున్నట్లు మోదీ ఈ సందర్భంగా ధ్రువీకరించారు.



మనీలాండరింగ్ కేసుల్లో ప్రతి రూ.100కు ఒక్క రూపాయే రికవరీ!

- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 31: మనీలాండరింగ్ కేసుల్లో ప్రతి రూ.100కు ఒక్క రూపాయిని మాత్రమే అధికారులు రికవరీ చేయగలుగుతున్నారని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. దర్యాప్తు అధికారులకు అంతర్జాతీయ సహకారం లోపించడంతోపాటు ఆర్థిక నేరగాళ్లు అనుసరిస్తున్న అధునాతన పద్ధతులే దీనికి కారణమన్నారు. ఆర్థిక నేరగాళ్ల అప్పగింత విషయంలో అంతర్జాతీయ సహకారం పూర్తిస్థాయిలో లభించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంబ్రిడ్జి యూనివర్సిటీలో ఆర్థిక నేరాలపై నిర్వహించిన 43వ అంతర్జాతీయ సింపోజియంలో సీజేఐ శనివారం ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక్క ఏడాదిలో జరిగిన మనీలాండరింగ్ డబ్బుతో ఈ భూగోళంపై ఉన్న ప్రతి ఒక్కరికీ ల్యాప్‌టాప్‌లు కొనవచ్చని, అప్పటికీ ఇంకా కొంత డబ్బు మిగిలే ఉంటుందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవహారాలను నిర్వర్తించే అధికారులు వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించకుండా ఉండటం కష్టమంటూ కౌటిల్యుడి అర్థశాస్త్రంలో పేర్కొన్న విషయాన్ని సీజేఐ ప్రస్తావించారు. క్రీస్తుపూర్వం రెండో శతాబ్దంలోనే రాసిన ఆ పుస్తకంలో అక్రమ సంపాదనకు చెక్ పెట్టేందుకు ఆడిట్లు, క్రాస్ చెకింగ్, జప్తు చర్యలను సూచించారని తెలిపారు. ఇతర దేశాలతో నేరస్థుల అప్పగింత, పరస్పర న్యాయ సహాయ ఒప్పందాలు ఉన్నప్పటికీ అక్రమ ఆస్తుల రికవరీ అసంతృప్తికరంగానే ఉందని చెప్పారు. కాగా, పరారీలో ఉన్న ఆర్థిక నేరగాళ్లు విజయ్ మాల్యా, నీరవ్ మోదీలను బ్రిటన్ నుంచి తీసుకొచ్చేందుకు 2017, 2018 సంవత్సరాలలోనే ఆర్థిక నేరగాళ్ల అప్పగింత ఒప్పందం మేరకు భారత్ చర్యలు ప్రారంభించింది. తొమ్మిదేళ్లు గడిచినా ఆ ఇద్దరు ఇప్పటికీ బ్రిటన్‌లోనే ఉన్నారు.

మోదీ కవితలకు ఉజ్బెక్ విద్యార్థుల నీరాజనం

మోదీ స్వయంగా రచించిన కవితలను తాష్కెంట్‌లో ఉజ్బెకిస్థాన్ విద్యార్థులు హిందీ, ఉజ్బెక్ భాషల్లో ఆలపించడం ఈ పర్యటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్ విద్యార్థులు మోదీ రాసిన మూడు కవితలను చదివారు. ‘అభీ తో సూరజ్ ఉగా హై’, ‘నయే భారత్ కే నయే సంకల్ప్’, ‘మానవతా కో కహీం నా లగ్ జాయే దాగ్’ కవితలను విద్యార్థులు చదివారు. ఈ సందర్భంగా మోదీ భావోద్వేగానికి గురయ్యారు. చాలా ఏళ్ల కిందట తాను రాసిన కవితలను ఇప్పుడు ఉజ్బెక్ విద్యార్థులు హిందీలో ఆలపించడం తనను కదిలించిందన్నారు.

మోదీ కవితలను చదువుతున్న విద్యార్థులు

ఎంపీలాడ్స్ నిధుల వ్యయంలో.. తెలుగు రాష్ట్రాల ఎంపీల వెనుకంజ

వచ్చిన నిధుల్లో 23 శాతం మాత్రమే ఖర్చు

న్యూఢిల్లీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలను అభివృద్ధి చేసేందుకు పార్లమెంట్ సభ్యులకు.. కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.5 కోట్ల చొప్పున నిధులను కేటాయిస్తున్నప్పటికీ, వాటిని ఖర్చు చేయటంలో ఎంపీలు వెనుకబడుతున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎంపీలు కూడా దీనికి మినహాయింపు కాదని కేంద్రం తాజాగా విడుదల చేసిన వివరాలతో వెల్లడైంది. వీరిలో కేంద్ర మంత్రులు కూడా ఉండటం విశేషం. 2024లో మోదీ రెండవసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ దేశంలోని 36రాష్ట్రాల ఎంపీలకు రూ.11,681 కోట్లు విడుదల చేయగా, ఆ మొత్తంలో రూ.3,964 కోట్లు మాత్రమే(33.9%) ఖర్చు పెట్టారు. నాగాలాండ్ ఎంపీలు తమకు లభించిన ఎంపీలాడ్స్ నిధుల్లో 94.6% ఖర్చు చేసి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచారు. ప్రధాని మోదీ స్వరాష్ట్రమైన గుజరాత్‌లో ఎంపీలు కేవలం 26.87% నిధులనే అభివృద్ధి పనులకు ఖర్చు పెట్టారు. తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే.. తెలంగాణలో ఉభయసభలకు చెందిన ఎంపీలకు రూ.394 కోట్లు కేటాయిస్తే రూ.94 కోట్లు(23.8%) వ్యయం చేశారు. 91.3% మంది ఎంపీలు పేలవమైన పనితీరు కనపరిచారని, 4.3% మంది అసలు పనులే చేయలేదని వెల్లడైంది. ఏపీ ఎంపీలకు రూ.554 కోట్లు కేటాయించగా రూ.127కోట్లు (23%)ఖర్చు చేశారు. ఏపీలోని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ తనకు కేటాయించిన రూ.14 కోట్లలో ఒక్క పైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీకి 7కోట్లు కేటాయించినా ఒక్క పైసా ఖర్చు చేయలేదు.

తెలంగాణ ఎంపీల వ్యయం

ఎంపీ	ఖర్చు(శాతం)
కాంగ్రెస్ ఎంపీలు	
బలరాం నాయక్	49.20
చామల కిరణ్ కుమార్ రెడ్డి	42.65
అనిల్ కుమార్ యాదవ్	36.98
మల్లు రవి	31.97
సురేష్ షెట్కర్	19.51
కడియం కావ్య	18.50
రఘురామిరెడ్డి	14.57
గడ్డం వంశీకృష్ణ	11.03
రఘువీరా రెడ్డి	4.77
రేణుకా చౌదరి	2.08
అభిషేక్ సింఘ్వీ	0
బీజేపీ ఎంపీలు	
ధర్మపురి అరవింద్	56.18
బండి సంజయ్	38.41
డీకే అరుణ	30.07
కొండా విశ్వేశ్వర్ రెడ్డి	24.30
రఘునందన్ రావు	20.74
ఈటల రాజేందర్	10.60
కిషన్ రెడ్డి	3.23
బీఆర్ఎస్ ఎంపీలు	
రవిచంద్ర వద్దిరాజు	48.24
దామోదర్‌రావు	32.12
పార్థసారథి రెడ్డి	2.43

ఏపీ ఎంపీల వ్యయం

టీడీపీ ఎంపీలు	
దగ్గుమళ్ల ప్రసాదరావు	51.93
వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి	50.07
హరీశ్ బాలయోగి	36.42
బైరెడ్డి శబరి	33.65
రామ్మోహన్ నాయుడు	31.29
అంబిక లక్ష్మీనారాయణ	30.81
పుట్టా మహేశ్	29.59
బస్తిపాటి నాగరాజు	27.52
పెమ్మసాని చంద్రశేఖర్	22.33
బీదమస్తాన్ రావు	20.73
కలిశెట్టి అప్పలనాయుడు	15.19
తెన్నేటి కృష్ణప్రసాద్	10.44
మాగుంట శ్రీనివాసులు	8.08
భరత్ మతుకుమల్లి	6.61
కేశినేని శివనాథ్	4.31
లావు కృష్ణదేవరాయలు	1.38
బీజేపీ ఎంపీలు	
కృష్ణయ్య	34.33
సీఎం రమేశ్	17.78
పురందేశ్వరి	9.39
వెంకట సత్యనారాయణ	1.63
భూపతిరాజు	0
జనసేన ఎంపీలు	
బాలశౌరి	9.77
ఉదయ శ్రీనివాస్	8.48

సహాయక చర్యలకు వనరుల కొరత

- నేపాల్‌లో నెమ్మదిగా రెస్క్యూ ఆపరేషన్
- 903కు చేరిన మృతుల సంఖ్య.. 4వేల మందికి పైగా మిస్సింగ్

కుక్కల సాయంతో మృతదేహాలను వెతుకున్న సహాయక సిబ్బంది

కాఠ్మాండు/ నార్సింగ్, ఆగస్టు 31: నేపాల్ జల విలయంలో కనిపించకుండాపోయినవారు సురక్షితంగా బయటపడతారన్న ఆశలు సన్నగిల్లుతున్నాయి. నేపాల్ సైన్యం, పోలీసులు, పారామిలిటరీ దళాలు రాత్రింబవళ్లు సహాయక చర్యల్లో శ్రమిస్తున్నా.. వనరుల కొరతతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఆధారం కోసం పట్టుకొనేందుకు తమవద్ద కనీసం తాళ్లు కూడా సరిపడినన్ని లేవని ఓ పోలీస్ అధికారి సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. మీటర్ల మందం పేరుకుపోయిన మట్టికింద మనుషుల కోసం వెదికేందుకు అత్యాధునిక థర్మల్ కెమెరాలు, శబ్దాలను పసిగట్టే సోనార్ పరికరాలు లేకపోవటంతో పారలు, చేతులతోనే మట్టిని తవ్వుతున్నారు. మట్టికింది నుంచి బయటపడిన మృతదేహాలను భద్రపరిచేందుకు బాడీ బ్యాగులు కూడా లేవని ఓ అధికారి తెలిపారు. ఆగస్టు 26న సంభవించిన ఈ ప్రకృతి విపత్తులో మృతుల సంఖ్య సోమవారం నాటికి 903కు చేరింది. 4వేల మందికిపైగా గల్లంతయ్యారు. త్రిశూలీ, భోటెకోశీ నదులపై నిర్మాణంలో ఉన్న జలవిద్యుత్ ప్రాజెక్టుల సొరంగాల్లోనే 933 మంది గల్లంతయ్యారు. వారిలో ఎవరైనా బ్రతికి ఉన్నారేమోనన్న ఆశతో సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు.

హైదరాబాద్ వాసి గల్లంతు!

నేపాల్ వరదల్లో హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి గల్లంతయ్యారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మణికొండకు చెందిన రాళ్లగూడెం ధన్‌పాల్‌రెడ్డి ముంబైకి చెందిన పర్వతారోహకుడు డాక్టర్ చితాలే బృందంతో కలిసి నేపాల్‌లో ట్రెక్కింగ్‌కు వెళ్లాడు. కాఠ్మాండులోని శంకర్ హోటల్‌లో బసచేసిన ఆయన.. ఆగస్టు 26న ట్రెక్కింగ్ కోసం బయల్దేరాడు. అప్పటి నుంచి వారి ఫోన్లు స్విచాఫ్ అని వస్తున్నాయి. వారంతా నేపాల్ వరదల్లో గల్లంతయ్యారేమో అని ధన్‌పాల్ కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

అలా అయితే.. కూటమికి గుడ్ బై!

ప్రధాని అభ్యర్థిగా విజయ్‌కు మద్దతిస్తే రాష్ట్రంలో కలిసి ఉండం

టీవీకేకు కాంగ్రెస్ హెచ్చరిక

చెన్నై, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): తమిళనాడు సీఎం విజయ్ భవిష్యత్తులో ప్రధాని కూడా అవుతారంటూ అధికార టీవీకే శ్రేణులు చేస్తున్న ప్రచారం కూటమి ప్రభుత్వంలో కలకలం రేపింది. కాంగ్రెస్ పార్టీకి టీవీకే ప్రచారం మంటపుట్టిస్తోంది. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశానికి కాబోయే ప్రధాని అని, ఆయనకు మద్దతు ఇవ్వకుండా విజయ్‌కు మద్దతిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. “ప్రధాని అభ్యర్థిగా రాహుల్‌కు మద్దతు తెలపకపోతే.. కూటమి నుంచి వైదొలుగుతాం. మంత్రి పదవులకు రాజీనామా చేస్తాం.” అని కాంగ్రెస్ నేత, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రాజేశ్‌కుమార్ హెచ్చరించారు. ఈ విషయంలో రాజీ పడేది లేదన్నారు.

అక్రమ మద్యం, గంజాయిపై ఎక్సైజ్ ఉక్కుపాదం

- రెండు నెలల్లో రూ.4 కోట్ల గంజాయి స్వాధీనం
- 3,086 కేసుల నమోదు.. 2,707 మంది అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్డీపీఎల్), నాటుసారా, గంజాయి కట్టడికి ఎక్సైజ్ శాఖ ప్రత్యేక తనిఖీలను మరింత ముమ్మరం చేసింది. కేవలం ఎస్టీఎఫ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలే కాకుండా స్థానిక ఎక్సైజ్ స్టేషన్ల సీఐలు, ఎస్సైలు, సిబ్బంది రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో దాడులు చేశారు. గత రెండు నెలల్లోనే ఎక్సైజ్ పోలీసులు బాధ్యులపై 3,086 కేసులు నమోదు చేసి, 2,707 మందిని అరెస్టు చేయడమే కాకుండా.. 487 వాహనాలను సీజ్ చేశారు. రూ.4కోట్ల విలువ చేసే 872 కిలోల గంజాయితో పాటు ఇతర డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుని, రవాణాదారులపై కఠిన చర్యలు చేపట్టారు. జూలై, ఆగస్టు నెలల్లో కలిపి దాదాపు 11,084 లీటర్ల నాటు సారా, 48,169 కేజీల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1.64 లక్షల లీటర్ల బెల్లం పానకాన్ని క్షేత్రస్థాయిలోనే ధ్వంసం చేశారు. ఇటీవల మెట్‌పల్లి ఎక్సైజ్ అధికారులు రెండు విడతల్లో 100 బాక్సుల అక్రమ మద్యాన్ని పట్టుకోగా.. పహాడీషరీఫ్ వద్ద కూడా భారీగా మద్యం స్వాధీనమైంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, రైళ్లపై జరిపిన తనిఖీల్లో రూ.50 లక్షల విలువైన 2,558 ఎన్డీపీఎల్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

ఐదేళ్లలో ఇసుక లారీలు ఢీకొని 46 మంది మృతి

- ఆర్టీఐ కింద వివరాలు ఇచ్చిన మైనింగ్ శాఖ

హైదరాబాద్, ఆగస్టు31(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 2020 నుంచి 2025 వరకు ఐదేళ్లలో ఇసుక లారీల వల్ల జరిగిన ప్రమాదాల్లో 46 మంది మృతి చెందారు. 10 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. యూత్‌ఫర్ యాంటీ కరప్షన్ అనే సంస్థ అధ్యక్షుడు పల నాటి రాజేంద్ర ఆర్టీఐ కింద చేసిన దరఖాస్తుకు స్పందనగా గనుల శాఖ ఈ వివరాలు ఇచ్చింది. రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక లారీలు తిరుగుతున్నాయని, నదీ తీర గ్రామాల్లో ఈ పరిస్థితి అధికంగా ఉందని రాజేంద్ర తెలిపారు. వాటికి నిర్దిష్ట సమయాలను కేటాయించి ప్రమాదాలను నివారించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు; నల్లగొండలో క్యాంపు కార్యాలయం ఎదుట మంత్రి వెంకట్ రెడ్డి ఫ్లెక్సీని దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

కాంగ్రెస్, బీజేపీ.. ముట్టడి!

పార్టీల కార్యాలయాలపై పరస్పరం దాడులు

హైదరాబాద్/అఫ్జల్‌గంజ్/నల్లగొండ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): బిహార్‌లో విద్యార్థులపై కాల్పులు, జంతర్ మంతర్ వద్ద ఆందోళనకారులపై లాఠీచార్జి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పట్ల బీజేపీ వ్యవహరించిన తీరు, రాహుల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు ఘటనలను నిరసిస్తూ.. యూత్ కాంగ్రెస్ నేతలు బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయ ప్రధాన గేటుకు నల్ల రంగు పూసి.. అమిత్‌షా రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు. ప్రతిగా బీజేపీ నాయకులు గాంధీభవన్‌ను ముట్టడించి.. కోడిగుడ్లు, టమాటాలు విసిరారు. ఇరుపార్టీల నేతల పరస్పర ఆందోళనలతో సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రాంతం అట్టుడికింది. మరోవైపు.. యూత్ కాంగ్రెస్ తీరును నిరసిస్తూ నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కార్యాలయంపై బీజేపీ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. కార్యాలయం వైపు కోడిగుడ్లు, టమాటాలు విసిరేశాయి. ప్రతిగా బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై కాంగ్రెస్ నేతలు దాడికి పాల్పడడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.

బీజేపీ, కాంగ్రెస్ కార్యాలయాల వద్ద రగడ

బిహార్‌లో విద్యార్థులపై కాల్పులు, ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనకారులపై లాఠీచార్జి, ఖర్గే పట్ల బీజేపీ తీరును నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి, 40మంది కార్యకర్తలు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించారు. బీజేపీ కార్యాలయ ప్రధాన గేటుకు నల్ల రంగు పూసి నిరసన వ్యక్తంచేశారు. ఒక దశలో బీజేపీ కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఒకవైపు బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేస్తుండగా, మరోవైపు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్, 20 మంది కార్యకర్తలు బయటకు వచ్చి కాంగ్రెస్ జెండాలను దహనం చేశారు. ఇరువర్గాలు పరస్పరం దాడులు చేసుకోవడంతో.. పోలీసులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ నాయకుడు శివచరణ్ రెడ్డి, అతని వెంట ఉన్న వారిని అరెస్టు చేసి బేగంబజార్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరగంట తరువాత బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండా గణేష్, కొందరు కార్యకర్తలు గాంధీ భవన్‌ను ముట్టడించడానికి వెళ్లగా..పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారంతా అక్కడే బైఠాయించి నినాదాలు చేశారు. అంతటితో ఆగకుండా తమ వెంట తెచ్చుకున్న కోడిగుడ్లను గాంధీభవన్ వైపు విసిరారు. చివరకు కుండా గణేష్‌తోపాటు బీజేపీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి అబిడ్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం కాంగ్రెస్, బీజేపీ కార్యాలయాల వద్ద బారికేడ్లు, పోలీసు పికెటింగ్‌ను ఏర్పాటు చేశారు.

నల్లగొండలో బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంపై బీజేపీ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు నల్లగొండ శ్రీనగర్ కాలనీలో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయం వద్దకు వెళ్లి టమాటాలు, కోడిగుడ్లు విసిరేశారు. కార్యాలయం ఎదుట ఉన్న కటౌట్‌ను చించివేసి ఫ్లెక్సీ, దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆ సమయంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎవరూ లేరు. దాడి ఘటనతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. అనంతరం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ జోలికొస్తే కాంగ్రెస్ కార్యాలయాలను తగులబెడుతామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ప్రతిగా ఆందోళనకు దిగారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో వందలాది మంది బీజేపీ కార్యాలయ ముట్టడికి వెళ్లగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పార్టీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఫ్లెక్సీలను కాంగ్రెస్ నేతలు చించివేశారు. మరోవైపు.. దేవరకొండ రోడ్డులో ఉన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి ఇంటిపై దాడికి దిగారు. ఇంట్లోని సామగ్రి, కిటికీల అద్దాలను ధ్వంసం చేశారు. మంత్రి క్యాంపు కార్యాలయంపై బీజేపీ దాడులను నిరసిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు గడియారం సెంటర్‌లో ఆందోళనకు దిగారు. శంకర్‌నాయక్ మాట్లాడుతూ వర్షిత్ రెడ్డిని పీడీ యాక్ట్ కింద అరెస్టు చేయాలని డిమాండ్‌చేశారు.

కాంగ్రెస్ దాడి పిరికిపంద చర్య: రాంచందర్ రావు

బీజేపీ కార్యాలయాలు, నాయకుల నివాసాలపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడడం పిరికిపంద చర్య అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. హింసాత్మక చర్యలను బీజేపీ శ్రేణులు తిప్పికొడితే కాంగ్రెస్ నేతలు రోడ్లపై తిరగలేరని స్పష్టం చేశారు. సంబంధం లేని విషయాల్లో అమిత్ షా రాజీనామాకు డిమాండ్ చేయడం హాస్యాస్పదమన్నారు. కాగా, ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. తమ సంయమనాన్ని చేతగానితనంగా భావించి, కార్యకర్తల జోలికొస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేస్తుంటే పోలీసులు తమాషా చూస్తున్నారా? అని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ఘటనపై వివరణ ఇవ్వాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. కాగా, బీజేపీ కార్యాలయంపై దాడి కాంగ్రెస్ అరాచకాలకు నిదర్శనమని ఆ పార్టీ నేత లక్ష్మణ్ విమర్శించారు.

కక్షతోనే రాహుల్‌పై ఎఫ్ఐఆర్: మహేశ్‌గౌడ్

దళితుల పట్ల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా గళం విప్పిన రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం బీజేపీ కక్ష పూరిత రాజకీయాలకు నిదర్శనమని టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ మండిపడ్డారు. మల్లికార్జున ఖర్గే ఎదుర్కొన్న అవమానకర పరిస్థితుల గురించి ప్రశ్నించినందుకు రాహుల్‌పై కేసు నమోదు చేయడం దురదృష్టకరమన్నారు. బాధితుల పక్షాన నిలబడాల్సిన ప్రభుత్వం.. ప్రశ్నించిన వారినే నిందితులుగా చిత్రీకరించడం రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధమని ధ్వజమెత్తారు. దళితుల పట్ల వివక్షను నిర్మూలించేందుకు కేంద్రం తీసుకున్న నిర్దిష్ట చర్యలేమిటో దేశ ప్రజలకు చెప్పాలని సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కాగా.. దళితుల పట్ల వివక్షను ప్రశ్నించినందుకు రాహుల్‌పై కేసులు పెడతారా? అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.

కెనడాలో తన కుటుంబంతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న యార్లగడ్డ రాఘవేంద్రరావు

పసిప్రాయపు ప్రతిబింబం.. 'తుమ్మెదరెక్కల మీద మువ్వన్నె విల్లుల ఆకాశం'

- కెనడాలో యార్లగడ్డ రాఘవేంద్రరావు కవితాసంపుటి ఆవిష్కరణ
- తెలుగు సాహిత్యంలో వినూత్న ప్రయోగం: విమర్శకుల ప్రశంస

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఓ శిశువు పుట్టిన నాటి నుంచి ఏడాది నిండే వరకు ఉండే అమాయక చూపులు, లేత నవ్వులు, ముద్దుముద్దుగా పాకే తీరులు, బుడిబుడి అడుగుల దశలను పదచిత్రాలుగా మలుస్తూ ప్రముఖ కవి యార్లగడ్డ రాఘవేంద్రరావు రచించిన కవితా సంపుటి 'తుమ్మెద రెక్కల మీద మువ్వన్నె విల్లుల ఆకాశం'. ఈ పుస్తకంలో మొత్తం 63 హృద్యమైన కవితలు ఉన్నాయి. ఈ కవితలకు తగిన ఇంగ్లీష్ అనువాదం కూడా జోడించడం విశేషం. కెనడాలోని ఆష్వా పట్టణంలో జరిగిన ఓ కార్యక్రమంలో తన మనుమరాలు 18 నెలల అవ్యానాతో రాఘవేంద్రరావు ఈ పుస్తకాన్ని ఆవిష్కరింపజేశారు. అనంతరం ఆన్‌లైన్ వేదికగా అనువాదకులు సవ్యసాచి, కల్లూరి శ్యామల, మందలపర్తి కిషోర్ మాట్లాడుతూ.. కవి అనుభవాల గాఢత నుంచి ఒలికిన ఈ పదచిత్రాలు తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. అక్షరాలు, ఛాయాచిత్రాలు కలగలిసి ఒక తాతయ్య మనోఫలకంపై విరిసిన ఈ వాత్సల్యపు వసంత కవితల దండ, పసిప్రాయపు మాధుర్యాన్ని ప్రేమించే ప్రతి హృదయానికి దక్కిన అమూల్యమైన కానుక అంటూ విమర్శకుడు ఎన్.విజయరాఘవరెడ్డి అభివర్ణించారు. పిల్లలపై చాలా రచనలు వచ్చినా, ఒక పసికందు పుట్టిన రోజు మొదలుకుని, తొలి 365 రోజుల ప్రయాణాన్ని కవితలుగా మలచి సరిగ్గా పుట్టిన రోజున మనుమరాలు అవ్యానాకు తాతయ్య యార్లగడ్డ రాఘవేంద్రరావు కానుకగా అందించడం ఒక అరుదైన ప్రయోగమని అభినందించారు. పుస్తక సమీక్షకురాలు నందవరం మృదుల మాట్లాడుతూ, ఈ పుస్తకాన్ని చదివినప్పుడు పురిటింటి బాటసారిని ఇంతలా వర్ణించిన కవిని మరొకచోట చూడలేము అనిపించిందన్నారు. గుర్రం జాషువా పాపాయి పద్యాల్లాగే ఇందులోని ప్రతి కవితలో సార్వజనీనత ప్రతిఫలిస్తోందని ప్రశంసించారు.

కీచక ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

జిల్లా విద్యాశాఖ చర్యలు.. 'ఆంధ్రజ్యోతి' కథనంతో కదిలిన అధికారులు

పాపన్నపేట, మెదక్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థినుల పట్ల ఉపాధ్యాయుడి వెకిలి చేష్టల వ్యవహారంపై 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి మెదక్ జిల్లా విద్యాశాఖ స్పందించింది. మెదక్ జిల్లా పాపన్నపేట జడ్పీహెచ్ఎస్ తెలుగు ఉపాధ్యాయుడు ఎం.నర్సింలును సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.రాజు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆరోపణలకు సంబంధించి మెదక్ జిల్లా సంక్షేమ అధికారి(ఎఫ్ఏసీ) సమర్పించిన నివేదికను పరిశీలించిన అనంతరం ఈ చర్యలు తీసుకున్నట్లు సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తెలంగాణ సివిల్ సర్వీసెస్(సీసీఏ)రూల్స్ 1991లోని రూల్ 8, సబ్ రూల్(1) ప్రకారం నర్సింలును సస్పెండ్ చేశారు. ఉపాధ్యాయుడి అనుచిత ప్రవర్తనపై వచ్చిన ఫిర్యాదులు, ఆరోపణలపై అధికారులు స్పందించాలన్న డిమాండ్ నేపథ్యంలో 'ఆంధ్రజ్యోతి' ఈ అంశాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ విషయంపై మండల విద్యాధికారి ప్రతాప్‌రెడ్డిని వివరణ కోరగా.. జిల్లా విద్యాశాఖ నుంచి ఉపాధ్యాయుడి సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ అయినట్లు తెలిపారు. ఉపాధ్యాయుడు అందుబాటులో లేనందున ఉత్తర్వులను మంగళవారం అందజేస్తామని చెప్పారు. సస్పెన్షన్ ఉత్తర్వులు వెలువడటంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఓ ఎమ్మెల్సీ మధ్యవర్తిత్వం!

పాఠశాలలో బాలికల పట్ల అనుచితంగా ప్రవర్తించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలుగు ఉపాధ్యాయుడు నర్సింలును కాపాడేందుకు తెర వెనుక జరిగిన ప్రయత్నాలు బెడిసికొట్టాయా? విచారణ నివేదికను నీరుగార్చేందుకు, సస్పెన్షన్ నుంచి తప్పించేందుకు కొందరు ప్రయత్నించారా అన్న విషయం విద్యాశాఖలో తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఈ వ్యవహారంలో జిల్లాకు చెందిన ఇద్దరు పీజీ హెచ్‌ఎంలు మధ్యవర్తిత్వం చేశారన్న ప్రచారం సాగుతోంది. కాగా, ఈ తెలుగు మాస్టారు మంచోడే.. అంటూ ఆయనకు అనుకూలంగా ఓ ఎమ్మెల్సీ మాట్లాడినట్లు ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా ఆ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవద్దంటూ అధికారులపై ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు ఉప్పలయ్య సోమవారం మాట్లాడుతూ తమకు బాలికల నుంచి ఆగస్టు 10న ఫిర్యాదు వచ్చిందని, ఆ మర్నాడు సంక్షేమ శాఖ సిబ్బంది అశోక్ మరో మహిళా ఉద్యోగితో కలిసి విచారణ జరిపారన్నారు. అయితే ఇరవై రోజుల పాటు నివేదికను తొక్కిపెట్టి ఉంచడంలో వారిపై ఒత్తిడి తీవ్రంగా వచ్చినట్లు తెలుస్తోంది. జిల్లా విద్యాశాఖాధికారి రాజును ఈ విషయమై ప్రశ్నించగా విద్యార్థినులపై వేధింపులు తమ దృష్టికి తీసుకురాలేదని వివరించారు.

విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసుల కుటుంబాలకు బీమా పరిహారం

- రూ. కోటి వంతున అందజేసిన డీజీపీ ఆనంద్

హైదరాబాద్, ఆగస్టు31(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు డీజీపీ సీవీ ఆనంద్ ప్రమాద బీమా పరిహారాన్ని అందించారు. ఒక్కో కుటుంబానికి రూ.కోటి చొప్పున మూడు కుటుంబాలకు మొత్తం రూ.3 కోట్లను సోమవారం అందజేశారు. శంకరపల్లి పరిధిలో 2025 ఫిబ్రవరి 3న జరిగిన రోడ్డు ప్రమాదంలో 2018 బ్యాచ్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ ముత్తంగి శ్రీనివాస్ మరణించారు. నల్గొండ జిల్లా కనగల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న 2004 బ్యాచ్ పోలీసు హెడ్ కానిస్టేబుల్ బోలేపల్లి సైదులు 2025 జూన్ 3న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వరంగల్‌కు చెందిన కానిస్టేబుల్ కె.వెంకటరెడ్డి 2026 మార్చి 10న లారీ ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందారు. వీరి కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం అందించారు.

హతమార్చిన తర్వాతే అత్యాచారం

వీడిన నర్సు హత్యకేసు మిస్టరీ
మెకానిక్ షాపు కార్మికుడే కిరాతక హంతకుడు

- రెక్కీ నిర్వహించి.. కిటికీలోంచి దూరి ఘాతుకం
- తీవ్రంగా ప్రతిఘటించిన బాధితురాలు
- గొంతు నులిమి హత్య.. ఆపై లైంగికదాడి
- బిహార్‌కు చెందిన బైక్ మెకానిక్ సనావుల్లా అరెస్ట్

నిందితుడు సనావుల్లా

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, ఆగస్టు 31: పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుక్కుగూడలో 21 ఏళ్ల నర్సును, సమీపంలో ఉండే బైక్ మెకానిక్ దారుణంగా అంతమొందించి, ఆపై ఉన్మాదంతో లైంగిక దాడికి పాల్పడినట్లు తేలింది. శుక్రవారం రాత్రి జరిగిన నర్సు హత్యాచారం కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. నిందితుడు సనావుల్లా(34)ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితునిపై అత్యాచారం, హత్యతో పాటు.. ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. సోమవారం శంషాబాద్ డీసీపీ రాజేష్ మీడియాకు వివరాలు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన బాధితురాలు (21) ఉపాధి నిమిత్తం ఏడాది క్రితం మహేశ్వరం వచ్చారు. ఏడు నెలల క్రితం.. తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ హాస్పిటల్‌లో నర్సుగా చేరారు. సమీపంలోనే ఆసుపత్రికి చెందిన అద్దె క్వార్టర్స్‌లో ఉంటోంది. వీటికి సమీపంలోని శ్రీ భాగ్యలక్ష్మి బైక్ మెకానిక్ షాప్‌లో మెకానిక్‌గా పనిచేస్తూ, అక్కడే నివసించే సనావుల్లా కన్ను బాధితురాలిపై పడింది. నెలరోజులుగా ఆమె కదలికలను గమనిస్తూ వచ్చాడు. ఆమె ఉంటున్న గదిని ఫోన్‌లో ఫొటో కూడా తీసుకున్నాడు. ఈ క్రమంలో.. శుక్రవారం రాత్రి విధులు ముగించుకున్న బాధితురాలు తన విశ్రాంతి గదికి వెళ్లింది. అదే గదిలో ఆమెతో కలసి ఉంటున్న మరో నర్సు రాత్రి డ్యూటీకి వెళ్లింది. దీంతో ఒంటరిగా ఉన్న బాధితురాలు.. డోర్ లాక్ చేసుకొని రాత్రి 11 గంటల వరకు ఫోన్‌లో మాట్లాడిన అనంతరం, నిద్రకు ఉపక్రమించింది. ఆ గదికి కిటికీ (అల్యూమినియం) తలుపులు సరిగా లేకపోవడం గమనార్హం. కిటికీలోంచి ఇదంతా గమనించిన నిందితుడు.. అర్ధరాత్రి వరకు మద్యం సేవించి, అశ్లీల చిత్రాలు చూశాడు. అనంతరం మెల్లగా కిటికీలోంచి నర్సు గదిలోకి ప్రవేశించి, ఆమెపై అత్యాచారానికి యత్నించాడు. మేలుకున్న బాధితురాలు కేకలు వేస్తూ అతన్ని తీవ్రంగా ప్రతిఘటించింది. ఆత్మరక్షణ కోసం గోర్లతో అతడి గొంతు, ఛాతీపై రక్కింది. నిందితుడి ఎడమచేతి చిటికెన వేలుని కూడా కొరికింది. దాంతో సైకోగా మారిన నిందితుడు ఆమె ముఖంపై దాడి చేసి, కిందకు తోసి గొంతు నులిమి చంపేశాడు. అనంతరం ఉన్మాదంతో లైంగిక దాడికి పాల్పడ్డాడు. శనివారం మధ్యాహ్నం డ్యూటీ ముగించుకొని వచ్చిన మరో నర్సు.. గది తలుపు తట్టగా తీయక పోవడంతో ఆసుపత్రి సిబ్బందికి సమాచారం ఇచ్చింది. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని, గదిలో బాధితురాలు నిర్జీవంగా పడి ఉండడాన్ని గుర్తించారు. ఆమె ముఖం, కాళ్లకు, గాయాలు ఉన్నట్లు గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. మృతురాలి పిన్ని (చిన్నమ్మ) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

హంతకుడిని పట్టించిన ఫోన్ కాల్..

పోలీసులు తొలుత ఘటనాస్థలానికి సమీపంలోనే ఉంటున్న బైక్ మెకానిక్ సనావుల్లాను ప్రశ్నించారు. అయితే, అతడు తనకు ఏమీ తెలియదని చెప్పాడు. స్థానికులను విచారించగా, ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారం కీలకంగా పనిచేసింది. అర్ధరాత్రి వేళ సనావుల్లా తనకు ఫోన్ చేసి పెట్రోల్ కావాలని అడిగినట్లు ఆ వ్యక్తి చెప్పాడు. దీంతో పోలీసులు సీసీటీవీ కెమెరాల రికార్డులను పరిశీలించారు. సనావుల్లా బైక్‌పై బయటకు వెళ్లి తిరిగి గదికి వచ్చినట్లు తెలిసింది. అతన్ని అదుపులోకి తీసుకొని విచారించడంతోపాటు, అతడి ఫోన్‌ను పరిశీలించారు. అతడి ఫోన్‌లో మృతురాలు గది ఫొటోతోపాటు అశ్లీల చిత్రాలను పోలీసులు గుర్తించారు. పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో.. నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. బిహార్‌లోని బెగూసరాయ్ జిల్లా, రుదౌలికి చెందిన నిందితుడు ఎండీ సనావుల్లా మూడేళ్ల క్రితం బతుకుదెరువుకోసం నగరానికి వచ్చాడు. అతడికి భార్య, కొడుకు ఉన్నారు. ప్రస్తుతం భార్య నిండు గర్భిణి కావడంతో డెలివరీ కోసం స్వస్థలానికి పంపాడు.

మృతురాలి అంత్యక్రియలు పూర్తి

మృతురాలి (21) అంత్యక్రియలు సోమవారం ఆమె స్వగ్రామమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామంలో పూర్తయ్యాయి. అశ్వారావు పేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణతోపాటు మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే ఆదినారాయణ.. స్వయంగా పాడె మోశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

విశాఖలో ఏఐజీ ఆస్పత్రి

- ఆస్పత్రికి శంకుస్థాపన చేసిన ఏపీ మంత్రి లోకేశ్

విశాఖపట్నం, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): ఏఐజీ (ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ) ఏపీలోని విశాఖపట్నంలో రూ.2 వేల కోట్లతో వెయ్యి పడకల సామర్థ్యంతో పూర్తిస్థాయి హెల్త్ కేర్ ఎకో సిస్టమ్ నిర్మిస్తోందని మంత్రి లోకేశ్ తెలిపారు. సుమారు వెయ్యి మంది డాక్టర్లు వైద్య సేవలు అందిస్తారని, 9 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. సోమవారం ఆయన విశాఖలోని ఎండాడ ప్రాంత ంలో ఏఐజీ హాస్పిటల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌కు చిరునామా ఏఐజీ హాస్పిటల్స్ అని, నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేస్తోందని కొనియాడారు. ప్రభుత్వపరంగా అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పా రు. ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ డీ నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ విశాఖను ఒక మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. దేశవ్యాప్తంగా ఆరోగ్య సేవలకు విశాఖ ప్రధాన కేంద్రంగా మారనుందన్నారు.

Andhra Pradesh State FiberNet Limited APSFL

Proposals are invited from interested agencies for the following RFPs
1. Selection of Agency for the Supply of 24F, 12F, 6F, 2F ADSS Optical Fiber Cables (OFC) and Accessories.
2. RFP for Selection of an Outsourcing Agency for Engagement of Existing Manpower of APSFL.

Details of the RfPs and corrigenda may be downloaded from e-procurement platform tender.apeprocurement.gov.in.

Sd/- Managing Director, APSFL

DIPR RO No.5376PP/CL/ADVT/1/1/2021-22, Dt: 31.08.2026

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనాల శాఖ
EoI No.1/EE/(R&B)/STL/IMOC-Madira/2026-27, Dt.31.08.2026
ప్రతిపాదనల కొరకు అభ్యర్థనా ప్రకటన (ఆర్కిటెక్చరల్ & ఇంజనీరింగ్ సర్వీసెస్)

తెలంగాణ, ఖమ్మం జిల్లాలో బోనకల్ (గ్రా&మం) వద్ద ఇంటిగ్రేటెడ్ మండల్ లెవల్ ఆఫీసెస్ కాంప్లెక్స్ (G+2 అంతస్తులు) ప్రతిపాదిత నిర్మాణం కొరకు సమగ్ర రూపకల్పన కన్సల్టెన్సీ సర్వీసెస్ అందజేయుటకు పోటీ ప్రతిపాదనలలో పాల్గొనుటకు పేరొందిన ఆర్కిటెక్చరల్ & స్ట్రక్చరల్ సంస్థల నుండి ఖమ్మం సర్కిల్ క్రింద ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) డివిజన్, సత్తుపల్లి వారు ప్రతిపాదనలు కోరుతున్నారు. RFP డాక్యుమెంట్ రహదారులు మరియు భవనాల శాఖ, వెబ్‌సైట్ https://roadbuild.telangana.gov.inలో 01.09.2026న ఉ.11.00 గం.నుండి లభిస్తాయి. ప్రతిపాదనల దాఖలుకు ఆఖరి తేదీ: 03.09.2026న మ.3.30 గం.లకు.

DIPR R.O.No.8984-PP/CL/ADVT/2026-27, Dt.31.08.2026 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, సత్తుపల్లి.

తెలంగాణ ప్రభుత్వము
గిరిజన సంక్షేమ శాఖ, 5వ అంతస్తు, డి.ఎస్.ఎస్ భవన్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయము, గిరిజన సంక్షేమం, హైదరాబాద్

NIT No.SE/TW/HYD/247/2026-27, తేది: 28.08.2026 (3వ పిలుపు)
పని పేరు: జగిత్యాల జిల్లా, రాయికల్ మండలంలో జగన్నాథ్‌పూర్ నుండి బొర్నపల్లి రోడ్డుపై వంతెన నిర్మాణం. అంచనా వ్యయం: రూ. 1750.00 లక్షలు (సుమారు) బిడ్ దాఖలు ప్రారంభ తేది: 31.08.2026న సా.5.00 గం.వరకు, బిడ్ దాఖలు ముగింపు తేది: 16.09.2026న మధ్యాహ్నం. 3.00 గం.వరకు, సాంకేతిక బిడ్ తెరుచు తేదీ: 16.09.2026న సా.4.00 గం.వరకు, వాణిజ్య బిడ్ తెరుచు తేది: 17.09.2026న సా.4.00 గం.వరకు. తదితర వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.in// ను చూడగలరు, మెయిల్ ఐడి: Setwhyd13@gmail.com సంప్రదించవలసిన ఫోన్ నం: 9848304919.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, గిరిజన సంక్షేమ శాఖ, 5వ అంతస్తు, డి.ఎస్.ఎస్. భవన్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్

DIPR R.O. No. 8943-PP/CL/ADVT/2026-27, Date:31.08.2026

ఏదులాపురం పురపాలక సంఘ కార్యాలయం
కొటేషన్ ప్రకటన

కొటేషన్ ప్రకటన నం: E1/EMC/926/2026-27 తేది:29.08.2026

దిగువ వాటి కోసం సీల్డు కవర్ కొటేషన్లు ఆహ్వానించబడినవి:- ఎ) 70-75 HP తో బ్యాక్‌హో లోడర్ కొనుగోలు మరియు సరఫరా. బి) స్వచ్ఛ ఆటోల (3 నం.లు) కొనుగోలు మరియు సరఫరా. సి) సైన్ బోర్డుల తయారీ, సరఫరా మరియు అమర్చుట. డి) వైకుంఠ రథం కొనుగోలు మరియు సరఫరా. ఇ) CCMS (250 నం.లు) తో ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్ కంట్రోల్ సిస్టమ్ సరఫరా మరియు అమర్చుట. ఎఫ్) రోడ్ స్వీపింగ్ మెషిన్ కొనుగోలు మరియు సరఫరా. జి) వెహికల్ మౌంటెడ్ డీసిల్టింగ్ మెషిన్ సరఫరా మరియు బట్వాడా. హెచ్) వెహికల్ మౌంటెడ్ నిచ్చెన కొనుగోలు, సరఫరా మరియు బట్వాడా. ఐ) వివిధ ప్రదేశాల వద్ద ఓపెన్ జిమ్ పరికరాల సరఫరా మరియు అమర్చుట. 5 TPD - 10 TPD సామర్థ్యం గల పురపాలక ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కొరకు దిగువ యంత్రాలు మరియు పరికరాల కొనుగోలు:- జె) వేబ్రిడ్జి సరఫరా మరియు అమర్చుట. కే) సార్టింగ్ కన్వేయర్ బెల్టు సరఫరా మరియు అమర్చుట. ఎల్) బేలింగ్ మెషిన్ సరఫరా మరియు అమర్చుట. ఎమ్) గార్డెన్ ష్రెడర్ సరఫరా మరియు అమర్చుట. ఎన్) మీడియం డ్యూటీ ట్విన్ షాఫ్ట్ ష్రెడర్ సరఫరా మరియు అమర్చుట. సీల్డు కవర్ కొటేషన్ల దాఖలుకు ప్రారంభ తేది: 01.09.2026న ఉ.11.00 గం.కు. సీల్డు కవర్ కొటేషన్ల దాఖలు చివరి తేది: 03.09.2026న సా.04.00 గం.కు. సీల్డు కవర్ కొటేషన్లు తెరుచు తేది: 05.09.2026న ఉ. 10.00 గం.కు. సాంకేతిక వివరాలకు సంప్రదించండి: మొబైల్: 8500473773 (AEE).

సం/- కమిషనర్, ఏదులాపురం పురపాలక సంఘం

DIPR RO No.8936-PP/CL/ADVT/2026-27, Dt:31.08.2026

తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్
3వ అంతస్తు, ధార్మిక భవన్ (ఎండోమెంట్స్ కమిషనర్ కార్యాలయం)
బొగ్గులకుంట, తిలక్ రోడ్, హైదరాబాద్-500 001. ఫోన్ నం: 040-24754811.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు

NIT No.BS/2180/TBSP/2023/Tender Notice, తేది: 27.08.2026.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా సాలీనా రూ.45,36,000/- (E.S.I., E.P.F. మరియు GST మినహా) మొత్తంతో మరియు 24 నెలల కాలానికి గోపనపల్లి, విప్రహిత బ్రాహ్మణ సదన్ వద్ద హౌస్ కీపింగ్ మరియు సెక్యూరిటీ సర్వీసుల కొరకు టెండర్లు కోరబడుతున్నవి. ఇదే సమాచారం తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ వెబ్‌సైట్ https://brahminparishad.telangana.gov.inలో కూడా లభిస్తుంది.

క్ర.సం.	పని పేరు, E.S.I., E.P.F., మరియు GST మినహా	సాలీనా పని విలువ (రూ.లలో)
1	హౌస్ కీపింగ్ మరియు సెక్యూరిటీ సర్వీసులు	45,36,000/-

బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 01.09.2026., బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది (దాఖలు): 15.09.2026.

సం/- ఎండోమెంట్స్ కమిషనర్ & మెంబర్ సెక్రటరీ.

DIPR R.O.No.8949-PP/CL/ADVT/2026-27, Dt.31.08.2026

తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ లిమిటెడ్ TGIIC
"పరిశ్రమ భవన్", 5వ అంతస్తు, 5-9-58/బి, బషీర్‌బాగ్, హైదరాబాద్ - 500004, తెలంగాణ
ఫోన్: 23237625, ఫ్యాక్స్: 040-23240205, ఇమెయిల్: ce-iic@telangana.gov.in
ప్రతిపాదన కొరకు అభ్యర్థన (RfP)

RfP No. 13 & 14 /CE-I/TGIIC/2026-27 తేది:29.08.2026

తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ లిమిటెడ్ (TGIIC) వారు దిగువ వాటి కొరకు RFP కోరుతున్నారు.

RFP No. 13 : తెలంగాణ, హైదరాబాద్, రాయదుర్గ్, నాలెడ్జ్ సిటీ వద్ద TGIIC యొక్క ఆపరేటింగ్ ఫ్యూయెల్ అవుట్‌లెట్/ల కొరకు సర్వీస్ ప్రొవైడర్/ల ఎంపిక.

RFP No. 14 : తెలంగాణ, హైదరాబాద్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వద్ద TGIIC యొక్క ఆపరేటింగ్ ఫ్యూయెల్ అవుట్‌లెట్/ల కొరకు సర్వీస్ ప్రొవైడర్/ల ఎంపిక.

తేది.31.08.2026న సా.05.00 గం.ల నుండి ప్రతిపాదనల కోసం అభ్యర్థన (RfP) డాక్యుమెంట్ వివరాలు https://www.tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును మరియు దాఖలు చేయవలెను. ప్రతిపాదనల దాఖలుకు ఆఖరి తేది: 21.09.2026న మ.03.00 గం.లకు (IST).

సం/- చీఫ్ ఇంజనీర్-I, TGIIC Ltd

DIPR RO No.8987-PP/CL/ADVT/2026-27, Dt.31.08.2026

పురపాలక సంఘ కార్యాలయము నిర్మల్, జిల్లా నిర్మల్
ఆసక్తి వ్యక్తీకరణ కోరుతూ ప్రకటన

EOI No.E1/EOI/02/2026-27 తేది:31.08.2026

నిర్మల్ మున్సిపాలిటీలోని డంపింగ్ యార్డ్/DRCC వద్ద సాంకేతిక పద్ధతిలో డైలీ బేసిస్‌లో ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ కొరకు (ఇదేతరహా పనులలో అనుభవంగల) ఏజెన్సీ నుండి సీల్డ్ కవర్లలో ఆసక్తి వ్యక్తీకరణ కోరబడుచున్నది. వారు కమిషనర్, నిర్మల్ మున్సిపాలిటీ పేరున రూ.5000/- డిమాండ్ డ్రాఫ్ట్ దాఖలు చేయుట ద్వారా RFP డాక్యుమెంట్ కొరకు దరఖాస్తు చేయవచ్చును. షెడ్యూల్ జారీకి చివరి తేది: 07.09.2026, సమయం: సా.4.00 గం.సీల్డ్ ఆసక్తి వ్యక్తీకరణ దాఖలు చివరి తేది: 08.09.2026 సమయం: సా.4.00 గం. నిబంధనలు: 1. కన్సల్టెంట్/ఏజెన్సీ తెలంగాణ రాష్ట్రములో ఏదేని శాఖలో జాబితాలో చేర్చబడి ఉండాలి. 2) ఏజెన్సీలు 40-50 TPD గల వ్యర్థాల ప్రాసెసింగ్ చేసే సామర్థ్యం కలిగి ఉండాలి. 3) తెలంగాణ రాష్ట్రములో కనీసం 01 మున్సిపాలిటీలలో ఇదే తరహా పనులు చేపట్టి ఉండాలి/చేపట్టబడుతూ ఉండాలి. 4) సంస్థ ఫైనాన్షియల్ టర్నోవర్ గత మూడు సంవత్సరాలలో సగటున రూ.50.00 లక్షలు ఉండాలి. 5) ఇదేతరహా పనులలో అనుభవంగల కన్సల్టెంట్లు మాత్రమే పరిశీలించబడతారు. 5) అనుభవము గల ఏజెన్సీలు మాత్రమే పరిగణించబడుతాయి. 6) పై షరతులను నెరవేర్చే/ అంగీకరించే సంస్థ మాత్రమే దరఖాస్తు చేయవలెను. 7) సీల్డ్ EOI ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు అన్నీ అధికారాలు కమిషనర్, నిర్మల్ మున్సిపాలిటీ వారికి కలవు. 8) SWM-2026 నిబంధనలకు లోబడి, మున్సిపల్ యాజమాన్యం కలిగిన యంత్రాలను Dry & Wet వేస్ట్ ప్రాసెసింగ్ చేసే ఏజెన్సీలు పరిగణించబడతాయి. సంప్రదించుటకు, మొబైల్ నెం. కమిషనర్ (9849905888) మున్సిపల్ ఇంజనీర్ (8179376375)

సం/- కమిషనర్, నిర్మల్ మున్సిపాలిటీ

DIPR RO No.8939-PP/CL/ADVT/2026-27, Dt: 31.08.2026

ఫారం-VI
(సెక్షన్ - ఉప నియమం (1) యొక్క నియమం.19)
మరియు సెక్షన్ -11(1) యొక్క చట్టం .30/2013)

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూ సేకరణ) శాఖ
ప్రాథమిక ప్రకటన

గెజిట్ నెం :116/2026 తేది:14.08.2026
ఆర్.డి.ఒ & యల్ .ఎ.ఒ ఫైల్ నెం : ఎఫ్/2570/2026 తేది:14.08.2026
కలెక్టర్ నెం. :జి/876/2026 తేది :14.08.2026

ప్రజా ప్రయోజనము నిమిత్తం అనగా మక్తల్-నారాయణపేట- కొందంగల్ లిఫ్టు ఇరిగేషన్ పథకంలో భాగంగా లక్ష్మీపూర్ చెరువు పునరోద్ధరణ కొరకు నారాయణపేట జిల్లా , దామర్ గిద్ద మండలం, నర్సాపూర్ గ్రామం పరిధిలో మొత్తం **ఎ.107.08** విస్తీర్ణం గుంటలు భూమి అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ నారాయణపేట వారు భావించుచున్నారు.

తెలంగాణ ప్రభుత్వం మక్తల్-నారాయణపేట - కోడంగల్ ఎత్తిపోతల పథకం లో భూములు కోల్పోయే భూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ, పునరావాసం మరియు పునస్థాపన లో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టంలోని అధ్యాయం 2 మరియు 3 యొక్క వర్తింపు నుండి మినహాయించడానికి తేది:10.06.2026 నాడు G.O,Ms .No.11 Irrigation & CAD(LA)Department జారీ చేసింది. అందువలన ఆ చట్టం లోని సెక్షన్ 4 (1) ప్రకారం సామాజిక ప్రభావ అంచనా నిర్వహించబడలేదు.జిల్లా కలెక్టర్ నారాయణపేట గారు రెవిన్యూ డివిజనల్ అధికారిని భూ సేకరణ అధికారి గాను మరియు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గారిని బాధిత కుటుంబాల పునరావాసం మరియు పునస్థాపన కోసం నిర్వాహకుడిగా ఉత్తర్వులు నెం జి/107/2025 తేది 18.07.2026 ద్వారా నియమించబడ్డారు.

అందువలన పై తెల్పిన సదరు ప్రాజెక్టు కొరకు నారాయణపేట జిల్లా, దామర్ గిద్ద మండలం, నర్సాపూర్ గ్రామం యొక్క మొత్తం **ఎ.107.08 గుంటలు** విస్తీర్ణం గల భూమి ఈ దిగువ తెల్పిన విధంగా వివరణాత్మక వివరణ ప్రకారం స్వాధీనత కొరకు ప్రతిపాదించడమైనదని తెలుపడమైనది.

క్రమ సంఖ్య	సర్వే నెం.	భూమి స్వభావం	భూమి రకం	భూసేకరణ క్రింద తీసుకోబడిన విస్తీర్ణం	పట్టాదారు/ ఆసక్తి గల వ్యక్తుల పేర్లు	సరిహద్దులు ఉ	ద	తూ	ప	చెట్లు రకం	సంఖ్య	కట్టడాలు రకం	విస్తీర్ణం
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	139అ1	పట్టా	మెట్ట	0.27	గొల్లబసమ్మ భర్త గొల్ల ఆశన్న	140	130	138	182	-	-	-	-
2	139అ2/2	పట్ట	మెట్ట	0.20	గొల్ల బందెప్ప తండ్రి బసప్ప	140	130	138	182	-	-	-	-
3	139/ఆ/1/1	పట్ట	తరి	0.02	గొల్ల బందెప్ప తండ్రి బసప్ప	140	130	138	182	-	-	-	-
4	139/ఆ/1/2	పట్ట	తరి	0.02	గొల్ల సాబప్ప తండ్రి బస్సప్ప	140	130	138	182	-	-	-	-
5	139అ2/1	పట్ట	మెట్ట	0.08	మదరప్ప తండ్రి గొల్ల బసప్ప	140	130	138	182	-	-	-	-
6	139/ఆ/1/3	పట్ట	తరి	0.04	మదరప్ప తండ్రి గొల్ల బసప్ప	140	130	138	182	-	-	-	-
7	139/అ	పట్ట	తరి	0.28	గొల్ల పెద్దబాలప్ప తండ్రి సాయన్న	140	130	138	182	-	-	-	-
8	139/ఆ/2	పట్ట	తరి	0.20	గొల్ల బందెప్ప తండ్రి బసప్ప	140	130	138	182	-	-	-	-
9	140అ2/2	పట్ట	మెట్ట	0.01	కావలి లాలప్ప తండ్రి చిన్నయ్య	141	139	141	182	-	-	-	-
10	140అ2/2	పట్ట	మెట్ట	0.01	పెద్ద హనమంతు తండ్రి చిన్నయ్య	141	139	141	182	-	-	-	-
11	140అ2/2	పట్ట	మెట్ట	0.01	చంద్రప్ప తండ్రి చిన్నయ్య	141	139	141	182	-	-	-	-
12	140/ఇ/2	పట్ట	తరి	0.02	చంద్రప్ప తండ్రి గుండప్ప	141	139	141	182	-	-	-	-
13	140అ3/1	పట్ట	మెట్ట	0.01	వెంకటప్ప తండ్రి సోమప్ప	141	139	141	182	-	-	-	-
14	140/ఆ	పట్ట	తరి	0.04	రాములు తండ్రి కె.నర్సిములు	141	139	141	182	-	-	-	-
15	140/ఇ/1/2	పట్ట	తరి	0.02	కావలి నారాయణ తండ్రి గుండప్ప	141	139	141	182	-	-	-	-
16	140ఈ1	పట్ట	మెట్ట	0.02	రాములమ్మ భర్త హన్మంతు కావాలి	141	139	141	182	-	-	-	-
17	140అ3/2	పట్ట	మెట్ట	0.02	హన్మంతు తండ్రి కె.సోమప్ప	141	139	141	182	-	-	-	-
18	140అ2	పట్ట	మెట్ట	0.04	కావలి లాలమ్మ భర్త పూశప్ప	141	139	141	182	-	-	-	-
19	140అ4	పట్ట	మెట్ట	0.03	కావాలి నారాయణ తండ్రి చంద్రయ్య	141	139	141	182	-	-	-	-
20	140/ఈ	పట్ట	తరి	0.03	కావలి వెంకటప్ప తండ్రి హన్మప్ప	141	139	141	182	-	-	-	-
21	140/ఈ1	పట్ట	మెట్ట	0.02	కావాలి బసమ్మ భర్త రాములు	141	139	141	182	-	-	-	-
22	140/ఇ/1/1	పట్ట	తరి	0.03	కావలి నర్సింహులు తండ్రి గుండప్ప	141	139	141	182	-	-	-	-
23	140అ3	పట్ట	మెట్ట	0.04	కావలి నారాయణ తండ్రి నర్సప్ప	141	139	141	182	-	-	-	-
24	140/ఆ	పట్ట	తరి	0.05	కావలి నర్సమ్మ భర్త కాశప్ప	141	139	141	182	-	-	-	-
25	146/ఆఏ/1	పట్ట	మెట్ట	0.09	హన్మంతు తండ్రి ఆశప్ప	149	137	147	145	-	-	-	-
26	146/అ/ఈ/2	పట్ట	మెట్ట	0.15	హన్మంతు తండ్రి పిల్లి అనంతయ్య	149	137	147	145	-	-	-	-
27	146/ఆఅ/2	పట్ట	మెట్ట	0.10	ముక్తానంద తండ్రి నర్సప్ప	149	137	147	145	-	-	-	-
28	146అ2/5	పట్ట	మెట్ట	0.05	మాణిక్ రెడ్డి తండ్రి హన్మి రెడ్డి	149	137	147	145	-	-	-	-
29	146అ2/6	పట్ట	మెట్ట	0.05	సత్యమ్మ భర్త చెన్న రెడ్డి	149	137	147	145	-	-	-	-
30	146అ2/2	పట్ట	మెట్ట	0.05	నవనీత రెడ్డి భర్త హన్మిరెడ్డి	149	137	147	145	-	-	-	-
31	146/ఆఅ/1/2	పట్ట	మెట్ట	0.10	బి శివ కుమార్తె తండ్రి నర్సప్ప	149	137	147	145	-	-	-	-
32	146/ఆఏ/2	పట్ట	మెట్ట	1.00	టి మల్లిక, టి శివ కుమార్ కుమార్తె	149	137	147	145	-	-	-	-
33	146/అ/ఈ/1	పట్ట	మెట్ట	1.04	పిల్లి శాంతమ్మ భర్త పిల్లి అనంతయ్య	149	137	147	145	-	-	-	-
34	146/అ/ఇ	పట్ట	మెట్ట	1.00	పిల్లి శ్యామమ్మ భర్త పూశప్ప	149	137	147	145	-	-	-	-
35	146/అ/ఆ	పట్ట	మెట్ట	1.01	పిల్లి అనంతమ్మ భర్త పిల్లి నర్సప్ప	149	137	147	145	-	-	-	-
36	146/అ/ఇ1	పట్ట	మెట్ట	0.18	అనంతమ్మ భర్త ముకుంద	149	137	147	145	-	-	-	-
37	146/అ/అ	పట్ట	మెట్ట	0.18	అనంతమ్మ భర్త ముకుంద	149	137	147	145	-	-	-	-
38	146/ఆఆ	పట్ట	మెట్ట	1.09	నర్సిములు తండ్రి ఆశప్ప	149	137	147	145	-	-	-	-
39	146/ఆఏ	పట్ట	మెట్ట	1.08	మొగులప్ప తండ్రి ఆశప్ప	149	137	147	145	-	-	-	-
40	146/ఆఐ	పట్ట	మెట్ట	1.00	నర్సమ్మ భర్త ఆశప్ప	149	137	147	145	-	-	-	-
41	146అ2/4	పట్ట	మెట్ట	0.25	నారాయణ రెడ్డి తండ్రి హన్మి రెడ్డి	149	137	147	145	-	-	-	-
42	146/ఇ/3	పట్ట	మెట్ట	0.07	మాణిక్ రెడ్డి తండ్రి హన్మి రెడ్డి	149	137	147	145	-	-	-	-
43	146/ఇ/2	పట్ట	మెట్ట	0.06	సత్యమ్మ భర్త చెన్న రెడ్డి	149	137	147	145	-	-	-	-
44	146/ఇ/1	పట్ట	మెట్ట	0.07	నవనీత రెడ్డి భర్త హన్మిరెడ్డి	149	137	147	145	-	-	-	-
45	146/ఆఅ/1/1	పట్ట	మెట్ట	0.29	నారాయణ తండ్రి ఆశప్ప	149	137	147	145	-	-	-	-
46	147/ఆ/1	పట్ట	మెట్ట	0.29	సత్యమ్మ భర్త చెన్న రెడ్డి	148	136	107	146	-	-	-	-
47	147/అ/1	పట్ట	మెట్ట	0.29	నవనీత రెడ్డి భర్త హన్మిరెడ్డి	148	136	107	146	-	-	-	-
48	147అ3/2	పట్ట	మెట్ట	0.15	సత్యమ్మ భర్త చెన్న రెడ్డి	148	136	107	146	-	-	-	-
49	147/ఇ/2	పట్ట	మెట్ట	0.17	సత్యమ్మ భర్త చెన్న రెడ్డి	148	136	107	146	-	-	-	-
50	147అ4/1	పట్ట	మెట్ట	0.30	మాణిక్ రెడ్డి తండ్రి హన్మి రెడ్డి	148	136	107	146	-	-	-	-
51	147అ5/1	పట్ట	మెట్ట	0.30	నారాయణ రెడ్డి తండ్రి హన్మి రెడ్డి	148	136	107	146	-	-	-	-
52	147అ3/3	పట్ట	మెట్ట	0.15	మాణిక్ రెడ్డి తండ్రి హన్మి రెడ్డి	148	136	107	146	-	-	-	-
53	147/ఇ/3	పట్ట	మెట్ట	0.17	మాణిక్ రెడ్డి తండ్రి హన్మి రెడ్డి	148	136	107	146	-	-	-	-
54	147అ3/1	పట్ట	మెట్ట	0.30	నవనీత రెడ్డి భర్త హన్మిరెడ్డి	148	136	107	146	-	-	-	-
55	147/ఇ/1	పట్ట	మెట్ట	0.23	నవనీత రెడ్డి భర్త హన్మిరెడ్డి	148	136	107	146	-	-	-	-
56	126/ఉ/ఇ	పట్ట	తరి	0.05	ఈడ్గి అనంతమ్మ భర్త పెంటప్ప	128	19	125	127	-	-	-	-
57	126ఆ/అ	పట్ట	తరి		ఈడ్గి అనంతమ్మ భర్త పెంటప్ప	128	19	125	127	-	-	-	-
58	126/అ/అ	పట్ట	తరి		ఈడ్గి అనంతమ్మ భర్త పెంటప్ప	128	19	125	127	-	-	-	-
59	126/ఋ/ఇ	పట్ట	తరి		ఈడ్గి అనంతమ్మ భర్త పెంటప్ప	128	19	125	127	-	-	-	-
60	126/అ/ఆ	పట్ట	తరి		ఈడ్గి అనంతమ్మ భర్త పెంటప్ప	128	19	125	127	-	-	-	-
61	126/అ/ఇ	పట్ట	తరి		ఈడ్గి అనంతమ్మ భర్త పెంటప్ప	128	19	125	127	-	-	-	-
62	126/ఆ/అ	పట్ట	తరి		ఈడ్గి అనంతమ్మ భర్త పెంటప్ప	128	19	125	127	-	-	-	-
63	126/ఆ/ఆ	పట్ట	తరి		ఈడ్గి అనంతమ్మ భర్త పెంటప్ప	128	19	125	127	-	-	-	-
64	126ఇ/అ1	పట్ట	మెట్ట		ఈడ్గి అనంతమ్మ భర్త పెంటప్ప	128	19	125	127	-	-	-	-
65	127/ఆ/2	లావుని	మెట్ట	24.39	కావలి లాలప్ప తండ్రి చిన్నయ్య	129	19	128	185	-	-	-	-
66	127/ఆ/3	లావుని	మెట్ట		పెద్ద హన్మంతు తండ్రి చిన్నయ్య	129	19	128	185	-	-	-	-
67	127/ఆ/1	లావుని	మెట్ట		చంద్రప్ప తండ్రి చిన్నయ్య	129	19	128	185	-	-	-	-
68	127/22	లావుని	మెట్ట		కావలి సాయమ్మ భర్త కావలి నర్సప్ప	129	19	128	185	-	-	-	-
69	127/29	లావుని	మెట్ట		బి.అనిల్ తండ్రి బి.గోపాల్	129	19	128	185	-	-	-	-
70	127/10/1/1	లావుని	మెట్ట		మల్లేష్ తండ్రి భగవంతప్ప	129	19	128	185	-	-	-	-
71	127/4	లావుని	మెట్ట		పిచ్చకుంట్ల హన్మంతు తండ్రి హన్మప్ప	129	19	128	185	-	-	-	-
72	127/2/1	లావుని	మెట్ట		దాసరి హన్మంతు తండ్రి భీమప్ప	129	19	128	185	-	-	-	-
73	127/2/3	లావుని	మెట్ట		దాసరి సబన్న తండ్రి దాసరి భీమప్ప	129	19	128	185	-	-	-	-
74	127/అ	లావుని	మెట్ట		కావాలి బసమ్మ భర్త రాములు	129	19	128	185	-	-	-	-
75	127/15/ఆ	లావుని	మెట్ట		పద్మమ్మ భర్త పెంటప్ప	129	19	128	185	-	-	-	-
76	127/27	లావుని	మెట్ట		జోగి మాణిక్యమ్మ భర్త శామప్ప	129	19	128	185	-	-	-	-
77	127/7	లావుని	మెట్ట		హరిజన్ లక్ష్మమ్మ భర్త బందెప్ప	129	19	128	185	-	-	-	-
78	127/11	లావుని	మెట్ట		పిచ్చకుంట్ల సాయిబన్న తండ్రి హన్మప్ప	129	19	128	185	-	-	-	-
79	127/21	లావుని	మెట్ట		ఈడ్గి వెంకటమ్మ భర్త బాలప్ప	129	19	128	185	-	-	-	-
80	127/10/ఈ	లావుని	మెట్ట		ఈడ్గి వెంకటమ్మ భర్త బాలప్ప	129	19	128	185	-	-	-	-
81	127/10/రు	లావుని	మెట్ట		ఈడ్గి బస్సప్ప తండ్రి ఆశన్న	129	19	128	185	-	-	-	-
82	127/3/2	లావుని	మెట్ట		పిచ్చకుంట్ల నర్సింహులు తండ్రి హన్మప్ప	129	19	128	185	-	-	-	-
83	127/3/1	లావుని	మెట్ట		పిచ్చకుంట్ల గోపాల్ తండ్రి హన్మప్ప	129	19	128	185	-	-	-	-
84	127/3	లావుని	మెట్ట		పిచ్చకుంట్ల అంజప్ప తండ్రి హన్మప్ప	129	19	128	185	-	-	-	-
85	127/15/అ	లావుని	మెట్ట		రమేష్ తండ్రి పెంటప్ప	129	19	128	185	-	-	-	-
86	127/14	లావుని	మెట్ట		పిచ్చకుంట్ల హన్మంతు తండ్రి ఎర్రప్ప	129	19	128	185	-	-	-	-
87	127/8/1	లావుని	తరి		దానప్ప తండ్రి శివప్ప	129	19	128	185	-	-	-	-
88	127/8/2	లావుని	తరి		హన్మంతు తండ్రి శివప్ప	129	19	128	185	-	-	-	-
89	127/10/ఆ	లావుని	మెట్ట		బస్సప్ప ఈడ్గి తండ్రి మాణిక్యప్ప ఈడ్గి	129	19	128	185	-	-	-	-
90	127అ	లావుని	మెట్ట		కావాలి నారాయణ తండ్రి చంద్రయ్య	129	19	128	185	-	-	-	-
91	127/24	లావుని	మెట్ట		కావలి హన్మమ్మ భర్త సాయన్న	129	19	128	185	-	-	-	-
92	127	లావుని	మెట్ట		సుశీలమ్మ భర్త ఎడ్ల నర్సప్ప	129	19	128	185	-	-	-	-
93	127/9	లావుని	మెట్ట		గొల్ల లలితమ్మ భర్త కన్నప్ప	129	19	128	185	-	-	-	-
94	127/12/ఇ	లావుని	మెట్ట		కాశమ్మ భర్త హన్మప్ప	129	19	128	185	-	-	-	-
95	127/12అ	లావుని	మెట్ట		కావాలి మాణిక్యప్ప తండ్రి లాలప్ప	129	19	128	185	-	-	-	-
96	127/10/1/2	లావుని	మెట్ట		అశోక్ తండ్రి భగవంతప్ప	129	19	128	185	-	-	-	-
97	127/28	లావుని	మెట్ట		బొడ్డు కాశప్ప తండ్రి యల్లప్ప	129	19	128	185	-	-	-	-
98	127/10/ఊ/2	లావుని	మెట్ట		ఇ బాల్ రాజ్ తండ్రి కిష్టయ్య గౌడ్	129	19	128	185	-	-	-	-
99	127/10/ఊ/1	లావుని	మెట్ట		ఇ భాస్కర్ తండ్రి కిష్టయ్య గౌడ్	129	19	128	185	-	-	-	-
100	127/0	లావుని	మెట్ట		నర్సమ్మ తండ్రి కావాలి నర్సప్ప	129	19	128	185	-	-	-	-
101	127/12/ఆ	పట్ట	మెట్ట		బొడ్డు కాశప్ప తండ్రి యల్లప్ప	129	19	128	185	-	-	-	-
102	127/2/2	లావుని	మెట్ట		దాసరి రమేష్ తండ్రి దాసరి భీమప్ప	129	19	128	185	-	-	-	-
103	127/2/4	లావుని	మెట్ట		దాసరి తిమ్మప్ప తండ్రి దాసరి భీమప్ప	129	19	128	185	-	-	-	-
104	127/2/5	లావుని	మెట్ట		దాసరి వెంకటప్ప తండ్రి దాసరి భీమప్ప	129	19	128	185	-	-	-	-
105	127/10/అ	లావుని	మెట్ట		ఈడ్గి పకీరప్ప తండ్రి హన్మప్ప	129	19	128	185	-	-	-	-
106	127/26	లావుని	మెట్ట		సాయమ్మ భర్త కావాలి బందెప్ప	129	19	128	185	-	-	-	-
107	127/12/ఈ	లావుని	మెట్ట		కావలి కాశమ్మ భర్త శంక్రప్ప	129	19	128	185	-	-	-	-
108	127/2	లావుని	మెట్ట		కావాలి సోమప్ప తండ్రి చంద్రప్ప	129	19	128	185	-	-	-	-
109	128అ/అ	పట్ట	తరి	1.08	కావలి అంజిలమ్మ భర్త నర్సప్ప	132	126	122	129	-	-	-	-
110	128అ/అ	పట్ట	తరి		మోనాపురం నర్సప్ప తండ్రి నర్సప్ప	132	126	122	129	-	-	-	-
111	128/అ/ఆ	పట్ట	మెట్ట		కావలి నర్సమ్మ భర్త సాయన్న	132	126	122	129	-	-	-	-
112	128ఆ/అ	పట్ట	తరి		కావలి సోమప్ప తండ్రి నర్సప్ప	132	126	122	129	-	-	-	-
113	128ఆ/ఆ	పట్ట	తరి		కావలి రాములు తండ్రి నర్సప్ప	132	126	122	129	-	-	-	-
114	128/ఆ/అ/1	పట్ట	మెట్ట		నర్సిములు తండ్రి వెంకటప్ప	132	126	122	129	-	-	-	-
115	128/ఆ/అ/2	పట్ట	మెట్ట		వెంకటమ్మ భర్త రాములు	132	126	122	129	-	-	-	-
116	129/ఆ	పట్ట	తరి	1.02	గజేలి రాములు తండ్రి నర్సప్ప	131	127	128	184	-	-	-	-
117	129అ/ఆ2	పట్ట	మెట్ట		మరాటి అనిత భర్త కావలి దిలీప్	131	127	128	184	-	-	-	-
118	129/అ/ఊ/1/1	పట్ట	తరి		కె.తమ్మమ్మ భర్త హన్మంతు	131	127	128	184	-	-	-	-
119	129అ/అ2	పట్ట	మెట్ట		కావలి సాయమ్మ భర్త కావలి నర్సప్ప	131	127	128	184	-	-	-	-
120	129/అ/అ	పట్ట	మెట్ట		కావలి కాశప్ప తండ్రి దత్తప్ప	131	127	128	184	-	-	-	-
121	129/అ/ఆ	పట్ట	మెట్ట		కావలి తమ్మమ్మభర్త హన్మంతు	131	127	128	184	-	-	-	-
122	129/అ/రూ	పట్ట	తరి		కావాలి సాయన్న తండ్రి తమ్మప్ప	131	127	128	184	-	-	-	-
123	129/అ/ఇ	పట్ట	తరి		కావలి నాగమ్మ భర్త శామప్ప	131	127	128	184	-	-	-	-
124	129అ/ఇ	పట్ట	మెట్ట		కావలి నాగమ్మ భర్త శామప్ప	131	127	128	184	-	-	-	-
125	129/అ/రు	పట్ట	తరి		కావాలి జమ్లప్ప తండ్రి తమ్మప్ప	131	127	128	184	-	-	-	-
126	129/అ/ఉ	పట్ట	తరి		కావాలి చంద్రప్ప తండ్రి తమ్మప్ప	131	127	128	184	-	-	-	-
127	129/అ/ఊ/2	పట్ట	తరి		కె వెంకటప్పతండ్రి కె.జములప్ప	131	127	128	184	-	-	-	-
128	129/అ/ఊ/1/2	పట్ట	తరి		కె. నర్సిములు తండ్రి కె.చంద్రప్ప	131	127	128	184	-	-	-	-
129	131/ఆ/ఆ	పట్ట	తరి	2.10	కావాలి వెంకటప్ప తండ్రి నర్సప్ప	138	129	132	130	-	-	-	-
130	131/ఈ/ఇ	పట్ట	తరి		కావాలి వెంకటప్ప తండ్రి నర్సప్ప	138	129	132	130	-	-	-	-
131	131అ/ఈ/1	పట్ట	తరి		వెంకటప్ప తండ్రి సోమప్ప	138	129	132	130	-	-	-	-
132	131/ఇ/ఆ	పట్ట	తరి		నర్సమ్మ భర్త కావాలి నర్సప్ప	138	129	132	130	-	-	-	-
133	131/ఈ/ఉ	పట్ట	తరి		నర్సమ్మ భర్త కావాలి నర్సప్ప	138	129	132	130	-	-	-	-
134	131/ఈ/ఉ1	పట్ట	మెట్ట		నర్సమ్మ భర్త కావాలి నర్సప్ప	138	129	132	130	-	-	-	-
135	131/ఇ/అ/1	పట్ట	తరి		నర్సమ్మ భర్త కావాలి నర్సప్ప	138	129	132	130	-	-	-	-
136	131/ఇ/అ/2	పట్ట	తరి		శ్రీనివాస్ తండ్రి కాశప్ప	138	129	132	130	-	-	-	-
137	131/ఈ/ఈ	పట్ట	తరి		సాయమ్మ భర్త కావాలి బందెప్ప	138	129	132	130	-	-	-	-
138	131/ఆ/ఇ	పట్ట	తరి		సాయమ్మ భర్త కావాలి బందెప్ప	138	129	132	130	-	-	-	-
139	131ఆ/ఈ/2	పట్ట	తరి		హన్మంతు తండ్రి కె.సోమప్ప	138	129	132	130	-	-	-	-
140	131అ/ఇ	పట్ట	తరి		కావాలి లాలప్ప తండ్రి చిన్నయ్య	138	129	132	130	-	-	-	-
141	131/ఆ/అ	పట్ట	తరి		కావలి పెద్ద నర్సప్ప తండ్రి ఎల్లప్ప	138	129	132	130	-	-	-	-
142	131/ఋ/ఇ1	పట్ట	తరి		కావలి పెద్ద నర్సప్ప తండ్రి ఎల్లప్ప	138	129	132	130	-	-	-	-
143	131/ఈ/అ	పట్ట	తరి		నర్సమ్మ భర్త కావాలి నర్సప్ప	138	129	132	130	-	-	-	-
144	131/అ/ఇ	పట్ట	తరి		కావలి సాయిలమ్మ భర్త నర్సిములు	138	129	132	130	-	-	-	-
145	131/అ/ఈ	పట్ట	తరి		కావలి సాయిలమ్మ భర్త నర్సిములు	138	129	132	130	-	-	-	-
146	131/అ/ఉ	పట్ట	తరి		కావలి సాయిలమ్మ భర్త నర్సిములు	138	129	132	130	-	-	-	-
147	131/అ/అ	పట్ట	తరి		కావలి నర్సమ్మ భర్త కాశప్ప	138	129	132	130	-	-	-	-
148	131/అఅ	పట్ట	తరి		కావలి నర్సమ్మ భర్త కాశప్ప	138	129	132	130	-	-	-	-
149	131/అ/ఆ	పట్ట	తరి		కావలి చెంద్రప్ప తండ్రి నర్సిములు	138	129	132	130	-	-	-	-
150	131అ/ఉ	పట్ట	తరి		శ్రీనివాస్ తండ్రి కాశప్ప	138	129	132	130	-	-	-	-
151	132/ఆ/ఆ/1	పట్ట	తరి	1.38	కావాలి ఆశన్న తండ్రి నీలప్ప	138	128	133	131	-	-	-	-
152	132/అ/ఇ	పట్ట	తరి		కె దేవమ్మ భర్త నారాయణ	138	128	133	131	-	-	-	-
153	132/ఆ/ఆ/2	పట్ట	తరి		కావాలి చంద్రప్ప తండ్రి ఆశప్ప	138	128	133	131	-	-	-	-
154	132/అ/అ	పట్ట	తరి		కావాలి శంకరప్ప తండ్రి ఆశప్ప	138	128	133	131	-	-	-	-
155	132/ఆ/అ1	పట్ట	మెట్ట		కావాలి బందెప్ప తండ్రి ఆశన్న	138	128	133	131	-	-	-	-
156	132/ఆ/ఆ	పట్ట	తరి		కావాలి కాశప్ప తండ్రి సాయన్న	138	128	133	131	-	-	-	-
157	132/ఆ/అ	పట్ట	తరి		కావాలి హన్మయ్య తండ్రి ఆశన్న	138	128	133	131	-	-	-	-
158	133/అ/అ	పట్ట	తరి	1.03	కావాలి శంకరప్ప తండ్రి ఆశప్ప	##	##	##	##	-	-	-	-
159	133ఆ/ఇ2	పట్ట	తరి		కావలి నర్సప్ప తండ్రి చంద్రప్ప	##	##	##	##	-	-	-	-
160	133ఆ/అ2	పట్ట	తరి		కావాలి నర్సప్ప తండ్రి చంద్రప్ప	##	##	##	##	-	-	-	-
161	133/ఆ/ఆ	పట్ట	తరి		కావలి జములప్ప తండ్రి చంద్రప్ప	##	##	##	##	-	-	-	-
162	133/ఆ/ఇ	పట్ట	తరి		కావలి జములప్ప తండ్రి చంద్రప్ప	##	##	##	##	-	-	-	-
163	133ఆ/ఆ	పట్ట	తరి		కావలి నర్సమ్మ భర్త సాయన్న	##	##	##	##	-	-	-	-
164	133అ/ఆ3	పట్ట	మెట్ట		కావలి సోమప్ప తండ్రి నర్సప్ప	##	##	##	##	-	-	-	-
165	133/అ/ఆ	పట్ట	తరి		కావలి సోమప్ప తండ్రి నర్సప్ప	##	##	##	##	-	-	-	-
166	137/అ/ఆ/1/2	పట్ట	మెట్ట	1.29	కె దేవమ్మ భర్త నారాయణ	146	133	136	138	-	-	-	-
167	137/అ/అ/2	పట్ట	మెట్ట		కావలి శకుంతల భర్త కావలి పాండారి	146	133	136	138	-	-	-	-
168	137/అ/ఆ/1/1/1	పట్ట	మెట్ట		శివసీల భర్త నారాయణ	146	133	136	138	-	-	-	-
169	137/ఋఏ2	పట్ట	మెట్ట		రాములు తండ్రి వెంకటప్ప	146	133	136	138	-	-	-	-
170	137/అ/అ/1/2	పట్ట	మెట్ట		అశోక్ కుమార్ తండ్రి శంకరప్ప కావాలి	146	133	136	138	-	-	-	-
171	137/అ/ఆ/2	పట్ట	మెట్ట		కావాలి చంద్రప్ప తండ్రి ఆశప్ప	146	133	136	138	-	-	-	-
172	137/అ/ఆ/1/1/2	పట్ట	మెట్ట		బి.అనిల్ తండ్రి బి.గోపాల్	146	133	136	138	-	-	-	-
173	137/ఇ/ఆ	పట్ట	మెట్ట		కావలి నర్సమ్మ భర్త సాయన్న	146	133	136	138	-	-	-	-
174	137/ఆ/ఆ	పట్ట	మెట్ట		కావలి సోమప్ప తండ్రి నర్సప్ప	146	133	136	138	-	-	-	-
175	137ఇ/అ2	పట్ట	మెట్ట		కావలి అంజిలమ్మ భర్త నర్సప్ప	146	133	136	138	-	-	-	-
176	137/ఇ/అ	పట్ట	మెట్ట		మోనాపురం నర్సప్ప తండ్రి నర్సప్ప	146	133	136	138	-	-	-	-
177	137/అ/అ/1/1	పట్ట	మెట్ట		నర్సిములు తండ్రి వెంకటప్ప	146	133	136	138	-	-	-	-
178	137/ఆ/అ/2	పట్ట	మెట్ట		కావలి రాములు తండ్రి నర్సప్ప	146	133	136	138	-	-	-	-
179	137/ఆ/అ/1	పట్ట	మెట్ట		నర్సిములు తండ్రి వెంకటప్ప	146	133	136	138	-	-	-	-
180	138ఇ/ఆ1/2	పట్ట	మెట్ట	6.13	కావలి లాలప్ప తండ్రి చిన్నయ్య	145	131	137	139	-	-	-	-
181	138ఇ/ఆ1/3	పట్ట	మెట్ట		పెద్ద హన్మంతు తండ్రి చిన్నయ్య	145	131	137	139	-	-	-	-
182	138ఇ/ఆ1/1	పట్ట	మెట్ట		చంద్రప్ప తండ్రి చిన్నయ్య	145	131	137	139	-	-	-	-
183	138ఆ/ఇ/2	పట్ట	మెట్ట		నరంధమ్మ భర్త నారాయణ	145	131	137	139	-	-	-	-
184	138/ఆ/ఈ1	పట్ట	మెట్ట		కావాలి బసమ్మ భర్త రాములు	145	131	137	139	-	-	-	-
185	138ఆ/ఆ2/2	పట్ట	మెట్ట		హన్మంతు తండ్రి కె.సోమప్ప	145	131	137	139	-	-	-	-
186	138/ఊ3/2	పట్ట	మెట్ట		హన్మంతు తండ్రి కె.సోమప్ప	145	131	137	139	-	-	-	-
187	138/ఊ3/1	పట్ట	మెట్ట		వెంకటప్ప తండ్రి సోమప్ప	145	131	137	139	-	-	-	-
188	138ఆ/అ/2	పట్ట	మెట్ట		కావలి లాలప్ప తండ్రి చిన్నయ్య	145	131	137	139	-	-	-	-
189	138/ఊ/2	పట్ట	మెట్ట		చిన్న నర్సిములు తండ్రి తిమ్మన్న	145	131	137	139	-	-	-	-
190	138/ఊ/1	పట్ట	మెట్ట		కావలి నర్సిములు తండ్రి ఉషప్ప	145	131	137	139	-	-	-	-
191	138ఆ/ఆ/1/1	పట్ట	మెట్ట		కావలి నర్సమ్మ భర్త కాశప్ప	145	131	137	139	-	-	-	-
192	138ఆ/ఆ3/1	పట్ట	మెట్ట		కావాలి నారాయణ తండ్రి చంద్రయ్య	145	131	137	139	-	-	-	-
193	138/ఉ	పట్ట	మెట్ట		కావలి కాశప్ప తండ్రి నారాయణ	145	131	137	139	-	-	-	-
194	138/ఈ/1	పట్ట	మెట్ట		కావలి నర్సింహులు తండ్రి గుండప్ప	145	131	137	139	-	-	-	-
195	138ఆ/అ3/2	పట్ట	మెట్ట		కావలి లాలప్ప తండ్రి చిన్నయ్య	145	131	137	139	-	-	-	-
196	138ఆ/అ3/1/1	పట్ట	మెట్ట		కావలి కాశప్ప తండ్రి నారాయణ	145	131	137	139	-	-	-	-
197	138ఆ/అ3/1/2	పట్ట	మెట్ట		హన్మంతు పెద్ద తండ్రి చిన్నయ్య	145	131	137	139	-	-	-	-
198	138ఆ/అ1/2/1	పట్ట	మెట్ట		బందేప్ప తండ్రి ఉశప్ప	145	131	137	139	-	-	-	-
199	138ఆ/ఇ/1/2	పట్ట	మెట్ట		కావలి నారాయణ తండ్రి గుండప్ప	145	131	137	139	-	-	-	-
200	138ఆ/ఈ2	పట్ట	మెట్ట		రాములమ్మ భర్త హన్మంతు కావాలి	145	131	137	139	-	-	-	-
201	138/ఋ1	పట్ట	మెట్ట		హన్మప్ప తండ్రి పెద్ద నర్సప్ప	145	131	137	139	-	-	-	-
202	138ఆ/ఆ2/1	పట్ట	మెట్ట		వెంకటప్ప తండ్రి సోమప్ప	145	131	137	139	-	-	-	-
203	138/ఇ	పట్ట	మెట్ట		కావాలి నారాయణ తండ్రి చంద్రయ్య	145	131	137	139	-	-	-	-
204	138ఆ/ఈ3	పట్ట	మెట్ట		కావలి వెంకటప్ప తండ్రి హన్మప్ప	145	131	137	139	-	-	-	-
205	138/అ	పట్ట	మెట్ట		కావలి నర్సింహులు తండ్రి గుండప్ప	145	131	137	139	-	-	-	-
206	138ఆ/అ/1/2	పట్ట	మెట్ట		చంద్రప్ప తండ్రి చిన్నయ్య	145	131	137	139	-	-	-	-
207	138ఆ/ఆ3/2	పట్ట	మెట్ట		అశోక్ తండ్రి కాశప్ప	145	131	137	139	-	-	-	-
208	138ఆ/ఇ/1/1/2	పట్ట	మెట్ట		మొగులమ్మ భర్త చంద్రప్ప	145	131	137	139	-	-	-	-
209	138/ఈ/2	పట్ట	మెట్ట		మొగులమ్మ భర్త చంద్రప్ప	145	131	137	139	-	-	-	-
210	138ఆ/ఇ/1/1/1	పట్ట	మెట్ట		కావలి నర్సింహులు తండ్రి గుండప్ప	145	131	137	139	-	-	-	-
211	138/ఆ	పట్ట	మెట్ట		కావలి నర్సమ్మ భర్త కాశప్ప	145	131	137	139	-	-	-	-
212	138/ఊ1	పట్ట	మెట్ట		ఈరమ్మ భర్త చంద్రప్ప	145	131	137	139	-	-	-	-
213	138/1	పట్ట	మెట్ట		కావలి చెంద్రప్ప తండ్రి నర్సిములు	145	131	137	139	-	-	-	-
214	138ఆ/అ1/1/2	పట్ట	మెట్ట		అంజమ్మ భర్త హన్మంతు	145	131	137	139	-	-	-	-
215	138ఆ/అ1/1/1/1	పట్ట	మెట్ట		కావలి లాలమ్మ భర్త పూశప్ప	145	131	137	139	-	-	-	-
216	138ఆ/అ1/1/1/2	పట్ట	మెట్ట		వెంకటప్ప తండ్రి సోమప్ప	145	131	137	139	-	-	-	-
217	138ఆ/అ1/2/2	పట్ట	మెట్ట		శ్రీనివాస్ తండ్రి కాశప్ప	145	131	137	139	-	-	-	-
218	141/9	పట్ట	మెట్ట	2.20	పిచ్చకుంట్ల కిష్టప్ప తండ్రి బాలప్ప	144	140	145	84	-	-	-	-
219	141/4	పట్ట	మెట్ట		బొడ్డు హన్మంతు తండ్రి కాశప్ప	144	140	145	84	-	-	-	-
220	141/8/2	పట్ట	మెట్ట		చంద్రప్ప తండ్రి గుండప్ప	144	140	145	84	-	-	-	-
221	141/8/1/2	పట్ట	మెట్ట		కావలి నారాయణ తండ్రి గుండప్ప	144	140	145	84	-	-	-	-
222	141/10	పట్ట	మెట్ట		రాములమ్మ భర్త హన్మంతు కావాలి	144	140	145	84	-	-	-	-
223	141/2	పట్ట	మెట్ట		రాములమ్మ భర్త హన్మంతు కావాలి	144	140	145	84	-	-	-	-
224	141/7/1	పట్ట	మెట్ట		పిచ్చకుంట్ల కిష్టప్ప తండ్రి బాలప్ప	144	140	145	84	-	-	-	-
225	141/6	పట్ట	మెట్ట		పిచ్చకుంట్ల మాణిక్య రావు తండ్రి తిమ్మప్ప	144	140	145	84	-	-	-	-
226	141/11	పట్ట	మెట్ట		కావలి వెంకటప్ప తండ్రి హన్మప్ప	144	140	145	84	-	-	-	-
227	141/3	పట్ట	మెట్ట		కావలి వెంకటప్ప తండ్రి హన్మప్ప	144	140	145	84	-	-	-	-
228	141/5	పట్ట	మెట్ట		బొడ్డు లాలప్ప తండ్రి కాశప్ప	144	140	145	84	-	-	-	-
229	141/ఏ1	పట్ట	మెట్ట		కశాప్ప తండ్రి కశాప్ప కావాలి	144	140	145	84	-	-	-	-
230	141/ఆ3	పట్ట	మెట్ట		కశాప్ప తండ్రి కశాప్ప కావాలి	144	140	145	84	-	-	-	-
231	141/1	పట్ట	మెట్ట		పిచ్చకుంట్ల కిష్టప్ప తండ్రి బాలప్ప	144	140	145	84	-	-	-	-
232	141/8/1/1	పట్ట	మెట్ట		కావలి నర్సింహులు తండ్రి గుండప్ప	144	140	145	84	-	-	-	-
233	141/2/2	పట్ట	మెట్ట		హన్మంతు తండ్రి బాలప్ప	144	140	145	84	-	-	-	-
234	141/1/1	పట్ట	మెట్ట		శ్రీనివాస్ తండ్రి కాశప్ప	144	140	145	84	-	-	-	-
235	141/141/1/1	పట్ట	మెట్ట		శ్రీనివాస్ తండ్రి కాశప్ప	144	140	145	84	-	-	-	-
236	141	పట్ట	మెట్ట		Unknown	144	140	145	84	-	-	-	-
237	142/అ1/1/1/1	పట్ట	మెట్ట	10.29	బలిజ బస్వరాజు తండ్రి రాచప్ప	167	141	143	84	-	-	-	-
238	142రు	పట్ట	మెట్ట		పిచ్చకుంట్లచిన్నమొగులప్ప తండ్రి మొగులప్ప	167	141	143	84	-	-	-	-
239	142లూ	పట్ట	మెట్ట		పిచ్చకుంట్ల రాములు తండ్రి బాలప్ప	167	141	143	84	-	-	-	-
240	142/అ1/1/1/2	పట్ట	మెట్ట		పిచ్చకుంట్ల కిష్టప్ప తండ్రి బాలప్ప	167	141	143	84	-	-	-	-
241	142ఈ/1/2	పట్ట	మెట్ట		కావలి నారాయణ తండ్రి గుండప్ప	167	141	143	84	-	-	-	-
242	142ఈ/1/1	పట్ట	మెట్ట		కావలి నర్సింహులు తండ్రి గుండప్ప	167	141	143	84	-	-	-	-
243	142లు/1	పట్ట	మెట్ట		పిచ్చకుంట్ల రాములు తండ్రి బాలప్ప	167	141	143	84	-	-	-	-
244	142లు/2	పట్ట	మెట్ట		హన్మంతు తండ్రి బాలప్ప	167	141	143	84	-	-	-	-
245	142ఈ/2	పట్ట	మెట్ట		చంద్రప్ప తండ్రి గుండప్ప	167	141	143	84	-	-	-	-
246	142ఉ	పట్ట	మెట్ట		బలిజ శివరాజ తండ్రి ఈరప్ప	167	141	143	84	-	-	-	-
247	142ఊ	పట్ట	మెట్ట		పిచ్చకుంట్లచిన్నమొగులప్ప తండ్రి మొగులప్ప	167	141	143	84	-	-	-	-
248	142ఆ	పట్ట	మెట్ట		బలిజ రవిబాబు తండ్రి శంక్రప్ప	167	141	143	84	-	-	-	-
249	142ఇ	పట్ట	మెట్ట		బలిజ శశిధర్ తండ్రి శంక్రప్ప	167	141	143	84	-	-	-	-
250	142అ2	పట్ట	మెట్ట		బొడ్డు జయమ్మ భర్త హన్మంతు	167	141	143	84	-	-	-	-
251	142/అ1/1/2	పట్ట	మెట్ట		గొల్ల రాములు తండ్రి చిన్న బాలప్ప	167	141	143	84	-	-	-	-
252	142/అ1/2	పట్ట	మెట్ట		బలిజ రవిబాబు తండ్రి శంక్రప్ప	167	141	143	84	-	-	-	-

(మిగతా 11వ పేజీలో)

ఏపీ జల దోపిడీపై రేవంత్ మౌనం.. ద్రోహమే

- పర్యవేక్షించాల్సిన కృష్ణా బోర్డు ప్రేక్షక పాత్ర పోషిస్తోంది
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పందించాలి: హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఏపీ ప్రభుత్వం అడ్డగోలుగా కృష్ణా జలాలను తరలిస్తున్నా.. సీఎం రేవంత్‌రెడ్డి మౌనం వహించడం తెలంగాణకు తీరని ద్రోహం చేయడమేనని బీఆర్‌ఎస్‌ఎల్పీ ఉప నేత హరీశ్ రావు పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను ఏపీ ప్రభుత్వం దోచుకుంటుంటే.. తెలంగాణ ముఖ్యమంత్రి చోద్యం చూస్తున్నారని సోమవారం 'ఎక్స్' వేదికగా ఆయన ఆరోపించారు. ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో సాగు నీటి కష్టాలు తీవ్రమవుతుంటే.. మరోవైపు ఏపీ ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కులపై దండెత్తి కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలిస్తోందని విమర్శించారు. కృష్ణా బేసిన్‌లో భాగమైన భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీళ్లు లేక ఆయకట్టు ఎండిపోతుంటే... బేసిన్‌తో సంబంధం లేని ప్రాంతాలకు ఏపీ యథేచ్ఛగా నీటిని తరలిస్తోందని ధ్వజమెత్తారు. ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన కృష్ణా బోర్డు సైతం ప్రేక్షకపాత్ర పోషిస్తోందని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అయినా... వెంటనే స్పందించి కేటీఆర్‌ఎంబీపై ఒత్తిడి తీసుకురావాలని, తెలంగాణలోని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను నింపి, ఆయకట్టుకు నీటి సరఫరా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కాగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, ఆడబిడ్డల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని హరీశ్‌రావు ఆరోపించారు. "ఇంకెంత మంది ఆడబిడ్డలు బలైతే మీ ప్రభుత్వం మేల్కొంటుంది? మహిళలకు భద్రత కల్పించలేని మీకు హోం శాఖ నిర్వహించే నైతిక హక్కు ఉందా?" అని సీఎం రేవంత్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. నర్సుగా సేవలందిస్తున్న యువతి దారుణ హత్యకు గురి కావడం తనను తీవ్రంగా కలచివేసిందని వెల్లడించారు.

అనవసర గొడవలతో కాంగ్రెస్ పాలకులకు చెడ్డపేరు

- సీఎంను కించపరచడం మంచిది కాదు
- మంత్రులకు స్వేచ్ఛ లేదు
- అనుభవరాహిత్యం, సమన్వయలోపంతో సమస్యలు
- నేడు లక్ష మందితో ఢిల్లీ దిగ్బంధం: కూనంనేని

హైదరాబాద్, ఆగస్టు31(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ పాలకులు అనవసర అంశాలతో చెడ్డపేరు తెచ్చుకుంటున్నారని.. సీఎంను కించపరిచేలా మాట్లాడటం సరికాదని.. ప్రభుత్వానికి మంచిది కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. మంత్రులకు స్వేచ్ఛ లేదని.. శాఖలకు నిధులు కేటాయించినా ఆర్థిక శాఖ అనుమతులపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. అనుభవరాహిత్యం, సమన్వయలోపం, కేంద్రీకృత పాలనావిధానం వల్లే సమస్యలు వస్తున్నాయని విమర్శించారు. మఖ్దూంభవన్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేల్లో అసంతృప్తికి ప్రధాన కారణం అధికార కేంద్రీకరణేనని అభిప్రాయపడ్డారు. సీఎం చుట్టూ అధికార వ్యవస్థ మొత్తం కేంద్రీకృతం కాకుండా శాఖల వారీగా బాధ్యతలు, నిర్ణయాధికారాలను వికేంద్రీకరించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేయాలనే తపనతో చేస్తున్న ప్రయత్నాలను సీపీఐ అభినందిస్తోందన్నారు. సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. 22ఏ, సాదాబైనామా వివాదాలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్య, నైపుణ్య శిక్షణపై స్పష్టత ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సెప్టెంబరు 1న(మంగళవారం) లక్ష మందితో ఢిల్లీలో బద్లావ్ జరూరీ హై నినాదంతో నిరసన కార్యక్రమాన్ని సీపీఐ చేపడుతోదన్నారు. ఇప్పటికే దేశం నలుమూలల నుంచి జనం ఢిల్లీకి తరలి వెళ్లారన్నారు. మతవిశ్వాసాలు, దేవుళ్లను రాజకీయాలతో ముడిపెట్టి రాజకీయ లబ్ధిపొందే బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు స్పందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలపై దేశ యువత నిరాశ, ఆగ్రహంతో ఉందన్నారు. అందులో నుంచి పుట్టిందే జెన్-జీ ఉద్యమమని చెప్పారు. దేశంలో అందరికీ సమానంగా అందుబాటులో ఉండాల్సిన విద్య పూర్తిగా ప్రైవేటుపరం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా గడ్డ మీద నుంచి భారతదేశం అందరిది.. వైవిధ్యంలో ఏకత్వం.. సమ్మిళిత అభివృద్ధి వంటి అంశాలను ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ప్రస్తావించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్‌ది రెండు నాలుకల ధోరణి: నారాయణ

ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భాగవత్ అమెరికాలో హిందూ, ముస్లిం ఐక్యత, మానవత్వం గురించి సానుకూలంగా మాట్లాడారని .. ఆయన ఆ మాటలను స్వదేశంలో ఎందుకు ఇదే గొంతుతో మాట్లాడటం లేదని సీపీఐ నేత కె.నారాయణ ప్రశ్నించారు. ముస్లింలు కూడా దేశంలో పౌరులేనని, వారికి కూడా సమాన హక్కులు ఉన్నాయని స్పష్టంగా ఎందుకు చెప్పడం లేదన్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు రెండు నాలుకలా అని సోమవారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు.

దేశం చూపు.. సీఎం రేవంత్ వైపు

- బీఆర్‌ఎస్‌ది విధ్వంస పాలనైతే.. మాది వికాస పాలన: వీరేశం
- విపక్ష నేత కేసీఆర్‌కు సర్కారు ఖర్చు 21 కోట్లు: మక్కాన్ సింగ్
- ఆ పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలి: చామల
- బీజేపీ, బీఆర్‌ఎస్‌లు ఒకే గూటి పక్షులు: ఆది శ్రీనివాస్

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలనను అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి వైపు దేశం మొత్తం చూస్తోందని ప్రభుత్వ విప్ వేముల వీరేశం వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ది విధ్వంస పాలనైతే తమది వికాస పాలన అని చెప్పారు. ప్రజాతీర్పునూ గౌరవించని బీఆర్‌ఎస్ పార్టీ.. ప్రతిపక్ష పాత్రనూ పోషించట్లేదన్నారు. ఆ పార్టీ చిల్లర చేష్టలకు సీఎం రేవంత్‌రెడ్డి భయపడేది లేదన్నారు. సోమవారం సీఎల్పీ మీడియా హాల్లో పార్టీ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయాంలో అనేక దుర్మార్గాలు జరిగాయని.. పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. మక్కాన్ సింగ్ మాట్లాడుతూ.. ప్రధాన ప్రతిపక్ష నేతగా.. ప్రజల సమస్యలపై మాట్లాడేందుకు కేసీఆర్ ఇంతవరకు ఫాంహౌస్ దాటి బయటికి రాలేదన్నారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఇప్పటివరకు రూ.1.24 కోట్లు వేతనంగా తీసుకున్నారని, ఆయన వ్యక్తిగత సిబ్బంది, రక్షణ కోసం ప్రభుత్వం చేసిన ఖర్చు అక్షరాలా రూ.21 కోట్లని వెల్లడించారు. అసెంబ్లీ చర్చల్లో ఒక్క రోజు కూడా పాల్గొనని కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నేత పదవి నుంచి దిగిపోవాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్.. హాస్పిటళ్లలో పరామర్శలకే పరిమితమయ్యారన్నారు. దళితుడిని తొలి ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి తప్పిన కేసీఆర్.. కనీసం దళిత ఎమ్మెల్యేకు ప్రధాన ప్రతిపక్ష నేతగా అవకాశమివ్వాలని, అప్పుడే ఆయనకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై మాట్లాడే అర్హత ఉంటుందని వ్యాఖ్యానించారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు ఒకే గూటి పక్షులని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధ్వజమెత్తారు. ప్రజాపాలనపై ఆ పార్టీలు చేస్తున్న అసత్యపు ఆరోపణలు తిప్పికొట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజా పాలన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఓ ప్రకటనలో కోరారు. వెయ్యి రోజుల ప్రజా పాలనకు నిరసన తెలపడం కాదని, బీఆర్‌ఎస్ పార్టీ పదేళ్ల పాలనకు గాను ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆ పార్టీ నేతలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సలహా ఇచ్చారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో రూ.వేల కోట్లు దిగమింగారని దుయ్యబట్టారు. మళ్లీ అధికారంలోకి రాలేమన్న అక్కసుతో ఉన్న ఆ పార్టీలోని నాలుగు తోడేళ్లు.. వెకిలి చేష్టలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు.

రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యం: అద్దంకి

రాహుల్ గాంధీని దేశానికి ప్రధానిని చేయడమే అందరి ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న సవాళ్లను ఆయన నాయకత్వంలో ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న అద్దంకి.. బోస్టన్‌లో సోమవారం ప్రారంభమైన ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొలువుదీరిందని, ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీల అమలుపై తమ ప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో విదేశీ పెట్టుబడులు, ఎన్నారైల భాగస్వామ్యం అత్యంత అవసరమన్నారు.

(10వ పేజీ తరువాయి)

253	142రా	పట్ట	మెట్ట		పిచ్చకుంట్ల బుగ్గప్ప తండ్రి మొగులప్ప	167	141	143	84	-	-	-	-
254	144ఈ2/2	పట్ట	మెట్ట	6.21	కావలి లాలప్ప తండ్రి చిన్నయ్య	143	145	149	142	-	-	-	-
255	144ఈ2/3	పట్ట	మెట్ట		పెద్ద హన్మంతు తండ్రి చిన్నయ్య	143	145	149	142	-	-	-	-
256	144ఈ2/1	పట్ట	మెట్ట		చంద్రప్ప తండ్రి చిన్నయ్య	143	145	149	142	-	-	-	-
257	144/ఉ	పట్ట	మెట్ట		పిచ్చకుంట్ల చిన్నమొగులప్ప తండ్రి మొగులప్ప	143	145	149	142	-	-	-	-
258	144ఆ2	పట్ట	మెట్ట		గొల్ల రాములు తండ్రి చిన్న బాలప్ప	143	145	149	142	-	-	-	-
259	144/ఈ/ఆ	పట్ట	మెట్ట		బొడ్డు హన్మంతు తండ్రి కాశప్ప	143	145	149	142	-	-	-	-
260	144/ఆ2	పట్ట	మెట్ట		బొడ్డు హన్మంతు తండ్రి కాశప్ప	143	145	149	142	-	-	-	-
261	144/అ	పట్ట	మెట్ట		బలిజ రవిబాబు తండ్రి శంక్రప్ప	143	145	149	142	-	-	-	-
262	144/ఆ1	పట్ట	మెట్ట		బలిజ రవిబాబు తండ్రి శంక్రప్ప	143	145	149	142	-	-	-	-
263	144ఆ3	పట్ట	మెట్ట		కావలి పద్మమ్మ భర్త మాణిక్యప్ప	143	145	149	142	-	-	-	-
264	144అ	పట్ట	మెట్ట		బలిజ శశిధర్ తండ్రి శంక్రప్ప	143	145	149	142	-	-	-	-
265	144/ఈ/అ	పట్ట	మెట్ట		బొడ్డు లాలప్ప తండ్రి కాశప్ప	143	145	149	142	-	-	-	-
266	144/ఈ/ఇ	పట్ట	మెట్ట		గొల్ల కాశమ్మ తండ్రి బాలప్ప	143	145	149	142	-	-	-	-
267	145/ఈ/ఇ	పట్ట	మెట్ట	9.12	పిల్లి హన్మంతు తండ్రి హన్మప్ప	144	138	146	141	-	-	-	-
268	145/అ/2/1	పట్ట	మెట్ట		పిల్లి హన్మంతు తండ్రి హన్మప్ప	144	138	146	141	-	-	-	-
269	145/అ/3	పట్ట	మెట్ట		పిల్లి శాంతమ్మ భర్త పిల్లి అనంతయ్య	144	138	146	141	-	-	-	-
270	145/ఉ	పట్ట	మెట్ట		పిల్లి అనంతమ్మ భర్త పిల్లి నర్సప్ప	144	138	146	141	-	-	-	-
271	145/అ/1	పట్ట	మెట్ట		పిల్లి నర్సిములు తండ్రి హన్మప్ప	144	138	146	141	-	-	-	-
272	145/ఇ	పట్ట	మెట్ట		పిల్లి సాయమ్మ భర్త హన్మప్ప	144	138	146	141	-	-	-	-
273	145/ఆ/1	పట్ట	మెట్ట		ఇ బాల్ రాజ్ తండ్రి కిష్టయ్య గౌడ్	144	138	146	141	-	-	-	-
274	145/ఈ/3	పట్ట	మెట్ట		ఇ బాల్ రాజ్ తండ్రి కిష్టయ్య గౌడ్	144	138	146	141	-	-	-	-
275	145/ఈ/2	పట్ట	మెట్ట		ఇ భాస్కర్ తండ్రి కిష్టయ్య గౌడ్	144	138	146	141	-	-	-	-
276	145/ఆ/2	పట్ట	మెట్ట		ఇ భాస్కర్ తండ్రి కిష్టయ్య గౌడ్	144	138	146	141	-	-	-	-
277	145/ఈ /1/1	పట్ట	మెట్ట		పిల్లి నర్సమ్మ భర్త హన్మన్న	144	138	146	141	-	-	-	-
278	145/ఈ/ 1/2	పట్ట	మెట్ట		సిద్ధప్ప తండ్రి చిన్న మొగులప్ప	144	138	146	141	-	-	-	-
279	148/అ/ ఆ/2	పట్ట	మెట్ట	9.02	నడిమిండ్ల చంద్రశేఖర్ తండ్రి యేశప్ప	151	147	106	149	-	-	-	-
280	148/ఆ/ఆ/1/1/2	పట్ట	మెట్ట		గోపాల్ తండ్రి యెషప్ప	151	147	106	149	-	-	-	-
281	148ఆ/ఆ	పట్ట	మెట్ట		ఆశన్ పల్లి చుక్కప్ప తండ్రి భాస్కర్	151	147	106	149	-	-	-	-
282	148/ఉ/అ/1	పట్ట	మెట్ట		చంద్రప్ప తండ్రి బాలప్ప	151	147	106	149	-	-	-	-
283	148/ఉ/అ/2	పట్ట	మెట్ట		వెంకటప్ప తండ్రి బాలప్ప	151	147	106	149	-	-	-	-
284	148ఆ/అ	పట్ట	మెట్ట		ఆశన్ పల్లి చంద్రప్ప తండ్రి కానప్ప	151	147	106	149	-	-	-	-
285	148/ఉ/ఇ	పట్ట	మెట్ట		నర్సిములు తండ్రి నర్సమ్మ	151	147	106	149	-	-	-	-
286	148/ఈ/ అ/1/1	పట్ట	మెట్ట		బసమ్మ భర్త బుగ్గప్ప	151	147	106	149	-	-	-	-
287	148/ఈ/ అ/1/2	పట్ట	మెట్ట		కె.మహిపాల్ తండ్రి లక్ష్మప్ప	151	147	106	149	-	-	-	-
288	148/ఇ/అ /1/2	పట్ట	మెట్ట		ఎం.ప్రభు తండ్రి చుక్కప్ప	151	147	106	149	-	-	-	-
289	148/అ/అ /1/2	పట్ట	మెట్ట		అనిల్ తండ్రి సాయిలు	151	147	106	149	-	-	-	-
290	148/అ/అ /1/1	పట్ట	మెట్ట		నడిమిన్ల లలిత తండ్రి నడిమిన్ల కాశీనాథ్	151	147	106	149	-	-	-	-
291	148/అ/ఆ/ 1/1/1/2	పట్ట	మెట్ట		కుమ్మరి వెంకటమ్మ తండ్రి పకీరప్ప	151	147	106	149	-	-	-	-
292	148/ఇ/అ/ 1/1/1	పట్ట	మెట్ట		ఆశన్ పల్లి చుక్కప్ప తండ్రి భాస్కర్	151	147	106	149	-	-	-	-
293	148/ఇ/అ /1/1/2	పట్ట	మెట్ట		రాజప్ప తండ్రి సుక్కప్ప	151	147	106	149	-	-	-	-
294	148/ఆ/ఆ	పట్ట	మెట్ట		బస్సప్ప తండ్రి హన్మప్ప	151	147	106	149	-	-	-	-
295	148/అ/ఆ /1/2	పట్ట	మెట్ట		నడిమిన్ల కాశీనాథ్ తండ్రి యెషప్ప	151	147	106	149	-	-	-	-
296	148/ఆ/అ/2	పట్ట	మెట్ట		మనేమ్మ సోదరుడు సైలు	151	147	106	149	-	-	-	-
297	148/ఇ/ఈ	పట్ట	మెట్ట		ఆశన్ పల్లి ఏసప్ప తండ్రి భాస్కర్	151	147	106	149	-	-	-	-
298	148/ఇ/ఆ	పట్ట	మెట్ట		ఆశన్ పల్లి మాణిక్యమ్మ భర్త కిష్టప్ప	151	147	106	149	-	-	-	-
299	148ఇ3	పట్ట	మెట్ట		ఆశన్ పల్లి దేవప్ప తండ్రి భాస్కర్	151	147	106	149	-	-	-	-
300	148/ఉ/ఆ1	పట్ట	మెట్ట		అనంతమ్మ భర్త ముకుంద	151	147	106	149	-	-	-	-
301	148/ఈ/ఆ1	పట్ట	మెట్ట		అనంతమ్మ భర్త ముకుంద	151	147	106	149	-	-	-	-
302	148/ఇ/ఇ	పట్ట	మెట్ట		లక్ష్మప్ప తండ్రి యంకప్ప	151	147	106	149	-	-	-	-
303	148/అ/ఇ	పట్ట	మెట్ట		లక్ష్మప్ప తండ్రి యంకప్ప	151	147	106	149	-	-	-	-
304	148/ఆ/అ	పట్ట	మెట్ట		ఆశన్ పల్లి బస్సప్ప తండ్రి హన్మన్న	151	147	106	149	-	-	-	-
305	148/ఈ/అ/2	పట్ట	మెట్ట		హన్మప్ప తండ్రి ఎల్లప్ప	151	147	106	149	-	-	-	-
306	148/ఇ/అ/2	పట్ట	మెట్ట		ఎస్ జైపాల్ తండ్రి చుక్కప్ప	151	147	106	149	-	-	-	-
307	148/ఈ/అ /3/2	పట్ట	మెట్ట		కె.నర్సిములు తండ్రి లక్ష్మప్ప	151	147	106	149	-	-	-	-
308	148/ఈ/ అ/3/1	పట్ట	మెట్ట		మారుతి తండ్రి ఎల్లప్ప	151	147	106	149	-	-	-	-
309	148/అ/ఆ /1/1/1/1	పట్ట	మెట్ట		ఆశన్ పల్లి శాంతప్ప తండ్రి జమ్లప్ప	151	147	106	149	-	-	-	-
310	148	పట్ట	మెట్ట		Unknown	151	147	106	149	-	-	-	-
311	149/ఆ2/ 1	పట్ట	మెట్ట	0.09	ఆశన్ పల్లి బస్సప్ప తండ్రి హన్మన్న	150	146	148	144	-	-	-	-
312	149/ఆ2 /2	పట్ట	మెట్ట		నర్సిములు తండ్రి నర్సమ్మ	150	146	148	144	-	-	-	-
313	149/ఆ/1	పట్ట	మెట్ట		ఆశన్ పల్లి చంద్రప్ప తండ్రి యల్లప్ప	150	146	148	144	-	-	-	-
314	149/ఆ/2	పట్ట	మెట్ట		నర్సిములు తండ్రి నర్సమ్మ	150	146	148	144	-	-	-	-
315	149/ఇ/ఆ/ 1/1/2	పట్ట	మెట్ట		బుగ్గప్ప తండ్రి కిష్టప్ప	150	146	148	144	-	-	-	-
316	149/ఇ/ ఆ/2	పట్ట	మెట్ట		ఎన్ అనిత తండ్రి ఎన్ ఆనంద్	150	146	148	144	-	-	-	-
317	149/అ/ ఇ/2	పట్ట	మెట్ట		నడిమిండ్ల చంద్రశేఖర్ తండ్రి యేశప్ప	150	146	148	144	-	-	-	-
318	149/అ/ ఆ/2	పట్ట	మెట్ట		నడిమిండ్ల చంద్రశేఖర్ తండ్రి యేశప్ప	150	146	148	144	-	-	-	-
319	149/అ/ఇ /1/2	పట్ట	మెట్ట		నడిమిన్ల కాశీనాథ్ తండ్రి యెషప్ప	150	146	148	144	-	-	-	-
320	149/అ/ఇ/ 1/1/1	పట్ట	మెట్ట		ఆశన్ పల్లి శాంతప్ప తండ్రి జమ్లప్ప	150	146	148	144	-	-	-	-
321	149/అ/ఇ /1/1/2	పట్ట	మెట్ట		గోపాల్ తండ్రి యెషప్ప	150	146	148	144	-	-	-	-
322	149/అ/అ	పట్ట	మెట్ట		మణెమ్మ తండ్రి సాయిలు	150	146	148	144	-	-	-	-
323	149/ఆ1 /1	పట్ట	మెట్ట		ఆశన్ పల్లి హన్మంతు తండ్రి భీమప్ప	150	146	148	144	-	-	-	-
324	149/ఉ/2	పట్ట	మెట్ట		కిష్టమ్మ భర్త నడిమింటి బసప్ప	150	146	148	144	-	-	-	-
325	149/ఉ/1/1	పట్ట	మెట్ట		చంద్రప్ప తండ్రి బాలప్ప	150	146	148	144	-	-	-	-
326	149/ఉ/1/2	పట్ట	మెట్ట		వెంకటప్ప తండ్రి బాలప్ప	150	146	148	144	-	-	-	-
327	149/ఇ/ ఆ/1/1/1	పట్ట	మెట్ట		ఆశన్ పల్లి మాణిక్యమ్మ భర్త కిష్టప్ప	150	146	148	144	-	-	-	-
328	149/అ/ ఆ/1	పట్ట	మెట్ట		గోపాల్ తండ్రి యెషప్ప	150	146	148	144	-	-	-	-
329	149/అ/ ఆ/3	పట్ట	మెట్ట		నడిమిన్ల కాశీనాథ్ తండ్రి యెషప్ప	150	146	148	144	-	-	-	-
330	149/ఇ/ఆ /1/2	పట్ట	మెట్ట		సావిత్రమ్మ భర్త బుగ్గప్ప	150	146	148	144	-	-	-	-
331	149ఇ/అ2	పట్ట	మెట్ట		ఆశన్ పల్లి ఏసప్ప తండ్రి భాస్కర్	150	146	148	144	-	-	-	-
332	149/ఇ/ అ/1	పట్ట	మెట్ట		ఆశన్ పల్లి చుక్కప్ప తండ్రి భాస్కర్	150	146	148	144	-	-	-	-
333	149/ఈ/1	పట్ట	మెట్ట		బసమ్మ భర్త బుగ్గప్ప	150	146	148	144	-	-	-	-
334	149ఇ/అ3	పట్ట	మెట్ట		ఆశన్ పల్లి దేవప్ప తండ్రి భాస్కర్	150	146	148	144	-	-	-	-
335	149/ఇ/ అ/2	పట్ట	మెట్ట		ఆశన్ పల్లి దేవప్ప తండ్రి భాస్కర్	150	146	148	144	-	-	-	-
336	149/ఇ/ఇ	పట్ట	మెట్ట		లక్ష్మప్ప తండ్రి యంకప్ప	150	146	148	144	-	-	-	-
337	149/ఈ/2	పట్ట	మెట్ట		హన్మప్ప తండ్రి ఎల్లప్ప	150	146	148	144	-	-	-	-
338	149/ఈ/3	పట్ట	మెట్ట		మారుతి తండ్రి ఎల్లప్ప	150	146	148	144	-	-	-	-
339	149/ఆ1/2	పట్ట	మెట్ట		నడిమిండ్ల మహేశ్వరి భర్త నడిమిండ్ల చంద్రశేఖర్	150	146	148	144	-	-	-	-
340	153/ఆ/1	పట్ట	మెట్ట	2.21	కుమ్మరి రాములు తండ్రి బసప్ప	197	151	151	154	-	-	-	-
341	153/ఉ /1/1	పట్ట	మెట్ట		కుమ్మరి లక్ష్మి భర్త కుమ్మరి బందెప్ప	197	151	151	154	-	-	-	-
342	153/ఉ/1/2	పట్ట	మెట్ట		వెంకటేష్ తండ్రి బందెప్ప	197	151	151	154	-	-	-	-
343	153/ఉ/2	పట్ట	మెట్ట		నవీన్ కుమార్ తండ్రి బందెప్ప	197	151	151	154	-	-	-	-
344	153/ఆ/2	పట్ట	మెట్ట		కుమ్మరి రాధ భర్త కుమ్మరి రాములు	197	151	151	154	-	-	-	-
345	153/అ	పట్ట	మెట్ట		కుమ్మరి బొజప్ప తండ్రి మొగులప్ప	197	151	151	154	-	-	-	-
346	153/ఈ	పట్ట	మెట్ట		కుమ్మరి మొగులప్ప తండ్రి నర్సప్ప	197	151	151	154	-	-	-	-
347	153/ఇ	పట్ట	మెట్ట		కుమ్మరి హన్మంతు తండ్రి చంద్రప్ప	197	151	151	154	-	-	-	-
348	154/ఇ/1/ 1/1/2/1/2/1	పట్ట	మెట్ట	4.23	కె నర్సిములు తండ్రి మదరప్ప	155	151	153	156	-	-	-	-
349	154/ఇ/1 /1/1/2/ 1/2/2	పట్ట	మెట్ట		కండేన్పల్లి చెన్నప్ప తండ్రి హన్మంతు	155	151	153	156	-	-	-	-
350	154/ఇ/2	పట్ట	మెట్ట		మాణిక్యప్ప తండ్రి గొల్ల ఈరప్ప	155	151	153	156	-	-	-	-
351	154/అ/ అ/2	పట్ట	మెట్ట		హరిజన్ రామప్ప తండ్రి హన్మప్ప	155	151	153	156	-	-	-	-
352	154/ఇ/1/ 1/2	పట్ట	మెట్ట		మహిపాల్ తండ్రి మాణిక్యప్ప	155	151	153	156	-	-	-	-
353	154/ఇ/1/ 1/1/1/2	పట్ట	మెట్ట		ఇ భాస్కర్ తండ్రి కిష్టయ్య గౌడ్	155	151	153	156	-	-	-	-
354	154/ఇ/1/ 1/1/1/1/1	పట్ట	మెట్ట		హరిజన్ అశమ్మ భర్త చెన్నప్ప	155	151	153	156	-	-	-	-
355	154/ఇ/1/ 1/1/1/1/2	పట్ట	మెట్ట		ఇ బాల్ రాజ్ తండ్రి కిష్టయ్య గౌడ్	155	151	153	156	-	-	-	-
356	154ఇ/అ/1	పట్ట	మెట్ట		నారాయణ రెడ్డి తండ్రి హన్మి రెడ్డి	155	151	153	156	-	-	-	-
357	154/అ/ఆ/1	పట్ట	మెట్ట		నవనీత రెడ్డి తండ్రి హన్మిరెడ్డి	155	151	153	156	-	-	-	-
358	154ఇ/ అ3/1	పట్ట	మెట్ట		నవనీత రెడ్డి తండ్రి హన్మిరెడ్డి	155	151	153	156	-	-	-	-
359	154ఇ/ అ2/3	పట్ట	మెట్ట		సత్యమ్మ భర్త చెన్న రెడ్డి	155	151	153	156	-	-	-	-
360	154ఇ/అ2 /2	పట్ట	మెట్ట		నవనీత రెడ్డి భర్త హన్మిరెడ్డి	155	151	153	156	-	-	-	-
361	154ఇ/అ2 /1	పట్ట	మెట్ట		శ్రీనివాసరెడ్డి తండ్రి నర్సిరెడ్డి	155	151	153	156	-	-	-	-
362	154ఆ/అ2 /1/1/1	పట్ట	మెట్ట		మాణిక్యప్ప తండ్రి హన్మప్ప	155	151	153	156	-	-	-	-
363	154ఆ/అ2 /1/1/2	పట్ట	మెట్ట		పెద్ద నర్సిములు తండ్రి తిమ్మన్న	155	151	153	156	-	-	-	-
364	154/ఆ/అ /1/2	పట్ట	మెట్ట		కె అనంతప్ప తండ్రి రామప్ప	155	151	153	156	-	-	-	-
365	154/ఆ/అ /1/1/1	పట్ట	మెట్ట		హరిజన్ రామప్ప తండ్రి హన్మప్ప	155	151	153	156	-	-	-	-
366	154/ఆ/అ /1/1/2	పట్ట	మెట్ట		మాణిక్యప్ప తండ్రి గొల్ల ఈరప్ప	155	151	153	156	-	-	-	-
367	154ఆ/అ2 /1/2	పట్ట	మెట్ట		బుగ్గప్ప తండ్రి సుతరి సాయప్ప	155	151	153	156	-	-	-	-
368	154/ఆ/ అ/2	పట్ట	మెట్ట		గొల్ల లక్ష్మి భర్త గొల్ల మాణిక్యప్ప	155	151	153	156	-	-	-	-
369	154/ఇ/1/2	పట్ట	మెట్ట		సాయమ్మ భర్త పెద్ద నాగప్ప	155	151	153	156	-	-	-	-
370	154అ/ఆ /1	పట్ట	మెట్ట		హరిజన్ నర్సమ్మ భర్త మధారప్ప	155	151	153	156	-	-	-	-
371	154అ/ ఆ/2	పట్ట	మెట్ట		మాణిక్యప్ప తండ్రి గొల్ల ఈరప్ప	155	151	153	156	-	-	-	-
372	154/ఆ/ ఆ/1	పట్ట	మెట్ట		హరిజన్ బందెమ్మ భర్త తిప్పన్న	155	151	153	156	-	-	-	-
373	154/ఆ/ ఆ/2	పట్ట	మెట్ట		పెద్ద నర్సిములు తండ్రి తిమ్మన్న	155	151	153	156	-	-	-	-
374	154/ఆ/ ఆ/3	పట్ట	మెట్ట		చిన్న నర్సిములు తండ్రి తిమ్మన్న	155	151	153	156	-	-	-	-
375	154/ఆ/ ఆ/4	పట్ట	మెట్ట		నారాయణ తండ్రి తిమ్మన్న	155	151	153	156	-	-	-	-
376	154ఆ/ అ2/2	పట్ట	మెట్ట		మనోహర్ తండ్రి మాణిక్యప్ప	155	151	153	156	-	-	-	-
377	154అ/ ఆ2/1	పట్ట	మెట్ట		మాణిక్ రెడ్డి తండ్రి హన్మి రెడ్డి	155	151	153	156	-	-	-	-
378	154ఇ/ అ4/1	పట్ట	మెట్ట		మాణిక్ రెడ్డి తండ్రి హన్మి రెడ్డి	155	151	153	156	-	-	-	-
379	154అ/ ఆ3/1	పట్ట	మెట్ట		నారాయణ రెడ్డి తండ్రి హన్మి రెడ్డి	155	151	153	156	-	-	-	-
380	154అ/ ఆ1/1	పట్ట	మెట్ట		సత్యమ్మ భర్త చెన్న రెడ్డి	155	151	153	156	-	-	-	-
381	154/ఇ/ అ3/1	పట్ట	మెట్ట		సత్యమ్మ భర్త చెన్న రెడ్డి	155	151	153	156	-	-	-	-
382	154ఇ/ అ2/4	పట్ట	మెట్ట		మాణిక్ రెడ్డి తండ్రి హన్మి రెడ్డి	155	151	153	156	-	-	-	-
383	154/అ/ అ/1/1	పట్ట	మెట్ట		హరిజన్ నర్సమ్మ భర్త మధారప్ప	155	151	153	156	-	-	-	-
384	154/అ/అ /1/2	పట్ట	మెట్ట		కుంటి నర్సమ్మ భర్త భగవంతప్ప	155	151	153	156	-	-	-	-
385	154/ఇ/1/ 1/1/2/2	పట్ట	మెట్ట		కె నవితభర్త కె మహిపాల్	155	151	153	156	-	-	-	-
386	154/ఇ/1/ 1/1/2/ 1/1/2	పట్ట	మెట్ట		జి.ఆశ భర్త కె.వెంకటప్ప	155	151	153	156	-	-	-	-
387	154/ఇ/1/ 1/1/2/1/1 /1/1	పట్ట	మెట్ట		బోయిని వెంకట్రాములు తండ్రి హన్మప్ప	155	151	153	156	-	-	-	-
388	154/ఇ/1/ 1/1/2/1 /1/1/2	పట్ట	మెట్ట		కోనమొల్ల లలిత భర్త చిన్న నర్సిములు	155	151	153	156	-	-	-	-
	మొత్తం	ఎ.107.08 గుంటలు											

భూసేకరణ, పునరావాసం మరియు పునస్తాపన చట్టం 2013 (కేంద్ర చట్టము నెం. 30/2013) లో న్యాయమైన సక్రమ పరిహారం మరియు పారదర్శక హక్కు యొక్క సెక్షన్ 11 (1) యొక్క నిబంధనల ప్రకారం పైన పేర్కొనబడినవారందరికి ఈ ప్రకటన రూపొందించబడింది .

భూమి యొక్క ప్లాన్ జిల్లా కలెక్టర్, నారాయణపేట మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, నారాయణపేట వారి కార్యాలయములో ఏదైనా పని దినములలో పరిశీలించుకొనవచ్చును. తెలంగాణ ప్రభుత్వం/ కలెక్టర్ సదరు చట్టం యొక్క సెక్షన్ 12లో తెలిపిన మరియు నిర్దేశిత విధంగా వారి పనిని సరిగా చేపట్టుట కొరకు అవసరమైన అన్ని ఇతర చట్టాలను చేయుటకు & భూమిలోనికి ప్రవేశించుటకు మరియు సరిగా చేయుటకు ఏదేని భూమి యొక్క ఎత్తుపల్లాలు తీసుకొనుటకు సబ్ సాయిల్ త్రవ్వుటకు లేదా బోర్ వేయుటకు రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు అతని సిబ్బందికి సర్వ అధికారాలు కల్పించడమైనది .

చట్టం సెక్షన్ 11 (4) క్రింద కలెక్టర్ యొక్క ముందస్తు ఆమోదాలు లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి భూమి యొక్క ఏదేని లావాదేవీలు అనగా అమ్మకాలు/ కొనుగోలు మొదలైనవి లేదా అటువంటి భూముల పై ఏవేని ఋణభారములు సృష్టించుటకు కారణమగుట లేదా ఏదేని లావాదేవి ఏ వ్యక్తి చేయరాదు.

పరిహారం యొక్క సంప్రదింపుల ద్వారా సెటిల్మెంట్ కొరకు ఆసక్తి / ప్రభావితమయ్యే వ్యక్తులందరి నుండి క్లెయింలు మరియు సేకరణకు అభ్యంతరాలు ఏమైనా ఉంటె భూమిలో ఆసక్తి గల వ్యక్తులు చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద ఏర్పాటు ప్రకారం ఈ నోటిఫికేషన్ ప్రచురించిన తేది. నుండి 60 (అరువది) రోజుల లోపల భూమిలో ఆసక్తి గల వ్యక్తులచే జిల్లా కలెక్టర్ / అధీకృత సమక్షంలో సమర్పించవచ్చు.

సం/-
భూసేకరణ అధికారి &
రాజస్వ మండలాధికారి
నారాయణపేట

సం/-
అదనపు కలెక్టర్ (రెవిన్యూ)
నారాయణపేట

సం/-
జిల్లా కలెక్టర్
నారాయణపేట

DIPR RO.NO:785/LA-PP/ADVT/PUBLICATION/2026-27

'వెలిగొండ' ప్రారంభం

ఫీడర్ కెనాల్ వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇస్తున్న చంద్రబాబు

ప్రాజెక్టు తొలిదశను గంటావానిపల్లి వద్ద జాతికి అంకితం చేసిన సీఎం చంద్రబాబు

- ప్రాజెక్టుతో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి అందనున్న తాగునీరు
- కొండలు తొలిచి నీటిని తీసుకొచ్చాం
- ఇన్నాళ్లూ కరువుతో పోరాడిన ఫ్లోరైడ్ బాధితులు
- మార్కాపురం గడ్డకు ఇక నుంచి విముక్తి
- 3 దశాబ్దాల క్రితం శంకుస్థాపన చేశాను
- ఇప్పుడు నేనే ప్రారంభించాను: చంద్రబాబు

ఒంగోలు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఏపీలోని ఉమ్మడి ప్రకాశం జిల్లాతో పాటు నెల్లూరు, కడప జిల్లాల పరిధిలో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందించే వెలిగొండ ప్రాజెక్టు తొలి దశ ప్రారంభమైంది. సోమవారం దోర్నాల మండలం గంటావానిపల్లి వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. కాలువ నీటిలో దిగి పసుపు, కుంకుమ, చీర సమర్పించి.. పూలు చల్లి హారతి పట్టారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పైలాన్‌ను ఆవిష్కరించారు. ఆ తర్వాత నిర్వహించిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. వెలిగొండకు మూడు దశాబ్దాల క్రితం తాను శంకుస్థాపన చేస్తే.. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం రూ.10,200 కోట్లకు చేరిందని తెలిపారు. ఇప్పటి వరకు రూ.7,983 కోట్లు ఖర్చుకాగా.. అందులో 50 శాతం టీడీపీ ప్రభుత్వ కాలంలోనే చేశామన్నారు. నిర్మాణంలో అనేక ఆటంకాలు ఎదురయ్యాయని, కొండలు అడ్డువస్తే తొలుస్తూ.. సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు సాగామని చెప్పారు. '1996 మార్చి 5న వెలిగొండకు నేనే శంకుస్థాపన చేశాను. మళ్లీ 30 ఏళ్ల తర్వాత నేనే తొలి దశను ఆరంభించాను' అని చంద్రబాబు గుర్తు చేశారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లి వరకు తీసుకెళ్తున్నామని, తదుపరి వంశధార వరకు తరలిస్తామని చెప్పారు. అలాగే గోదావరి జలాలను నల్లమల సాగర్‌కు కూడా తెచ్చేందుకు అన్నివిధాలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

నిర్వాసితులకు రూ.768 కోట్ల పరిహారం..

వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.910 కోట్ల పరిహారం ఇవ్వాల్సి ఉండగా 48 రోజుల్లో 6,206 కుటుంబాలకు రూ.768 కోట్లు అందజేశామని సీఎం చంద్రబాబు తెలిపారు. వారి ఆర్థిక కష్టాలు, అవసరాలను గుర్తించి కటాఫ్ డేట్‌ను పెంచి మరో రూ.169 కోట్లు అదనపు సాయం చేస్తున్నామన్నారు. "వెలిగొండ తొలిదశలో 10.70 టీఎంసీల నీటిని తెచ్చి 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4లక్షల మందికి తాగునీరు ఇస్తాం. మరో రూ.190 కోట్లు ఖర్చుచేసి రెండో దశను కూడా 2028 నాటికి పూర్తిచేసి నాలుగు జిల్లాల్లోని 30 మండలాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23లక్షల మందికి తాగునీరు ఇస్తాం. ఈ ప్రాజెక్టుతో కరువుతో నిత్యం పోరాడుతూ అలసిపోయి ఫ్లోరైడ్ బారిన పడిన పశ్చిమ ప్రకాశం ప్రజలకు, మార్కాపురం గడ్డకు విముక్తి లభిస్తుంది. దక్షిణ భారతంలో గోదావరి-కావేరి అనుసంధానం కావాలి.. ఉత్తర భారతంలో గంగా-మహానది అనుసంధానంతో దేశం సుభిక్షమవుతుంది. ఈ అంశాలపై ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయమండలి సమావేశంలో కూడా చర్చించాం" అని చంద్రబాబు వివరించారు. జలహారతి వద్ద నల్లమల సాగర్‌కు నీరిచ్చే బటన్‌ను రైతులు, మహిళలతో నొక్కింపజేశారు. వేదికపై నిర్వాసితులతో జ్యోతి ప్రజ్వలన చేయించారు. ఇరువైపులా రైతులను కూర్చోబెట్టుకున్నారు. బటన్ నొక్కగానే గేట్లు తెరచుకున్నాయి. సుమారు 18.8 కిలోమీటర్ల పొడవున నిర్మించిన సొరంగం నుంచి కృష్ణా జలాలు వెలిగొండ కాలువలోకి వచ్చాయి. వెంటవెంటనే రెండు గేట్లు తెరవడంతో నీటి ప్రవాహం వేగంగా ముందుకు సాగింది.

రేపే అనకాపల్లికి గోదావరి!

అమరావతి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): గోదావరి జలాలు అనకాపల్లి వరకు చేరుకోనున్నాయి. బుధవారం పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా తుని సమీపంలో నర్సీపట్నం రోడ్డును క్రాస్ చేస్తూ నిర్మించిన అక్విడెక్టు నుంచి నీటిని సీఎం చంద్రబాబు విడుదల చేయనున్నారు. అనకాపల్లి జిల్లాకు గోదావరి జలాలను విడుదల చేయడం వల్ల 110 చెరువులు నిండుతాయి. 1,48,000 ఎకరాలకు సాగునీరు దక్కుతుంది. పోలవరం ఎడమ కాలువతో ఏలేరు నది అనుసంధానం కావడం వల్ల ఏలేరు ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. ఫలితంగా పిఠాపురం బ్రాంచ్ కెనాల్ ఆయకట్టు పరిధిలోని 80,700 ఎకరాలు, పంపా ఆయకట్టు పరిధిలో 12,000 ఎకరాల స్థిరీకరణ జరుగుతుంది. తాండవ, వరాహ, మావిడివాక గెడ్డ (శారదా నది) కూడా అనుసంధానం కావడం వల్ల పాయకరావుపేట, అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని చెరువులన్నీ నిండుతాయి. 46,620 ఎకరాలకు సాగునీందుతుంది. మొత్తంగా అనకాపల్లి దాకా గోదావరి జలాల చేరిక ద్వారా 2,87,320 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. అలాగే ఎడమ కాలువ ప్రారంభం నుంచి తుని దాకా దారిపొడవునా 143 గ్రామాలకు చెందిన 4.23 లక్షల మందికి తాగునీరందుతుంది.

- ఈ పథకానికి 2004-14 మధ్య 1006.71 కోట్లు నిర్మాణ పనులకు, 400.62 కోట్లు భూసేకరణ, సహాయ పునరావాసం కోసం ఖర్చు చేశారు.
- 2014-19 మధ్య నిర్మాణ పనులకు రూ.923.60 కోట్లు, భూసేకరణ సహాయ పునరావాసానికి 193.04 కోట్లు ఖర్చు చేశారు.
- 2019-24 మధ్య జగన్ హయాంలో రూ.398.02 కోట్లు మాత్రమే ఇచ్చారు. భూసేకరణ, పునరావాస పనులను పట్టించుకోలేదు.
- చంద్రబాబు మళ్లీ సీఎం అయ్యాక ఈ రెండేళ్లలో రూ1270 కోట్లు వ్యయం చేశారు.

'22ఏ'ను రద్దు చేయకపోతే అసెంబ్లీని నడవనివ్వం

- రైతు ఏడిస్తే రాజ్యాలు కూలిపోతాయి
- కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

సిద్దిపేట క్రైం, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): రైతు ఏడిస్తే రాజ్యాలు కూలిపోతాయని, కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. రాష్ట్రంలో భూములను నిషేధిత జాబితా (22ఏ)లో పెట్టడంతో 50 లక్షల మంది బాధపడుతున్నారని, రైతుల భూముల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కనబడుతోందని విమర్శించారు. 22ఏను రద్దు చేయకపోతే అసెంబ్లీని నడవనివ్వబోమని హెచ్చరించారు. సోమవారం ఆయన సిద్దిపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట 22ఏ రద్దు కోసం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో మాట్లాడారు. ప్రభుత్వ భూములను కాంగ్రెస్ సర్కారు 30 శాతం కమిషన్‌తో అమ్ముకుంటోందని ఆయన ఆరోపించారు. వందలాది మంది రైతులు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఇంటికి వచ్చి తమ భూములు కాపాడాలని వేడుకుంటున్నారని తెలిపారు. 22ఏ విషయంలో తప్పు చేశామని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి ఒప్పుకున్నారని, దీనికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలని, న్యాయ విచారణ చేయించాలని కోరారు. బీజేపీ రైతుల పక్షాన పోరాడుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి భూములను అమ్మి డబ్బును ఢిల్లీకి తీసుకెళుతున్నారని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. ఏ దరఖాస్తులు పెట్టారని సీఎం, మంత్రుల భూములను 22ఏ నుంచి తొలగించారని ప్రశ్నించారు. భూములను నిషేధిత జాబితాలో పెట్టిన కాంగ్రెస్‌ను నిషేధించాలన్నారు. 22ఏతో రైతులు తమ భూములను అవసరానికి అమ్ముకోకుండా చేశారని, ఆర్థిక ఇబ్బందులతో ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే ఎవరు బాధ్యత వహిస్తారని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులు, 'ధరణి'లో జరిగిన స్కాంలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

ఫీజు బకాయిలపై వినతిపత్రం ఇస్తాం..

అపాయింట్‌మెంట్ ఇవ్వండి: సీఎంకు రాంచందర్‌రావు లేఖ

హైదరాబాద్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): 'ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలపై వినతిపత్రం ఇస్తాం.. అపాయింట్‌మెంట్ ఇవ్వాల'ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో 8లక్షల మంది విద్యార్థులు ఫీజు బకాయిల కోసం ఎదురుచూస్తున్నా రని తెలిపారు. ఈ పరిస్థితి తీవ్రతను వివరిస్తామన్నారు. విద్యార్థులు రాసిన లేఖలను అందించేందుకు సాధ్యమైనంత త్వరగా అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరారు.

మజ్లిస్ అదుపులోనే రహ్మత్ బేగ్!

- ఎమ్మెల్సీ ఆచూకీ దొరకడంలేదంటూ ప్రచారం
- రాజీనామా చేయించాక బయటికి తీసుకొచ్చే అవకాశం!
- రాజేంద్రనగర్ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి బేగ్ తొలగింపు

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నాయకుల కళ్లుగప్పి పరారైనట్లు ప్రచారం జరుగుతున్న మజ్లిస్ ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్.. ఆ పార్టీ అదుపులోనే ఉన్నట్లు తెలుస్తోంది. వివాదం సద్దుమణిగే దాకా ఆయనను దాచిపెట్టి.. ఆ తరువాత బయటికి తీసుకొస్తారని, లేదంటే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా లేఖపై ఆయనతో సంతకం చేయించి శాసనమండలి చైర్మన్‌కు అందజేసే యోచనలో మజ్లిస్ నాయకత్వం ఉందనే ప్రచారం జరుగుతోంది. బాలికపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రహ్మత్ బేగ్‌ను అధిష్ఠానం ఇప్పటికే పార్టీ నుంచి బహిష్కరించిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన అధికారాలను కూడా కత్తిరించింది. ఇప్పటివరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న బేగ్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించింది. ఆయన స్థానంలో బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించింది. అయితే ఎమ్మెల్సీ పదవికి వెంటనే రాజీనామా చేయాలన్న పార్టీ ఆదేశాలను మాత్రం రహ్మత్ బేగ్ ఖాతరు చేయడంలేదనే ప్రచారం జరుగుతోంది. ఆయనతో రాజీనామా చేయించడానికి పార్టీ వర్గాలు మూడు రోజులుగా తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. కానీ, తాను ఎలాంటి తప్పూ చేయలేదని, ఏఐ వీడియోతో తనను కుట్రపూరితంగా ఇరికించారని రహ్మత్ బేగ్ మూడురోజుల కిందట ప్రకటించారు. కాగా, బేగ్ పదవీకాలం 2029లో ముగియనుంది. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేటర్ల ఖాతాలో ఆయనను ఎమ్మెల్సీగా ఎంఐఎం ఎన్నుకుంది. అయితే ప్రస్తుతం జీహెచ్ఎంసీకి పాలకవర్గం లేదు. బేగ్ రాజీనామా చేసినా.. మళ్లీ గ్రేటర్ ఎన్నికలు జరిగిన తర్వాతే కార్పొరేటర్ల ఖాతాలో ఎమ్మెల్సీ ఎన్నిక జరుగుతుంది.

అమానుల్లాఖాన్ తర్వాత బహిష్కరణ ఇదే..

మజ్లిస్‌లో ఓ కీలక నేతపై చర్యలు తీసుకోవడం అమానుల్లాఖాన్ తరువాత మళ్లీ ఇన్నాళ్లకు జరిగింది. బాబ్రీ మసీదు కూల్చివేత అనంతర పరిణామాలు ఆనాటి చర్యకు కారణమయ్యాయి. బాబ్రీ మసీదు కూల్చివేతకు అప్పటి ఎంపీ సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ సహకారాలు ఉన్నాయని ఆరోపిస్తూ మజ్లిస్ తిరుగుబాటు నేత అమానుల్లాఖాన్ ఆ పార్టీని వీడారు. ఆ తర్వాత ఆయనను, ఆయన వర్గం నేతలను మజ్లిస్ నాయకత్వం సస్పెండ్ చేసింది. కాలక్రమంలో అమానుల్లాఖాన్ ప్రధాన అనుచరులంతా మళ్లీ మజ్లిస్‌లో చేరారు. అమానుల్లాఖాన్ ప్రత్యేకంగా మజ్లిస్ బచావో తహరీక్ (ఎంబీటీ)ను స్థాపించారు. ప్రస్తుతం అమానుల్లాఖాన్ తనయుడు అమ్జదుల్లాఖాన్ చేతిలో ఎంబీటీ ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ యాకుత్‌పురలో మజ్లిస్ పార్టీని వణికించింది. కాగా, అమానుల్లాఖాన్ పార్టీ నాయకత్వ తీరును ప్రశ్నించిన మజ్లిస్ నుంచి సస్పెండ్ కాగా, రహ్మత్ బేగ్ మాత్రం అనైతిక కార్యకలాపాలతో బహిష్కరణకు గురయ్యారు.

బేగ్ బహిష్కరణ చెల్లుతుందా?

ఎమ్మెల్సీ రహ్మత్ బేగ్‌ను పార్టీ నుంచి బహిష్కరిస్తూ మజ్లిస్ నాయకత్వం తీసుకున్న నిర్ణయం చెల్లుబాటు కాదన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. పార్టీకి చెందిన ఎమ్మెల్సీని గానీ, ఎమ్మెల్యేను గానీ బహిష్కరించాలంటే.. తొలుత పార్టీ శాసనసభాపక్ష సమావేశం జరగాల్సి ఉంటుందని, ఆ సమావేశంలో తీర్మానం చేసిన తర్వాత శాసనసభాపక్ష నేత లేఖతో బహిష్కరించాల్సి ఉంటుందని పలువురు గుర్తుచేస్తున్నారు. కేవలం వాట్సా‌ప్‌లో పార్టీ సంయుక్త కార్యదర్శి ప్రకటనతో ఏ విధంగా చెల్లుబాటు అవుతుందని ప్రశ్నిస్తున్నారు. శాసన మండలిలో మజ్లిస్‌కు ప్రస్తుతం ఇద్దరు ఎమ్మెల్సీలు ఉన్నారు. ఒకరు రియాజుల్ హసన్ ఎఫెందీ కాగా, మరొకరు రహ్మత్ బేగ్.

'మహానది' నుంచి కోల్ లింకేజీ ఇవ్వండి

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖకు జెన్‌కో మళ్లీ లేఖ

హైదరాబాద్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): మహానది కోల్ ఫీల్డ్ నుంచి స్వాపింగ్ విధానంలో కాకుండా అదనంగా బొగ్గు కేటాయించాలని తెలంగాణ జెన్‌కో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖను కోరింది. ఈ మేరకు ఆ శాఖ కార్యదర్శికి జెన్‌కో సీఎండీ ఎస్.హరీశ్ ఈనెల 29న మళ్లీ లేఖ రాశారు. ప్రస్తుతం సింగరేణి నుంచి ఏటా 28.87 మిలియన్ టన్నుల బొగ్గు కోసం దీర్ఘకాలిక లింకేజీ ఉందని గుర్తుచేశారు. యాదాద్రిలోని సూపర్‌క్రిటికల్ ప్లాంట్లు, కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) ఏడో దశ , ఆరో దశ ప్లాంట్లకు సరిపడా బొగ్గు సింగరేణి నుంచి లభించకపోవడంతో విద్యుత్ ఉత్పాదనపై పెను ప్రభావం పడుతోందని తెలిపారు. ఒక్క యాదాద్రికే సెప్టెంబరు నుంచి ప్రతి రోజు 50 వేల టన్నుల బొగ్గు అవసరం ఉంటుందన్నారు. యాదాద్రిలోని మూడు యూనిట్లకు మాత్రమే బొగ్గు అందించగలమని, మిగిలిన రెండు యూనిట్లకు సరఫరా చేయలేమని సింగరేణి ఫిబ్రవరి, ఏప్రిల్‌లో లేఖలు రాసిందని, కోల్ ఇండియా నుంచి బొగ్గు లింకేజీ చేసుకోవాలని సూచించిందని తెలిపారు. కేంద్ర విద్యుత్ సంస్థ (సీఈఏ) ప్రమాణాల ప్రకారం ఒక థర్మల్ కేంద్రంలో 26 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండాలని, కానీ నాలుగు రోజులకు సరిపడా నిల్వలే ఉన్నాయని పేర్కొన్నారు. సీఈఏ కూడా మహానది కోల్ ఫీల్డ్ నుంచి తెలంగాణ జెన్‌కోకు 5 మిలియన్ టన్నుల బొగ్గు అందించాలని కోరిన విషయాన్ని గుర్తు చేశారు.

గురుకులాల్లో ఆహార ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి

బెల్లంపల్లి ఘటనపై మానవ హక్కుల కమిషన్ ఆదేశం

గురుకుల హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో పరిశుభ్రత, ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ (టీజీహెచ్ఆర్‌సీ) ఆదేశించింది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని బీసీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటనపై సుమోటోగా కేసు నమోదు చేసిన కమిషన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ సమర్పించిన నివేదికను పరిశీలించింది. బాధిత విద్యార్థినులకు వెంటనే వైద్య చికిత్స అందించామని, ప్రస్తుతం వారు పూర్తిగా కోలుకుని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని నివేదికలో పేర్కొన్నారు. ఆహారం విషపూరితం కాలేదని పరీక్షల్లో తేలినట్టు కమిషన్ తెలిపింది. అయినప్పటికీ ఆహారాన్ని అత్యంత జాగ్రత్తగా తయారు చేసి వడ్డించాలని సూచించింది.

బాబర్ పుట్టిన దేశం నుంచి మోదీకి అవార్డు

» బీజేపీ, ఆర్ఎస్ఎస్ బాబర్‌ను ద్వేషించడం ఆపాలి: ఒవైసీ

న్యూఢిల్లీ, ఆగస్టు 31: భారత ప్రధాని నరేంద్రమోదీ.. ఉజ్బెకిస్థాన్ ప్రభుత్వం నుంచి ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ఓలియ్ దరజాలి దస్త్లిక్'ను అందుకోవడంపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. అవార్డును అందుకున్నందుకు మోదీకి శుభాకాంక్షలు చెబుతూనే.. బీజేపీపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మొఘల్ చక్రవర్తి బాబర్‌కు ఉజ్బెకిస్థాన్‌తో చారిత్రక అనుబంధం ఉందని, ఆయన జన్మించిన ఫెర్గానా లోయ ప్రస్తుతం ఉజ్బెకిస్థాన్‌లోనే ఉందని గుర్తు చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలు నిత్యం ద్వేషించే బాబర్ పుట్టిన దేశం నుంచే ఇప్పుడు మోదీ పురస్కారాన్ని అందుకున్నారని పేర్కొన్నారు. సంఘ్ పరివార్ నేతలు ఈ విషయాన్ని గుర్తించి.. ఇకనైనా బాబర్‌ను ద్వేషించకుండా ఉంటారని ఆశిస్తున్నానన్నారు. కాగా, తనకు పురస్కారాన్ని అందించడం పట్ల ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షౌకత్ మిర్జియోయెవ్‌కు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఆయనను తన సోదరుడిగా మోదీ అభివర్ణించారు.

టీచర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి: శ్రీపాల్‌రెడ్డి

» నేడు పీఆర్టీయూ మహాధర్నా

హైదరాబాద్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): రేవంత్ రెడ్డి 2034 వరకు తానే సీఎంగా ఉంటానని పదేపదే చెబుతున్నారని, ఇది నెరవేరాలంటే మ్యానిఫెస్టోలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. సీపీఎస్ రద్దు, మెరుగైన పీఆర్సీ ప్రకటించడంతో పాటు ఉపాధ్యాయులకు సంబంధించిన రూ.16వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పీఆర్టీయూ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రెండు డీఏలు పెండింగ్‌లో ఉండగా ఇప్పుడు ఆరు ఉన్నాయని చెప్పారు. 2023ఆఖర్లో ఉద్యోగులబకాయిలు రూ.4వేలకోట్లు ఉండగా ఇప్పుడు రూ.16 వేల కోట్లకు చేరిందన్నారు. ఉద్యోగుల నుంచి 4 వాయిదాలు కట్టించుకుని హెల్త్ స్కీం అమలు చేయకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పీఆర్సీ, ఈహెచ్ఎస్, 2003 డీఎస్సీ ఉద్యోగులకు పాత పింఛను, సీపీఎస్ అధ్యయనానికి కమిటీపై ఇచ్చిన హామీలను సీఎం మరిచారన్నారు. వాటిని గుర్తుచేసేందుకు మంగళవారం ఇందిరా పార్క్ వద్ద వేలాదిమంది ఉపాధ్యాయులతో మహా ధర్నా నిర్వహిస్తున్నామని చెప్పారు.

చర్చించలేని అంశాలపై అధ్యయనానికే కమిటీలు

» మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : చట్టసభల్లో అన్ని అంశాలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉండదని, అందువల్ల ప్రజాసమస్యలను లోతుగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సూచనలు చేయడంలో శాసన మండలి కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్పష్టంచేశారు. తెలంగాణ శాసన మండలి సమావేశ మందిరంలో సోమవారం ఈ కమిటీల ప్రారంభ సమావేశం జరిగింది. ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ సమక్షంలో ఈ సమావేశం నిర్వహించారు. అంచనాల కమిటీ ఛైర్మన్ కోరం కనకయ్య, సభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, పి. రాకేశ్‌రెడ్డి, యాదవరెడ్డి హాజరయ్యారు. అలాగే వన్యప్రాణులు, పర్యావరణ కమిటీ, సౌకర్యాల కమిటీల ఛైర్మన్ హోదాలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొనగా... సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, అనిల్ జాదవ్, మేడిపల్లి సత్యం, ఎల్.రమణ, ప్రకాశ్ గౌడ్, నెల్లికంటి సత్యం, బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాధనం దుబారా కాకుండా, ప్రభుత్వ నిధులు లక్ష్యాలకు అనుగుణంగా వినియోగమవుతున్నాయా లేదా అనే అంశాన్ని అంచనాల కమిటీ నిశితంగా పరిశీలించాలని సూచించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. వన్యప్రాణులు-పర్యావరణ కమిటీ కేవలం సమీక్షలకే పరిమితం కాకుండా అడవులు, జలవనరులు, గాలి, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

ఎంబీబీఎస్ ఫీజుల పెంపు అన్యాయం

» ఆ సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలి: వికాస్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): కాళోజీ వర్సిటీ ఎంబీబీఎస్ ఫీజుల పెంపు సర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నమనేని వికాస్‌రావు డిమాండ్ చేశారు. బీ-క్యాటగిరీపై 150 శాతం, సీ-క్యాటగిరీపై 180 శాతానికి పైగా ఫీజులు పెంచడం అన్యాయమన్నారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆన్‌లైన్ నిర్వహణ, పరీక్షల ఖర్చు పేరుతో అదనంగా రూ.23కోట్లు ఎందుకు అవసరమయ్యాయో, పాలకమండలి సమావేశంలో ఏం నిర్ణయించారో ప్రభుత్వం, యూనివర్సిటీ యాజమాన్యం వివరణ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కాంగ్రెస్ హయాంలో విద్యార్థులు అభద్రతా భావంతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు.

'ఎలిజిబిలిటీ' సర్టిఫికెట్ కోసం ప్రత్యేక పోర్టల్

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): విదేశాల్లో వైద్య విద్య అభ్యసించి, భారత్‌లో ప్రాక్టీస్ కోసం నిర్వహించే 'ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్' (ఎఫ్ఎంజీ) రాసే విద్యార్థులకు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) కీలక ప్రకటన చేసింది. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్ఎంసీ జారీ చేసే ఎలిజిబిలిటీ సర్టిఫికేట్ కలిగి ఉండాలని స్పష్టం చేసింది. ఈ ధ్రువపత్రం ఇప్పటివరకు పొందని అభ్యర్థుల కోసం ఎన్ఎంసీ ప్రత్యేకంగా ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. సెప్టెంబరు 1 నుంచి 30 వరకు దరఖాస్తు చేసుకోవడానికి తుది గడువుగా నిర్ణయించింది. అర్హులైన అభ్యర్థులు https://application.nmc.org.in/register ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్ఎంసీ తెలిపింది.

లైంగిక సామర్థ్య పరీక్షను వ్యతిరేకించిన ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణా రెడ్డి

» విచారణ నేటికి వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): సాటి మహిళా శిక్షణ ఐపీఎస్‌ను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డి.. దిగువ కోర్టు ఇచ్చిన లైంగిక సామర్థ్య పరీక్ష (పొటెన్సీ టెస్ట్) ఆదేశాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పొటెన్సీ టెస్ట్‌కు అనుమతిస్తూ రాజేంద్రనగర్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఆయన తరపు న్యాయవాది వాదిస్తూ.. కేసులో పేర్కొన్న సెక్షన్లకు, పొటెన్సీ టెస్ట్‌కు ఏమైనా సంబంధం ఉందా? అని ప్రశ్నించారు. స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు వాదిస్తూ.. పొటెన్సీ టెస్ట్ దర్యాప్తులో భాగమేనని, దానిని వ్యతిరేకించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. అప్పటివరకు పిటిషనర్‌కు పొటెన్సీ టెస్ట్ చేయరాదని దర్యాప్తు అధికారికి ఆదేశాలు జారీచేసింది.

సురేఖ మాజీ ఓఎస్డీకి హైకోర్టులో దక్కని ఊరట

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ వ్యాపారిని బెదిరించి డబ్బులు డిమాండ్ చేయడంతోపాటు ఇనుప రాడ్లతో దాడి చేసిన కేసులో మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ నార్ల సుమంత్‌కు హైకోర్టులో తక్షణ ఊరట లభించలేదు. ఈ కేసును కొట్టేయాలని, పోలీసులు తనపై కఠిన చర్యలు తీసుకోకుండా అడ్డుకోవాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదిస్తూ.. ఈ కేసులో మిగతా నిందితులను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఆయనను కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉందని తెలిపారు. ఆయనపై కఠిన చర్యలు (అరెస్ట్) తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తారని పేర్కొన్నారు. పోలీసుల తరపు న్యాయవాది వాదిస్తూ.. ఫిర్యాదుదారు, రియల్ ఎస్టేట్ వ్యాపారి గొంగిడి హరికృష్ణపై ఇనుప రాడ్లతో దాడి చేయడం వల్ల తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకుండా తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

పదేళ్ల దోపిడీ డబ్బును ఇప్పటికీ లెక్కపెడుతున్నారు

(మొదటిపేజీ తరువాయి)

సభలో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్‌కు అధికారం ఇస్తే రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో నిజామాబాద్‌లో ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదని విమర్శించారు. ఆ పార్టీ హయాంలో నాలుగు ఇళ్లే బంగారుమయం అయ్యాయన్నారు. తన తండ్రితో తనను ప్రశాంత్‌రెడ్డి ఎడబాపారని కవిత ఆరోపించారు. ఆయనకు తన ఉసురు తగులుతుందన్నారు. హరీశ్‌రావు, సంతోష్‌రావును క్షమిస్తానేమోగానీ ప్రశాంత్‌రెడ్డిని జీవితంలో క్షమించనని అన్నారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన రెండో రోజే ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నించారని తెలిపారు. 'బీజేపీ ఎంపీ అరవింద్ సైతం కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్‌ను కలిసారట' అని కవిత చెప్పారు. ఆడబిడ్డ కష్టాల్లో ఉంటే అక్కున చేర్చుకోవాల్సిన పుట్టిటోళ్లే కుట్రచేసి తరిమేశారని కవిత ఆరోపించారు. మెట్టినింట అత్తమామలు కన్నకూతురిలా కడుపులో పెట్టి చూసుకున్నారంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఏ తప్పూ చేయకపోయినా తనను తిహాడ్ జైల్లో పెట్టారని, నాలుగేళ్లు ఈడీ, సీబీఐతో ఇబ్బందులు పెట్టారని తెలిపారు. అయినా తాను ధైర్యం కోల్పోలేదని, దారి తప్పలేదని అన్నారు. తాను ఏ తప్పూ చేయలేదని సుప్రీంకోర్టే స్వయంగా చెప్పిందని, దేశంలో ఎప్పుడూ లేనిధంగా సీబీఐ ఆఫీసర్ పైనే విచారణ చేయాలని తీర్పు చెప్పిందని గుర్తు చేశారు. తనను పార్టీ నుంచి ఎందుకు తీసేశారో అర్థం కావడంలేదని, సొంతూరుకు వచ్చాక ఆపుదామనుకున్నా కన్నీళ్లు ఆగడంలేదంటూ కవిత కంటతడి పెట్టారు. పదవుల కోసమే అయితే ఏ పార్టీలోకి అయినా వెళ్లవచ్చుని, ప్రజల జీవితాల్లో మార్పు కోసమే పంతం పట్టి పార్టీ పెట్టానన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులవుతున్నా..ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ నిద్రపోతోందని, వారి నైజాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. రేవంత్‌రెడ్డి ఎన్నికలు వచ్చినపుడు దేవుళ్లపై ఒట్లు వేస్తారని, ఆ తర్వాత తిట్లు మొదలుపెడతారని విమర్శించారు.

సెప్టెంబరులోనూ తక్కువ వర్షపాతమే!

» దేశంలోని ఎక్కువ ప్రాంతాల్లో సగటు కంటే తక్కువ వానలు : ఐఎండీ

విశాఖపట్నం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నైరుతి రుతుపవనాలపై ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపుతోంది. రుతుపవనాల సీజన్‌లో చివరి నెల అయిన సెప్టెంబరులో కూడా దేశంలో దీర్ఘకాలిక సగటులో 91 శాతమే వర్షపాతం నమోదుకానుంది. దేశవ్యాప్తంగా సెప్టెంబరులో వర్షాలు, ఉష్ణోగ్రతలపై భారత వాతావరణ శాఖ(ఐఎండీ) సోమవారం అంచనా బులెటిన్‌ను విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో సెప్టెంబరులో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదుకానుంది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర ఒడిశా, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, దక్షిణ బిహార్, కశ్మీర్, లద్దాఖ్, ఉత్తరాఖండ్, కొన్ని ఈశాన్య రాష్ట్రాలు, దక్షిణాదిలోని కొద్ది ప్రాంతాల్లో మాత్రం సాధారణం, అంతకంటే ఎక్కువ వర్షపాతం నమోదుకానుంది. దేశంలో 1971 నుంచి 2020 వరకు సెప్టెంబరు నెలకు దీర్ఘకాలిక సగటు 167.9 మిల్లీమీటర్లు కాగా అందులో 91 శాతం మాత్రమే ఈ నెలలో కురవనుంది. ఈ ఏడాది నైరుతి సీజన్‌లో జూన్ ఒకటో తేదీ నుంచి సోమవారం వరకు దేశంలో 700.7 మి.మీ.లకుగాను 603.7 మి.మీ. (సాధారణంకంటే 14శాతం తక్కువ) వర్షపాతం నమోదైంది. మధ్యభారతంలో 4 శాతం, దక్షిణ భారతంలో 24%, తూర్పు, ఈశాన్య భారతంలో 26%, వాయవ్యభారతంలో 11% లోటు నమోదైంది. దేశంలో కోర్ మాన్‌సూన్ జోన్‌గా పిలిచే మధ్యభారతంలో ఎక్కువ రాష్ట్రాల్లో మంచి వర్షాలు కురవడం కొంత ఊరటనిచ్చినా బిహార్, ఏపీ, ఉత్తర కర్ణాటక, దక్షిణ తెలంగాణ, మరాట్వాడ, తమిళనాడు, కేరళలో కొన్ని ప్రాంతాల్లో వర్షాభావం ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం చూపుతుందని వ్యవసాయ నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నైరుతి సీజన్ మొదటి

మూడు నెలల్లో వర్షాభావంతో రిజర్వాయర్లలో నిల్వలు పడిపోయాయి. భూమిలో తేమశాతం బాగా తగ్గింది. వేసవి తరహా ఎండలు కాస్తుండడంతో పంటల సాగుకు తీవ్ర అవరోధం ఏర్పడింది. సెప్టెంబరులోనూ పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదుకానున్నాయని ఐఎండీ అంచనా వేయడం మరింత కలవరానికి గురిచేస్తోంది. ఆగస్టులో సాధారణం కంటే 16 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని ఐఎండీ తెలిపింది. ఈ నేపథ్యంలో పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో మరింత తీవ్రంగా మారనున్నదనే సంకేతాలు ఆందోళన కలిగిస్తున్నాయని వాతావరణ నిపుణులు వ్యాఖ్యానించారు. ముఖ్యంగా నీటి వనరులు, జల విద్యుత్ ఉత్పత్తి, తాగునీరు లభ్యత, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం చూపనుందని పేర్కొన్నారు. దేశంలో ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం పడడంతో కొన్ని పంటల దిగుబడి తగ్గుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. అయితే హిందూ మహాసముద్రంలో తటస్థంగా ఉన్న ఐవోడీ సెప్టెంబరులో పాజిటివ్‌గా మారి ఆ ప్రభావంతో దక్షిణాదిలో వర్షాలు పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనా లు వాయుగుండాలుగా మారి తీరప్రాంత రాష్ట్రాల్లో కొంతమేర నీటి నిల్వలు పెరుగుతాయన్నారు.

ఖరీఫ్ పంటలు గట్టెక్కేనా?

(మొదటిపేజీ తరువాయి)

రైతులతోపాటు వ్యవసాయ శాస్త్రవేత్తలు అంటున్నారు. గత 3 నెలల సాధారణ వర్షపాతం 740.6 మి.మీ కాగా... కురిసింది 473.8 మి.మీ మాత్రమే. ఆగస్టులో సాధారణ వర్షపాతం 215.8 మి.మీ కాగా... 134.5 మి.మీలు నమోదైంది. అంటే 38% లోటు. సెప్టెంబరులో కూడా వర్షాలు పడకపోతే భూగర్భ జలాలు మరింత పడిపోయి పరిస్థితులు మరింత ఇబ్బందికరంగా మారుతాయని రైతులు అంటున్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇకపై వరిపంట వేయవద్దని రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. వేసినా పంట దిగుబడి ఆశించినంతగా రాదని చెబుతున్నారు. ఇప్పటికే సాగుచేసిన వరి పంటలో కూడా దిగుబడి తగ్గుతుందని అంటున్నారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో వరి సాధారణ సాగు విస్తీర్ణం 66 లక్షల ఎకరాలు కాగా... ఈ సీజన్‌లో ఇప్పటివరకు 51 లక్షల ఎకరాల్లో వేశారు. అంటే 33 శాతం తగ్గిపోయింది. పత్తి పంట విస్తీర్ణం మాత్రం సాధారణం కంటే 2 శాతం అధికంగా ఉంది. పత్తి సాధారణ విస్తీర్ణం 47,41,541 ఎకరాలు కాగా... ఈసారి 48,21,503 ఎకరాల్లో సాగుచేశారు. అయితే, ఈ పంట కూడా పూర్తిగా చేతికొచ్చే పరిస్థితి లేదని రైతులు అంటున్నారు. ఒకటిరెండు సార్లు పత్తి తీసేవరకే ఇప్పుడున్న సాగునీరు సరిపోతుందని చెబుతున్నారు. దీంతో ఈసారి పత్తి దిగుబడి తగ్గిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక మొక్కజొన్న సాధారణ సాగు విస్తీర్ణం 6.17 లక్షల ఎకరాలకు గాను, 5.90 లక్షల ఎకరాల్లో సాగైంది. వర్షాలు సమృద్ధిగా లేకపోవటంతో మొక్కజొన్న కంకులు చిన్న పిందెల్లా కనిపిస్తున్నాయి. వర్షాభావంతో దేశవ్యాప్తంగా కూడా వరి సాగు విస్తీర్ణం ఈ సీజన్‌లో 3.35 శాతం తగ్గిందని కేంద్ర వ్యవసాయ శాఖ వెల్లడించింది. గత సంవత్సరం ఇదే సీజన్‌లో 428.46 లక్షల హెక్టార్లలో వరి సాగు చేయగా, ఈసారి 414.10 లక్షల హెక్టార్లకే పరిమితమైందని తెలిపింది. కర్ణాటక, తెలంగాణ, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్‌లో వరి సాగు విస్తీర్ణం భారీగా పడిపోయిందని పేర్కొంది.

కల్యాణలక్ష్మి నిలిపివేతపై సర్కారు అప్పీల్

» మధ్యంతర ఉత్తర్వుల మీద అప్పీల్ కుదరదన్న హైకోర్టు రిజిస్ట్రార్

» అభ్యంతరాలను కొట్టివేసిన డివిజన్ బెంచ్

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలుపై హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం విధించిన స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. అయితే, సింగిల్ జడ్జి ఇచ్చింది మధ్యంతర ఉత్తర్వులే గానీ తుది తీర్పు కాదు కాబట్టి.. మధ్యంతర ఉత్తర్వులపై అప్పీల్ విచారణార్హం కాదని పేర్కొంటూ, మరి కొన్ని ఇతర కారణాలు చూపుతూ ప్రభుత్వ అప్పీల్‌కు హైకోర్టు రిజిస్ట్రీ రెగ్యులర్ నెంబర్ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో, రిజిస్ట్రీ అభ్యంతరాలపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. 'పేద, నిమ్న వర్గాలకు చెందిన యువతుల వివాహానికి ఆర్థిక సాయం చేయడం ద్వారా ఆయా కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఉద్దేశించినవే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు. ఈ పథకాలు బాల్య వివాహాలను అరికట్టటానికి ఉపయోగపడుతున్నాయి. వీటిని అడ్డుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌లో ఎటువంటి ప్రజాప్రయోజనం లేదు' అని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌కు విచారణార్హత ఉందా? అన్న అంశాన్ని పరిశీలించింది. సంక్షేమ పథకాలను అమలు చేయడం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న విచక్షణాధికారం అని పేర్కొంటూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ధర్మాసనం ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రీ అభ్యంతరాలను తోసిపుచ్చింది. ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ అప్పీల్‌కు రెగ్యులర్ నెంబర్‌ను కేటాయించాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీచేసింది. అప్పీల్‌పై నేడు విచారణ జరగనుంది.

ప్రజల ఆశీర్వాదంతో ప్రజాపాలనకు 1000 రోజులు

» విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేశాం

» రైతు సంక్షేమానికి ప్రాధాన్యం:మహేశ్‌గౌడ్

» కాంగ్రెస్ విజయాలను చూసి బీఆర్ఎస్‌కు భయం పట్టుకుంది: పొన్నం, అడ్లూరి

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదంతో ప్రజాపాలన 1000 రోజులు పూర్తి చేసుకుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ వెయ్యి రోజుల పండుగలో విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని.. రైతులు, మహిళలు, వ్యవసాయ కూలీలు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందని చెప్పారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిచ్చి రూ.2లక్షల వరకు పంట రుణాల మాఫీ ద్వారా దాదాపు 25.35లక్షల మంది రైతులకు రుణ విముక్తి కలిగిస్తూ రూ.20వేల కోట్లకు పైగా నిధులు విడుదల చేసిందన్నారు. రైతు భరోసాను ఎకరానికి రూ.12వేలకు పెంచి, ఇప్పటివరకు రూ.36వేల కోట్లు అందించామని తెలిపారు. వ్యవసాయ రంగానికి రూ.1.75లక్షల కోట్లు ఖర్చు చేసి రికార్డు సృష్టించామని, సన్న వడ్ల బోనస్‌కు రూ.4 వేల కోట్లు, ఉచిత విద్యుత్తుకు రూ.30 వేల కోట్లు, రైతు బీమాకు రూ.3,500 కోట్లు కేటాయించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశామని స్పష్టం చేశారు. గృహజ్యోతి కింద 200యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.500కే ఎల్పీజీ సిలిండర్, 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులను జారీ చేశామన్నారు. యువతకు ఉపాధి, విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ 70 వేలకు పైగా ప్రభుత్వ నియామకాలు చేపట్టామని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. బీసీ కులగణన చేపట్టి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించామని.. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వం విజయవంతంగా 1,000 రోజులు పూర్తి చేసుకోవడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులకు, ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ శ్రేణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

బీఆర్ఎస్‌కు ప్రజలే తగిన జవాబు చెప్పాలి

రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం విజయవంతంగా 1000 రోజుల పాలన పూర్తి చేసుకుంటున్న తరుణంలో బీఆర్ఎస్ చేపడుతున్న నిరసనలకు ప్రజలే తగిన సమాధానం చెప్పాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలను చూసి భయంతోనే బీఆర్ఎస్ నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం నిరసనల నాటకమాడుతున్నారని విమర్శించారు. పదేళ్ల పాలనలో తెలంగాణను అప్పులమయం చేసి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపిన బీఆర్ఎస్‌కు ప్రభుత్వంపై నిరసన తెలిపే నైతిక హక్కు లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లోకి వచ్చినప్పుడు పదేళ్లలో ఏం చేశారని ప్రజలు నిలదీయాలని కోరారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, వాటి వడ్డీల భారంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ వ్యవసాయం, విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు.

విదేశీ రోగుల కోసం 400 పడకలు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నత వైద్య ప్రమాణాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు, పారదర్శకమైన సేవలు, ప్రచారం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో భాగంగా ముందుగా ప్రమాణాలపై సర్కారు దృష్టి సారించింది. ఆస్పత్రులకు జాయింట్ కమిషన్ ఇంటర్నేషనల్ (జేసీఐ) గుర్తింపు ఉందా లేదా అని విదేశీ రోగులు చూస్తారు. కొన్ని నెలల్లోనే ఈ గుర్తింపు సాధించాలని ప్రభుత్వం భావిస్తోంది. నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ గుర్తింపుపైనా దృష్టి సారించింది. సౌకర్యాల విషయానికొస్తే సనత్ నగర్ టిమ్స్‌లో ఇంటీరియర్ డిజైన్స్, ఇంటర్నల్ స్ట్రక్చర్స్, హైఫై ఫర్నిచర్ ఏర్పాటు బాధ్యతను టీజీఎంఎస్ఐడీసీకి అప్పగించారు. ప్రత్యేక వార్డులు, ప్రైవేటురూంలు ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌కు వచ్చే విదేశీ రోగులు ముఖ్యంగా అపోలో, యశోద, ఏఐజీ, కాంటినెంటల్ వంటి ఆస్పత్రులకు వెళుతున్నారు. దీంతో ఆ ఆస్పత్రులు వారి కోసం ఎలాంటి విధానాలు అవలంబిస్తున్నాయి?

ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నాయనే అంశాలపై వైద్య శాఖ అధికారులు అధ్యయనం చేయనున్నారు.

ప్రత్యేక విభాగం.. నోడల్ అధికారులు!

ప్రస్తుతం హైదరాబాద్ జాతీయ, అంతర్జాతీయ రోగుల వైద్య చికిత్సలకు గమ్యస్థానంగా మారింది. ఏటా ఇతర రాష్ట్రాల నుంచి సుమారు 8-10 లక్షల మంది, విదేశాల నుంచి మరో 2 లక్షల మంది వరకు రాష్ట్ర రాజధానికి వస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ టూరిజం సొసైటీ (టీజీఎంటీఎస్) ఏర్పాటు చేసింది. ఇప్పటికే ఉన్న మెడికల్ వాల్యూ టూరిజం(ఎంవీటీ)ని మరింత బలోపేతం చేయనుంది. ఎంవీటీలో పది రకాల శాఖలు అంతర్భాగంగా ఉంటాయని, అవి సమన్వయంతో పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని వైద్య వర్గాలు వెల్లడించాయి. టీజీఎంటీఎస్, ఎంవీటీ కలసి విదేశీ రోగుల కోసం విధానాలు రూపొందించనున్నాయని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఒక విదేశీ రోగి విమానాశ్రయంలో దిగగానే పికప్ చేసుకోవడం నుంచి తిరిగి వెళ్లేవరకు అవసరమైన సేవలుఅందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. దీనికి నోడల్ అధికారులను ఏర్పాటు చేయనున్నారు.రిజిస్ట్రేషన్, క్యాష్‌లెస్, కరెన్సీ ఎక్స్ఛేంజ్ చెల్లింపులు సులభంగా జరగడానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడంతోపాటు విదేశీ భాషలు మాట్లాడగలిగేఅనువాదకులనుఅందుబాటులో ఉంచే అవకాశాలను సర్కారు పరిశీలిస్తోంది. వైద్యులు, నర్సులు, సిబ్బందికి విదేశీ రోగుల సంస్కృతి, ఇంగ్లిషుపై పట్టు కోసం శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోనున్నారు.

చేయూత గడువు పెంపు

» ఈనెల 15 వరకు అవకాశం

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): చేయూత పింఛన్ల దరఖాస్తు గడువును తెలంగాణ సర్కారు పొడిగించింది. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 31తో గడువు ముగియాల్సి ఉండగా.. మరో 15 రోజులు పొడిగించి ఈ నెల 15 వరకు అవకాశం కల్పించింది. దరఖాస్తుల స్వీకరణకు తక్కువ సమయం ఉండటం, అవసరమైన ధ్రువపత్రాలు సమకూర్చుకోవడంలో ఆలస్యం, ఆన్‌లైన్ డేటా ఎంట్రీలో సాంకేతిక ఇబ్బందులు వంటి కారణాలతో చాలా మంది దరఖాస్తు చేసుకోలేకపోయారని సమాచారం. ఇక సోమవారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా 4,81,462 మంది చేయూత పింఛన్లకు దరఖాస్తు చేసుకోగా.. అందులో వితంతువుల క్యాటగిరీలో అత్యధికంగా 2,83,492 దరఖాస్తులు అందినట్లు సెర్ప్ విభాగాలు తెలిపాయి. దివ్యాంగులు 1,16,652 మంది, ఒంటరి మహిళలు 30,452, చేనేతకార్మికులు 12,750, గీత కార్మికులు 30,416 మంది దరఖాస్తు చేసుకున్నట్లు వివరించాయి. ఈ దరఖాస్తులపై మంగళవారం నుంచి క్షేత్ర స్థాయి పరిశీలన ప్రారంభించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్, కార్పొరేషన్ సిబ్బంది దరఖాస్తుదారుల అర్హతలను పరిశీలించనున్నారు. నిబంధనల ప్రకారం తుది జాబితాను రూ పొందించి కొత్త పింఛన్లను మంజూరు చేయనున్నారు. అర్హత ఉండి ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోలేకపోయిన వారందరికీ అవకాశం కల్పించేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మంత్రి సీతక్క ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికీ దరఖాస్తు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

రైల్వే అభివృద్ధిలో తెలంగాణకు పెద్దపీట

» కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

గద్వాల/అలంపూరు చౌరస్తా/మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం రైల్వేల అభివృద్ధిలో తెలంగాణకు పెద్ద పీట వేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఏడాదికి సగటున రూ. 5,454 కోట్లు ఖర్చు చేస్తోందని చెప్పారు. పదేళ్లతో కొత్త రైల్వే లైన్ల నిర్మాణం, స్టేషన్ల అభివృద్ధితో పాటు 100 కొత్త రైళ్లను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఐదు వందే భారత్ రైళ్లను కేటాయించిందని చెప్పారు. అమృత్ భారత్ కింద ఏకకాలంలో 42 స్టేషన్ల అభివృద్ధి చేపట్టామన్నారు. సోమవారం జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో జోగుళాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. జోగుళాంబ, గద్వాల, మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. 2014కు ముందు ఉమ్మడి రాష్ట్రంలో ఏడాదికి సగటున రూ.886 కోట్లు ఖర్చు చేస్తే 2025-26లో ఒక్క తెలంగాణలోనే రూ.5,454 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. 2009-14 మధ్య ఏడాదికి 87 కిలోమీటర్ల రైల్వే లైన్ల నిర్మాణం జరిగితే 2014 తర్వాత అది 880 కిలోమీటర్లకు పెరిగిందన్నారు.

తెలంగాణలో సెమీకండక్టర్ తయారీపై పెట్టుబడులు పెట్టండి

జర్మన్ పారిశ్రామికవేత్తలను కోరిన శ్రీధర్ బాబు

హైదరాబాద్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): సెమీ కండక్టర్ల తయారీ సహా పలు రంగాల్లో జర్మనీ కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని.. జర్మన్ ఇండియన్ బిజినెస్ అలయన్స్(జీఐబీఏ)ను మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. రాష్ట్రం నుంచి జర్మనీ, యూరప్ మార్కెట్లకు సులభ ఎగుమతులకు వీలుగా 'తెలంగాణ-జర్మనీ' లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జర్మనీలోని కెల్‌స్టర్‌బాక్ నగర మేయర్ మాన్‌ఫ్రెడ్ ఓకెల్ నేతృత్వంలో జీఐబీఏ ప్రతినిధి బృందం సోమవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసింది. పలు రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను మంత్రి వివరించారు.

క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యం

రెడ్‌కో వీసీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ

తెలంగాణ రాష్ట్రం శుద్ధ, పర్యావరణ అనుకూల (క్లీన్ అండ్ గ్రీన్) ఇంధన వనరులను ప్రోత్సాహిస్తోందని.. తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీజీరెడ్‌కో) వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (వీసీఎండీ) ముషారఫ్ అలీ ఫారూఖీ అన్నారు. నవంబరులో జరగబోయే ప్రతిష్ఠాత్మక 'భారత్ ఆర్ఈ సమ్మిట్ అండ్ ఎక్స్‌పో'కు సంబంధించి సోమవారం హైదరాబాద్‌లో రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫారూఖీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025లో భాగంగా సౌర, పవన విద్యుత్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ తదితర ఇంధన వనరుల ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రాన్ని స్వచ్ఛమైన, స్థిరమైన ఇంధన భవిష్యత్ వైపు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. దేశంలో పునరుత్పాదక ఇంధనరంగ అభివృద్ధికి చర్యలను వేగవంతం చేసినట్టు కేంద్ర నూతన, పునరుద్ధరణీయ ఇంధన వనరుల మంత్రిత్వశాఖ శాస్త్రవేత్త సంజయ్ గోరేలాల్ కామ్‌దార్ ఈ సందర్భంగా తెలిపారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Sy no.1054, Andhrajyothi Building, Madikonda Village, Khazipet Mandal, Hanamkonda (Dist), Pin. 506142, Editor: N.Rahul Kumar. Ph. No. (0870) 2100480/84,
RNI No:APTEL/2003/9741, Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N.Prasad.